CC0. In Public Domain. Muthulakshmi Research Academy

మంత్రసిద్ధి

మంత్ర,యంత్ర,తంత్ర శాస్త్ర రహస్యములు



- బ్రహ్మశ్రీ యమ్. సత్యనారాయణ సిద్ధాంతి

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

మంత్రసిద్ధి

మంత్ర, యంత్ర, తంత్ర శాస్త్ర రహస్యములు

శతాధిక గ్రంథకర్త :
జ్యోతిషాగమ వాస్తు పండిట్
యమ్. సత్యనారాయణ సిద్ధాన్తి
తెనాలి - 1.

ప్రకాశకులు : ☎ 246 2565
మోహన్ పబ్లికేషన్స్
అజంతా హోటల్ ఎదురుగా,
కోటగుమ్మం, రాజమండ్రి -1

కాపీరైట్

వెల : 180 /-

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

మంత్రసిద్ధి

- బ్రహ్మశ్రీ యమ్. సత్యనారాయణ సిద్ధాన్తి
శ్రీ విద్యా జ్యోతిష కేంద్రం,
1-35-39, మల్లాదివారి వీధి, నాజరుపేట, తెనాలి - 1.

Re Print

© ప్రకాశకులవి

ముద్రణ :
కోలా ఆఫ్‌సెట్
కుమ్మరిశెట్టి వారి వీధి, రాజమండ్రి.

ముఖచిత్ర ముద్రణ :
మహేశ్వర ఆఫ్‌సెట్ ప్రింటర్స్
బెస్తా వీధి, రాజమండ్రి-1.

ప్రకాశకులు :
మోహన్ పబ్లికేషన్స్
అజంతా హోటల్ ఎదురుగా,
కోటగుమ్మం, రాజమండ్రి -1
☎ (0883) 246 2565

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

ఉపోద్ఘాతము

శ్లో॥ బ్రహ్మవిద్యా జగద్ధాత్రీ సర్వేషాం జననీ తథా।
మాయా సర్వమిదంవ్యాప్తం త్రైలోక్యం సచరాచరం॥
సైవసేవ్యాచ పూజ్యాచనాన్యద్వై దేవతాంతరమ్॥

ధర్మార్థ కామమోక్షములను సాధించుటే పురుషార్థమని పెద్దలు దెల్పి యున్నారు. అందువల్లనే వీటిని పురుషార్థ చతుష్టయముగా బేర్కొనుట జరిగినది. భారతీయుల సంస్కృతికి ప్రతిరూపమైన ప్రాచీన మంత్రశాస్త్రము నందీ పురుషార్థ చతుష్టయము ముఖ్యపాత్ర వహించి యున్నది. మంత్రశాస్త్రము యంత్ర, తంత్రయుక్తమేగాక నిర్గుణోపాసన యందు యోగమిళితముకూడా నగుచున్నది. ధర్మ, అర్థ, కామములకు సాధించుటకు మాత్రమే సగుణోపాసన వెల్లడించ బడినది.

శ్లో॥ ధర్మాణాం కామమాశ్రయంతి కామమర్థస్య సంస్థితం।
నతు ధర్మార్థకామాని మోక్షప్రాప్తిశ్చ దుర్లభమ్॥

అను విధముగా ధర్మము, కామము (కోరిక) నాశ్రయించి యున్నది. ఏ కోరికలైనను ఈడేరుటకు ధనము అతి ప్రధామైనది గాబట్టి కామము అర్థము నాధారముగా గొనియున్నది ఈ ధర్మార్థ కామములు సిద్ధించకుండా మోక్షసిద్ధి కల్గుట దుర్లభము. ప్రతిజీవికి మోక్ష మనునది తురీ యావస్థ, దానిని పొందుటకు ప్రయత్న పూర్వకముగా ధర్మబద్ధుడై అర్థకామములను సాధించుట ముఖ్య కర్తవ్యము. కావుననే పురుషార్థ చతుష్టయ సాధన కొరకు పరమేశ్వరు డనేక మంత్రములు దెల్పుట జరిగినది. అట్టివాటిలో నుత్తమోత్తమ మైనది. "శ్రీ భువనేశ్వరీ కక్షపుటీ విద్య" ఇది సర్వులకు సకలార్థ సాధనయందు సిద్ధినొసంగునదిగా నుండుట వలన "మంత్రసిద్ధి" యను పేర ప్రకటింపబడు చున్నది.

ఈ గ్రంథము నందలి ముఖ్యమైన కొన్ని మంత్రములు, వాటి నుపాసించు విధానములు, ధర్మార్థకామ మోక్షముల కొరకు వినియోగించ తగు పద్ధతులు, ఆయా మంత్రము లొసంగు ఫలితముతో బాటు, మంత్రోపాసనా సాంప్రదయములకు వలయు ముఖ్యమైన విషయములుషట్క

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

ర్మాచరణోప యుక్తములగు అనేక శాస్త్రరహస్య ములు, వివిధ బీజాక్షరముల యొక్క గుణములు-వాటి దేవతలు, అవి యొసంగు ఫలితములు మరియు మంత్రా ర్వణ క్రమము మొదలగు అనేక విషయములు పాఠకుల కర్థమగురీతిలో వివరించ బడినవి. కామ్యకర్మాసక్తుల కుపయోగార్థము కక్షపుటీ యంత్ర చిత్రములు కూడా జేర్చుట జరిగినది. మూలగ్రంథము నందలి ధర్మ, మోక్ష సాధనలను అవసరమగు స్థలమందే గైకొనిముఖ్యముగా అర్థ,కామ సాధనలకు ప్రాధాన్యత కల్పింపుచు నీ గ్రంథమును పది ప్రకరణములుగా తీర్చిదిద్దుట జరిగినది.

శ్లో॥ ఐహికేషు చ లోకేషు చతుర్వర్గ ఫలప్రదా।
ఇహేన ప్రయచ్ఛేత్కామం పరేనైవోఽత్తమోగతిః॥

కోరికలతో నిండియున్న ఈ లోకములందు పురుషార్థ చతుష్టయ ముల కొరకై యుపాసించబడు ఈ విద్య ఈ జన్మయందు కోరిన కోరికలను సఫల మొనర్చుటగాక పరమందుత్తమ గతులను కూడా నొనగూర్చగలదు. కాబట్టి ఉభయ తారకమైన ఈ విద్యను సాధించుటకు ముందుగా శాస్త్రచోదితములైన అర్హతలు సంపాదించు కొని, యోగ్యుడైన గురువు నాశ్రయించి సాంప్రదాయ సిద్ధముగా గురువుద్వారా మంత్రోప దేశమునంది కల్పమునందు జెప్పబడిన ప్రకారము జపవిధులు నెరపిన తప్పక మంత్రసిద్ధి చేకూరగలదు. అట్లుగాక యధేచ్ఛాను సారముగా (పుస్తకము జూచి స్వతంత్రముగా) ఇందలిక్రియల నాచరించువారికి మంత్రసిద్ధి కలుగకపోగా ఊహించని కీడు సంభవించగల అవకాశమున్నది. అందువలన సర్వ సమర్థుడైన గురువు నాశ్రయించియే విద్యాసాధనకు గడంగుట ఉత్తమము. గురువులేని విద్య నిష్ఫలము. అంతియేగాక సనాతన మంత్రశాస్త్ర వైభవములను నేటితరము వారికి దెలియ బరచుటయే ముఖ్యోద్దేశ్యముగా ఈ గ్రంథము ప్రచురింపబడినది. పాఠకులీ గ్రంథమును సమాదరించి భారతీయ ఆర్షవిజ్ఞానము గ్రహించగలరని ఆశిస్తూ ప్రమాదవశమున దొర్లి యుండిన తప్పులను విడచి, ముఖ్యభావమునే గ్రహించవలసినదిగా ప్రార్థింపుచు శెలవుగైకొనే ....

మీ గ్రంథకర్త

యమ్. సత్యనారాయణ సిద్ధాన్తి

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

విషయసూచిక

ప్రథమ ప్రకరణమ్

సాధనకు గురు ప్రాధాన్యత 14
గురుపూజా విశేషము 15

ద్వితీయ ప్రకరణమ్

సిద్ధారి శోధనము 17
కులాకుల చక్రమ్ 18
సిద్ధారి చక్రము 20
ఋణధన శోధనము 22
యోగ్య కాలనిర్ణయము 24
మంత్రోపదేశమిచ్చుటకయోగ్యులు 26
గురులక్షణమ్ 27
శిష్యలక్షణమ్ 28
సాధకుని లక్షణమ్ 29
దీక్షా ప్రాధాన్యత 30

తృతీయ ప్రకరణమ్

షట్కర్మలు 31
షట్పల్లవములు 33
షట్కర్మాధి దేవతలు 34
షట్కర్మల యొక్క ఋతుకాలములు 37
వర్ణ ప్రాధాన్యత 39
ఆసన ఫలము 39
షట్కర్మలయందాసనములు 40
జపస్థానములు 41
జప భేదములు 43
మంత్ర భేదములు 43
జపమాలా ఫలము 44
జపమాలను గ్రహించు విధి 46

(చతుర్థ ప్రకరణమ్)

బీజాక్షరముల గుణఫలము 48

పంచమ ప్రకరణమ్

గణేశ విద్య 69
హరిద్రా గణేశ విద్యాక్రమము 71
మంత్ర విధానము 72
అంగన్యాస కరన్యాసములు 72
ఉచ్ఛిష్ట గణపతి మంత్ర విధానము 73
లక్ష్మీగణపతి మంత్ర విధానము 74
ప్రసన్న గణపతి మంత్ర విధానము 76
శక్తి గణపతి మంత్ర విధానము 77
కామ్య విధానములు 78
హరిద్రాగణపతి మంత్ర ప్రభావము 79
ఉచ్ఛిష్ట గణపతి ప్రభావము 80
లక్ష్మీగణపతి మంత్ర ప్రభావము 82
ప్రసన్న గణపతి మంత్ర విధానము 84
శక్తి గణపతి మంత్ర ప్రభావము 85

షష్ఠ ప్రకరణమ్

శైవ విద్య 87
ప్రణవ పంచాక్షరీ మంత్రం 88
సద్యోజాతరుద్ర మంతము 89
వామదేవరుద్ర మంత్రము 92
అఘోర రుద్ర మంత్రము 95

సప్తమ ప్రకరణమ్

వైష్ణవ విద్య 102
లక్ష్మీనారాయణ మంత్ర విధానము 103
సీతారామ మంత్ర విధానము 105
నృసింహ మంత్ర విధానము 107
మంత్రసిద్ధి క్రమము 108
మహా సౌర మంత్రవిధానము 114
పంచోపచార పూజాంకృత్వా 115

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

హనుమన్మంత్రములు 118
పంచముఖ హనుమన్మహా మంత్రము 119
మంత్రసిద్ధి క్రమము 120
సప్త మంత్ర మహావిద్య 121
ఫలసిద్ధికి మార్గములు 122

అష్టమ ప్రకరణమ్

శాక్త విద్య 130
రేణుకా మంత్ర విధానము 133
మూలమంత్రం 134
కిరాత రేణుకా మంత్ర విధానము 134
శబరిరేణుకా మంత్ర విధానము 135
చండీ మంత్ర విధానము 137
చాముండా మంత్ర విధానము 138
ప్రత్యంగిరా పూజా యంత్రము 140
పంచకాళికా విద్య ప్రత్యంగిరా మంత్ర విధానము 141
భద్రకాళీ మంత్ర విధానము 142
శరభకాళీ మంత్ర విధానము 143
దక్షిణకాళీ మంత్ర విధానము 144
వారాహీ మంత్ర విధానము 147
లఘు వారాహీ మంత్ర విధానము 148
స్వప్న వారాహీ మంత్ర విధానము 148
కిరాత వారాహి మంత్ర విధానము 149
ధూమ్ర వారాహి మంత్ర విధానము 150
శ్రీ బగళాముఖీ మంత్ర విధానము 151
రణస్తంభన మంత్రము 153
జగస్తంభనా స్త్ర మంత్రము 154
దేవతా స్తంభనాస్త్ర మంత్రము 155
త్రిమూర్తి స్తంభనాస్త్ర మంత్రము 155
మాయాస్తంభనాస్త్ర మంత్రము 156
ఫలసిద్ధికి మార్గములు 157

నవమ ప్రకరణమ్

సర్వ వశ్య యంత్రం 176
సర్వ మోహన యంత్రం 177
ఆకర్షణ యంత్రం 178
స్తంభన యంత్రం 178
ఉచ్చాటన యంత్రం 179
భేదన యంత్రం 180
విద్వేషణ యంత్రం 180
మారణ యంత్రం 181
సంతానప్రాప్తి యంత్రం 184
పశువృద్ధి యంత్రం 184
రాజవశీకరణ యంత్రం 185
ఉన్మాదనివృత్తి యంత్రం 185
జయప్రాప్తి యంత్రం 186
విషనాశన యంత్రం 186
గ్రహబాధా నివారణ యంత్రం 187
శూలరోగ నివారణ యంత్రం 187
సర్వవ్యాధి నాశన యంత్రం 188
శీఘ్రవివాహ ప్రద యంత్రం 188
వంధ్యాదోష నివృత్తి యంత్రం 189
సుఖప్రసవ యంత్రం 189
శిశురక్షా యంత్రములు 192

దశమ ప్రకరణమ్

కుండ భేదములు 197
కుండముల యొక్క దిశలు 198
వార-నక్షత్రములు 198
షట్కర్మోప యుక్త ఓషధులు 199
పూజావిధి క్రమము 201
కూర్మచక్ర లక్షణమ్ 202
ప్రాణ ప్రతిష్ఠా విధానము 203
విశేష విషయములు 206
యంత్ర దశాంగములు 207

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy



శ్లో॥ ముక్తా విద్రుమ హేమనీల ధవళచ్ఛాయైర్ముఖై స్త్రీక్షణై ।
ర్యుక్తామిందు నిబద్ధరత్న మకుటాం తత్వార్థ వర్ణాత్మికాం ॥
గాయత్రీం వరదాభయాంకుశకశ శ్శుభ్రంకపాలంగదాం ।
శంఖంచక్ర మధారవింద యుగళం హస్తైర్వహంతీంభజే ॥

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

ఓం

శ్రీ శివాయ గురవేనమః

మంత్రసిద్ధి

శ్లో॥ శరాంధనుః పాశసృణీ సృహస్తై
ర్దధాన మారక్త సరోరుహస్థం।
వివస్త్ర పత్న్యాం సురత ప్రవృత్త
ముచ్ఛిష్ఠ మంబాసుతమాశ్రయే హమ్॥

శ్లో॥ గుంజాఫలా కల్పిత హారరమ్యా
శృత్యోస్మి ఖండం శిఖినోప హస్తం।
కోదండబాణే దధతీం కరాభ్యాం ।
కటిస్థవల్కాం శబరీం న్మ రేహమ్॥

శ్లో॥ అఖణ్డ మణ్డలాకారం వ్యాప్తంయేన చరాచరం।
తత్పదం దర్శితంయేన తస్మైశ్రీ గుర వేనమః॥

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

ప్రథమ ప్రకరణమ్

శ్లో॥ ఏకదాసుఖమాసీనం శంకరం భూతనాయకం।
పార్వతీ పరిప్రచ్ఛ జగద్ధితైక కాంక్షిణీ॥

సర్వజీవులకు అధినాయకుడైన పరమేశ్వరుడు సుఖాసీనుడైయున్న సమయమున పార్వతీదేవి ఆయనను సమీపించి జగములకు మేలు జేయుతలంపున ఈ విధముగా ప్రశ్నించినది.

శ్లో॥ భగవన్ యోగినాం శ్రేష్ఠ మహాదేవ దయానిధే।
కించిద్విజ్ఞాతు కామాస్మి త్వమ్మమానుగ్రహంకురు॥

యోగులలో శ్రేష్ఠులైదయకు ప్రతిరూపమగు ఓ శంకరా! మీవలన విశ్వమందలి మానవులకు మేలుకలుగు విషయముల నెరుంగ గోరితిని, కావున అనుగ్రహించినే కోరెడు విషయములను సవిస్తరముగా వివరింప గోరుచున్నాను. అని పార్వతీదేవి ఈశ్వరుని ప్రార్థించునదై ఈ విధముగా ప్రశ్నించ సాగినది.

శ్లో॥ ప్రాప్తం కలియుగం ఘోరం మహామాయా సమాకులమ్।
అధర్మాఽనృత సంయుక్తం దారిద్ర్య వ్యాధి పీడితమ్॥
తస్మిన్కలియుగే ఘోరే కిం సేవ్యం శివమిచ్ఛతాం।
పూర్వకర్మ విపాకేన యేనరాః దుఃఖ భాగినః॥
తేషాం దుఃఖాఽభి భూతానాం కింకర్తవ్యం కృపాళుభిః।
ధన్యప్రాయా స్సదాభూపా స్సాధవోవిపదన్వితాః॥
పీడితాః కలిదారిద్ర్య వ్యాధ్యాద్యైశ్చాపరేజనాః।
కిం పర్వం కిం ప్రజప్తవ్యం సద్యో విజయకారకమ్॥
ఋణ రోగాపహం కింవా భోగ స్వర్గాఽప వర్గదమ్।
కస్మాదు త్తీర్యతే పారం సద్య ఆపస్సముద్రతః॥
కి మత్ర బహునోక్తేన సద్యస్సకల సిద్ధిదః।
శివాం మాం కృపయావీక్ష్య వద సారం కృపానిధే॥

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

మహామాయా మోహములచే ఆవరించబడి ఘోరమైనట్టి కలియుగ మందు అధర్మము, అసత్యము, అవినీతి, దారిద్ర్యము, యింకను అనేక విధములైన శారీరక, మానసిక వ్యాధులచేతను ప్రజలెల్లరు పీడించబడు చున్నారు. అట్టి మానవులకు భయంకరమైన ఈ కలిలో శుభములు ప్రాప్తించు టకు ఏమి చేయవలెనో దెలుపవలసినది.

పూర్వ కర్మలవలన (సంచిత, ప్రారబ్ధ, ఆగామిత్రయ కర్మలు) అనేక దుఃఖములనందుచు పలు బాధలచే పీడించబడు. విశ్వ మానవుల యందు దయగలవాడవై ఓ స్వామీ! ఏమి చేయవలెనో వివరించుము. రాజులు, ఐశ్వర్య వంతులు ఎప్పుడును ధన్యులే! సజ్జనులైన సామాన్యజనులనే ఆపదలు ఆధి వ్యాధులు పీడింపుచున్నవి.

జగద్ధాత్రియందీ దుఃఖములనుండి విడివడుటకు, శీఘ్రముగా విజయ మునంది ఫలసిద్ధినందుటకు ఏ మంత్రమును జపించవలెను? అందుకు తగిన కాలమెట్టిది? మానవులకు గల్గు ఋణరోగశత్రు నిర్మూలనకరమైన యంత్ర, తంత్రంబు లెట్టివి? ఇహమందు సుఖభోగములు, పరమందు మోక్షము లభించగల ఉపాయమేమిటి? ఘోరమైన ఆపదలను గడుచుటకు లఘువైన పద్ధతులెట్టివి? మరియు సకలసిద్ధి ప్రదాయకము సర్వసార భూతము నగు దానిని నా యందు కనికరించి వేగముగా దెలుపవలసినది. అని పార్వతీ దేవి ప్రార్థించగా పరమేశ్వరుడు దెల్పుచున్నాడు.

శ్లో॥ ఏతత్పృష్టం త్వయాదేవి లోకానా ముప కారకం।
ఘోరం కలియుగం సర్వమధర్మాఽనృత సంకులమ్॥
వేదశాస్త్ర పురాణేషు సారభూతార్థ సంగ్రహమ్।
సద్యస్సిద్ధికరం వక్ష్యేశృణుష్వ సుమనాభవ॥

ఓ దేవీ! సమస్తలోకోపకారము జేయగలట్టిది. వేద, శాస్త్ర పురాణ సమూహముల సారభూతమై అర్థ సంగ్రహమైనట్టి శీఘ్ర సిద్ధిపరమైన విద్యా రహస్యముల నెరిగించెదను. సావధానమైన మనస్సుతో నాలకింపుము.

శ్లో॥ లక్ష్మీనారాయణీ విద్యా భవానీ శంకరాత్మికా
సీతారామ మహావిద్యా రేణుకాచ హనూమతః॥

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

విద్యాచతుర్థీ సంప్రోక్తా నృసింహానుష్టు బాభిదా।
బ్రహ్మాస్త్ర విద్యాషష్ఠేస్యా దష్టార్ణామారుతేః పరా॥
సామ్రాజ్యలక్ష్మీ స్త్వపరా మహాగణపతేరథ।
మహాసౌరాభిధా విద్యా దక్షిణా కాళికాపరా॥
చింతామణి మహావిద్యా ద్వాదశీ పరికీర్తితా।
ఏతా ద్వాదశ విద్యా స్యుర్మంత్ర సామ్రాజ్య ఈరితాః॥
భవిష్యోక్తం భువనేశీ శీఘ్రసిద్ధి ప్రదాశృణు॥

ఓ పార్వతీ! సిద్ధ విద్యలలోకెల్ల నుత్తమమైనవిద్యలు పదిరెండుగా నెరుంగవలెను. 1) లక్ష్మీనారాయణీవిద్య 2) భవానీ శంకరవిద్య 3) సీతారామవిద్య 4) పంచవక్త్ర హనుమన్మహావిద్య 5) నృసింహ అనుష్టన్ విద్య 6) బగళాబ్రహ్మాస్త్ర విద్య 7) హనుమదష్టార్ణ విద్య 8) లక్ష్మీగణపతి విద్య 9) మహాసౌర విద్య 10) దక్షిణకాళికా విద్య 11) చింతామణీ మహా విద్య 12) సామ్రాజ్యలక్ష్మీ విద్య అను పది రెండు విద్యలు ఈప్సితార్థ సిద్ధికి అనువైనవి, కానినేను చెప్పబోవు భువనేశీ విద్య కలియుగమందలి మానవులకు శీఘ్రసిద్ధి ప్రదమై సమస్త కోరికలు ఈడేర్పదగియున్నది.

శ్లో॥ భువనేశీమహావిద్యా పునశ్చరణతః పరం।
సర్వకార్య ఫలప్రదా సిద్ధిదాఽచిర సాధనాత్॥

భువనేశీ మహావిద్యను సాంగసహితముగా జపించిన వారికి సర్వ కార్యములు తక్షణమందే ఫలించగలవు. త్వరితముగా సిద్ధింపదగిన భువనేశీ విద్య అమోఘమైనది.

శ్లో॥ అనయా సదృశీ విద్యానాస్తినాస్తీతిమే మతిః
ప్రవృత్యర్థం న ప్రశంసా క్రియతే సర్వమేవహి॥

శ్రీ భువనేశ్వరీ విద్యతో సరిసమానమగు విద్య మరి ఏదియునులేదు. నీ వద్ద గొప్పగా ప్రశంసించుటకు నేను చెప్పునదిగాదు. సత్యముగా నిది బహుగొప్ప విద్య.

శ్లో॥ విజయో బహుసన్మానం రాజవశ్య మనుత్తమమ్।
స్త్రీవశ్యం జనవశ్యంచ సర్వవశ్యకరం శుభమ్॥

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

ధర్మార్థ కామమోక్షాశ్చ నివృత్తి స్సకలాపదాం।
శత్రూణామపి సర్వేషాం నిగ్రహానుగ్రహాస్సతామ్॥

వాక్సిద్ధిః పుత్ర సంపత్తిః భోగా నష్టవిధానపి।
యద్యదిష్టతమంలోకేతత్త త్సిద్ధ్యత్య సంశయః॥

సర్వకార్యములందు, సమస్త ప్రదేశములందు విజయము కలిగించ గలదు. లోకమునందు గొప్పవారుగా పూజింపబడుదురు. రాజ, స్త్రీ, జన, వశీకరణము మరియు పశు, పక్షి, మృగ, శత్రు వశీకరణము జేయగలదు. ధర్మార్థ కామ మోక్షములనియెడు పురుషార్ధ సిద్ధినీయగలదు. అన్ని విధములైన ఆపదలనుంచి రక్షించగలదు. సర్వ శత్రువులను నశింపజేయుటకు అను గ్రహించుటకు సమర్థమైయున్నది. వాక్సిద్ధిని కలిగించుటేగాక అష్టవిధభోగము లను ప్రాప్తింప జేయగలదు. లోకమునందలి జనులకు ఎవ్వరికేది ఇష్టమో దానినెల్ల శీఘ్రముగా సిద్ధింపజేయగలదు.

శ్లో॥ యంత్రం బీజ సమాయుక్తం మంత్ర తంత్రోప శోభితం।
సంస్కారం దశధాకృత్వా సద్యోభీష్ట ఫలప్రదమ్॥
అక్షపుటీమితి జ్ఞాత్వాసా విద్యాభువనేశ్వరీ॥

భువనేశీ విద్యయందలి యంత్రములు ప్రత్యేకమైన బీజాక్షరములచే సంపుటి గావించబడి, మంత్ర తంత్రములచే శోభించునవై యున్నవి. ఈ యంత్రములకు పది విధములైన సంస్కారముల నొనర్చి ఉపయోగించిన యెడల అప్పటికప్పుడే ఫలప్రదములు కాగలవు.

శ్లో॥ మంత్రాణి పల్లవోపేతం బీజశక్తి సమన్వితం।
యథా తంత్రకృతంజప్త్వా సద్యస్సిద్ధి ప్రదంస్మృతం॥

మంత్రములన్నియు ఆయాకర్మలకు సంబంధించిన పల్లవములతో కూడి, బీజశక్తి సమన్వితములై చెప్పబడిన తంత్ర ప్రకారము జపముజేయుట వలన వెనువెంటనే సిద్ధించగలవు.

శ్లో॥ తంత్రాణినియమైర్యుక్తం ఉక్తమంత్రైశ్చ మంత్రితం।
దేశ కాలవిశేషాంశ్చ సర్వకామ్య ఫలప్రదమ్॥

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

తంత్రములన్నియు క్రమబద్ధమై వాటికి సంబంధించిన మంత్రములచే నభిమంత్రించ బడినవై దేశము, కాలము, పాత్రత, అను విశేషములచే అన్ని కార్యములను ఫలప్రద మొనర్చగలవు.

శ్లో॥ పుటితం మంత్రయంత్రాణి తథాతం త్రాణిశోభనే।
కక్షపుటీమితిఖ్యాతా కలౌశీఘ్ర ఫలప్రదా॥

ప్రతి కార్యమునందు మానవుడు సఫలీకృతుడగుటకు మంత్రము, యంత్రము, తంత్రము సంపుటి గావించబడుటచే దీనిని కక్షపుటీ విద్యయని గూడా పేర్కొనదగియున్నది. ఈ కక్షపుటీవిద్య కలియుగమునందు శీఘ్రముగా ఫలించగలదు.

శ్లో॥ దేశతః కాలతశ్చైవయోగ్యా యోగ్య విచారణా।
సర్వేషాం నహిపశ్యంతిసా విద్యా భువనేశ్వరీ॥

ప్రకృతి పరిస్థితులనుగానీ, యోగ్యాయోగ్యతులుగాని మరియు ఇతర ములైన పలుకారణములుగాని విచారించకనే ఈభువనేశ్వరీ విద్యను సాధింప వచ్చును.

శ్లో॥ కలౌకలుషచిత్తానాం ప్రత్యక్షఫలదాస్మృతా।
సామ్రాజ్ఞీ సర్వవిద్యానాం మహాసింహాసనేశ్వరీ॥
దృష్టాదృష్ట ఫలం ప్రాప్తం సప్తకోటి మనుష్వపి।
అనయా సదృశీవిద్యా త్రిషులోకేషు దుర్లభమ్॥

సర్వవిద్యలలోను మహాసింహాసనేశ్వరియగు శ్రీ భువనేశ్వరీ విద్య సామ్రాజ్ఞివంటిది. ఏడుకోట్ల మంత్రములలో దృష్టరూపముగాను, అదృష్ట రూపముగాను భాసించె ఈ భువనేశీ విద్య మూడు లోకములలోను (స్వర్గ మర్త్యపాతాళ) చాలా దుర్లభమైనట్టిది. మీదు మిక్కిలి కలియుగమందలి కలుషాంత రంగులైన మానవులకు ప్రత్యక్ష ఫలితముల నొసంగునదైయున్నది.

శ్లో॥ నతిథిర్నచ నక్షత్రం నయోగఃకరణ మేవచ
నవార మాసదోషాశ్చ విద్యాయాగ్రహణే గౌరీ॥

ఓ గౌరీ! ఈ విద్యను గ్రహించుటకు పంచాజ్గమునందలి తిథివార నక్షత్ర యోగకరణములు, మాసములు మొదలగువాని మంచిచెడులు చూడన వసరములేదు. గురుకృపకలిగినసమయమే శుభసమయమని భావించ వలెను.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

శ్లో॥ నవేదై ర్నాగమైశ్శాస్త్రై ర్నపురాణైశ్చ విస్తరైః
జ్ఞాతుం శక్యా నవిద్యైషా శ్రీ గురుముఖంవినా॥

ఈ భువనేశ్వరీవిద్య కేవలము గురుముఖము ద్వారా తెలియబడవలె నేగాని, వేదములు, ఆగమములు, పురాణము లాదిగాగల శాస్త్రముల ద్వారా తెలిసికొనుట దుర్లభమైనట్టిది.

శ్లో॥ గురుకారుణ్యతో లబ్ధ్వా సర్వసిద్ధి ప్రదాయినీమ్॥
యథా శ్రీ గురుకారుణ్యాల్లభ తే భువనేశ్వరీ॥

ఎవ్వరికి గురుకారుణ్య కటాక్షము వలన ఈ భువనేశీ విద్య కరత లామలకమగునో అట్టివానికి శ్రీ భువనేశ్వరి దేవి అనుగ్రహము నిశ్చయముగా లభించగలదు.

శ్లో॥ యస్యాస్తి గురుకారుణ్యం యావజ్జీవం వరాననే।
సపవధన్యో లోకేషు కృతకృత్య స్సభాగ్యవాన్॥

యెవరికి పరిపూర్ణమైన గుర్వనుగ్రహముండునో వారే బ్రతికినంత కాలము ధన్యులుగాను, కృతకృత్యులుగాను, భాగ్యవంతులుగాను పరిగణించ బడుచున్నారు.

శ్లో॥ దరిద్రో వ్యాధితోవాపి అంధోవా వామనోపివా।
సావిద్యాం లభతే మర్త్యో సర్వసంపత్సమన్వితః॥

భువనేశీ విద్యను పొందిన మనుష్యుడు దరిద్రుడైనను, వ్యాధిగలవాడై నను. గ్రుడ్డివాడైనను, పొట్టివాడేయైనను అతడే సర్వసంపదలుగలవాడై జీవించ గలడు.

సాధనకు గురు ప్రాధాన్యత

శ్లో॥ గురురేవ పరందైవం గురురేవ పరం తపః
గురురేవ పరం ధ్యానం నగురోరధికంభువి॥

గురువును మించిన దైవములేదు. గురువును మించిన తపస్సులేదు. గురు ధ్యానముకన్నా మిన్నయైన ధ్యానము లేదు. గురువుగాక ఈ భూమిమీద అధికమైన దేదియు లేదు.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

శ్లో॥ ధ్యానమూలం గురోర్మూర్తిః పూజామూలం గురోఃపదం।
మంత్రమూలం గురోర్వాక్యం సిద్ధిమూలం గురోఃకృపా
గురుమూలాః క్రియాః సర్వా లోకేఽస్మిన్ కులనాయికే।
తస్మాత్సేవ్యోగురుర్ని త్యంసిద్ధ్యర్థం భక్తిసంయుతైః॥

ధ్యానమునందు గురువుయొక్క ఆకారమే మూలమైనది. పూజయందు గురుపద కమలములే ప్రధానముగా నెంచవలెను. మంత్రమునకు మూలము గురువు చెప్పిన మాటలే! గురువు యొక్క అనుగ్రహమే విద్యాసిద్ధికి మూలమని గ్రహించవలెను. ఓ పార్వతీ! ఈ లోకమునందే విద్య సిద్ధించవలెనన్నను గురువే మూలము గాబట్టి సాధకులైనవారు తమ అభీష్టసిద్ధినందుటకు భక్తిగా గురుదేవుని సేవించవలసియున్నది.

శ్లో॥ బ్రహ్మ విష్ణు మహేశాద్యా దేవతాముని యోగినః
కుర్వం త్యనుగ్రహం తుష్టా గురౌతుష్టౌ నసంశయః॥
గురుభక్తి విహీనస్య తపోవిద్యా వ్రతం కులం।
నిష్ఫలంహి కులేశాని! కేవలం లోకరంజనమ్।
గురౌ మనుష్య బుద్ధించ మంత్రేచాక్షర బుద్ధికామ్।
ప్రతిమాసు శిలాబుద్ధిం కుర్వాణో నరకం వ్రజేత్॥

బ్రహ్మవిష్ణు మహేశ్వరులాదిగాగల సకల దేవతలు, మునులు, యోగులు, గురువు సంతుష్టి నందుటవలన సంతుష్టాంతరంగులగు చున్నారు. గురుభక్తిలేనివాని తపస్సు, విద్య, వ్రతాచరణము, కులయోగ్యతలు, మొదలగున వన్నియు నిష్ఫలములగుచున్నవి. అవి కేవలంలోకరంజనము గావించుటకు మాత్రమే ఉపయోగించ గలవు. గురువునందు ఈతడొక మనుష్యుడను భావము (బుద్ధి), మంత్రమునందు ఇవి అక్షరములను భావము దేవతా ప్రతిమ యందు ఇవి రాళ్లు అను భావము గల వానికి విద్యాసిద్ధి లభించకపోగా నరకమునందుట నిశ్చయము.

గురుపూజా విశేషము

శ్లో॥ గురుపూజాం వినాదేవి స్వేష్టపూజాం కరోతియః
మంత్రస్య తస్యతేజాంసి హరతే భైరవః స్వయమ్॥

దైవ పూజకంటెను గురుపూజ చాలా ముఖ్యమైనది. గురువును పూజించకుండా తన ఇష్టదైవములను పూజించుట కూడదు. గురువుసాన్ని ధ్యమందు

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

లేనప్పుడు మానసిక పూజచేనైనను ముందు గురుపూజ చేయవలెను. మొదట గురుపూజ గావింపక చేసిన పూజా జపములయొక్క శక్తిని భైరవుడు హరించ గలడు.

శ్లో॥ పూజాకాలేచ చార్వంగి ఆగచ్ఛేచ్ఛిష్య మందిరమ్।
గురుర్వా గురుపుత్రోవా పత్నీవా వరవర్ణినీ॥
తదా పూజాం పరిత్యజ్య పూజయేత్స్వ గురుంప్రియే।
దేవతా పూజనార్థంయత్ గంధపుష్పాదికం చయత్॥
తత్సర్వం గురవేద ద్యా త్పూజయే న్నగనందిని।
తథైవ సహసాదేవీ దేవతాప్రీతి మాప్నుయాత్।

గృహమందు తాను దేవతాపూజ గావించు సమయంలో తన ఇంటికి గురువుగానీ. ఆయన భార్యగానీ, పుత్రుడుగానీ యేతెంచిన యెడల వెంటనే తాను జేయుచున్న దైవపూజ వదలివేసి తన గురువుని లేక వారి దారా పుత్రులను పూజించుట ధర్మము. దైవపూజకై సమకూర్చియుంచిన గంధ, పుష్ప, నైవేద్యాదులన్నింటినీ గురుపూజయందు వినియోగించవలెను. చిత్త శుద్ధితో, ఈ ప్రకారమాచరించిన యెడల తాను పూజించదలచిన దేవతలు తప్పక ప్రీతిజెంద గలరు.

శ్లో॥ సిద్ధ్యంతి సర్వమంత్రాణి గురుసేవార్చనే ప్రియే।
సర్వసిద్ధి మవాప్నోతి తక్షణా దేవదుర్లభమ్॥

గురువును నిష్కల్మషాంత రంగుడై భక్తిప్రపత్తులతో సేవింపుచూ, పూజించుట వలన సమస్త మంత్రములు సిద్ధించగలవు. ఆ మంత్రాధిష్ఠాన దేవతాను గ్రహముచే దుర్లభములైన సర్వసిద్ధులు సమకూర్చగలవు.

శ్లో॥ శ్రీగురుం గురుపత్నీంచ తత్పు త్రాన్‌శక్తి కౌలికాన్।
దీక్షిత స్తోషయేద్దేవి! యథావిభవని స్తరైః॥

గురువును, గురుపత్నిని, గురుపుత్రుని సాధకుడు (దీక్షితుడు) తన శక్తికొలది వస్తు వస్త్రాభరణములచే సంతోషింప జేయవలెను.

ఇతి మంత్రసిద్ధిర్నామ శ్రీభువనేశ్వరీ కక్షపుటీతంత్రే ప్రథమ ప్రకరణమ్ సమాప్తమ్ ;

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

మంత్రసిద్ధి

(ద్వితీయ ప్రకరణమ్)

సిద్ధారి శోధనము

ఈశ్వరోవాచ:-

శ్లో॥ అథా తస్సం ప్రవక్ష్యామి సిద్ధారీదీని శోధనమ్।
యస్య విజ్ఞాన మాత్రేణ మంత్రసిద్ధి కరం పరమ్॥

ఏడుకోట్ల మంత్రములున్నవి. అందు సాధకునకే మంత్రము తక్షణ సిద్ధి నీయగలదో! ఏ మంత్రము చిరకాలమునకు ఫలించునో! ఏ మంత్రము ప్రతికూలమై కష్టనష్టములను కలిగించగలదో! ఏ మంత్రములు ఎల్లవారును అనుష్టించుటకు యోగ్యమైయుండునో! ఆ విషయములనెల్ల పరమేశ్వరుడు పార్వతీదేవికి చెప్పుచున్నాడు.

శ్లో॥ సూర్యచంద్రో పరాగే చ అర్థోదయ మహోదయా।
మహాపర్వణి దినేషు సిద్ధాదీని న శోధయేత్॥

సూర్యగ్రహణ సమయమునందు, చంద్రగ్రహణ కాలములందు అర్థోదయము, మహోదయము, గొప్ప పర్వము సంభవించిన కాలములందు గురువుచే నొసంగబడు మంత్రమునకు సిద్ధారిశోధన చేయనవసరము లేదు.

శ్లో॥ స్వప్నదత్తం దైవదత్తం స్త్రీదత్తం గురుదత్తకం।
పితృదత్తం మాతృదత్తం సిద్ధాదీని నశోధయేత్॥

యెవరైనను స్వప్నమందుపదేశించిన మంత్రమునకు, దైవికముగా లభించిన మంత్రమునకు, అదే విధముగా స్త్రీలచేత నొసంగబడినదానికి, గురువు అనుగ్రహించి ప్రసాదించు మంత్రమునకు, పితృ (తండ్రి) మాతృ (తల్లి) దత్తములైన మంత్రములకు సిద్ధారిశోధన మవసరములేదు.

శ్లో॥ పీఠత్రయాణి మంత్రాణి పంచప్రణవ బీజకాన్।
నపిండ్యాక్షర మంత్రాణి సిద్ధా దీని న శోధయేత్॥
నృసింహంచ వరాహంచ వాసుదేవంచ వైష్ణవమ్।
ఏకాక్షరీంత్ర్యక్షరీంచ సిద్ధాదీని నశోధయేత్॥

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

గోపాలం వామనం రామం భాస్కరంచ సుదర్శనమ్।
ఆంజనేయం హయగ్రీవం దక్షిణామూర్తి మంత్రకం॥
చింతామణిం గణేశంచ సిద్ధాదీని నశోధయేత్।
బాలాం పంచదశీంచైవ షోడశీం శివ తారకమ్॥
నారాయణంచ పంచైతాన్ సిద్ధాదీని నశోధయేత్।
ప్రణవాద్యంచ స్వాహాంతం ప్రాసాదాద్యం క్రమాగతమ్॥
గాయంత్రీం వేదమంత్రాణి సిద్ధాదీని నశోధయేత్।
సర్పంచ గారుడంచైవ భాషామంత్రంచ శాంబరం॥
పంజరం కవచం మాలా సిద్ధాదీని నశోధయేత్॥

పీఠత్రయమంత్రములకు 1) కామగిరిపీఠము 2) పూర్ణగిరి పీఠము 3) జాలాంధర పీఠము–(ఈమంత్రములు బ్రహ్మ, విష్ణురుద్రశక్త్యంశలు గలవి) ఐదు విధములైన ప్రణవములకు సపిండ్యాక్షరములకు, నృసింహ, వరాహ, వాసుదేవ, వైష్ణవ, మంత్రములకు, ఒకటే అక్షరముతో కూడిన మంత్రమునకు మూడక్షరములుగల దానికి, గోపాల, వామన, రామ, భాస్కర సుదర్శన మంత్రములకు, నామత్రయ మంత్రములకు, (వాసుదేవ, అనిరుద్ధ సంకర్షణ ములు) కార్యవతీ మంత్రమునకు, ఆంజనేయ, హయగ్రీవ, దక్షిణామూర్తి, చింతామణి, గణపతి మంత్రములకు, బాల, పంచదశి, షోడశీ శివతారకము, నారాయణ మంత్రములకు, ప్రణవము మొదటను, స్వాహాచివరను గల మంత్రమునకు సాధువులు యోగులు మొదలగు వారు అనుగ్రహ పూర్వకముగా ప్రసాదించిన మంత్రమునకు, గాయత్రికి, వేదమునందలి మంత్రములకు, సర్ప, గరుడ, మంత్రములకు వాక్యములుగా నున్నట్టి మంత్రములు, శాంబర మంత్రములకు, పంజర, కవచ, మాలా మంత్రములకు సిద్ధారిశోధనము జూడ నవసరములేదు.

కులాకుల చక్రమ్

శ్లో॥ సాధకస్యాక్షరం పూర్వం మంత్రస్యాపిత దక్షరం।
యద్యేకభూత దైవత్యం జానీయాత్స్వకులంహితత్॥

సాధకుని నామము (పేరు) నందలి మొదటి అక్షరము, అట్లే మంత్రము నందలి మొదటి అక్షరము, ఒకటే అయినయెడల అవి ఏకకులమునకు

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

జెందినవిగా (సపిండ్యాక్షరము) గ్రహించవలెను. అట్లుగాక భేదించిన యెడల శత్రుమిత్రత్వములను తెలిసికొనవలసియున్నది.

శ్లో॥ భౌమస్య వారుణం మిత్ర మాగ్నేయస్యాపి మారుతం।
మారుతం పార్థివానాం చ ఆగ్నేయస్యాంభసంరిపుః।
నాభనం సర్వమిత్రం స్యాద్విరుద్ధం నైవ దృశ్యతే॥

భూమి, జలము, వాయువు, ఆకాశము, అగ్నిఅనునవి పంచ భూతములు ఈ పంచభూతములకు జెందినవే, అకారాది క్షకారాంతములైన అక్షరములు. ఏ అక్షరము ఏ భూతమునకు జెందినవో గ్రహించి, తననామ ప్రధమాక్షర భూతమునకు, మంత్ర ప్రధమాక్షర భూతమునకు, వైరము లేకుండునట్లు చూచుకొనవలెను. (సౌలభ్యమునకై ఈక్రింది చక్రము పరిశీలించవలెను).

వాయు	అగ్ని	భూమి	జల	ఆకాశ
అ ఆ	ఇ ఈ	ఉ ఊ	ఋౠ	ఌ ౡ
ఎ ఏ	ఐ	ఒ ఓ	ఔ	అం
క	ఖ	గ	ఘ	ఙ
చ చే	ఛ	జ జే	ఝ	ఞ
ట	ఠ	డ	ఢ	ణ
త	థ	ద	ధ	న
ప	ఫ	బ	భ	మ
య	ర ఱ	ల	వ	శ
ష	క్ష	ళ	స	హ

జల – భూమి భూతములు మిత్రములు
అగ్ని – వాయువు మిత్రములు
వాయు – భూమి }
అగ్ని – జలము } ఇవి శత్రువులు

ఆకాశము, మిగిలిన నాల్గుభూతములతోను మిత్రత్వముకల్గియుండగలదు.

సాధకుని నామప్రధమాక్షరము, మంత్రము యొక్క ప్రథమా క్షరము, ఒకే భూతమునకు జెందినవైనను, మిత్రభూతమునకు జెందినవైనను శుభప్రదము. శత్రు భూతాక్షరములు కీడు కలిగించగలవు.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

సిద్ధారి చక్రము

శ్లో॥ ఇంద్వగ్ని రుద్ర నవనేత్ర యుగార్కదిక్షు।
ఋత్వష్టషోడశ చతుర్దశ భౌతికేషు॥
పాతాళ పంచ దశవహ్ని హిమాంశు కోష్ఠే।
వర్ణాన్ లిఖేత్ లిపిభవాన్ క్రమతస్తు ధీమాన్॥

పదునారు గదులు (కోష్ఠములు) గల చక్రమును లిఖించి అందు అకారాదిగా అక్షరముల నన్నిటినీ ఈ దెలుపబోవు గడులలో వరుసగా వ్రాయవలెను. ప్రారంభములో 1వ గడి పిమ్మట మూడవ గడియందు ఆ తర్వాత వరుసగా 11, 9, 2, 4, 12, 10, 6, 8, 16, 14, 5, 7, 15 13 గడులలో వరుసగా అక్షరములన్నిటినీ లిఖించవలెను.

(ఈ క్రింది విధముగా)

1 అ క థ హ	2 ఉ జ ప	3 ఆ ఖ ద	4 ఊ చ ఫ
5 ఓ డ బ	6 ఌ ఝ మ	7 ఔ ఢ శ	8 ౡ ఞ య
9 ఈ ఘ న	10 ౠ జ భ	11 ఇ గ ధ	12 ఋ చ వ
13 అః త స	14 ఐ ఠ ల	15 అం ణ ష	16 ఏ ట ర

పై చక్రమునందలి 1, 2, 5. 6 గడులను సిద్ధకోష్ఠ మనియు 3, 4, 7, 8 గడులను సాధ్యకోష్ఠమనియు 11, 12, 15, 16 గడులను అరికోష్ఠ మనియు వ్యవహారించెదరు. నాల్గు మూలలలోను ప్రతిమూలకు కలిగియున్న నాల్గుగడులను ఓకకోష్ఠముగా వ్యవహరించవలెను. వీనిలో సాధకుని

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

నామాక్షరము (మొదటి) ఏ గడియందున్నదో, ఆ గడినుండి మంత్ర ప్రథమాక్షరమున్న గడివరకు లెక్కించగా నైన సంఖ్యను 4చే భాగించగా శేషము 1 యైన సిద్ధము. 2. సాధ్యము 3. సుసిద్ధము ० అరి అని తెలియవలెను.

సిద్ధారి చక్రము నందక్షరములను పై విధముగా లిఖించిన పిమ్మట సాధకుని నామప్రథమాక్షరముగల కోష్టము సిద్ధకోష్టముగాను, అటుపిమ్మట వరుసగా సాధ్యసుసిద్ధ అరికోష్టములుగా జెప్పబడినవి ఇది మతాంతరమైనను బహుజనాచరణీయముగా నున్నది. సిద్ధకోష్టమునందలి నాల్గుగడులలోను సాధకనామ ప్రథమాక్షరమున్న గడి సిద్ధ సిద్ధము. దాని తరువాత వరుసగా గల గడులు సిద్ధసాధ్యము. సిద్ధ సుసిద్ధము, సిద్ధారి అని గ్రహించదిగియున్నది.

సిద్ధసిద్ధము	సిద్ధసాధ్య	సాధ్యసిద్ధ	సాధ్య సాధ్య
సిద్ధారి	సిద్ధసుసిద్ధ	సాధ్యఅరి	సాధ్యసుసిద్ధ
అరిసిద్ధ	అరిసాధ్య	సుసిద్ధసిద్ధ	సుసిద్ధసాధ్య
అరి అరి	అరి సుసిద్ధ	సుసిద్ధఅరి	సుసిద్ధసిద్ధ

శ్లో॥ సిద్ధః సిద్ధ్యతి కాలేన సాధ్యస్తు జపహోమతః।
సుసిద్ధోగ్రహ మాత్రేణ అరిర్మూలా నికృంతతి॥

సిద్ధకోష్టమునందలి అక్షరములు మొదటగల మంత్రములు, కొంత కాలమైన పిమ్మట, సాధ్య కోష్టమంత్రములు జపహోమాదుల వలనను సుసిద్ధకోష్ట మంత్రము గ్రహించినంత మాత్రముచేతను, ఫలవంతములు కాగలవు. అరికోష్టమంత్రం వంశమును మూలసహితంగా నశింపజేయగలదు

శ్లో॥ సిద్ధార్ణాః బాంధవాః ప్రోక్తా సాధ్యాస్తే సేవకాః స్మృతా।
సుసిద్ధాః పోషకా జ్ఞేయాః శత్రవోఘాతకామతాః॥
జపేనబంధుః సిద్ధః స్యాత్సేవకోఽధిక సేవయా।
పుష్ణాతి పోషకోఽభీష్టం ఘాతకోనాశయేద్ధ్రువమ్॥

సిద్ధకోష్ట మంత్రములు బంధువులవలె నుండగలవు. సాధ్యకోష్ట మంత్రములు సేవకులవలె నుండగలవు. సుసిద్ధకోష్ట మంత్రములు సాధకుని అభీష్టములను పోషించి శీఘ్రఫలసిద్ధి నొసంగగలవు. అరికోష్టమునందలి మంత్రములు నిశ్చయముగా నాశన మొనర్చగలవు.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

శ్లో॥ సిద్ధః సిద్ధో యథోక్తేన ద్విగుణాత్సిద్ధ సాధ్యకః।
సిద్ధః సుసిద్ధో ఽర్ధజపాత్ సిద్ధారిర్హంతి బాంధవాన్॥

సిద్ధమగు మంత్రము కల్పమునందు దెలుపబడిన విధముగా జపించుటవలన సిద్ధించగలదు. సిద్ధ సాధ్య మంత్రము దెలుపబడిన సంఖ్యకంటె రెండింతలుగా జపించుటవలన ఫలసిద్ధి నొసంగగలదు. సిద్ధసుసిద్ధ మంత్రము జెప్పియున్న సంఖ్యయందు సగము జపించుటవల్ల సిద్ధించగలదు. సిద్ధారి మంత్రము బంధువులను జంపగలదు.

శ్లో॥ సుసిద్ధఃసిద్ధోఽర్ధ జపాత్ తత్సాధ్యోద్విగుణాధికాత్।
తత్సుసిద్ధో గ్రహాదేవ సుసిద్ధారి స్వగోత్రహా॥

సుసిద్ధ సిద్ధ మంత్రము తెలుపబడిన సంఖ్యయందలి సగము జపించుటచేతనే సిద్ధించగలదు. సుసిద్ధసాధ్యము రెండింతలుమాత్రము చేతను సిద్ధించగలవు. సుసిద్ధారిమంత్రము తనగోత్రమువారికి (దాయాదులకు) హానిచేయగలదు.

శ్లో॥ అరిసిద్ధః సుతాన్ హన్యాదరి సాధ్యస్తు కన్యకాః।
తత్సుసిద్ధస్తు పత్నీఘ్న స్తదరిర్హంతి సాధకమ్॥

అరిసిద్ధమంత్రము పుత్రులకు కీడుచేయగలదు. అరిసాధ్యమంత్రము పుత్రికలకు హానిదాయకము, అరిసుసిద్ధ మంత్రము భార్యను జంపగలదు.

శ్లో॥ ఏషుదోషేషు సర్వత్ర మాయాం కామ మథాపివా।
క్షిప్త్వా చాదౌ శ్రియందద్యాత్త ద్దూషణవిముక్తయే॥

సిద్ధారి చక్రమునందు, మంత్రము దూషితమైయున్న యెడల ఆ మంత్రమునకు మొదట హీం అను అక్షరమును గానీ క్లీం అను శ్రీం అను బీజమునుగానీ జేర్చి జపించినదోషము పరిహారము కాగలదు.

ఋణధన శోధనము

కులా కులచక్రము, సిద్ధారిచక్రములరీత్యా మంత్రము యోగ్యమైనదిగా నిర్ణయించిన పిమ్మట ఋణ, శోధన జరుపదగియున్నది

శ్లో॥ ఇంద్రర్క్ష నేత్రరవి పంచదశర్తు వేద।
వహ్న్యాయు థాష్ట నవభిర్గుణితాంశ్చ సాధ్యాన్॥

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

దిగ్భాగిరి శ్రుతి గజాగ్ని మునీషు వేద।
షడ్వహ్నిభిశ్చ గుణితానథ సాధకార్ణాన్॥
నామాక్షరా దకఠబా ద్గజ భక్త శేషం।
జ్ఞాత్వోభయోరధిక మూలయుతం ఋణంస్యాత్॥

పది రెండు నిలువురేఖలు, ఏడు అడ్డరేఖలు లిఖించిన యెడల అరువదియారు గడులేర్పడగలవు. ఇందు పైవరుసన గల పదునొకండు గడులలో సాధ్యాంకములను క్రింది వరుస పదునొకండు సాధకాంకములను వ్రాయవలెను. రెండవ వరుసలో క్రమముగా పదునారు అచ్చు అక్షరములను ఆ తరువాత మూడవవరుసలో "క" మొదలు "ట" వరకు నాల్గవవరుసలో "ఠ" మొదలు "ఫ" వరకు ఐదవ వరుసలో "బ" మొదలు హ వరకు వరుసగా అక్షరములన్నియు లిఖించవలెను. అటుపిమ్మట సాధకుని నామాక్షరము నందలి అచ్చులు హల్లులకుగల సాధకాంకముల మొత్తము గూడి 8చే భాగించగా మిగులు శేషముపై విధముగానే మంత్రమునందలి అక్షరములలోని అచ్చు హల్లులకుగల సాధ్యాంకముల మొత్తము 8 చే భాగించగా మిగులు శేషములనుబట్టి ఋణధనములు నిర్ణయింపవలెను.

మంత్ర శేషమునకంటె సాధకశేషము పెద్దసంఖ్యయైన ఋణమగును. సాధకశేష సంఖ్యకంటె మంత్రశేషసంఖ్య అధికమైన ధనమగును. రెండును సమానమైన ఉత్తమము. ధనసంఖ్యవలన ఆలస్యముగా సిద్ధించగలవు. ఋణ సంఖ్యవలన శీఘ్రసిద్ధినీయగలదు. శేషము శూన్యమైన మృత్యుప్రదము.

14	27	2	12	15	6	4	3	8	8	9
అఆ	ఇఈ	ఉఊ	ఋౠ	ఌౡ	ఎఏ	ఐ	ఒఓ	ఔ	అం	అః
క	ఖ	గ	ఘ	ఙ	చ	ఛ	జ	ఝ	ఞ	ట
ఠ	డ	ఢ	ణ	త	థ	ద	ధ	న	ప	ఫ
బ	భ	మ	య	ర	ల	వ	శ	ష	స	హ
10	1	7	4	8	3	7	5	4	6	3

ప్రక్క చక్రమును జూచుటకుదాహరణము :

"నాగేంద్రవర్మ" అను సాధకుడు "ఐం హ్రీం క్లీం" అను త్ర్యక్షరీ మంత్రమును

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

జపించుటకు ఋణధన శోధనజేయవలెనన్న సాధకుని నామ మందలి అచ్చులను హల్లులను వేరుబరచి వాటికి సాధకాంకములను (క్రింద వరుసలోనివి) వేసి కూడవలెను.

న, ఆ, గ, ఏ, మ, ద, ర, వ, ర, మ వీటికి సాధకాంకములు 4+10+7+3+7+7+8+7+8+7=68 దీనిని 8చే భాగించగా

8) 68 (8
64
4 శేషము (సాధక శేష సంఖ్య)

మంత్రమునందలి అక్షరమును కూడా అచ్చులు హల్లులు వేరుబరచి సాధ్యాంకములను (పై వరుసలోనివి) వేసి కూడగా. ఐ, మ, హ, ర, ఈ, మ, క, ల, ఈ, మ వీటికి వరుసగా సాధ్యాంకములు 4+2+9+15+27 +2+14+6+27+2=108 దీనిని 8 చే భాగించగా 108÷8

8) 108 (13
104
4 శేషము (మంత్ర శేష సంఖ్య)

రెండు శేష సంఖ్యలు సమానమగుట వలన ఉత్తమమైనదిగా నిర్ణయించవలెను. అట్లుగాక సాధకుని గణితమందలి శేషము హెచ్చు సంఖ్యయైన ధనమగును. ఇది ఆలస్యముగ సిద్ధించగలదు. మంత్రగణితమునందలి శేష సంఖ్యయే పెచ్చుగానున్న ఋణముకాగలదు. ఇది శీఘ్రసిద్ధి ప్రదము

యోగ్య కాలనిర్ణయము

శ్లో॥ నింద్యాది ష్వపి కాలేషు దీక్షోక్తా గ్రహణేశుభా
సూర్యగ్రహణ కాలేనస మానో నాస్తి భూతలే ।
తత్ర యద్యత్కృతంసర్వ మనంత ఫలదంభవేత్॥

యోగ్యముకాని దినముల యందైనను గ్రహణము కలిగిన సమయము తటస్థించిన, ఆ సమయమందు మంత్రోపదేశము శుభప్రదము కాగలదు. సూర్యగ్రహణ సమయమును మించిన యోగ్య సమయ మీ భూమియందు మరొకటి యుండదు. ఈ సమయమునం దాచరించిన సర్వకర్మలు అనంత ఫలదాయకములు కాగలవు.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

శ్లో॥ రవి సంక్రమణేచైవ పుణ్యారణ్యవనేషుచ।
పుణ్యతీర్థే కురుక్షేత్రే దేవీపీఠ చతుష్టయే।
ప్రయాగే శ్రీగిరౌ కాశ్యాం కాలాకాలం న శోధయేత్॥

రవి సంక్రమణము (సూర్యుడు ఏదైనను రాశిని ప్రవేశించు కాలము వీనిలో మకర, కర్కాటక రాశులు చాలా యోగ్యము)

పుణ్యప్రదములైన అరణ్యములు, వనములు, తీర్థములు, కురుక్షేత్రం దేవపీఠ చతుష్టయము, ప్రయాగ, శ్రీశైలము, కాశీక్షేత్రము, వీనియందు కాలమును గురించి విచారించకనే మంత్రోపదేశము నందవచ్చును.

శ్లో॥ దేవీ బోధం సమారభ్య యావత్స్యా న్నవమీతిథిః।
శృతాతాసు బుధైర్దీక్షా సర్వాభీష్ట ఫలప్రదా॥
అశోకాఖ్యాష్టమీచైవ రామాఖ్యానవమీ తథా।
బోధనేచైవ దీక్షాయాః కాలాకాలం న శోధయేత్॥

శరదృతువు ప్రారంభమునందుగల తొమ్మిది దినములందు (దేవీ నవరాత్రులు), కార్తీకశుద్ధ ఏకాదశీయందు, అశోకాష్టమి (చైత్రశుద్ధ అష్టమి శ్రీరామనవమి దినములందు కాలము యోగ్యమగునా లేదా అని విచారించ కనే మంత్రదీక్ష నొందవచ్చు.

శ్లో॥ శిష్యానాహూయ గురుణా కృపయా దీయతే యదా।
తదా లగ్నాదికం కించి న్న విచార్యం కథం చన॥
సర్వేవారాగ్రహాః సర్వే నక్షత్రాణి చ రాశయః।
యస్మిన్నహని సంతుష్టో గురుః సర్వేశుభావహాః॥

గురువు శిష్యుని యందుగల వాత్సల్యమువలన కృపతో బిలచి మంత్రోపదేశ మిచ్చినప్పుడు లగ్నాది యోగ్యాయోగ్యములను విచారించ వలసి నపనిలేదు. గురువు సంతసించిన దినమందు గ్రహనక్షత్ర రాశ్యాత్మకమైన కాలము శుభప్రదమై యుండగలదు.

శ్లో॥ సంతుష్టేచ గురౌయస్య సంతుష్టాః సర్వదేవతాః।
గురుం సంతోషయేద్భక్త్యాద్వయమేవ తథాభవేత్॥

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

గురువు సంతోషము జెందుటవల్ల సర్వదేవతలు సంతోషపడగలరు. కావున ప్రయత్న పూర్వకముగా గురుదేవుని సంతోషపెట్టుట సాధకుని కవశ్య కర్తవ్యము.

శ్లో॥ విధవాయాః సుతాదేశాత్ కన్యాయాః పితురాజ్ఞయా।
నాధికారః స్వతో నార్యా భార్యాయా భర్తురాజ్ఞయా॥

స్త్రీలు తమంతతాముగా స్వతంత్రించి గురూపదేశము నందకూడదు. కన్యలు తండ్రి అనుమతి నందియు, భార్య భర్త ఆజ్ఞగైకొనియు, భర్తృ విహీనుల గువారు కొడుకుల అనుమతితోడను మంత్రోపదేశము నంద దగియున్నది.

మంత్రోపదేశమిచ్చుటకయోగ్యులు

శ్లో॥ అశాస్త్రీయోపదేశంతు యోగృహ్ణాతి దదాతియః॥
భుంజాతే తావుభౌ ఘోరాన్నరకా నేకవింశతిః॥

ఆశాస్త్రీయమగు పద్ధతులద్వారా మంత్రము నుపదేశదేశించు వాడు, అట్టి పద్ధతుల ద్వారా మంత్రము నుపదేశము బొందువాడు (గురు–శిష్యులు) వీరిద్దరుకూడా ఇరువదొక్క నరకములందు పడగలరు. కావున శిష్యుడు గురువుయొక్క యోగ్యత పరీక్షించిన పిమ్మటే ఉపదేశమునకు గడంగుట ముఖ్యము.

శ్లో॥ పితుర్మిత్రం నగృహ్ణీయాత్తథామాతామహస్యచ।
సోదరస్య కనిష్ఠస్య వైరి పక్షాశ్రి తస్యచ॥

తండ్రి, తల్లి తండ్రి, మేనమామ, తమ్ముడు, శత్రుపక్షమునందున్న వారి వలన యెన్నటికీ మంత్రోపదేశము నందకూడదు.

శ్లో॥ యతేర్దీక్షా పితుర్దీ క్షా యాదీక్షావన వాసినః।
వివిక్తాశ్రమిణో దీక్షా నసా కల్యాణ దాయకా॥

యతులు (సన్యాసులు), పితృసమానులు (జ్ఞాతులు), వనవాస మొనర్చువారు, ఒక ఆశ్రమము అంటూ లేకయుండు వారు మంత్రోపదేశ మిచ్చుట కనర్హులు. వారిచ్చిన మంత్రములు శుభప్రదము కాజాలవు.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

శ్లో॥ న పత్నీం దీక్షయేద్భర్తా న పితా దీక్షయేత్సుతాన్॥
నపుత్రంచ తథాభ్రాతా భ్రాతరంనచదీక్షయేత్॥

భర్త భార్యకు, తండ్రి తన కొడుకులు, కూతుళ్ళకు అన్న తమ్మునికి మంత్రోపదేశము జేయకూడదు.

శ్లో॥ స్త్రియః శూద్రాదయశ్చాపి బోధనీయా హితా హితమ్।
తథార్హా మాననీయాశ్చ నార్హంత్యాచార్యకంక్వచిత్॥

స్త్రీలు, శూద్రులు మంచిచెడ్డలు బోధించిన వినవచ్చునుగానీ, వారిచే మంత్రోపదేశమందుట నిషేధము.

శ్లో॥ గురుత్యాగా ద్భవేన్మృత్యుః మంత్రత్యాగాద్దరిద్రతా।
గురుమంత్ర పరిత్యాగా ద్రౌరవం నరకం వ్రజేత్॥

యోగ్యుడైన గురువును ఏ కారణము చేతకూడా త్యజించకూడదు. అట్లుచేసిన మృత్యువు కల్గును. మంత్రమును కారణము లేకుండా వదలి వేయకూడదు. మంత్రత్యాగి దరిద్రుడు కాగలడు. గురు మంత్రములను విడచినవాడు రౌరవ నరకమును నందగలడు.

శ్లో॥ జ్ఞాన హీనో గురుస్త్యా జ్యో మిథ్యావాదీ విడంబకః
స్వవిశ్రాంతిం నజానాతి పరశాంతిం కరోతి కిమ్॥

గురువు కారణాంతరములచే మహా పాపియైనను దోషము గల వాడైనను. దైవనింద యొనర్చి నాస్తికుడైనను అట్టి గురువుచే నీయబడిన మంత్రమును పరిత్యజింపవలెను.

శ్లో॥ గృహీత మంత్ర స్త్యక్తవ్యో గురుశ్చేద్దోషసంయుతః
మహాపాతక యక్తోవా పునశ్చేద్దేవ నిందకః॥

గురువు కారణాంతరములచే మహా పాపియైనను దోషము గల వాడైనను దైవనింద యొనర్చి నాస్తికుడైనను అట్టిగురువు చేనీయబడిన మంత్రమును పరిత్యజింపవలెను.

గురులక్షణమ్

శ్లో॥ దేవతోపాస కశ్శాంతో విషయేష్వతి నిస్పృహః
అధ్యాత్మ విద్బ్రహ్మావాదీ వేదశాస్త్రార్థ కోవిదః॥

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

ఉద్ధర్తుంచైవ నంహర్తుం సమర్థో బ్రాహ్మణోత్తమః।
అభిజ్ఞో యంత్ర మంత్రాణాం మర్మ వేత్తారహస్యవిత్॥
పురశ్చరణ కృచ్ఛుద్ధో మంత్రసిద్ధః ప్రయోగవిత్।
తపస్వీ సత్యవాదీచ గృహస్థో గురురుచ్యతే॥

దేవతోపాసకుడు, శాంత స్వభావముగలవాడు, ప్రాపంచిక విషయము లందు ధ్యాసలేనివాడు, ఆధ్యాత్మిక విషయాసక్తుడు, బ్రహ్మజ్ఞానముగలవాడు వేదశాస్త్రములయొక్క అర్ధముబాగుగా దెలిసినవాడు, దేనినైనను ఉద్ధరించుటకు సంహరించుటకు సమర్ధతగలవాడు, బ్రాహ్మణుడు, యంత్ర తంత్ర రహస్యముల నన్నిటినీ దెలిసినవాడు, పురశ్చరణ యొనర్చి మంత్రసిద్ధి నంది యున్నవాడు, మంత్రాదులను ప్రయోగించుట నెరిగియున్నవాడు, తపస్వి సత్యవాక్కుల బల్కువాడు, గృహస్థాశ్రమము నందున్నవాడు. ఈ లక్షణముల నున్నట్టివాడు గురువుగా నుండుటకు తగినవాడు.

శ్లో॥ ఏ తల్లక్షణ సంపన్నో గురుస్సాక్షాత్పితామహః।
విరుద్ధ లక్షణోపేతో దూరతః పరివర్జయేత్॥

పైన పేర్కొనబడిన లక్షణములు గలట్టి గురువు సాక్షాత్ బ్రహ్మ దేవునితో సమానుడు. ఆ లక్షణములకు వ్యతిరేకమైన లక్షణములు కల వానిని వెనువెంటనే దూరముగా నుంచి వదలివేయవలెను.

శిష్యలక్షణమ్

శ్లో॥ శాంతో శుద్ధో వినీతశ్చ భక్తిశ్రద్ధా సమన్వితః।
కార్యశీలీ సమర్థశ్చ ప్రాజ్ఞో సచ్చరితో ధనీ॥
క్షమాది గుణ సంపన్నో కులీనో వినయా న్వితః।
ఏవమాది గుణైర్యుక్తః శిష్యోభవతి నాన్యథా॥

పరిశుద్ధమైన అంతరంగముతో కూడి వినీతుడై, శాంత స్వభావము, గల్గి, భక్తిశ్రద్ధాసమన్వితుడై, కార్యశీలత, సమర్థత్వము ప్రాజ్ఞత్వము, సచ్చరిత్ర, క్షమ దయాది సద్గుణములు, కులీనత్వము, వినయ వివేకములు, ధనసమృద్ధి మొదలగు లక్షణములు కలిగియున్నవాడు శిష్యుడుగా నుండుటకు యోగ్యుడు.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

శిష్యుడు క్షేత్రమువంటివాడు, గురువు కర్షకుడు, మంత్రము బీజము వంటిది. కావున కర్షకుని కష్టమునకు బీజ విన్యాసము యొక్క సార్థకతకు ప్రధానమైనది. యోగ్యమైన క్షేత్రము. కాబట్టి యోగ్యుడైన శిష్యుడు లభించుట చాలా దుర్లభము. ప్రతివాడు మంత్రోపదేశమున కర్హుడుకానేరడు. విద్యయందలి వ్యామోహమున కన్నను గురుభక్తి, దయాపరత్వము, పరోపకార పరాయణత, జాలి, కరుణ, మొదలగు గుణములున్న వాడే మంత్రోపదేశము నందుటకు యోగ్యుడు.

సాధకుని లక్షణమ్

శ్లో॥ సత్కర్మనిరతో జ్ఞానీ ధర్మాఽధర్మ వివేచకః।
యోగాభ్యాస కళాభిజ్ఞో యోగవాన్ సమదర్శనః॥
వేత్తా సకల ధర్మాణాం శాస్త్రేషు పరినిష్ఠకః।
క్షమీకృపాళుర్మధువాక్ సుముఖ స్సౌమ్యదర్శనః॥
అనిద్రశ్చ సముద్యోగీ శాంతాత్మా పరతోషకృత్।
ఇత్యాది గుణయుక్తో యస్సాధకః పరమోత్తమః॥

సత్కర్మలను నిత్యము నాచరించువాడు, ధర్మాధర్మములను దెలిసిన వాడు, యోగాభ్యాస మొనర్చియందలి మెలకువలు గ్రహించినవాడు, అన్నిటి యందు సమమైన బుద్ధిగలవాడు, శాస్త్రములయందు నిష్ణాతుడు, క్షమ, కృప కల్గియున్నవాడు. మెల్లగా మాట్లాడువాడు, మంచివాక్కులు గల్గి చూచుటకు సౌమ్యముగా కనుపించువాడు, నిద్రను జయించి పనులయందు నేర్పు గలిగిన వాడు, శాంతమైన స్వభావముకల్గి ఇతరులను సంతోషబరచువాడు, సాధకుడై యున్న విశిష్టత్వము చేకూరును. అనగా పై గుణములన్నియు మంత్రయంత్ర తంత్రములను సాధించు వాని కుండవలయును.

శ్లో॥ గురుశిష్యా వుభౌ మోహా దపరీక్ష్య పరస్పరమ్।
ఉపదేశం దదన్గృహ్ణన్ ప్రాప్నుయాతాంపిశాచతామ్॥

గురువుశిష్యుని, శిష్యుడు గురువుని తప్పక పరీక్షించుకొనవలెను. ఏ కారణములచేతనైన వారిరువురు ఒకరినొకరు పరీక్షించుకొనక ఉపదేశ మిచ్చుట-పుచ్చుకొనుట జరిగినయెడల, ఆ గురు శిష్యులిరువురు పిశాచత్వము నందగలరు.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

దీక్షా ప్రాధాన్యత

శ్లో॥ దీక్షామూలం జపం సర్వం దీక్షామూలం వరంతపః॥
దీక్షామాశ్రిత్య నివసే ద్యత్రకు త్రాశ్రమే వసన్॥

జపమునకు మూలమైన ఆశ్రమము దీక్ష. తపమునకు దీక్షయే మూలము ఏ ఆశ్రమమందున్నను వానికి సంబంధించిన దీక్షనాశ్రయించే యుండవలెను. కావున దీక్ష చాలా ప్రధానమైనది.

శ్లో॥ అదీక్షితా యే కుర్వంతి జపపూజాదికాః క్రియాః॥
న భవంతి ప్రియే! తేషాం శిలాయాం న్యస్త బీజవత్॥

దేవి! దీక్షా విహీనస్య నసిద్ధిర్నచ సద్గతిః॥
తస్మాత్సర్వ ప్రయత్నేన గురుణా దీక్షితో భవేత్॥

(తస్మాద్దీక్షాం ప్రయత్నేన సదాకుర్యాచ్ఛ తాంత్రికాత్)

దీక్ష లేకుండా ఆచరించిన జపపూజాది కర్మలన్నియు రాళ్ళమీద జల్లిన గింజలు (మొలకలెత్తనట్లు) ఫలించనట్లుగ ఫలించవు. ఓదేవీ! దీక్షలేని వానికి సిద్ధిలేదు. పద్ధతియునుండదు. కావున తాంత్రిక, వైదిక కర్మలయందు విధిగా గురువుద్వారా దీక్షనుగైకొనవలెను.

శ్లో॥ కల్పే దృష్ట్వాతు మంత్రం వైయోగృహ్ణాతినరాధమః॥
మన్వంతర సహస్రేషు నిష్కృతిర్నైవ విద్యతే॥

అనేక కల్పములుగా రచించబడిన పుస్తకములందు జూచి (దీక్షా రహితుడై) మంత్రము ననుష్ఠించువాడు నరాధముడై వేయి మన్వంతరముల కాలమువరకు విద్యాజ్ఞానహీనుడై నిష్కృతిలేక పుట్టుచుండగలడు.

శ్లో॥ సద్గురోరాహితా దీక్షా సర్వకర్మాణి సాధయేత్॥

సద్గురునిద్వారా పొందబడిన దీక్ష సర్వకర్మలకు సాధన భూతము కాగలదు.

ఇతి మంత్రసిద్ధిర్నామ భువనేశ్వరీ కక్షపుటీ తంత్రే
ద్వితీయ ప్రకరణం సమాప్తమ్ః

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

మంత్రసిద్ధి

(తృతీయ ప్రకరణమ్)

ఈశ్వరోవాచ:-

శ్లో॥ గోప్యాద్గోప్యం ప్రవక్ష్యామి శ్రుణుష్వైకాగ్ర మానసాః।
సాధనాని చ మంత్రాణి యంత్ర తంత్రాణిశోభనే।
యస్య విజ్ఞానమాత్రేణ విజయస్స్యాత్స దానృణామ్॥

ఓ పార్వతీ! మంత్రములు యంత్ర తంత్రములు సాధించునప్పుడు రహస్యాతి రహస్యములైనయనేక విషయములు గ్రహించవలసి యున్నది. అవి అన్నియు ఇప్పుడు దెలుపుచున్నాను. స్థిరచిత్తవై వినుము. ఈ విషయములను గ్రహించినంత మాత్రముననే మానవుల కీవిద్యయందు విజయము లభించగలదు.

షట్కర్మలు

శ్లో॥ వశ్యమాకర్షణం చైవ స్తంభనం ద్వేషకర్మణి।
ఉచ్చాటం మారణం చైవ షట్కర్మాణి చ సాధనే॥

1) వశ్యము 2) ఆకర్షణము 3) స్తంభనము 4) విద్వేషము 5) ఉచ్చాటనము 6) మారణము అనునవి షట్కర్మలు మానవులు ముఖ్యముగా వీని ద్వారానే సాధనయందు తమ అభీష్టముల నేరవేర్చు కొనుచుందురు.

శ్లో॥ మోహనం శాంతికం చైవ పౌష్టికం సిద్ధిరుచ్యతే।
అవస్థా ఉప సంజ్ఞేయం వశ్యకర్మణి సర్వదా॥

మోహనము, శాంతికము, పౌష్టికము, సిద్ధ్యము, అను నాల్గు ఉప అవస్థలు వశ్యకర్మ యందుండగలవు.

శ్లో॥ క్షోభణం జృంభణం చైవ ఆతురం పీడనంతథా।
ఆకర్షే చతురవస్థా ప్రాప్తయే ద్గిరి పుత్రిణీ॥

క్షోభణము, జృంభణము. ఆతురము, పీడనము అను నాల్గు అవస్థలు ఆకర్షణకర్మయందు ప్రాప్తింపుచుండ గలవు.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

శ్లో॥ దీపనం ముగ్ధ మూఢం చ నిశ్చలాశ్చ వరాననా।
అవస్థాషు చతుర్విధం ప్రాప్తయేత్ స్తంభనకర్మణి॥

దీపనము, ముగ్ధము, మూఢము, నిశ్చలము అను నాల్గువిధములైన అవస్థలు స్తంభనకర్మయందు ప్రాప్తించగలవు.

శ్లో॥ ఉద్రేకావేశ తశ్చైవ ప్రతీకార ప్రభంజనం।
సంభవామి సదాదేవి సాధనే ద్వేషకర్మణి॥

ఉద్రేకము, ఆవేశము, ప్రతీకారము, ప్రభంజనము అను అవస్థలు ద్వేషకర్మలు సాధించునప్పుడు కలుగుచుండగలవు.

శ్లో॥ చంచలం చపలం చైవ గమాగమం భయాహ్వాయం।
ఉచ్ఛాటనే చతుర్విధ మన్యత్రో న్మాదమేవచ॥

చంచలము, చపలము, గమాగమము, భయములను, నాలుగవస్థలు ఉచ్చాటన కర్మయందు కలుగుచుండగలవు. ఉన్మాదమను ఆవస్థకూడా సంభవించుటకలదు.

శ్లో॥ దేహజాద్యం కృశత్వం చాపస్మారం నై ధనంస్మృతః।
అవస్థా చతురోపేతం మృత్యుకర్మణి సర్వదా॥

దేహజాద్యము, కృశత్వము, అపస్మారము, మరణము అను నాలుగవస్థలు మారణ కర్మయందెల్లప్పుడు సంభవింపుచుండ గలవు. ఈ ఇరువది నాలుగు ఉపావస్థలు ఆయాకర్మలయందు వాటి వాటి పేర్లకు తగినవిధముగా ప్రధాన కర్మయొక్క బలము ననుసరించి ఫలితము నొసంగుచుండగలవు.

శ్లో॥ దీక్షా పూర్వక సంకల్పం సుదృఢం నగపుత్రికా।
పూజయిత్వా గణేశం చ గురోర్వందన పూర్వకం॥
శక్తించ ప్రార్థయేత్పశ్చాత్ పూజయేత్కులదేవతాం।
రక్షార్థం బంధనం కృత్వా మంత్ర యంత్రాణి సాధయేత్॥

ఓ నగపుత్రికా! ముందుగా దీక్షా స్వీకారమును గావించి పిమ్మట సాధింపవలసిన కార్యమును గురించి ధృఢమైన సంకల్పముగావించవలెను. తదుపరి విఘ్ననాశనుడగు గణేశుని గురువందన పూర్వకముగా పూజించి తన కుల దేవతలను. పూజించి, తనయొక్క రక్షణ కొరకు దిగ్బంధనము

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

గావించుకొని, అటు పిమ్మటమంత్ర యంత్ర తంత్రాది కర్మల సాధించుటకుప క్రమింపవలెను.

శ్లో॥ ఏకేన సాధయే త్కర్మ ఉత్తమం సిద్ధి దాయకమ్।
ద్విత్వేన మధ్యమం ప్రోక్తం వర్జయే దహుసంజ్ఞికమ్॥

సాధకుడు తానొక్కడే అన్నిపనులు చేసికొనుచు సాధించుకర్మ ఉత్తమ మనబడి సిద్ధిదాయకము కాగలదు. తనతోపాటు మరొకరిని సహాయమున కుంచుకొని సాధించుట మధ్యమము, అట్లుగాక అనేక మందితో కూడిన ఈ విద్యాసాధన నొనర్చుటకూడదు. విపత్తులు సంభవించగలవు.

శ్లో॥ కర్మభోక్తా భవేజ్జీ వీతత్కర్మా దైవనిర్ణయం।
శుభాఽశుభ ఫలజ్ఞానం కాలేన దర్శయేద్భువి॥
కాలచేష్టాం సదాలోక్య సర్వత్ర విజయంభవేత్॥

జీవులు తాము చేసిన కర్మల యొక్క ఫలితములనే తిరిగి (ఈ జన్మ యందు) అనుభవింపు చుండెదరు. ఎవరికి ఏ కర్మ ఫలితము ఏ రూపంగా అనుభవమునకు వచ్చునో నిర్ణయించునది దైవము. మానవుల ఇష్టాఇష్టముల ననుసరించి వారికి సంభవించు సుఖదుఃఖము లేర్పడవు. పరమేశ్వరుడు వారి వారి కర్మలను కాలము నందలి క్రియా విశేషముల ద్వారా ముందుగా సూచింపుచుండగలడు. అందు వలన సాధకులు కాలము యొక్క చేష్టలను (శకునములను) గమనించి, అవి శుభదాయకముగా నున్నప్పుడే సాధన కుపక్రమించవలెను. లేనిచో కష్టములు ప్రాప్తించగలవు.

షట్పల్లవములు

శ్లో॥ షట్పల్లవాదికం ముఖ్యం సాధనే వరవర్ణినీ।
అధునా తత్ప్రవక్ష్యామి క్రమేణైవ విభావ్యతామ్॥

ఓ పార్వతీ! సాధనయందు షట్పల్లవముల నునవి చాలాముఖ్యమై యున్నవి ఇప్పుడా పల్లవములను గురించి సమగ్రముగా దెల్పుచున్నాను. సావధానముగా బుద్ధిని స్థిరపరచి ఆలకించవలసినది.

శ్లో॥ షట్పల్లవాఽష్ట ప్రయోగా స్సర్వ సాధారణామనోః।
పల్లవాశ్చ ప్రయోగాశ్చ బహవ స్సంతివై సతీ॥

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

ప్రధాన మంత్రాదికములకు షట్పల్లవ ప్రయోగము, అష్టప్రయోగము సర్వసామాన్యమైయున్నవి. ఓ సతీ! పల్లవములు వాని ప్రయోగములు అనేక ములుగా నున్నవి.

శ్లో॥ నమో వషట్చ ఖే ఖే హుం వౌషట్చ ఫడిత్యపి।
ఏతే షట్పల్లవాః ప్రోక్తాః షట్ప్రయోగే ఫలం శృణు॥

నమః, వషట్, ఖే ఖే, హుం, వౌషట్, ఫట్ అనునని షట్పల్లవములు ఇక వీనిని ఆరు విధములైన కర్మలయందు ఉపయోగించుటవల్ల కలుగు ఫలమును జెప్పెదను వినుము.

శ్లో॥ నమస్సంప ద్వషద్వశ్యే వౌష డాకర్షణే తథా।
హుంద్వే షే చ ఫడూచ్చాటే ఖే ఖే చ మారణంవిదుః॥
స్వాహా పుష్టికరంచేతి పల్లవాగ్రే నిగద్య తే॥

"నమః" అను పల్లవము సంపద కొరకు సాధించు కర్మ యందున
"వషట్" అను పల్లవము వశ్య కర్మలందు
"వౌషట్" అను పల్లవము–ఆకర్షణ కర్మలందు
"హుం" అను పల్లవము–విద్వేషణ కర్మలందు
"ఫట్" అను పల్లవము–ఉచ్చాటన కర్మలయందు
"ఖే ఖే" అను పల్లవము–మారణ కర్మలయందు

"స్వాహా" అనునది పల్ల వాగ్రములకు జేర్చిన పుష్టిదాయకము కాగలదు. ఆయా కర్మలను సాధించునప్పుడు కర్మ విశేషము ననురించి ఈ పల్లవములను మంత్రమునందు (ఆది మధ్యాంతములలో) సంధించుట వలన కార్యసిద్ధి శీఘ్రముగా కాగలదు.

షట్కర్మాధి దేవతలు

శ్లో॥ సరస్వతీ రతీ చైవ లక్ష్మీ జ్యేష్ఠా తథైవచ।
దుర్గాచ కాళికా ప్రోక్తా వశ్యాద్యా ద్యధి దేవతాః॥

షట్కర్మలకు పల్లవములతో బాటుగా ప్రతి కర్మకు ఆ కర్మాధిష్ఠానమైన దేవతలు గలవు. 1) వశ్య–కర్మకు సరస్వతియు 2) ఆకర్షణ కర్మకు రతీదేవీయు 3) స్తంభన కర్మకు లక్ష్మీదేవియు 4) విద్వేషణ కర్మకు జ్యేష్ఠాదేవియు

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

5) ఉచ్చాటన కర్మకు దుర్గాదేవియు 6) మారణ కర్మకు కాళికయు దేవతలుగా పేర్కొనబడిరి.

శ్లో॥ మంత్రే తంత్రే తథాయంత్రే విన్యసేచ్ఛక్తి దేవతాం।
కర్మాదౌ పూజయే చ్ఛక్తిం మంత్రయం త్రేషు సర్వదా॥

మంత్రమునందు, యంత్రమునందు, తంత్రమునందు తత్తదధిష్ఠిత మైన శక్తిని కూర్చి కర్మలను సాధించవలెను. ఆదియునుగాక కర్మ ప్రారంభము నందు ఆ కర్మకు సంబంధించిన శక్తిని పూజించుట చాలా ముఖ్యము.

శ్లో॥ శక్తిహీనా ధ్భ వేన్మంత్రం నిష్ఫలం యాతిసాధకమ్।

శక్తి సంపుటము గావింపకుండా జపించుమంత్రము సాధకునికి ఫలితము నొసంగుటకు శక్తిలేక యుండును.

శ్లో॥ వశ్యే చపల్లవా త్పూర్వే పల్లవాంతే చ కర్షణం।
బీజాంతే స్తంభనం ప్రోక్తం బీజాదౌ ద్వేషణం తథా
ఉచ్ఛాటే మంత్రగర్భేచ ఆదిమధ్యాంతమారణం।
సంపుటీకరణం చైవ కర్మాధి దేవతాం విదుః॥

వశ్యకర్మయందు పల్లవమునకు ముందుగాను (తరువాత పల్లవము) ఆకర్షణ కర్మయందు పల్లవమునకు తరువాత, స్తంభవ కర్మయందు బీజాక్షర మునకు తరువాతను, విద్వేషణ కర్మయందు బీజాక్షరమునకు ముందుగాను, ఉచ్చాటన కర్మయందు మంత్రగర్భమునందు, మారణకర్మ యందు మంత్రము నకు మొదట మధ్య చివరలయందు ఆయా కర్మల ఆధి దేవతలను సంపుటి చేయవలెనని దెలియవలెను.

శ్లో॥ ఏకాక్షరీ ద్వ్యక్షరీ చ త్ర్యక్షరీ చ మతఃపరం।
వినా పల్లవశక్తీని సిద్ధి రేవ నసంశయః॥

ఏకాక్షరీ మంత్రము, రెండక్షరములేగల మంత్రము, మూడక్షరములు గలిగిన మంత్రము, పల్లవములు అధిదేవతలను సంపుటి చేయకపోయినను సిద్ధించగలవు. సందేహములేదు.

శ్లో॥ పల్లవం ప్రాణ మిత్యాహు ర్దైవతం జీవసంజ్ఞికం।
ప్రాణజీవ సమాయుక్తం సాధయే న్మంత్రపారగాః॥

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

సాధనయందు పల్లవము ప్రాణమువంటిది. అధిదైవత జీవము వంటిది. కావున ప్రాణజీవ సహితముగా మంత్రవేత్తలు సాధన చేయుట ఉచితము.

శ్లో॥ యద్య త్సాధిత కార్యాణి చింతయే ద్బుద్ధిమానసైః।
వాసనోయ మితిఖ్యాతా సర్వ కార్యేషు సర్వదా॥

సాధింపవలసిన కార్యమును (దాని ఫలరూపమును), వాక్కాయ కర్మల చేత మనోబుద్ధులచేత భావనచేయుచు సాధనయొనర్చుట "వాసన" యనబడును. ఇది అన్ని వేళలయందు. అన్ని కార్యములందు శీఘ్రసిద్ధి నొసంగుటకు తోడ్పడగలదు.

శ్లో॥ సాధ్యనామం న్య సేద్గర్భే సగోత్రై ర్మాతృనామభిః।
పల్లవైశ్చ సమాయుక్తం ప్రజపేన్మూల మంత్రకమ్।
బ్రహ్మణైవ నిరోధస్యా త్సద్యస్సిద్ధ్యతి నిశ్చయమ్॥

సాధ్యవ్యక్తి యొక్క నామమును అతని తల్లి పేరుతో సహా గోత్రయుక్తముగా మంత్ర గర్భమునందు జేర్చి పల్లవములతో కూడా మూలమంత్రమును జపించుటవల్ల బ్రహ్మదేవుడే అడ్డుపడినను సిద్ధికలుగుట నిశ్చయము.

శ్లో॥ సాధ్యస్య కంఠయేత్పాశం బధ్వాంకు శేన తాడయేత్।
ఇతిధ్యాత్వా జపంకుర్యాత్సిద్ధిరేవ నసంశయః॥

సాధ్యవ్యక్తి యొక్క కంఠమును మంత్రదేవతపాశముచే బంధించి అంకుశము చేత అతని శిరముపై పొడుచుచున్నట్లుగా ధ్యానము (భావన), గావింపుచు జపము చేసిన యెడల, సిద్ధికలుగదను సంశయముతో బని యుండదు. యెట్టి కార్యమైనను ఫలప్రదము కాగలదు.

శ్లో॥ ఋతుధర్మ ప్రకారేణ షష్ఠకర్మాణి సాధయేత్।
నిరాటంకా ఫలప్రాప్తం రహస్యం మనుభాషితమ్॥

వశ్యాది ఆరు కర్మలను వాటికి దెలుపబడిన ఋతు కాలములనను సరించి కొనసాగించిన యెడల, ఆటంకములు లేకుండా ఫలప్రాప్తి యొన గూడగలదు. ఈ నా వాక్యములు చాలా రహస్యముగా దెలియవలెను.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

షట్కర్మల యొక్క ఋతుకాలములు

శ్లో॥ వసంత గ్రీష్మ వర్షే చ శిశిరం చ ఋతుఃపర।
శరదృతౌ హేమంతే ప్రత్యహం క్రమ వర్తతే॥

వసంత ఋతువు, గ్రీష్మఋతువు, వర్షఋతువు, శిశిర ఋతువు, శరదృతువు, హేమంత ఋతువు అనునవి ప్రతిదినము సూర్యోదయకాలము నుండి క్రమముగ వర్తింపుచుండగలవు.

ఒక దినమునకు 60 ఘడియల (24 గం॥) కాలప్రమాణము ఋతువులు ఆరు గావున 60 ఘడియలను ఆరు ఋతువులకు సమముగా పంచిన, ఒక ఋతువునకు 10 ఘ॥ల (4 గం) కాలమగును. సూర్యోదయము 6గం॥ అయిన యెడల అచ్చటినుండి 4 గం. కాలము అనగా ఉదయం 10 గం॥ వరకు వసంత ఋతుకాలము. 10 గం॥ల నుండి మధ్యాహ్నం 2 గం॥ వరకు గ్రీష్మఋతు కాలము. 2 గం॥ల నుండి సాయంత్రము 6గంటల వరకు వర్షఋతుకాలములు. 6 గంటలనుండి రాత్రి 10గంటల వరకు శిశిర ఋతుకాలములు. 10 గంటలనుండి రాత్రి 2 గంటలవరకు శరదృతు కాలము. 2గంటలనుండి ఉదయం 6గంటలవరకు హేమంత ఋతుకాలము.

శ్లో॥ శుక్ల ప్రతిపదారభ్య పంచ పంచ దినానిచ।
వసంతాద్యా ఋతుర్జ్ఞేయా శర త్షష్ఠమ సంజ్ఞి కా॥

ప్రతి మాసమునందు శుద్ధ (శుక్ల పక్ష) పాడ్యమి మొదలుకొని ఐదు దినములోక ఋతువుగా దెలియవలయును. ఆరవపంచకమునందు శరదృతువు ప్రాప్తించగలదు. అనగా:- శుక్ల పాడ్యమి, విదియ, తదియ, చవితి, పంచమిలు, వసంత ఋతువునకు జెందినవి. షష్ఠి, సప్తమి, అష్టమి నవమి, దశమిలు గ్రీష్మఋతువునకు జెందినవి. ఏకాదశి, ద్వాదశి, త్రయోదశి చతుర్దశి, పూర్ణిమలు, వర్షఋతువునకు చెందినవి. కృష్ణపక్ష పాడ్యమి, విదియ, తదియ, చవితి, పంచమీలు, శిశిర ఋతువునకు సంబంధించినవి. షష్ఠి సప్తమి, అష్టమి, నవమి, దశమీలు హేమంత ఋతువునకు సంబంధించినవి. ఏకాదశి, ద్వాదశి, త్రయోదశి చతుర్దశి, అమావాస్యలు శరదృతువునకు సంబంధించినవి.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

శ్లో॥ ఋతుమేకం ద్వయోర్మాసే చైత్రాద్యాచ యథాక్రమమ్।
వసంత గ్రీష్మ వర్షాణి శరద్హేమంత శిశిరాః॥

ఒక సంవత్సరమునకు గల పది రెండు మాసములలో చైత్రాది క్రమముగా రెండేసి మాసములు ఒక ఋతువుగా వరిగణించబడుచున్నవి. చైత్ర వైశాఖములు వసంత ఋతువుగాను, జ్యేష్ఠాషాఢములు గ్రీష్మఋతువుగాను, శ్రావణ భాద్రపదములు వర్ష ఋతువుగాను, ఆశ్వీయుజ కార్తీకములు శరదృతువుగాను, మార్గశిర పుష్యములు హేమంత ఋతువుగాను, మాఘ ఫాల్గుణములు శిశిరఋతువుగాను గ్రహింపవలెను.

శ్లో॥ వసంతే వశ్యకార్యాణి హేమంతే కర్షణాని చ।
శిశిరంస్తంభనంజ్ఞేయం గ్రీష్మేచ ద్వేషణంతథా॥
వర్షే చోచ్చాటనం విద్యాత్ శరత్కాలేచ మారణం।
సర్వేషు ఋతుకాలేషు సాధయే న్మోక్షకర్మణిః॥

వసంత ఋతుకాలమునందు వశ్య, మోహన, శాంతికర్మలను
హేమంత ఋతుకాలమునందు ఆకర్షణ కర్మలను
శిశిర ఋతుకాలమునందు స్తంభన కర్మలను
గ్రీష్మ ఋతుకాలమునందు విద్వేషణ కర్మలను
వర్ష ఋతుకాలమునందు ఉచ్చాటన కర్మలను
శరదృతు కాలమునందు మారణ కర్మలను

అన్ని ఋతుకాలములందు మోక్షసంబంధిత కర్మలను సాధనజేయుట విధింపబడినది.

ఉదాహరణ:- వశ్యకర్మలను సాధించవలెనన్న చైత్ర వైశాఖ మాసములనందలి శుక్ల పక్ష పాఢ్యమి, విదియ, తదియ, చవితి, పంచమీ, తిధులయందు, ఉ॥ గం॥6 మొదలు 10 గంటలవరకు సాధించవలెను. ఈ విధముగానే అన్ని కర్మలను గమనించవలెను.

శ్లో॥ విషమే సంకటే చైవ ప్రాణాపాయ మధాపివా।
ఋతుధర్మం నావలోక్యం గ్రాహయే ద్దినసజ్ఞికం॥

దేశోప ద్రవాది విషమ పరిస్థితులు సంభవించినపుడు శత్రు, రాజ, రోగ, గ్రహాది కృతమైన సంకటములు ప్రాప్తించినప్పుడు, ప్రాణాపాయ

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

పరిస్థితులు కల్గినప్పుడు ఈ తెలుపబడిన ఋతుకాలములను పాటించచన వసరములేదు. ఏ దినమందైనను ఆ దినమునందలి షట్కర్మోచిత కాలముల యందు ఆయా కర్మలను సాధించవచ్చును.

శ్లో॥ సాధకం దర్శితం దేవీం శ్రీవిద్యాం భువనేశ్వరీం।
తస్య స్మరణ మాత్రేణ విద్యాసిద్ధి కరం స్మృతం॥

శ్రీవిద్యా స్వరూపిణియైన భువనేశ్వరీదేవిని సాక్షాత్కరింప జేసికొనిన సాధకునికి ఈ ఋతుకాల పల్లవాదులతో పనిలేదు. అతడు స్మరించి నంత మాత్రముననే సకలము సిద్ధించగలదు.

వర్ణ ప్రాధాన్యత

శ్లో॥ శాంతికే పౌష్టికే శ్వేతం వశ్యే రక్త దుకూలకమ్।
తథా చాకర్షణం జ్ఞేయం స్తవనే హరితం శుభం॥
ద్వేషణేఽరుణ వర్ణం చ ధూమ్ర ముచ్చాటనం తథా।
మారణం కృష్ణవర్ణం చ క్షోభణే నీలసంజ్ఞికమ్॥

శాంతికర్మలు, పుష్టికరమైన కర్మలయందు సాధకుడు తెలుపురంగు వస్త్రములు ధరించవలెను. ఆకర్షణయందు కూడా ఎరుపురంగు ప్రశస్తము. స్తంభన కర్మలయందు పసుపువర్ణమును, విద్వేషణమునందు ముదురు ఎరుపు రంగును, ఉచ్చాటనయందు ధూమ్రవర్ణమును, మారణ కర్మలయందు నలుపు రంగు వస్త్రములను ధరించి సాధకుడు క్రియా విశేషములకు గడంగవలెను.

ఆసన ఫలము

శ్లో॥ శుక్లం సర్వత్రవై ప్రోక్తం వశ్యే రక్తాసనం ప్రియే।
పద్మాసనే జపేన్నిత్యం శాంతివశ్య కరంపరం॥
వస్త్రాసనే చ దారిద్ర్యం పాషాణే రోగసంభవః
మేదిన్యాం దుఃఖమాప్నోతి కాష్ఠే భవతినిష్ఫలమ్॥
కృష్ణాజినే జ్ఞానసిద్ధి ర్మోక్షశ్రీ ర్వ్యా ఘ్రచర్మణి।
కుశాసనే జ్ఞానసిద్ధిః సర్వసిద్ధిస్తు కంబళే॥

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

తెలుపురంగు గల ఆసనముపై గూర్చుండి జపము చేయుట ప్రశస్తము యెరుపురంగుగల ఆసనమునందు జపమొనర్చుటవలన మంత్రదేవత స్వాధీన పడగలదు. నిత్యము ఆచరించు జపమునందు పద్మాసనము యోగ్యమై శాంతిని మంత్రవశ్యమును గావించగలదు. వస్త్రముపై కూర్చుండుట దుఃఖ ప్రదము. చెక్క పై కూర్చుడుటవలన ఫలశూన్యము, కృష్ణాజినము (జింక చర్మము) దర్భాసనము జ్ఞానప్రాప్తిని కలిగించగలవు. పులితోలుపై కూర్చుండిన మోక్షము, సంపదలు కలుగును. కంబళిపై కూర్చుండి జపము, చేయుట వలన సర్వసిద్ధులు లభించగలవు. "మంత్రసిద్ధిఃకుశాసనే" అని చెప్పి యుండుటచే దర్భాసనము జ్ఞానకారణమేగాక మంత్రసిద్ధి నొసంగగలదు.

శ్లో॥ తృణాసనే యశోహానిః పల్లవే చిత్తవిభ్రమం॥

గడ్డియందు గూర్చుండుటవలన కీర్తికి హాని సంభవించగలదు. చిగురుటాకులపై కూర్చుండి జపమొనర్చిన చిత్తవైకల్యము ప్రాప్తింపగలదు.

శ్లో॥ పీతాసనే మోహనేతు హ్యసితం చాభిచారికే।
జ్ఞేయం శుక్లం చ శాంత్యర్థం వశ్యేరక్తః ప్రకీర్తితమ్॥

ఆకుపచ్చని ఆసనమును మోహనకర్మలయం దుపయోగించవలెను. ఇతరులను హింసించు కర్మలయందు నల్లని ఆసనమును, దేశమునకు, వ్యక్తులకు శాంతి గూర్చు కర్మలయందు తెల్లని ఆసనమును, రాజ, స్త్రీ, జనాది వశీకరణమునందు ఎరుపురంగు ఆసనమును ఉపయోగించవలెను.

షట్కర్మలయందాసనములు

శ్లో॥ వద్మం పౌష్టిక కర్మేషు శాంతికేస్వస్తికం స్మృతం।
కుక్కుటం ద్వేషణే కార్యే ఉచ్చాటనేఽర్థ స్వస్తికం॥
వశ్యే భద్రాసనం ప్రోక్తం స్తంభనే వీరసంజ్ఞికం।
సుఖ మాకర్షణే చైవ వికటే మరణం స్మృతమ్॥

పుష్టిని గూర్చుకర్మలయందు పద్మాసనము యోగ్యమైనది. శాంతిని గూర్చు సాధనయందు స్వస్తికాసనము ముఖ్యమైనది. ఆ విధముగానే వశ్య కర్మలయందు భద్రాసనము, ఆకర్షణయందు సుఖాసనము, స్తంభన విషయ

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

మునందు వీరాసనము, విద్వేషణమునందు కుక్కుటాసనము, ఉచ్చాటన యందు అర్థస్వస్తికాసనము, మారణకర్మలయందు వికటాసనము, ప్రశస్తములై యున్నవి.

శ్లో॥ వశ్యార్థం మాండుకీ చర్మం వ్యాఘ్ర మాకర్షణం శుభం।
స్తంభనే గజచర్మం చ ద్వేషణే నతథాహయం॥

ఉష్ట్రముచ్చాటనే గ్రాహ్యం మాహిషం మారణేనచ।
మోక్షే కృష్ణాజినం ప్రోక్తం కుశస్తు సర్వసాధకః॥

వశీకరణ విద్యలందు శీఘ్రఫలసిద్ధికొరకు కప్పచర్మమును ఆసన ముగా నుపయోగించవలెను. ఆ విధముగానే ఆకర్షణమునందు పులి చర్మమును. స్తంభనయందు ఏనుగు చర్మమును, విద్వేషణమునందు గుఱ్ఱపు చర్మమును, ఉచ్చాటనమునందు ఒంటెచర్మమును, మారణ కర్మలయందు గేదె చర్మమును ఆసనములుగా నుపయోగించిన ఫలసిద్ధి త్వరితముగా చేకూర గలదు. మోక్ష విద్యయందు కృష్ణాజినము శ్రేష్ఠము. ఇతరములైన అన్ని సాధనలయందు దర్భాసనము ప్రశస్తమైయున్నది.

శ్లో॥ యోగ్యం పురుషచర్మాణి స్త్రీ యాణాం పరవర్జ యేత్।
అంత్యకర్మే స్త్రియం గ్రాహ్యం షట్కర్మాణి చ పార్వతీ॥

ఓ పార్వతీ ఈ విధముగా దెలుపబడిన మృగచర్మములు పురుష మృగచర్మములై యుండవలెను. స్త్రీ మృగచర్మము మారణకర్మయందు మాత్రమే ముఖ్యముగా గ్రహించబడునదై యున్నది.

జపస్థానములు

శ్లో॥ అథ కామ్యజపస్థానం కథయామి వరాననే।
సాగరాంతే సరిత్తీరేతీర్థే హరి హరాలయే॥

శక్తి దేవాలయే గోష్ఠే పర్వతాగ్రే గుహాంతికే।
వటస్య ధాత్ర్యామూలే వా మఠే బృందావనేతథా॥

పవిత్రే నిర్మలే దేశే జపానుష్ఠానతోపివా।
నిర్వేదనేన మౌనేన జపం కుర్వంతి సిద్ధిదమ్॥

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

ఓవరాననా! ఏదైనను ప్రతి ఫలమునుగోరిచేయు జపములకు యోగ్యమైన స్థానములను జెప్పుచున్నాను వినుము. సముద్రతీరము, నదీతీరము, శివుడు లేక విష్ణువు యొక్క ఆలయములు-శక్తిదేవాలయము, గోశాల, మఱ్ఱి, ఉసిరగ, చెట్లయొక్క మూల ప్రదేశము, సన్యాసులు వసించెడు మఠములు, తులసీవనము, మరియు నిర్మలము పవిత్రమునగు తావులయందెచ్చటైనను జపానుష్ఠానము గావింపవచ్చును. మనస్సునందు వేదనను విడనాడి, నిశ్చలచిత్తముతో మౌనవ్రతము గైకొని ఇతరులతోటి ఏ విధమైన సంబంధము లేకుండా జపమును గావించినయెడల సిద్ధినొసంగగలదు.

శ్లో॥ వశ్యే పూర్వముఖం చైవ ఆగ్నేయా కర్షణం తథా।
యామ్యేన మారణం ప్రోక్తం నైరృత్యాం ద్వేషణం భవేత్॥
పశ్చిమే స్తంభనం చైవ ఉచ్చాటే వాయుదిఙ్ముఖం।
ఉదీచ్యాం శాంతికం ప్రోక్తం ఈశాన్యాం మోక్ష కారణమ్॥

వశ్య కర్మలను తూర్పుముఖముగా గూర్చుండియు, ఆకర్షణ కర్మలను ఆగ్నేయాభిముఖముగాను, మారణ కర్మలను దక్షిణముఖముగాను, విద్వేషణ కర్మలను నైరృతి ముఖముగాను, స్తంభనకర్మలను పశ్చిమాభిముఖముగాను. ఉచ్చాటనకర్మలను వాయువ్యముఖముగాను, శాంతికర్మలను ఉత్తరాభి ముఖముగాను మోక్షకర్మలను ఈశాన్యదిఙ్ముఖముగాను గూర్చుండి సాధించవలెను.

శ్లో॥ ప్రాచ్యాంచైవ వశ్యార్థం దక్షిణే ప్రాణిహింసనం।
ప్రతీచ్యాం ధన ప్రాప్త్యర్థం సర్వకర్మేషు చోత్తరమ్॥

వశీకరణ కర్మల నిమిత్తంగా తూర్పుముఖముగాను, ప్రాణులకు హింస గొల్పు విషయములందు పశ్చిమ ముఖముగాను, ఇతరములైన అన్ని కర్మలయందు ఉత్తర ముఖముగాను మంత్ర యంత్ర తంత్రములను క్రియలను నిర్వహించవలెను.

శ్లో॥ అథోర్ధ్వాభి ముఖంజపం నకుర్యా త్సర్వకర్మసు॥

ఆకసము వంక జూచుచు. క్రిందికిజూచుచు జపము గావించుట అన్ని కర్మలయందు నిషేధించబడినది.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

జప భేదములు

శ్లో॥ వాచికో పాంశుకే చైవ మానసం చ త్రిషుస్మృతా।
త్రివిధాని చ జపాని హీన మధ్యోత్తమా మతాః॥

1) వాచిక జపము, అనగా అందరికీ వినిపించు విధముగా మంత్ర మునుచ్చరించుట 2) ఉపాంశుజపము, శబ్దము వినిపింపకుండా పెదవులు మాత్రమే కదలుచు ఆచరించువది 3) మానసికజపము, శరీరము నందే అవయవమును కదల్పక స్థిరదేహుడై మనస్సునందే మంత్రమునుజపించుట ఈమూడువిధములైన జపములందు మానసికజపము ఉత్తమఫలదాయ కము, ఉపాంశుజపము మధ్యమము వాచికజపము అధమము అనియెరుంగ వలెను.

శ్లో॥ శాంతికే పౌష్టికే వశ్యే మానసం సహకర్షణమ్।
ఉపాంశు ద్వేషణే స్తంభౌ శేషకర్మాచ వాచికం॥

షట్కర్మలయందలి వశ్యము మరియు శాంతికపౌష్టిక కర్మలకు, ఆకర్షణ విధియందు మానసికజపము యోగ్యము స్తంభనము. విద్వేషణము అను కర్మలయందు ఉపాంశుజపము ప్రశస్తము. మిగిలిన రెండు కర్మల యందు వాచిక జపము శ్రేష్ఠము.

మంత్ర భేదములు

శ్లో॥ స్త్రీమంత్రస్తు నమోంత స్యాత్స్వా హాంతః పురుషస్తథా।
క్లీబస్తు వషడం తస్స్యాత్ స్త్రీక్లీ బాశ్చ అమీస్మృతాః॥

లింగభేదముచే మంత్రములు ముప్విధంబులుగా నున్నవి. మంత్రము యొక్క చివరిభాగము "స్వాహా" అను వాక్యముచే ముగియుచుండిన అది పురుషమంత్రముగా నెరుంగవలెను. ఆ విధముగానే "నమః" అను వాక్యముచే మంత్రము సమాప్తమగుచుండిన అది స్త్రీ మంత్రమని గుర్తెరుంగవలెను. "వషట్" అను వాక్యముచే మంత్రము అంతమగుచుండిన అది నపుంసక మంత్రమని దెలియవలెను.

(ఈ విషయము ఇతరములైన కొన్ని మంత్రశాస్త్ర గ్రంథములందు మరియొక విధముగానున్నది. ఫట్కారం పురుషం జ్ఞేయం స్వాహాంతం

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

యోషితా స్మృతం। నమోఽంతే క్లీబమంత్రాణి మంత్రాణాం లింగభేదకం"॥ అని యుండుట వలన "ఫట్" అంతముగాగలవి నపుంసక మంత్రములని తెలియు చున్నది. "కామ్యార్థీ స్త్రీ పరంగ్రాహ్యం మోక్షార్థీ చ నపుంసకం పురుషం చాభిచారం చ తదన్యం సర్వసాధనమ్" కామితముల నీడేర్చు కొనదగిన విషయములందు స్త్రీ మంత్రములుత్తమ ఫలప్రదములు, అట్లే మోక్ష సాధనకు నిష్కామ కర్మలకు నపుంసక మంత్రములు. యోగ్యములు ద్వేషణోచ్చా టనమారణాది అభిచార కృత్యములు నిర్వర్తించుటకు పురుష మంత్రములు యోగ్యమైనవి, లింగభేదము సూచించబడని ఇతర మంత్రములు అన్ని విషయ ములందు సాధనకు శ్రేష్ఠమైయున్నవి.)

జపమాలా ఫలము

శ్లో॥ ధార్మికేమణి శంఖాని విద్యాయాం మౌక్తికం స్మృతం।
శ్రీకరం పద్మబీజాని రుద్రాక్ష స్సర్వసాధనమ్॥

మంత్రమును జపించుట కుపయోగింపదగు మాలలు మణులు శంఖములతో గూర్చినదైన ధార్మిక కార్యములం దుపయోగింపదగియున్నది ముత్యముల మాలచే విద్యా సంబంధమైన జపమొనర్చుట యోగ్యము ఐశ్వర్యముల గోరువారు తామర పూసల మాల నుపయోగింపవలెను. రుద్రాక్షమాల అన్నికార్యములందు ప్రశస్తమైయున్నది.

శ్లో॥ రత్నైవా స్ఫటికే వాపి వశ్య కామార్థ సిద్ధయే।
గజదంత సమాయుక్తా యామాలా కర్షణంభవేత్॥

హరిద్రాఖండ మాలాయాం స్తంభనం శీఘ్ర సిద్ధిదం।
కాకపింఛ సమాయుక్తా యామాలా ద్వేషణ ప్రదం॥

ఉన్మత్తబీజ మాలేన ఉచ్చాటే భవతి ధృవమ్।
ఖరదంత సమాయుక్తా యామాలా మారణ సంజ్ఞికమ్॥

కోరికలు నెరవేరుటకు, వశీకరణ కర్మలయందు, రత్నములతో కూర్చ బడిన మాలగానీ లేక స్ఫటికమాలగానీ ఉపయోగించదగి యున్నది. ఏనుగు దంతములచే చేయబడిన మాలఆకర్షణప్రదము. పసుపుకొమ్ములచే చేయబడిన మాల స్తంభనకర్మలను సిద్ధింపజేయగలదు. కాకి ఈకలచే గూర్ప బడినమాల

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

విద్వేషణకర్మ యందు ఫలకారి. ఉమ్మెత్త గింజలచే చేయబడిన మాల ఉచ్చాటన కర్మయందు శీఘ్రఫలకారి. గాడిద దంతములచే గూర్చబడిన మాలచే జపము చేయుట మారణ కర్మయం దుపయోగించవలెను.

శ్లో॥ స్వర్ణంవా శ్వేతసూత్రంవా వశ్యాదీని చయోజయేత్।
స్తంభ నాకర్షణే చైవ హేమసూత్రం విధీయతే॥
ద్వేష ణోచ్చాటనే తామ్రం మారణే సరనాడికాః॥

వశ్యాది కర్మలయందు మాలను సంబంధించుటకు బంగారపుతీగె గానీ, తెలుపురంగుదారముగానీ ఉపయోగించవలెను. ఆకర్షణము) స్తంభనము అను కర్మలయందు బంగారపు తీగెతో చేయబడిన మాలయే ప్రశస్తము. విద్వేషణ, ఉచ్చాటన కర్మలయందు రాగితీగె చెప్పబడినది. మానవ శరీరము నందలి సన్నని నరములతో, సంధించిన మాల మారణ కర్మలయం దుపయో గించవలెను.

శ్లో॥ హయ వాలాగ్ర రోమేణ కర్షణోచ్చాట నంభవేత్।
శవకేశాన్వితే సూత్రే మృత్యుకర్మ సమాచరేత్॥

గుఱ్ఱపుతోక చివరగల వెంట్రుకలచే నేర్పడిన సూత్రముచే చేయబడిన మాల ఆకర్షణయందు, ఉచ్చాటనయందు శీఘ్ర ఫలప్రదము, శవము యొక్క వెంట్రుకలచే పేనబడిన సూత్రముగల మాల నుపయోగించుట మారణాభి చారకర్మలయందు జెప్పబడినది.

శ్లో॥ ప్రవాళ ముక్తా స్ఫటికైర్జప్త్వా కోటిఫలప్రదమ్।
తులసీ మణినా చైవ ఫలితం చాక్షయం భవేత్॥

పగడములు, ముత్యములు, స్ఫటికములుగల మాలతో జపము గావించిన యెడల కోటిరెట్లు అధికఫల మొసంగగలదు. తులసిపూసలు, మణులుగల మాలాజపము అక్షయ ప్రదమై తరగకుండును.

శ్లో॥ అష్టోత్తరశతం మాలా సర్వకార్యేషు శ్రేష్ఠదా।
వశ్యార్థే శాంతికే పుష్టే తదర్థం కులసుందరీ॥
కర్షణే సప్తవింశతిస్స్యాత్స్తంభనే మండలాన్వితం।
పంచవింశతి సంఖ్యాయాం ద్వేష ణోచ్చాటనౌతథా॥
త్రింశత్సంఖ్యా ధనార్థీ చ పంచవింశతి పుత్రదా॥

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

అన్ని కార్యములందు నూట యెనిమిది పూసలు గల్గియున్న మాల చాలా శ్రేష్ఠమైయున్నది. శాంతికర్మలు, పుష్టికరమైన కర్మలు వశీకరణముల యందు ఏబది నాల్గు పూసలుగల మాల ప్రశస్తము. ఆకర్షణకర్మ యందు 27 పూసలు, స్తంభనమునందు 40 పూసలు, ద్వేషణము ఉచ్ఛాటన అను రెండు కర్మలయందు 25 పూసలు, మారణము మొదలగు దుష్ట, క్షుద్ర కర్మల యందు 15 పూసలు గల మాలయు ముఖ్యముగా నుపయోగించవలెను. 30 పూసల మాలను ధనముగోరువా రుపయోగించవలెను. 25 పూసల మాలతో జపము గావించిన సంతాన ప్రదులు కాగలరు.

శ్లో॥ సప్తవింశతి రుద్రాక్షాం ధారయే త్కంఠదేశకే।
తన్మాలేన జపంకుర్యా త్కోటిగుణ్యం చ వర్ధతే॥

ఇరువదిఏడు రుద్రాక్షలతో కూడిన మాలను కంఠమునందు ధరింపుచు నిత్యము దానితో దేవతాజపము గావింపుచుండిన ఆ జపము, కోటిరెట్లు అధికఫలిత మొసంగగలదు.

జపమాలను గ్రహించు విధి

శ్లో॥ అంగుష్ఠాఽనామికాభ్యాం చ జపే దుత్తమ కర్మణి।
మధ్యమాంగుష్ఠ సంయోగ జపే దాకర్ష సిద్ధయే॥
తర్జన్యంగుష్ఠ సంయోగా స్తంభనోచ్ఛాటనే తథా।
కనిష్ఠి కాంగుష్ఠికా భ్యాం జపేన్మారణ కర్మణి॥
అనామికా చ తర్జన్యాం అంగుష్ఠైస్సహ ద్వేషణమ్॥

బొటనవ్రేలు ఉంగరపు వ్రేలు (అనామిక) కలిపి మాలను గ్రహించి జపించుట వశ్యాది ఉత్తమకర్మలయందు నిర్ణయింపబడినది. బొటనవ్రేలు మధ్యవ్రేలు కలిపి మాల గ్రహించి జపించుట ఆకర్షణ కర్మలయందు శ్రేష్ఠము. బొటన వ్రేలు చూపుడువ్రేలు కలిపి జపించుట స్తంభన, ఉచ్చాటన కర్మల యందు యోగ్యము. బొటన వ్రేలు చిటికెనవ్రేలు కలిపి జపించుట అభిచారక కర్మల యందు సిద్ధప్రదము. బొటనవ్రేలు చూపుడువ్రేలు ఉంగరపువ్రేలు ఈ మూడింటినీ కలిపి మాలను గ్రహించి జపించుట విద్వేషణకర్మల యందు విధించబడినది.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

శ్లో॥ వర్ణసంఖ్యా విభేదేన మంత్రాణాం త్రిషుసుస్మృతం।
బీజా చ పూర్ణమాలా చ త్రైవిధ్యం మంత్రమీ దృశమ్॥

మంత్రమునందలి అక్షరసంఖ్య ననుసరించి మంత్రములు మూడు విధములుగా జెప్పబడినవి. 1) బీజమంత్రములు 2) పూర్ణమంత్రములు 3) మాలామంత్రములు అను మూడు విధములైన మంత్రములు కలవు.

శ్లో॥ బీజమంత్రం ప్రవక్ష్యామి వర్ణసంఖ్యా దశైర్యుతం।
చతుర్వింశతి వర్ణానాం పూర్ణసంజ్ఞమ్ దశాధికమ్॥
చతుర్వింశ త్యధికాస్తు మాలామంత్రః ప్రకీర్తితమ్॥

బీజమంత్రములను గురించి చెప్పుచున్నాను. పది అక్షరముల వరకు గలట్టి మంత్రములు (పదివరకు అక్షరములుగలట్టి) బీజమంత్రములు. 10కి మించి ఇరువది నాలుగక్షరములవరకు సంఖ్యగలట్టి మంత్రములు పూర్ణ మంత్రములు. ఇరువది నాల్గునకు మించి అక్షరసంఖ్యగలట్టి మంత్రము లన్నియు మాలా మంత్రములని దెలుపబడినవి.

శ్లో॥ బాల్యే చ బీజమంత్రాణి యౌవనే పూర్ణమంత్రకమ్।
మాలామంత్రం సదాజప్యం వృద్ధాప్యేన విశేషతః॥
ప్రౌఢే మంత్రత్రయం గ్రాహ్యం తథా చ గురుదత్తకమ్ః

బాల్యమునందు (16 సం॥వరకు) బీజమంత్రములు, యౌవనము నందు (30 సం॥వరకు) పూర్ణమంత్రములు, ప్రౌఢ దశయందు (50 సం॥ వరకు) మూడు విధములైన మంత్రములు, వృద్ధాప్యములందు (50 సం॥ దాటినపిమ్మట) మాలా మంత్రములు జపించుటవలన సత్వర ఫలసిద్ధి చేకూర గలదు. గురువు తనంత తాను బిలచి యొసంగెడి మంత్ర మేదైనను యోగ్య ప్రదమే కాగలదు.

శ్లో॥ భాషాయాం ప్రతివర్ణాని బీజమేకం నసంశయః।
బీజాక్షర గుణాదీని వేదయే త్సాధకోత్తమః॥

భాషయందలి ప్రతి అక్షరము శక్తివంతమగు ఒక బీజాక్షరముగా గుర్తించి ఆయా బీజాక్షరములకు గల గుణ ధర్మములను తెలిసికొనుట ఉత్తముడైన సాధకుని లక్షణము కాగలదు.

ఇతి మంత్ర సిద్ధిర్నామ భువనేశ్వరీ కక్ష పుటీ తంత్రే తృతీయ ప్రకరణమే సమాప్తమ్ !

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

మంత్రసిద్ధి

(చతుర్థ ప్రకరణమ్)

బీజాక్షరముల గుణఫలము

ఈశ్వరోవాచ:-

శ్లో॥ అథాత స్సం ప్రవక్ష్యామి మాతృకానాంచదైవతం।
తథా చ గుణభేదాని యోగ్యాయోగ్యాని పార్వతి॥

ఓ పార్వతీ! ఏబదియొక్క అక్షరములని పిలువబడు మాతృకలను గురించి వాటి కధిదేవతలను గురించి, వాటియొక్క స్వభావ గుణములను గురించి దెల్పుచున్నాను వినుము.

శ్లో॥ అకారాద్యా స్స్వరాః ప్రోక్తా కకారాద్యా హలః స్మృతాః।
స్వర హలౌ చ సంయోగే అక్షరం శక్తిసంయుతం॥

అ మొదటి అక్షరము, ఈ అకారము మొదలుకొని పదునారక్షరములు స్వరములన బడుచున్నవి. అటుపిమ్మట "క" అను అక్షరము మొదలుకొని ముప్పది ఐదక్షరములు హల్లులనబడుచున్నవి. ఇందు స్వరములు స్వప్రకాశము గల్గియుండును. హల్లులు ప్రకాశములేక (స్వరములు కలువనిదే) యుండును. స్వరములు కలసినప్పుడు మాత్రమే అవి అక్షరమై విశేష శక్తి గలవగుచున్నది.

శ్లో॥ అకారం బ్రహ్మబీజం చ సర్వదైవత నాయకం।
బీజం స్వాయంభువం పుత్ర్యా క్షోభణం చ వశంకరం॥

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

స్వరములలో మొదటి అక్షరముల కాదియునైన అ అను అక్షరము బ్రహ్మదేవుని పుత్రికగా జెప్పబడినది. దీని కధిదేవత బ్రహ్మ, ఇది సర్వ దేవతలకు నాయకుని వంటిది. క్షోభణ మొనరించు గుణముకలదు. వశీకరణ యందు ప్రయోగించదగియున్నది.

శ్లో॥ ఆకారం పాశబీజం చ పరాశక్తిస్తథైవచ।
శ్వేత మాకర్షణ బీజం చ తపస్సిద్ధిర్వ రాననే॥

ఆ అను అక్షరమున కధిదేవత పరాశక్తి. ఇదిపాశ బీజము. తపమును సిద్ధింపజేయు గుణముగలదు. ఆకర్షణ కర్మలయందుపయోగింప దగియున్నది.

శ్లో॥ ఇకారం విష్ణుదైవత్యం శక్తి ర్మాయా చ పుష్టిదం।
రూప కాంతి ప్రదం శ్రేష్ఠం వరేణ్యం మోక్షసిద్ధిదమ్॥

ఇ అను అక్షరమున కధిదేవత విష్ణువు. మాయాశక్తి సమన్వితమై యున్నది. పుష్టినొసంగు గుణముకలదు. అందము తేజస్సు కలిగించగలదు. దీని నుపాసించు సాధకులకు మోక్షము నొసంగగలదు.

శ్లో॥ మాయా దైవత్య మీకారం మహామాయాం వశీకరం।
అంతర్మాయా జగద్వశ్యం సర్వవశ్య కరంపరమ్॥

ఈ అను అక్షరమునకు మాయ అధిదైవతము. ప్రకృతి యందా వహించియున్న మహామాయను. శరీరాంతర్గతమైయున్న మాయను (ఇంద్రియ వైకల్యాది గుణములు) స్వాధీనము గావించుగుణము కలదు. జగద్వశ్యము నొనరించగలదు. వశీకరణ కర్మలయం దుపయోగింపదగి యున్నది

శ్లో॥ ఉకారం జలదం ప్రోక్తం వాస్తుదైవత్వ మేవచ।
బలవర్ధన బీజం చ కాలజ్ఞాన కరంశుభమ్॥

ఉ అను అక్షరము జలబీజమని గ్రహింపవలెను. దీనికధిదేవత వాస్తు పురుషుడు. బలమును బెంచు గుణముకలదు. కాలము యొక్క శుభా శుభము లను దెలియగోరుట కుపాసింపదగియున్నది.

("ఉచ్చాటం శత్రునాశనం" అని కొన్ని గ్రంథముల యందున్నది.)

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

శ్లో॥ ఊకారం పృధ్వీబీజం ప్రేత పిశాచ నాశనం।
కర్ణమానస సంభూతం ఉచ్చాటం జీవభూతభిః॥

ఊ అను అక్షరము చెవులు మనస్సు అను ఇంద్రియముల నుంచి ఉద్భవించినది. దీని కధిదేవత భూమి. ప్రేతములు, పిశాచములు మొదలగు దుష్టశక్తులను నాశన మొనరించు గుణముగలదు. ప్రాణము కలిగియున్న ఏ జీవినైనను ఉచ్చాటన మొనర్చుటకు శక్తి కలిగియుండును. ఉచ్చాటన కర్మలయం దుపయోగించదగియున్నది.

శ్లో॥ ఋకారం విధి దైవత్యం బ్రాహ్మణం క్షోభణంతథా।
చిరాయుష్యం తపస్సిద్ధిః పరభోగ్యం వరాననే॥

ఋ అను అక్షరము బ్రాహ్మణత్వము కలిగియున్నది. దీని కధి దేవత బ్రహ్మ, అన్నికార్యములయందు క్షోభణమొనర్చు గుణముకలదు. అకాలమృత్యువును పారద్రోలి దీర్ఘాయువు నొసంగగలదు. ఉపాసకుల తపస్సును సిద్ధింపజేసి మోక్షప్రాప్తి నొసంగగలదు.

శ్లో॥ శిఖండిబీజం ౠకారం విధిదైవత్వ మోహాదం।
జన్మమృత్యు జరావ్యాధి వర్జనం చ జయప్రదమ్॥

("సర్వ మాకర్షణం చైవ ౠకారం క్షోభణం భవేత్" కొన్ని గ్రంథములందు గలదు.)

ౠ అను అక్షరము శిఖండి బీజము. దీని కధిదేవత బ్రహ్మ' జయమును కలిగించు గుణముకలదు. కాల మృత్యువును రోగబాధలను వార్ధక్య బాధలను పారద్రోలుటకు శక్తి కలిగియుండును. జన్మరాహిత్యమును కలిగించుట యందు ఈ అక్షరోపాసన ముఖ్యమైయున్నది.

శ్లో॥ ఌకారం త్వశ్వనీబీజం దైవతం చాశ్వినద్వయం।
ద్వేష ణోచ్చాటనం చైవ ఔషధిసిద్ధిదం భవేత్॥

ఌ అను అక్షరము అశ్వనీ బీజముగా జెప్పబడినది. దీని కధి దేవతలు అశ్వనీ దేవతలు. ఓషధులను సిద్ధింపజేయు గుణముకలదు. విద్వేషణము. ఉచ్చాటనము అను కర్మలయం దుపయోగింప దగియున్నది.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

శ్లో॥ ఇ కారోచ్చాటనం బీజం అశ్వనీ ద్వేషణం తథా।
తీవ్రబుద్ధి ర్భిషక్సిద్ధి స్సర్వలోక వశంకరమ్।

ఇ అను అక్షరము ఉచ్చాటన బీజము దీనికికూడా అధిదైవములు అశ్వనీ దేవతలే! బుద్ధిని తీవ్రతరము గావించు (సూక్ష్మగ్రహణ శక్తి) గుణము కలదు. వైద్యులకు సిద్ధి ప్రదమైయుండగలదు. సర్వలోకవశ్యము గావించు శక్తి గలిగియుండును, ఉచ్చాటనము విద్వేషణము అను కర్మల యందుప యోగింపదగియున్నది.

శ్లో॥ ఏకారం వీరభద్రం స్యా దంగనా వశ్య మేవచ।
నిగ్రహాను గ్రహ కరం భీషణం జయవర్ధకం॥

ఏ అను అక్షరము నిగ్రహానుగ్రహ ప్రదమైనట్టిది. దీని కధిదేవత వీరభద్రుడు. రౌద్రము – జయము అనునవి దీని గుణములు, స్త్రీ వశీకరణ యందు శీఘ్రముగా ఫలితము నొసంగగలదు.

శ్లో॥ ఐకారం భారతీ యోనిం సారస్వత మవాగ్భవం।
విద్యాసిద్ధించ పుంవశ్యం చతుష్షష్టి కళాత్మకమ్॥

ఐ అను అక్షరము యోనిబీజము. దీని కధిదేవత సరస్వతి. విద్యా సిద్ధిని కలిగించు గుణము గలదు. దీని నుపాసించుటవలన బహుశాస్త్ర పాండిత్యము వాక్పటిమ లభించగలదు. చతుష్టషి (64) కళానిపుణత్వ మేర్పడగలదు. పురుష వశీకరణయం దుత్తమమైనది.

శ్లో॥ ఓకార మీశ్వరం చైవ లోక వశ్యకరం భవేత్।
చిత్తచాంచల్య నిగ్రహంజ్యోతిర్మయ మనుగ్రహమ్॥

ఓ అను అక్షరము జ్యోతి స్వరూపమైనది. దీని కధిదేవత ఈశ్వరుడు. చిత్తచాంచల్యము నరికట్టుగుణము కలదు. దేవతానుగ్రహము కల్గుటకు తోడ్ప డగలదు లోకవశ్యము గావించుటకు శక్తివంతమైనది.

శ్లో॥ ఔకారం శాంకరీవిద్యా రాజ వశ్య కరంభవేత్।
ఆదిశక్తి స్వరూపం చ శీఘ్రం దైవోపనాశనమ్॥

ఔ అను అక్షరము శాక్తేయవిద్యకు సంబంధించినది. దీని కధిదేవత ఆదిశక్తి, విధివశముచే కల్గు ఆపదలను నివారించెడు గుణముకలదు. రాజవశ్య మునందు శీఘ్ర ఫలకారి.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

శ్లో॥ అంకారం మహేశంస్యాద్రుద్రం చ మత్యుబీజకం।
కాయసిద్ధి ప్రదంచైవ సర్వలోక జయావహమ్॥

("అంకారమస్తి వశ్యంచ చిత్ర సిద్ధిర్జయ ప్రదమ్" కొన్ని గ్రంధములలో పాఠభేదము)

అం అను అక్షరము మృత్యుబీజము, దీని కధిపతి రుద్రుడు, శరీరమును శుద్ధియొనర్చు గుణముకలదు, సర్వలోకముల యందు తాను జేయు పనులు జయమునందుటకు దీనిని జపించుట ఉత్తమము.

శ్లో॥ అఃకారం కాలరుద్రస్యా ద్రక్త చారు నిఖాననం।
కాలమృత్యు వినాశం చ పరమాత్మా ప్రబోధనమ్॥

అః అను అక్షరము యెరుపువర్ణముగలట్టిది, దీనికధిపతి కాల రుద్రుడు. పరమాత్మను ప్రభోధజేయు గుణము కలదు. మరణమును నాశన మొనర్చి ఆయువును ప్రసాదించగలదు.

ఇప్పటివరకు దెలుపబడిన పదునారక్షరములు స్వరములని పేర్కొన బడినవి. ఇవి అన్యాక్షర సంయోగము లేకనే ప్రకాశాక్షరములను తమంతట తాముగా నివ్వగలవు. ఇకముందు చెప్పబోవు హల్లులు అసంపూర్ణా క్షరములు ఇవి స్వరముల కలయికవలన పూర్ణాక్షరములుకాగలవు. ఉదాహరణకు "క" అనునది క్+అ=క-క్+ఆ=కా.-క్+ఇకి,క్+ ఈ=కీ ఈవిధముగా హల్లులైన వన్నియు స్వర సంయోగముచే పూర్ణరూపమునంది ఉపయోగింపదగి యున్నవి. "హ్రీం" అను బీజమునందు హ్,ర్, ఈ,మ్, అనునవి కలవు సంకీర్ణమైన ప్రతి బీజాక్షరమునందు ఈ విధముగానే కొన్ని హల్లులు స్వరముల యొక్క సంయోగమును పొందియుండగలవు.

శ్లో॥ కకారం కామరాజం చ విషభు గ్బ్రహ్మ బీజకం।
సంజీవ నమ శేషాణాం లోకానాం వృద్ధి దాయకమ్॥

క అను అక్షరము విషమును హరించగల శక్తిగలది. దీనినేకామ రాజబీజమని దెలియవలెను. దీనికధిదేవత బ్రహ్మ, బ్రహ్మబీజము, సృష్టి బీజము, అని పేర్లు గలవు. నవ నాగులయొక్క విషమునకు సంజీవి వంటిది. లోకములకు వృద్ధికలిగించగలదు. చాలా ఉత్తమమైనది.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

శ్లో॥ ఖకారం క్షోభణంజ్ఞేయం జాహ్నవీ గారుడం తథా।
భోగ మోక్షప్రదం పుణ్యం భుక్తిముక్తి ఫలప్రదమ్॥

ఖ అను అక్షరము క్షోభణ ప్రదమైయున్నది. దీనికధిదేవత గరుత్మం తుడు, దీనినే జాహ్నవీబీజము. ఆకాశబీజము అనికూడా దెలియవలెను. ఇహసాధనయందు-మోక్షసాధన యందుకూడా ఫలప్రదమైయున్నది. స్తంభన కర్మలయందు సహకరించగలదు.

శ్లో॥ గకారంతు గణేశంస్యా త్పీతాభం విఘ్ననాశకం।
పూర్వ్యాపర స్థితజ్ఞానం భూలోక విజయంభవేత్॥

గ అను అక్షరము పసుపు వర్ణముగలది. దీని కధిదేవతగణపతి. దీనిని గణపతిబీజమందురు. విఘ్నములను పారద్రోలు గుణంకలదు. భూత' భవిష్యత్కాలములందలి విషయములను దెలియజేయగలదు. భూలోకములో విజయాన్ని సులభంగా చేకూర్చగలబీజము.

శ్లో॥ ఘకారం భైరవం స్తంభం రక్తాభం శత్రునాశనమ్॥
ఘోరో పద్రవ నిగ్రహం సారూప్యం జయవర్ధనమ్॥

ఘ అను అక్షరము ఎరుపు వర్ణముగలది. శ్రతునాశనముజేయు గుణముగలదు. దీని కధిదేవత భైరవుడు. స్తంభనకర్మలయందు సహకరించ గలదు. ఘోరమైన ఉపద్రవములను పారద్రోలి జయమును కలిగించ గలదు.

శ్లో॥ ఙకారం కాలబీజంస్యా త్ప్రాణబీజం చ స్తంభనం।
మహోఖిలం జగల్లభ్యం మరణార్తి భంజనం తథా॥

ఙ అను అక్షరము ప్రాణబీజము. కాలబీజము అని దెలియవలెను. దీని కధిదేవత పరమేశ్వరుడు. స్తంభనజేయు గుణము గలదు. సామ్రాజ్య విస్తరణగాంచుటలో చాలా గొప్పది. మృత్యుభయమును దొలగించగలదు.

శ్లో॥ చకారం మసురఘ్నం చ చాముండీ బీజమేవచ।
చండబీజ మితిఖ్యాత మిచ్ఛాసిద్ధిం జయప్రదమ్॥

చ అను అక్షరము చండబీజము. దీనికధిదేవతచండిక. రాక్షస సంహా రము గావించు గుణముకలదు. (శరీరాంతర్గతమైన కామక్రోధాద్య హంకారాది రాక్షసులను సంహరించగలదు) కోరిక లొసంగి జయము నొసంగగలదు.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

శ్లో॥ ఛకారం భద్రకాలీయం బ్రహ్మరక్షోఘ్న కారణం।
బ్రమనాశం జయంసౌఖ్యం మరణావర్తి భంజనమ్॥

ఛ అను అక్షరము తడవతడవకు కలుగుచుండు మరణ భయము నివారించగలదు. దీని కధిదేవత భద్రకాళి, బ్రమను (మాయను) దొలగించు గుణముగలదు. బ్రహ్మరాక్షస సంహారమునం దుపయోగించగలదు. జయము సౌఖ్యము కలిగింపుచుండును.

శ్లో॥ జకారం జాతవేదాఖ్యం మృత్యుఘ్నం చంద్రబీజకం।
గ్రహనాశం తథావ్యాథిం రాజానాం థారుణీ ప్రదం॥

జ అను అక్షరము చంద్ర బీజము. దీని కధిదేవత అగ్నిదేవుడు మృత్యువును నాశనమొందించు గుణము కలదు. దుష్టగ్రహములను వ్యాధుల నుపోకార్చుగలదు. రాజులకు రాజ్యప్రాప్తి నొసంగుటలో ముఖ్యమైనది.

శ్లో॥ ఝకార మర్ధనారీశం ధర్మార్థ కామమోక్షదం।
కామ్యం వాగ్బంధనం చైవ వశ్యం చాకర్షణం తథా॥
కర్షేణ స్తంభనం ప్రోక్తం ఖేచరత్వం కరోతిచ।
చంద్రబీజ మతఃపరం భోగసౌఖ్య ప్రవర్ధనమ్॥

ఝ అను అక్షరము చంద్రబీజము. దీనికధి దేవత అర్ధనారీశ్వరుడు ధర్మార్ధ కామమోక్షములను నాలుగు పురుషార్ధములను కలిగించు గుణము కలదు. కోరికలు తీర్చుటయందు వశీకరణ కర్మలయందు ఆకర్షణము నందు మిగుల నుపయోగకారి, ఆకర్షణగావించి వెనువెంటనే స్తంభన గావించుట కుపయోగించగలదు. ఉపాసనావిధి ననుసరించి జపముగావించుట వలన ఖేచరీసిద్ధి (ఆకాశయానము) కలిగించును. ఉపాసకులకు భోగము సౌఖ్యము వృద్ధినందింపు చుండగలదు.

శ్లో॥ ఞకారం పరమాత్మీయం శూలబీజం చ మోహనం।
కర్మమౌఢ్య విమోచనం సర్వజ్ఞాన జయప్రదమ్॥

ఞ అను అక్షరము శూలబీజం. దీని కధిదేవత పరమాత్మ. తెలియని విషయములను స్ఫురణకు దెచ్చి దెలియజేయు గుణము గలదు. సాధన ఫలించుటకు కానరాని అవరోధము లేర్పడి సాధనాసిద్ధి చేకూరని సమయము

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

లందీ బీజమును సంపుటిచేసి జపించిన అవరోధములను దొలగించి జయము కలిగించగలదు.

శ్లో॥ టకారం వృష్టిదం చైవ రుద్రీ యోచ్చాటనంతథా।
ఆకృష్ట మోహదీవృద్ధి ర్పాతాళ నిధిదర్శనమ్॥

ట అను అక్షరము వృష్టి బీజము. దీని కధిదేవత రుద్రుడు. ఆకస్మిక ఫలితములను కలిగించు గుణముగలదు. ఓషధులయొక్క శక్తిని వృద్ధి పొందించుటకై వనచైతన్యమును ఓషధులపై కాకర్షింపగలదు. ఉచ్చాటన కర్మల యందు సహకరించగలదు. భూగర్భమైన నిధి నిక్షేపములను కనుగొనుట కుపయోగించదగిన బీజము.

శ్లో॥ ఠకారం స్తంభనం చంద్రం శాక్తేయం శత్రునాశనం।
రోగపీడా హరం దివ్యం మహాజ్వరహరం పరమ్॥

ఠ అను అక్షరము చంద్రబీజము. దీనికధిదేవత శక్తి. శత్రువులను నశింపజేయు గుణముకలదు. మహావ్యాధులను పోకార్చగలదు. గొప్ప గొప్ప జ్వరములను నశింపజేయుట యందు శక్తిగలది. స్తంభనకర్మల యందు విశేషోపయోగ కరమైన బీజము.

శ్లో॥ డకారం గారుడంబీజం వారుణం విషనాశనం।
మృత సంజీవనం వశ్యం మహామాయా వశం శివే॥

డ అను అక్షరము గరుడబీజము. ఇది భార్గవమహర్షియొక్క నేత్రము నుండి ఉద్భవించినదిగా తెలియవలెను, దీని కధిదేవత వరుణుడు. మహామాయను వశమొనర్చగలదు. మృత సంజీవని విద్య శీఘ్రముగా ఫలప్రదము గావించగలదు.

శ్లో॥ ఢకారం ధనదం బీజం కౌపీనం వైష్ణవం యమం।
చాతుర్ల క్ష జపంచైవ ధనధాన్య సమృద్ధిదమ్॥
బహు బలప్రదోపేతం పాతాళ నిధిదర్శనమ్॥

ఢ అక్షరము కుబేరబీజము. దీనినే కౌపీన బీజము, యమ బీజము అని దెలియవలెను. దీని కధి దేవత విష్ణువు. ఉపాసనయందు జపశక్తిని బెంచుగుణము కలదు. దీనిని ఉక్తవిధిననుసరించి నాలుగు లక్షలు జపము

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

చేయుట వలన ధనధాన్య సమృద్ధి కలిగి ఐశ్వరవంతులు కాగలరు. భూమి యందలి నిధినిక్షేపములు కనుగొనుటకు ఉపయుక్తమైనది.

శ్లో॥ ణకారం నంది బీజం చ స్తంభనం చ తథైవచ।
యక్షాఖ్యం బలభద్రీయం రిపుదర్ప వినాశనమ్॥
త్రిలక్ష జపతస్సిద్ధి స్సర్వ కామార్థసిద్ధిదమ్॥

గ్రంథాతరమునందు:-

శ్లో॥ ణకారం స్తంభబీజం చ త్రిలక్ష స్సర్వసిద్ధిదమ్?
దినేదినే ధనంప్రాప్తం లభతే నాత్రసంశయః॥ అనియున్నది.

ణ అను అక్షరము యక్షబీజము. దీనినే నందీశ్వరబీజము స్తంభన బీజము అని దెలియవలెను. దీని కధిదేవత బలభద్రుడు. శత్రువులయొక్క బలదర్పములను నశింపజేయు గుణముగలదు. మూడు లక్షలు జపము చేయుటవలన ధర్మబద్ధమైన కోరికలు నెరవేరగలవు.

శ్లో॥ తకారం వసుబీజంస్యా ద్ధనదం వాస్తుదైవతం।
ధనధాన్య ప్రదం చైవ వశీకరం చ సుఖంతథా॥
యక్షకిన్నర సిద్ధానాం ప్రత్యక్షం భవతిధ్రువమ్॥

త అను అక్షరము వసుబీజము. అధి దేవత వాస్తు పురుషుడు. ధన ధాన్య సమృద్ధిని కలిగించు గుణము గలదు. యక్షులు, కిన్నరులు, సిద్ధులు ప్రత్యక్షమగుటకు ఈ బీజమును జపము చేయదగియున్నది. వశీకరణ కర్మల యందు సిద్ధిని సుఖమును గూర్చగలదు.

శ్లో॥ థకారంతు పరాశక్తి ర్ధర్మరాజం తథైవచ।
శాంతిదం పౌష్టికం చైవ భోగ్యమాయుష్యవర్ధనం॥

థ అను అక్షరము పరాశక్తి బీజము. దీని కధిదేవత ధర్మ రాజు. (యముడు). శాంతిని, పుష్టిని కలిగించు గుణము కలదు. ఆయుర్వృద్ధినొన గూర్చగలదు.

శ్లో॥ దకారం రుద్రబీజం చ శ్యామం సర్వార్థ సాధకమ్।
నిగ్రహాను గ్రహం చైవ మోహదం ధనదంభవేత్॥

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

ద అను అక్షరము రుద్రబీజము ఆకుపచ్చని వర్ణము, దీని కధిదేవత రుద్రుడు. నిగ్రహాను గ్రహ సమర్థతగలది. సంపదల నొసంగగలదు. మోహన కర్మలయం దుపయోగింపదగియున్నది.

("దకారం వారుణం దౌర్గం" అను పాఠాంతరముచే ఇది దారుణ బీజం. దుర్గాబీజముగా దెలియవలెను.)

శ్లో|| ధకారం ధర్మబీజంస్యాత్ సూర్యబీజ మితీరితం|
సర్వదేవ మయందివ్యం రోగమా రోగ్య ముత్తమమ్||

ధ అను అక్షమము ధర్మబీజము. సూర్యబీజమని కూడా దెలియవలెను. దీనికధి దేవత సూర్యుడు. సర్వ దేవతలయొుక్క శక్తి దీనికి గలదు. పుష్టి నొసంగు గుణముకలదు. రోగుల కారోగ్యము కలిగించుటలో నుత్తమమైనది.

శ్లో|| నకారం నారసింహం చ సావిత్రీ ధూమబీజకం|
స్వేచ్ఛా రూపంమనోవేగం సర్వకార్యాణిసిద్ధయేత్||

న అను అక్షరము నారసింహ బీజము, దీనినే ధూమ బీజమని యందురు. దీని కధిదేవత సావిత్రి. మనస్సుతో సరిసమానమగు వేగము గల్గి స్వేచ్ఛారూపమున నుండగలదు. అన్ని కార్యములను సిద్ధింపజేయుటకు శక్తిగలది.

శ్లో|| పకారం పాశుపత్యంచ పర్జన్యం వీరభద్రకం|
సర్వవిఘ్న వినాశం చ జ్ఞానసిద్ధి ర్యశస్సుఖమ్||

ప అను అక్షరము పాశుపత, పర్జన్య, వీరభద్ర, సంజ్ఞికమైన బీజము. దీని కధిదేవత పశుపతి, సమస్త విఘ్నములను పారద్రోలు గుణము కలదు. జ్ఞానసిద్ధిని కలిగించి కీర్తిని సుఖమును ప్రసాదించగలదు.

శ్లో|| ఫకారం వాసుదేవత్వం పాశుపత్యం చ భైరవం|
మృతకోత్థాపనం పుణ్యం సర్వసిద్ధికరం శుభమ్||

ఫ అను అక్షరము పాశుపత, భైరవ, సంజ్ఞలు కల్గిన బీజము. దీని కధిదేవత వాసుదేవుడు. నిర్జీవములైన వాటియందు జీవత్వము కలిగించు గుణము కలదు. సర్వసిద్ధులు కలిగించుటకు దగియున్నది.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

శ్లో॥ బకారంతు త్రిమూర్తిస్స్యాత్ అశ్వనీ బీజమేవచ।
భిషక్సిద్ధిం తపస్సిద్ధిం విష పిత్తాదిరోగజిత్॥

బ అనుఅక్షరము అశ్వనీ దేవతాబీజము, దీనికధిదేవతలు త్రిమూర్తులు. (బ్రహ్మ, ఈశ్వర, విష్ణువులు) వైద్యమునందు సిద్ధిని, తపస్సు నందు సిద్ధినికలిగించు గుణముకలదు. విష, పిత్త రోగములను పారద్రోల గలదు.

శ్లో॥ భకారం భద్రకాళీయం రక్తాభం భార్గవస్మృతం।
వశీకరం జగల్లభ్యం భూతప్రేత భయాపహమ్॥

భ అను అక్షరము ఎరుపువర్ణము గలది, భార్గవ బీజము. దీని కధిదేవత భద్రకాళి, జగద్వశ్యము గావించగల గుణము గలదు భూత ప్రేతాది దుష్టగ్రహ భయమును నాశన మొందించ గలదు.

శ్లో॥ మకారం ధనసంజ్ఞేయం స్తంభనం ద్వేష మారకృత్।
కాలరుద్ర మితిఖ్యాతం వాంఛాసిద్ధిం ప్రయచ్ఛతి॥

మ అను అక్షరము ధన బీజము. దీనికధిపతి కాలరుద్రుడు కోరిన కోర్కెలు తీర్చు గుణము కలదు. స్తంభన విద్వేషణ మారణ కర్మల యందు పయోగింపదగియున్నది.

("కాలరుద్ర మితిఖ్యాతం రమా బీజం జయప్రదమ్" అని పాఠాంతరము గలదు.)

శ్లో॥ యకారం వాయుదైవత్యం కృష్ణాంజన సమప్రభమ్।
మహా భయంకరం చైవ బీజం పవనసంజ్ఞికమ్॥
ఉచ్చాటావేశనం చైవ మహాబలకరం తథా।
సర్వజ్ఞత్వ మవాప్నోతి లక్షయోగే నసంశయః॥

య అను అక్షరము నలుపు వర్ణము కల్గియుండును. ఇది మహా భయంకరమైన బీజము. వాయుబీజము. దీని కధిదేవత వాయువు. ఆవేశము బలమును కలిగించు గుణము కలదు. భూతాదులను, జ్వరములను విషము లను నివారించ గలదు. ఉచ్చాటన కర్మయందుపయోగించ దగియున్నది. దీనిని విధ్యుక్తముగా ఒక లక్ష పర్యాయములు జపించుట. వలన సర్వజ్ఞత్వము ప్రాప్తించగలదు.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

శ్లో॥ రకారం వహ్నిబీజంస్యా ద్రౌ ద్రకర్మాణి సాధయేత్।
జ్వలనార్క ప్రతీకాశం దైవత్వం అగ్నినాస్మృతమ్॥
మారయే ద్యదిసంక్రుద్ధం షట్క ర్మాణి చ సాధయేత్॥

ర అను అక్షరము మధ్యాహ్న కాలమునందలి సూర్యునివలె ప్రకాశిం పుచుండగలదు. అగ్ని బీజము. దీని కధిదేవత అగ్ని దేవుడు. జీవులకు సంతోషము జేయు గుణము గలదు. రౌద్ర కర్మల యందుపయోగింపదగి యున్నది. మారణ కర్మలయందు ముఖ్యమైనది. ఆయా సందర్భములనను సరించి ఆరు విధములైన కర్మలయందు దీనిని వినియోగించ వచ్చును.

శ్లో॥ లకారం పార్థివం స్తంభం ఇంద్రబీజం గతంతథా।
సర్వాభీష్ట ప్రదం పుణ్యం సర్వైశ్వర్య వివర్ధనమ్॥
("లకారం శక్తిబీజం చ ధనధాన్యం నిధిప్రదమ్॥ పాఠాంతరము)

ల అను అక్షరము ఇంద్రబీజము, మరియు భూబీజము, దీనికధి దేవత భూదేవి. ఐశ్వర్యమును వృద్ధిజెందించు గుణము కలదు. అన్ని కోరికలను ఈ డేర్చ గలదు. దీనినే గణబీజమనియు వ్యవహరించెదరు. స్తంభన కర్మయందుపయోగింపదగి యున్నది.

శ్లో॥ వకార మమృతం బీజం వారుణం రోగనాశనం।
విషఘ్నం మృత్యునాశం చ చంద్రదైవత్య కారణం॥

వ అను అక్షరము అమృత బీజము, వారుణబీజము. దీనికధి దేవత చంద్రుడు. విషదోషములను అకాలమృత్యువును నాశన మొందించు గుణము కలదు. రోగనాశనమునకు ముఖ్యమైనది. పౌష్టిక కర్మలయందు ఉపాసింప దగియున్నది.

శ్లో॥ శకారం శంకరం లక్ష్మీర్మోహ మాయాతి కామినీ।
పంచలక్షేణ సిద్ధ్యంతి చక్రవర్తిత్వ మాప్నుయాత్॥

శ అను అక్షరము లక్ష్మీబీజము. దీనికధిపతి శంకరుడు. మోహము మాయ అను వాటికి ప్రధానమైయున్నది. (కొందరు శకారమును మోహ బీజము. మాయా బీజము, శంకర బీజము అని దెల్పియున్నారు) ఐదులక్షలు జపించుటవలన చక్రవర్తియోగము ప్రాప్తింపజేయగలదు.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

శ్లో॥ షకారం ద్వాదశాత్మానాం సూర్యబీజం వశంకరం।
రక్తాభం వర్ణసిద్ధిం చ జ్ఞాన వాక్సిద్ధిదం భవేత్॥

ష అను అక్షరము సూర్యబీజము. మరియు నిర్ృతి బీజము, దీని కధిదేవత సూర్యభగవానుడు. ద్వాదశ (12) రూపాత్మకమైన సూర్యదేవుని యొక్క శక్తిదీనికి గలదు. ఎరుపురంగు, ఏబదియొక్క మాత్రుకలను సిద్ధింప జేయుగుణము కలదు. జ్ఞానము ప్రసాదించి వాక్సిద్ధిని చేకూర్చగలదు. వశ్య కర్మలయం దుపయోగించదగియున్నది.

శ్లో॥ సకారం భారతీం శక్తిం సారస్వతం కుబేరకమ్।
విద్యాజ్ఞానప్రదం చైవ ప్రాణినాం మోహన ప్రదం॥

స అను అక్షరము భారతీ (సరస్వతి) బీజము, కుబేర బీజము. దీనికధి దేవత శక్తి, చక్కని భాషా పాండిత్యము, విద్యా విజ్ఞానములను కలిగించు గుణముకలదు. మోహన కర్మలయందు మిక్కిలి ఉపయోగకారి.

శ్లో॥ హకారం శివబీజం చ ఆకాశం బీజమేవచ।
సదాశివం చ ప్రాసాదం అణిమాద్యాః సిద్ధిదప్రదమ్॥

హ అను అక్షరము ఆకాశబీజము మరియు ప్రాసాద బీజముగాను శివబీజముగాను, హంసబీజముగాను దెలియదగియున్నది. దీనికధిదేవత సదా శివుడు. అణిమాది అష్టసిద్ధులను కలిగించుటయందు శక్తివంతమ్తై యున్నది.

శ్లో॥ ళకార మాత్మబీజం చ పార్థివం బీజమేవచ।
భూతబీజం వశాబీజం భూమిలాభం జయప్రదమ్॥

("ళకారం మృత్యుబీజంన్యాత్" అని పాఠాంతరము గలదు)

ళ అను అక్షరము ఆత్మబీజము. దీనికధిదేవత భూమి, దీనినే భూత బీజము. వశ్యబీజము, భూబీజముగా దెలియవలెను. జయమును కలిగించు గుణముకలదు. భూలాభ మొనర్చుటకు శక్తి కలిగియున్నది.

శ్లో॥ క్షకారం క్షేత్రబీజం చ వృక్షబీజం నృసింహకమ్।
రాజ్యధనమిదం ప్రోక్తం పురుషార్థస్య సాధకమ్॥

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

క్ష అనునది క్షేత్రబీజము మరియు నృసింహ బీజం, వృక్షబీజము అని దెలియవలెను. దీనికధిదేవత క్షేత్ర పాలకుడు. రాజ్యమును, ధన సంపదను ప్రాప్తింపజేయు గుణముగలదు. పురుషార్థములైన ధర్మార్థ కామ మోక్షములందు పయోగించి సాధన జేయదగియున్నది.

శ్లో॥ మాత్రుకా లక్షణం ప్రోక్తం సాధకస్య సుఖావహం।
అథాతస్సం ప్రవక్ష్యామి బీజాన్యన్యాని పార్వతి॥

ఓ పార్వతీ! మంత్ర యంత్ర తంత్రములను సాధింపగోరువారు, సాధకునికి సుఖము గూర్చెడు మాత్రుకలయొక్క (అక్షరములయొక్క) లక్షణములను దెల్పితిని. ఇప్పుడు హల్లులతో వివిధ స్వరములు సంయోగము నందుట వలన ఏర్పడెడు వివిధ బీజాక్షరములను గురించి చెప్పుచున్నాను, శ్రద్ధగల దానివై ఆలకింపుము.

(ఈ ప్రకరణమునందు ముందు తెలుపబోవు విషయములకు గ్రంథ విస్తరణ భీతిచే మూలశ్లోకములను విడిచి కేవలం అర్థము మాత్రమే వ్రాయ బడుచున్నది.)

శ్లో॥ వియదీకార సంయుక్తం వీతిహోత్ర సమన్వితం।
పూర్ణేందు లసితం దేవ్యాబీజం సర్వార్థసాధకమ్॥

హ్రీం దేవీబీజము, భువనేశ్వరీబీజము, శక్తిబీజము
ఓం పరబ్రహ్మబీజము, ప్రణవము, శివశక్త్యాత్మకము, జయదుర్గా బీజము
ఐం సరస్వతీ బీజము, వజ్ర ప్రస్తారిణి, వాగ్వాదినీ, నకులీ, కాలసంకర్షణి
శ్రీం లక్ష్మీ బీజము
క్లాం రేణుకా బీజము, కృష్ణబీజము
హం అజపా బీజము
క్రీం దక్షణకాళికా-శ్యామలా, గుహ్యకాళికా, స్మశాన కాళికా, మహాకాళికా
క్లీం భద్రకాళికా, నిత్యాదేవి
క్రీం తారా (హ్రీం)
హూం స్మశానభైరవి
హసరౌ } సంపన్న ప్రదభైరవి
హ్స్రౌ }

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

హ్స్రోం	కాలేశభైరవి (సహరో)
హ్సో	భయవిధ్వం సినీభైరవి (హసౌ)
స్హౌ	సిద్ధిప్రదాభైరవి (సహౌ)
స్హై	చైతన్య భైరవి (సహరౌ)
స్హే	కామేశ్వరీ భైరవి (సహరౌ)
హ్సై	రుద్ర భైరవి (హసౌ)
హ్సై	భువనేశ్వరీ భైరవి (హసౌ)
హ్స్క్లీమ్	అన్నపూర్ణా భైరవి
స్హౌ	సకలైశ్వర్య భైరవి (సహై)
ఐం	బాలాబీజం లఘుశ్యామల
క్లీం	నవకూటబాలా
సౌః	త్రిపురబాలా
హూం	ఛిన్నమస్తా
ధూం	ధూమావతి, ధూమ్రవారాహీ
హ్లీం	మాతంగిని
హ్లీం	బగళాముఖీ-ఉల్కాముఖీ బృహద్భానుముఖీ
శ్రీం	మహాలక్ష్మి, సీత
శ్రీం	హ్రీం క్లీం త్రిపుటాదేవి
దుం,	దుర్గా, దీపదుర్గా, వనదుర్గా, శూలినీదుర్గా
ప్రైస్లం	ప్రతిక్రియా శూలినీదుర్గా
ఓమ్	ఆసురీదుర్గా, మహిషమర్ధనీ, జాతవేదముఖీ,
స్వప్న వారాహీ	
సౌం	వాగీశ్వరి
హసౌః	పారిజాత సరస్వతి
చౌం	కాత్యాయని
హ్రీం	గౌరీ, విశాలాక్షి
హ్రోమ్	శ్యామలా
శ్రామ్	శారికాశ్యామలాంబ
వీం	వీణాశ్యామలాంబ

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

యం	గాయత్రి
ఓం హ్రీం	ప్రత్యంగిరా
ఆం	నారాయణీ ప్రత్యంగిరా
క్షం	అధర్వణ భద్రకాళికా
క ఏ ఈ ల హ్రీం	త్రిపురసుందరీ
లం	రణస్తంభనబగళా, జ్వాలాముఖి,అస్త్రస్తంభనకాళికా
గ్లౌం	బృహద్వారాహీ, శరభకాళికా
ఞం	లఘువారాహి
ఖేం	కిరాతవారాహి
హ్రీమ్	అన్నపూర్ణ, స్వయంవరకళా
ఈం	కామకళాంబా, ఇంద్రాక్షీ, పుళిందినీ, తారకాంబా
అం	ఆశ్వారూఢాంబా
హ్స్రాం	సంపత్కరీ సరస్వతీ
హ్రీం	శ్రీం శీతలా
ఐం హ్రీం క్లీం	చండీ.
సం	పరంబా
హౌం	ప్రసాదబీజము
హ్రేం	ఖేచరీ బీజము
ర్బ్లూం	వశనీ బీజము
క్ల్హీం	కామేశ్వరీ
స్ల్వాం	మోదినీ బీజము
యూం	విమలా
జ్మ్రీం	అరుణా
హ్ల్వ్యూం	జయినీ
క్ష్మ్రీం	కౌళినీ
ద్రాం	సర్వసంక్షోభణబీజము
ద్రీం	సర్వవిద్రావణము
క్లీం	సర్వాకర్షణి
బ్లూం	సర్వవశంకరి

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

సః	సర్వోన్మాదిని
క్రోం	సర్వమహాంకుశ
హ్స్ఖ్ఫ్రేం	సర్వఖేచరీ
హ్సౌం	సర్వబీజ
ఐం	సర్వయోని
హ్స్రైం హ్స్క్లీం హ్స్రౌం	సర్వత్రి ఖండాబీజము
గం	గణపతి-ఉచ్ఛిష్ట గణపతి
గూం	హేరంబ గణేశబీజం
హుం	హరిద్రాగణపతి (గ్లం)
శ్రీం గ్లౌం	లక్ష్మిగణపతి
శ్రీం హ్రీంగం	మహాగణపతి
రాం	రామబీజము
స్వాం	కార్తికేయబీజము
సాం	సుబ్రహ్మణ్యము
జూం	మృత్యుంజయ
హౌం	మహామృత్యుంజయ
ఫ్రోం	నీలకంఠ-కార్తవీర్య
త్ర్యం	త్ర్యంబకుడు
రం	వైశ్వానర (అగ్ని)
అః	విరించి, వటుకబీజం
హం	ముకుందవటుకం
సః	రుద్రవటుకం
హ్రీం ఖేం	శరభం
భాం	ఖడ్గరావణం
హ్రౌం	వీరభద్రం
ఆం	శాస్త
ఓం	భేతాళం-దక్షిణామూర్తి, వీరభైరవం
శ్రీం	స్వర్ణాకర్షణభైరవం, దక్షిణామూర్తి
ఐం	సాంబ దక్షిణామూర్తి

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

క్ష్రౌం	సుదర్శనము
క్షిం	గరుడబీజము
క్ష్రాం	నారసింహము
హ్సౌం	హయగ్రీవము
మం	మత్స్యబీజము
కుం	కూర్మ బీజము
హూం	వరాహ బీజము
ఓం	వామనబీజము
ప్రాం	పరుశురామ బీజము
క్లీం	శ్రీకృష్ణ బీజము
బుం	బుద్ధ బీజము
కం	కల్కిబీజం

హ్రౌం హనుమద్బీజము(ఇతరములు-హం, హ్రీం, హౌం, హేం, హుం,)

క్ష్మ్యూం	చింతామణీబీజం

ఘృణిఃసౌరబీజం (సూర్యం) ఇతరములు హ్రాం, హ్రీం, శ్రీం, ఖం, ఖః)
హ్రీం=రవి, వం=చంద్ర,లం=కుజ,శీం=బుధ,ఐం=గురు,శ్రీం=శుక్ర, ఖ్రాం=శని,భ్రిం=రాహువు,ఖీం=కేతువు
ఓం ధాం ధన్వంతరి
లం=ఇంద్ర,రం=అగ్ని, హం, లేక వైం=యమ,క్షం లేక షం=నిర్పతి
వం=వరుణ,యం=వాయు,శ్రీం లేక సం=కుబేర,హంలేకశం=ఈశాన

ద్రాం	దత్తాత్రేయబీజం (ఆం)
ఓం	వాసుదేవ,నారాయణ, ఉమామహేశ్వరం
గుం	గురుబీజం
హ్రీం	శక్తీశ్వరం
నం	రుద్రబీజం

క్లీం, వశ్యబీజం: ద్రీం సమ్మోహనబీజం; క్రోం ఆకర్షణ బీజం; గ్లౌం, (ఠం) స్తంభనబీజం; ద్రాం విద్వేషణబీజం
యం-ఉచ్చాటనబీజము; ఖేం,రం, మారణ బీజము

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

హ్రీం-మాయ బీజం	ఐం-సరస్వతీ బీజము
ఆం-పాశ బీజం	హ్రీం-భవానీ బీజము
క్రోం-అంకుశ బీజం	శ్రీం-లక్ష్మీ బీజము
హం-ఆకాశ బీజం	కం-బ్రహ్మ బీజము
యం-వాయు బీజం	ఏం-విష్ణు బీజము
రం-అగ్ని బీజం	ఈం-ఈశ్వర బీజము
వం-జల బీజం	య్ల్యూం-చిత్రగుప్త బీజము
లం-భూత బీజం	అంహ్రీంక్రోం ప్రాణశక్తి బీజము
గం-గంగా బీజం	గ్రీం-హయగ్రీవము-శక్తిగణేశము

ద్రాం, ద్రీం, క్లీం, బ్లూం, సః, పంచసాయకబీజములు
క్ష్మ్రం-రక్షాబీజము-మ్రోం, ద్రోం, దృష్టినివారణబీజము
ఫ్రీం, డ్రాం, ఆజ్ఞా బీజములు-ళం, క్షం, గ్రామదేవతా బీజములు.

ఈశ్వరోవాచః-

శ్లో॥ బహ్వాక్షర సమాయుక్తం స్వరభేదేన శోభితం।
అనేక దేవమయం ప్రోక్తం సాధకానాం హితాయవై॥

అనేకములైన అక్షరములు స్వరభేదముచే ఫలభేదమునుగల్గి అనేక దేవతలకు ప్రధానబీజములుగానుండు విధిని నీకు దెల్పితిని. ఓ గౌరీ! ఈ బీజ పరిజ్ఞానము సాధకులకు హితము గూర్చునదైయున్నది.

శ్లో॥ భావయేత్ స్థూలదేహేన అంగాంగాని చ పార్వతి।
వర్ణరూప్యా మహాశక్తిం హృదిధ్యాత్వా సుసాధకం॥

ఓ పార్వతీ! సాధకుడైన యోగ్యుడు మంత్ర యంత్ర తంత్రములను సునాయాసముగా సాధించవలెనన్న వర్ణరూపిణియైన మహాశక్తిని తన శరీరాంతర్గతముగా అంగాంగములయందు భావించి హృదయంలో ఆ దేవిని ధ్యానించుట చాలా ముఖ్యము.

సాధకుడు తన శరీరాంతర్గతమైన ఆయా స్థానములందు ఏబది వర్ణములను శక్తిరూపముగా భావనజేసి ఆ వర్ణముల యొక్క సమిష్టి రూపమైన దేవిని తనహృదయఫలకముపై నిలిపి ధ్యానించుట సాధనలో చాలాముఖ్యము.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

శ్లో॥ కంఠ హృన్నాభి గుహ్యేరాత్యేపాయౌ భ్రూమధ్యగేవక్త్రే।
షోడశ ద్వాదశాన్వితే దశపత్రే చ షట్పత్రే॥

చతుష్పత్రే ద్విపత్రకే ఆధారే లింగ నాభౌచ।
హృదయకమలే శివే తాలుమూలే భృవోర్మధ్యే ॥

షోడశారే క్రమేణైవ ద్విదశా దశదాళికే।
ద్వాదశార్థే చతుష్కేచ నాసాంతే తాలుమధ్యకే।
పంచాశద్వర్ణ రూపాణి విన్యసేత్కంఠ మూలకే॥

కంఠము, హృదయము, నాభి, గుహ్యము, పాగుస్థానము, భ్రూమధ్యము, చతుష్పత్రకమలము, ద్విపత్ర కమలము, ఆధారము, లింగము, నాభి. హృదయకమలము, తాలుమూలము. లలాటము, షోడశారము, ద్విదశ దళ యుక్తమైనట్టి ద్వాదశార్థము, చతుష్కోణము, నాసాగ్రము, తాలుమధ్యము, కంఠమూలము అనుశరీరాంతర్గత స్థానములందు అనులోమ విలోమక్రమముగా ఏబది అక్షరములను న్యాసము గావించవలెను. (భావన జేయవలెను.)

శ్లో॥ పంచాశ ల్లిపిభి ర్విభక్తముఖదోర్మధ్య వక్షస్థలాం।
భాస్వన్మౌళి నిబద్ధచంద్ర శకలా మాపీన తుంగ స్తనీం॥

ముద్రా మక్షగుణం సుధాఢ్యకలశం విద్యాం చ హస్తాంబుజైః।
బిభ్రాణాం విశదప్రభాం త్రినయనాం వర్ణాత్మికాం భావయేత్॥

ఏబది అక్షరములతో విభక్తమైన ముఖము, బాహువుల మధ్యభాగము, హృదయము కలిగి ప్రకాశమైన కిరీటమునందు పరిపూర్ణ చంద్రరేఖ కలిగి, ఉన్నతములగు అక్షమాల, సుధాకలశము, పుస్తకము, ధరించి త్రినేత్రధారియైన కాంతిపుంజములచే జగత్తున వ్యాపించి యున్నట్టి సకల వర్ణరూపిణియైన శక్తిని భావన జేయవలెను.

శ్లో॥ బంధూకాభాం త్రినేత్రాం పృథుతర విలసచ్ఛక్తి మద్ర క్తవస్త్రాం।
పీనోత్తుంగ ప్రవృద్ధస్తన జఘనభరాం యౌవనారం భ రూఢాం॥

సర్వాలంకారయుక్తాం సరసిజనిలయా మిందు సంక్రాంతమూర్తి।
మంబాం పాశాంకుశాఢ్యాం అభయ వరకరా మంబికాం తాంనమామి॥

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

బంధూక పుష్పమునుబోలి మిక్కిలి ప్రకాశముగల్గి, మూడు నేత్రములు కలిగి విశాలమైన దేహముతో, ముత్యపు చిప్పవంటి ఎర్రనగు వస్త్రమును ధరించి, యోగ్యమైన స్తన జఘనభారముకల్గి, యౌవనప్రాదుర్భావముచే స్థిరమై యుండి సర్వాలంకార శోభితయై, పద్మమునందు వశించి, చంద్రకళలచే వెలుగొందుచూ పాశాంకుశ వరదాభయధారిణియై విరాజిల్లు వర్ణరూపిణియైన ఆ తల్లి అంబికకు నమస్కరింపు చున్నాను.

శ్లో॥ ఏ వంధ్యాత్వా మహాదేవీం సాధకాభీష్టసిద్ధయే।
తతోఽసాధ్యక ర్మాణి సాధయే ద్విహితక్రమాత్॥

ఈ ప్రకారముగా ఆవర్ణ రూపిణియైన దేవిని ధ్యానించి సాధకుడు తన అభీష్టసిద్ధికొరకు అసాధ్యకర్మలనైనా విహిత పద్ధతులద్వారా సాధించుటకు ఉపక్రమించిన యెడల నిస్సంశయముగా ఫలసిద్ధి నందగలడు.

శ్లో॥ చిత్రాసనే సమాసీనః పద్మాసన విధానతః।
ఉదఙ్ముఖః ప్రాఙ్ముఖోవా న్యాసయే ద్వర్ణమాలికాం॥

చిత్రాసనమునందు పద్మాసనము వేసుకొని, ఉత్తరాభిముఖముగా గానీ తూర్పునకభిముఖగా గానీ గూర్చుండి ఏబది వర్ణములను తన శరీరము నందు న్యాసమొనర్చుకొనవలెను.

శ్లో॥ వర్ణజ్ఞాన పరాఙ్ముఖో సర్వమంత్రాణి దుర్లభమ్।

ఈ ఏబది అక్షరములయొక్క గుణా గుణాది విశేషముల నెరుంగని సాధకునికి మంత్రములు అన్నియు సిద్ధించుట దుర్లభమని యెరుంగవలెను.

ఇతి మంత్రసిద్ధిర్నామ శ్రీ భువనేశ్వరీ కక్ష
పుటీ తంత్రే చతుర్ధ ప్రకరణమ్ సమాప్తమ్.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

మంత్రసిద్ధి

(పంచమ ప్రకరణమ్)

గణేశ విద్య

ఈశ్వరోవాచ:-

శ్లో॥ అథాత స్సం ప్రవక్ష్యామి గణేశ మహిమాఫలమ్।
సంశ్రు ణుష్వైకచిత్తేన గుహ్య మాముష్మికం పరం॥
గణేశస్య ప్రయోగేషు సర్వకార్యాణి సాధయేత్।
కలౌ సిద్ధి ప్రదావిద్యా శీఘ్రమేవ నసంశయః॥

ఓ పార్వతీ! గణేశునియొక్క విద్యా మహిమలయొక్క ఫల విశేషము లను దెల్పుచున్నాను. ఆచంచలమైన మనస్సుగలదానవై వినుము. సర్వ విద్యలలోకెల్ల రహస్యమై యొప్పు గణేశవిద్య ఇహపరసాధకమైనది. గణపతి యొక్క విద్యా ప్రయోగ విధానములద్వారా సర్వ, కార్యములు సాధింపవచ్చును. కలియుగము నందీ విధానములు శీఘ్రముగా సిద్ధినొసంగ గలవనుటలో నెట్టి సందేహమును లేదు.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

శ్లో॥ బాలస్తరుణ భక్తౌచ వీర శ్శక్తి ద్విజ స్తథా।
సిద్ధ ఉచ్ఛిష్ఠ విఘ్నే శాక్షిప్రో హేరంబనామకః॥
లక్ష్మీగణపతి శ్చైవ మహావిఘ్నేశ్వర స్తథా।
విజయః కల్ప నృత్తాశ్చా వూర్ధ్వ విఘ్నేశ ఉచ్యతే॥
ఏకాక్షరో వరశ్చైవ త్ర్యక్ష్యర క్షిప్రదాయకః।
హరిద్రాఖ్య శ్చైకదంత స్సృష్టి రుద్దండనామకః॥
ఋణమోచనకో దుంఢి ర్ద్విముఖ స్త్రిముఖ స్తథా।
సింహ యోగశ్చ దుర్గాచ దేవ స్సంకటహారకః।
ద్వాత్రింశ ద్విఘ్న రాజాఖ్యాస్తేషాం సాధన ముచ్యతే॥

గణేశునియొక్క స్వరూపములు ఫల తారతమ్యతచే ముప్పది రెండుగా నెరుంగవలెను. 1) బాల గణపతి 2) తరుణ గణపతి 3) భక్త గణపతి 4) వీర గణపతి 5) శక్తి గణపతి 6) ద్విజ గణపతి 7) సిద్ధ గణపతి 8) ఉచ్ఛిష్ఠ గణపతి 9) విఘ్నేశ్వరుడు 10) క్షిప్ర గణపతి 11) హేరంబ గణపతి 12) లక్ష్మి గణపతి 13) మహావిఘ్నేశ్వరుడు 14) విజయ గణపతి 15) కల్ప గణపతి 16). నృత్య గణపతి 17) ఊర్ధ్వ విఘ్నేశుడు 18) ఏకాక్షర గణపతి 19) త్ర్యక్షర గణపతి 20) హరిద్రా గణపతి 21) ఏకదంతుడు 22) సృష్టి గణపతి 23) ఉద్దండ గణపతి 24) ఋణమోచన గణపతి25) దుర్గా గణపతి 26) సంకటహార గణపతి 27) దుంఢి గణపతి 28) ద్విముఖ గణపతి 29) త్రిముఖ గణపతి 30) సింహ గణపతి 31) యోగ గణపతి 32) వరసిద్ధి గణపతి

శ్లో॥ ద్వాత్రింశ ద్విఘ్న రాజానాం సర్వకార్య ఫలప్రదాః।
శీఘ్రసిద్ధి మవాప్నోతి పంచమూర్తిర్కలౌయుగే॥

ఈ దెలుపబడిన ముప్పది రెండు గణేశమూర్తులు అన్ని కార్యము లందు ఫలప్రదులగుచున్నారు. కాని కలియుగమునందు అతిశీఘ్రముగా సిద్ధినొసంగు గణేశమూర్తులు ఐదుగా చెప్పబడినవి.

శ్లో॥ హరిద్రోచ్ఛిష్ఠ లక్ష్మీచ ప్రసన్నః శక్తిరేవచ।
విఘ్నేశః పంచమూర్తీనాం సర్వకార్యేషు సాధయేత్।
సద్య స్సిద్ధి ప్రదం చైవ కలియుగే విశేషతః॥

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

1) హరిద్రా గణపతి 2) ఉచ్ఛిష్ఠ గణపతి 3) లక్ష్మీ గణపతి 4) ప్రసన్న గణపతి 5) శక్తి గణపతి అను విఘ్నేశ్వరుని ఐదు రూపములు సాధకులకీ కలియుగమునందు అన్ని కార్యములందున విశేషముగా అప్పటికప్పుడే సిద్ధి నొసంగదగినవారై యున్నారు.

హరిద్రా గణేశ విద్యాక్రమము

శ్లో॥ విద్యాక్రమం ప్రవక్ష్యామి హరిద్రాఖ్యోమహాత్మనః।
లభ్యతే యత్ప్రసాదేన పురుషార్థ చతుష్టయః॥

హరిద్రా గణపతియొక్క విద్యాసాధన క్రమమును గురించి దెల్పు చున్నాను. వినవలసినది. హరిద్రాగణపతి యొక్క అనుగ్రహము వలన సాధకులకు ధర్మార్థకామ మోక్షములను పురుషార్థములు లభించగలవు.

శ్లో॥ ఋషి చ్ఛందోదైవతాని న్యస్యే న్మంత్రస్య మంత్రవిత్।
ఆత్మనో మూర్ధ్ని వదనే హృదయే చ యథా క్రమమ్॥
బీజం శక్తిం న్యసే ద్దక్ష వామయో స్తనయోరపి ।
కీలో మధ్యేఽ వినాభావ స్స్వవాంఛా వినియోగవాన్।
ఆదౌ ఋష్యాదివిన్యాసం కరన్యాస మతఃపరం॥
అంగన్యాసంన్య సేత్పశ్చా ద్వర్ణన్యాసం తతశ్చరేత్।
దిగ్బంధం విధివత్కృత్వా పంచపూజాం సమాచరేత్॥

ముందుగా ఋషి, ఛందో దేవతలను న్యసింపవలెను. తనయొక్క మూర్ధ్ని స్థానమునందు ఋషిని, వదనమునందు ఛందస్సును, హృదయము నందుదేవతను, న్యాస మొనర్పవలెను. అనంతరము బీజమును దక్షస్తనము నందు, శక్తిని వామస్తనము నందును, కీలకమును ఆ రెంటియొక్క మధ్య భాగమునందు న్యసింపవలెను. తను సాధింపదలచిన కార్యమును వినియోగ ముగాజెప్పవలెను. ముందు ఋషి మొదలగు వానినివిన్యసించి అటుపిమ్మట కరన్యాసము, ఆ తర్వాత అంగన్యాసము, తదుపరి వర్ణన్యాసము, చేయవలెను దిగ్బంధన మొనర్చి, హరిద్రాగణపతిని ధ్యానించి పంచోపచార పూజలు సల్పి హరిద్రాగణపతి యొక్క మూలమంత్రమును జపించవలెను.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

మంత్ర విధానము

అస్యశ్రీ హరిద్రా గణనాయక మంత్రస్య-మదన ఋషిః, అనుష్టుప్ ఛందః-హరిద్రాగణనాయకో దేవతా-గ్లాంబీజం-హుం శక్తిః-స్వాహా కీలకం-మమాభీష్ట సిద్ధ్యర్థేజపే వినియోగః॥

అంగన్యాస కరన్యాసములు

గౌం అంగుష్ఠాభ్యాంనమః - హృదయాయనమః
గం తర్జనీభ్యాంనమః - శిరసేస్వాహా
హాం మధ్యమాభ్యాంనమః- శిఖాయైవషట్
ద్రాం అనామికాభ్యాంనమః- కవచాయహుం
రిం కనిష్ఠికాభ్యానమః- నేత్రత్రయాయవౌషట్
హుం కరతలకరపృష్ఠాభ్యాంనమః-అస్త్రాయఫట్
భూర్భువస్సువరోమితి దిగ్బంధః

ధ్యానం :-

శ్లో॥ పాశాంకుశౌ మోదక మేకదంతం।
కరైర్ద ధానం కనకాసనస్థం॥
హారిద్రఖండ ప్రతిమం త్రినేత్రం।
పీతాంశుకం రాత్రి గణేశ మీడే ॥
పంచోపచార పూజాం కృత్వా॥

మూలమంత్రం:-

ఓం హుం గం గ్లౌ హరిద్రాగణపతయే వరవరద సర్వజన హృదయం స్తంభయస్వాహా॥

మంత్రసిద్ధిక్రమము:-

శ్లో॥ లక్షమేకం జపేన్మంత్రం వ్రతదీక్షా విధానతః।
ప్రత్యహం పూజయే ద్విద్వాన్ హరిద్రాఖండ మూర్తినమ్॥
తర్పణం హవనంకృత్వా దశాంశేన వియోజయేత్।
తేనసిద్ధిప్రదం మంత్రం పశ్చాత్కామ్యాని సాధయేత్॥

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

దీక్షా నియమములతో గూడిన వ్రతముగలవారై ప్రతిదినము పసుపు కొమ్ముచే చేయబడిన గణపతి విగ్రహమును విధ్యుక్తముగా పూజింపుచు లక్ష సంఖ్యయగు వరకు మూలమంత్రమును జపించి పిమ్మట పదివేల పర్యాయ ములు ఆవు పాలచే తర్పణగావించి వెయ్యి పర్యాయములు కుడుములు, నెయ్యి, చెరకు ముక్కలచే అగ్నిముఖమందు హోమము గావించి యథాశక్తిగా సమారాధన గావించిన యెడల మంత్రసిద్ధి చేకూరగలదు. అటుపిమ్మట తమ కొరకుగానీ ఇతరుల కొరకుగానీ కామ్యకర్మలను సాధించవలెను.

ఉచ్ఛిష్ట గణపతి మంత్ర విధానము

అస్యశ్రీ ఉచ్ఛిష్ఠ గణపతి మంత్రస్య-గణకఋషిః గాయత్రీ ఛందః-ఉచ్ఛిష్ఠ గణపతిర్దేవతా - ఆం హ్రీం క్రోం బీజాని - ఘే ఘే శక్తిః - స్వాహా కీలకం - మమాభీష్టసిద్ధ్యర్థే జపే వినియోగః।

అంగన్యాసకరన్యాసములు:-

ఓం నమో భగవతే అంగుష్ఠాభ్యాంనమః-హృదయాయ నమః
ఏకదంతాయ, హస్తిముఖాయ తర్జనీభ్యాంనమః-శిరసేస్వాహా
లంబోదరాయ ఉచ్ఛిష్ఠ మధ్యమాభ్యాంనమః- శిఖాయైవషట్
మహాత్మనే ఆం క్రోం హ్రీం గం-
అనామికాభ్యాంనమః- కవచాయహుం
ఘే ఘే - కనిష్ఠికాభ్యాంనమః- నేత్రత్రయాయవౌషట్
స్వాహా- కరతలకరపృష్ఠాభ్యాంనమః-అస్త్రాయఫట్
భూర్భువస్సువరోమితి దిగ్బంధః॥

ధ్యానం:-

శ్లో॥ శరాంధనుః పాశ సృణి సృహస్తై!
ర్దధాన మారక్త సరోరుహస్థం।
వివస్త్రప్రత్న్యాం సురతప్రవృత్త!
ముచ్ఛిష్ఠ మంబాసుత మాశ్రయేహమ్॥ పంచోపచార పూజాంకృత్వా॥

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

మూలమంత్రం:-

ఓం నమోభగవతే ఏకదంతాయహస్తి
ముఖాయ లంబోదరాయ ఉచ్ఛిష్ఠ మహాత్మనే
అం క్రోం హ్రీం గం ఘేఘే స్వాహా॥

మంత్రసిద్ధిక్రమము:-

శ్లో॥ గణేశ ప్రతిమాంకృత్వా శుభే। ఉష్ణా నింబకాష్ఠకే।
సంస్కారాణి వినిర్వర్త్య స్థాపయే త్పీఠమధ్యమే॥
ప్రతిమాభి ముఖోభూత్వా దీక్షానియమ సంయుతః।
కృష్ణాష్టమీ సమారభ్య లక్షమేకం మనుంజపేత్॥
పశ్చాద్ధోమం దశాంశం చ ఆజ్యమేకం విధీయతే।
మంత్రసిద్ధికరం నృణాం గణేశం దాసవద్భవేత్॥

శుభదినమునందు వేపచెక్కతో గణేశుని ప్రతిమను జేయించి ప్రాణ ప్రతిష్ఠాది సంస్కారములను గావించిన పిమ్మట పీఠమునందుంచి, ఏకాంత ప్రదేశంలో ఆ ప్రతిమకు ఎదురుగా దీక్షానియమములు గలట్టి సాధకుడు కూర్చుని లక్ష పర్యాయములు మూలమంత్రమును జపము గావించినయెడల అటు పిమ్మట పదివేల పర్యాయములు అజ్యహోమమును గావించినయెడల మంత్రసిద్ధి చేకూరగలదు పురశ్చరణ కాలమునందు పగలు-రాత్రి ఉచ్ఛిష్ఠ గణపతిని ప్రతిదినము పూజింపుచుండవలెను. ఈ ప్రకారం మంత్రసిద్ధి నందినవారికి ఉచ్ఛిష్ఠ గణపతి దాసుడై యుండగలడు.

లక్ష్మీగణపతి మంత్ర విధానము

అస్యశ్రీ లక్ష్మీగణపతి మహామంత్రస్య-గణక ఋషిః, నృచద్గాయత్రీ ఛందః-శ్రీలక్ష్మీగణపతిర్దేవతా-శ్రీం బీజం-గం శక్తిః-గ్లౌం కీలకం, మమాభీష్ట సిద్ధ్యర్థేజపే వినియోగః॥

అంగన్యాసకరన్యాములు :-

శ్రీం గ్లాం అంగుష్ఠాభ్యాంనమః - హృదయాయనమః
శ్రీం గ్లీం తర్జనీభ్యాంనమః - శిరసేస్వాహా

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

శ్రూం గ్లూం మధ్యమాభ్యాంనమః -శిఖాయైవషట్
శ్రైం గ్లైం అనామికాభ్యాంనమః -కవచాయ హుం
శ్రౌం గ్లౌం కనిష్ఠికాభ్యాంనమః -నేత్రత్రయాయవౌషట్
శ్రః గ్లః కరతలకరపృష్ఠాభ్యాంనమః -అస్త్రాయఫట్

భూర్భువస్సువరోమితి దిగ్బంధః॥

ధ్యానం:-

శ్లో॥ బీజాపూర గదేక్షు కార్ముకరుచాంచ క్రాబ్జ పాశోత్పలాం।
క్రీహ్యగ్రే స్వవిషాణ రత్నకలశే ప్రోద్య త్కరాంభోరుహం॥
ధ్యేయో వల్లభయా సపద్మకరయా శ్లిష్టోజ్జ్వల ద్భూషయా।
విశ్వోత్పత్తి విపత్తి సంస్థితికరో విఘ్నేశ ఇష్టార్థదః॥
పంచోపచార పూజాంకృత్వా॥

మూలమంత్రములు :-

ఓం శ్రీం హ్రీం క్లీం గ్లౌం గణపతయే వరవరద సర్వజనంమే వశమానయ స్వాహా॥

మంత్రసిద్ధిక్రమము:-

శ్లో॥ వ్రతదీక్షా సమాయుక్తో నిర్జనే శుద్ధదేశకే।
బిల్వవృక్ష స్థితోమూలే ప్రజపే ద్గణనాయకమ్॥
చాతుర్లక్షం జపేన్మౌనీ దశాంశం హవనాదికమ్।
మంత్రసిద్ధి ప్రదం తస్మా త్పూజయే ద్గణనాయకమ్॥

వ్రతదీక్ష వహించినవారైన సాధకులు నిర్జన ప్రదేశమునందలి బిల్వ వృక్షము (మారేడు చెట్టు) క్రిందకూర్చుని లక్ష్మీసహితుడైయున్న గణేశ విగ్రహమునకుగానీ - లక్ష్మీ గణపతి యంత్రమునకుగానీ ప్రతిదినము మూడు వేళలయందు పూజింపుచు మౌనవ్రత మవలంబించి మూలమంత్రమును నాలుగు లక్షలు జపించవలయును. అటుపిమ్మట దశాంశము బిల్వ ఫలముల చేత నెయ్యిచేత హోమము గావించి యథాశక్తి సంతర్పణము గావించిన మంత్రసిద్ధి చేకూరగలదు.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

ప్రసన్న గణపతి మంత్ర విధానము

అస్యశ్రీ ప్రసన్న గణపతి మంత్రస్య - భార్గవ ఋషిః - అనుష్టుప్ ఛందః :- ప్రసన్న గణేశో దేవతా - వంబీజం - యంశక్తిః- హుం కీలకం మమాభీష్టసిద్ధ్యర్థే జపే వినియోగః-

అంగన్యాస కరన్యాసములు :-

వం నమః	అంగుష్ఠాభ్యాంనమః	హృదయాయనమః
క్రం నమః	తర్జనీభ్యాంనమః	శిరసే స్వాహా
తుం నమః	మధ్యమాభ్యాంనమః	శిఖాయైవషట్
డాం నమః	అనామికాభ్యాంనమః	కవచాయహుం
యం నమః	కనిష్ఠికాభ్యాంనమః	నేత్రత్రయాయవౌషట్
హుం నమః	కరతలకరపృష్ఠాభ్యాంనమః	అస్త్రాయఫట్

భూర్భువస్సువరోమితి దిగ్బంధః

ధ్యానం :

శ్లో॥ ఉద్యద్దినేశ్వర రుచిం నిజపద్మహస్తైః
పాశాంకుశాఽభయవరాన్ దధతం గజాస్యం।
రక్తాంబరం సకల దుఃఖహరం గణేశం।
ధ్యాయే త్ప్రసన్న మఖిలా భరణాభి రామమ్॥
పంచోపచార పూజాంకృత్వా॥

మూలమంత్రం :-

ఓం వక్రతుండాయహుం॥

మంత్రసిద్ధి క్రమము:-

శ్లో॥ శుక్ల చతుర్థీ మారభ్య ప్రజపే న్మంత్రరాజకం।
సమాప్యం పూర్వవత్క్రమా దక్షరలక్ష సంఖ్యాకమ్॥
షడయుతం కుర్యాద్ధోమం అష్టద్రవ్యాణి శోభనే।
యోనరో భక్తి సంయుక్తః మంత్రం సిద్ధిప్రదం ధృవమ్॥

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

ఏ మాసమునందైనను శుక్ల పక్షమునందలి చవితి దినమున పురశ్చరణము ప్రారంభించి, వ్రతదీక్షానియమములను పాటింపుచు నియతసంఖ్యగా మూలమును జపించవలెను. ప్రతినిత్యము గణేశ్వరుని పూజింపుచు జితేంద్రియుడై ఈ విధముగా మరల శుద్ధచవితివరకు ఆరులక్షలు జపించిన పిమ్మట అష్టద్రవ్యములు, నెయ్యి కలిపి (చెరకు ముక్కలు, సత్తుపిండి, అరటిపండ్లు, అటుకులు, నువ్వులు, కుడుములు, కొబ్బరిముక్కలు–పేలాలు అనునవి అష్ట ద్రవ్యములు) అరువదివేల పర్యాయములు హోమముగావించవలెను. ఈ ప్రకారముగా నెవ్వరు భక్తిశ్రద్ధలతో పురశ్చరణము గావించెదరో అట్టివారికి మంత్రము సిద్ధించుట నిశ్చయము.

శక్తి గణపతి మంత్ర విధానము

అస్యశ్రీ శక్తిగణపతి మహామంత్రస్య – భార్గవ ఋషిః– విరాట్ ఛందః –శ్రీశక్తి గణాధిపో దేవతా – గ్లీం బీజం – హ్రీం శక్తిః – గం కీలకం మమాభీష్ట సిద్ధ్యర్థే జపే వినియోగం॥

అంగన్యాస కరన్యాసములు :

గ్లాం	అంగుష్ఠాభ్యాంనమః	హృదయాయనమః
గ్లీం	తర్జనీభ్యాంనమః	శిరసే స్వాహా
గ్లూం	మధ్యమాభ్యాంనమః	శిఖాయైవషట్
గ్లైం	అనామికాభ్యాంనమః	కవచాయాయ హుం
గ్లౌం	కనిష్ఠికాభ్యాంనమః	నేత్రత్రయాయ వౌషట్
గ్లః	కరతలకరపృష్ఠాభ్యాంనమః	అస్త్రాయఫట్

భూర్భువస్సువరోమితి దిగ్బంధః॥

ధ్యానం:-

శ్లో॥ విషాణాంకుశా వక్ష సూత్రం చ పాశం।
దధానం కరైర్మోదకం పుష్కరేణచ॥
సపత్న్యాయుతం హేమ భూషామ్బరాఢ్యం।
గణేశం సముద్య ద్దినేశాభ మీడే॥
పంచోపచార పూజాం కృత్వా

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

మూలమంత్రం :-

ఓం హ్రీం గ్లీం హ్రీం॥

మంత్రసిద్ధిక్రమము :-

శ్లో॥ సాధయే ద్ద్రాత్రి కాలేషు శక్తియుక్తో గణాధిపః।
వ్రతస్థో నియమోపేతో త్రిలక్షం జపమాచరేత్॥

ఏకాంతే స్వగృహేవాపి పర్వతాగ్రేవిశేషతః।
శక్త్యాలయే నదీతీరే జపకర్మ సమాచరేత్॥

దశాంశం హవనం కృత్వా ద్రవ్యాష్టక సమన్వితం।
ప్రత్యహం పూజయేద్దేవం జపసిద్ధిర్భ వేద్ధ్రువమ్॥

వ్రతదీక్షా నియమములగలట్టి సాధకుడు, తన స్వగృహమునందు గానీ, నదీతీరమునందుగానీ, శక్తియొక్క ఆలయమునందుగానీ, పురశ్చరణము ప్రారంభించవలెను. పర్వతాగ్ర ప్రదేశమునందైన విశేష ఫలితముల నంద గలడు. ప్రతిదినము మూడువేళల యందున శక్తిసహితుడై గణపతిని పూజింపుచు మూడులక్షలు మూలమంత్రము జపముగావించి ముప్పది వేల పర్యాయములు అష్టద్రవ్యములు-నెయ్యి కలిపి హోమము గావించి యథా శక్తిగా సంతర్పణ మొనరించిన యెడల తప్పక మంత్రసిద్ధి చేకూరగలదు.

కామ్య విధానములు

శ్లో॥ సర్వాభీష్ట ప్రదం వక్ష్యే గణేశోపాసనా ఫలమ్।
యత్సాధ నం వినా నర్వేమంత్రా విఘ్నైస్తు విఘ్నితాః॥

మహ దైశ్వర్యమతులం ప్రజ్ఞాం విద్యాం యశోబలం।
వాక్సిద్ధిం సమవాప్నోతి చాన్తే బ్రహ్మపురం వ్రజేత్॥

సమస్తమైన కోరికలను నేరవేర్చగల గణేశుని ఉపాసనా ఫలితమును చెప్పుచున్నాను. గణేశ మంత్రములయందే యొక్కటినేని సాధించినవానిచే సాధించబడు అన్ని మంత్రములు విఘ్నములు గల్గియేయుండగలవు గణేశ విద్యాసాధనవలన గొప్ప ఐశ్వర్యము, ప్రజ్ఞ, విద్య, కీర్తి, బలము, వాక్సిద్ధి తప్పక పొందగలరు. అంతేగాక గణేశోపాసనాపరులు అంత్యమందు బ్రహ్మ సాయుజ్యము నందగలరు.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In.Public Domain. Muthulakshmi Research Academy

1) హరిద్రాగణపతి మంత్ర ప్రభావము

1) ఇతరుల కెవరికీ తెలియని విధముగా హరిద్రాగణపతి మంత్రమును జపింపుచు, పూజింపుచుండిన కోరిన కోర్కెలు ఫలించ గలవు.

2) సంకల్ప పూర్వకముగా పదివేలు మంత్ర జపముగావించి నేతియందు ముంచబడిన కుడుములను పదునొకండు నూర్లు హోమము గావించి పూజించిన యెడల అసాధ్యమగు కోరికలుసైతము శీఘ్రముగా ఫలించ గలవు.

3) మండల (40 దినములు) దీక్షనుగైకొని ప్రతిదినము గణేశుని పసుపు వర్ణముగల పుష్పములచే పూజింపుచు దినమునకు 2500 మూల మంత్ర జపముగావింపుచు లక్షజపము పూర్తిగావించి అందలి పదియవ వంతు (10,000) నెయ్యి, పేలాలతో హోమము గావించిన యెడల ఆరు మాసములలోపల వివాహము కాగలదు.

4) పలప్రమాణమైన ఆవు పంచితమునందు సైంధవ లవణం, పసుపు పొడికలిపి, గణపతిని పూజించి ఐదువేల పర్యాయములు మూల మంత్ర జపముచేయుచు పైఓషధి నభిమంత్రించి బహిష్ఠ స్నానముచేసిన (4వ దినమున) స్త్రీచే సేవింపజేసిన సంతానము కలుగ గలదు.

(ఈ విధముగా మూడు పర్యాయములు చేయవలెను)

5) ఒక పత్రముపై పసుపు కల్కముచే మూల మంత్రమును లిఖించి మంత్రగర్భమునందు శత్రు నామమును సంధించి, దానిచుట్టూ వలయ రేఖ నేర్పరచి, ఆ రేఖపై భాగమునందు స్తంభన బీజమును బిందుయుత ముగా లిఖించి, దానినొక పాత్రయందుంచి మంత్రమును వెయ్యి పర్యా యములు జపించి, ఆ పాత్ర నిండుగా తేనెపోసి కదలకుండా నుంచిన యెడల శత్రువునకు వాక్ స్తంభనము కాగలదు.

6) పసుపుకొమ్ముపై గణేశుని విగ్రహము చెక్కించి ప్రాణ ప్రతిష్ఠాది కముల నొనరించి, ప్రతినిత్యము యథాశక్తి పూజింపుచు మూల మంత్రమును 1008 మార్లు జపింపుచుండిన యెడల అట్టి సాధకునికి సమాజము

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

నందఖండ గౌరవ ప్రతిష్ఠలు-సన్మాన సత్కారములు సుఖభోగ ధన సంపత్తులు చేకూరగలవు.

7) మూలమంత్రమును భక్తిశ్రద్ధలతో ఒకలక్షాపదివేల పర్యాయములు జపించి పదునొకండు వేల పర్యాయములు తెల్లని పద్మ పుష్పములను నేతితో దడిపి హవనము గావించినయెడల కలిదోషములు అంతరించ గలవు. మరియు ఘోరదారిద్ర్యమునుండి విముక్తి కలిగి ధనప్రాప్తి, ధనవృద్ధి లభించగలవు.

8) మూల మంత్రమును లక్ష పర్యాయములుజపించి, పదివేల పర్యాయ ములు మారేడు ఫలముల యందలి గుజ్జుచేత హోమము గావించిన అధికారము-పదవి లభించగలదు.

9) హరిద్రాగణపతిని పూర్ణకలశమునం దావాహనజేసి పదివేల పర్యాయ ములు మూలమంత్ర జపముగావించి పూజించి ఆ జలములచే రోగ గ్రస్తు నభిషేకించిన వ్యాధి నివారణయై ఆరోగ్యము కలుగ గలదు.

10) పదివేలు మంత్ర జపముగావించి నూటయెనిమిది పసుపుముద్దలచే స్వామిని పూజించి ఆ పసుపునందు తేనెకలిపి తిలకంగా ధరించి సభలకు వెళ్ళిన జయము గాంచగలరు. (వాదోపవాదములందు.)

11) శతరుద్రీయమునందలి ప్రతిమంత్రమునకు ఈమూల మంత్రమును సంధించి121మారులు రుద్రమునుపఠించి పదునొకండావృతులు నేతితో హవనము గావించినయెడల అన్నివిధములైన కార్యములు నెరవేరగలవు.

౨) ఉచ్ఛిష్ట గణపతి ప్రభావము

1) వేపచెక్కతో చేయబడిన ఉచ్ఛిష్టగణపతి ప్రతిమకు ప్రాణప్రతిష్ఠ గావించి ప్రతిదినము పూజింపుచు మూలమంత్రము దినమునకు 1008 సార్లు జపింపుచుండిన ధనధాన్య సమృద్ధికలిగి జనవశ్యము కలుగ గలదు.

2) నదియందలి జలములను గొనివచ్చి ఆ నీటిని మూలమంత్రముచే 1008 మార్లు అభిమంత్రించి ఆ జలముచే ముఖము కడుగుకొని సభకు పోయినయెడల సభావశ్యము సిద్ధించగలదు.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

3) వేపచెక్కచే చేయబడిన గణపతి విగ్రహమును చవితితిథి రాత్రి కాలము నందు ఎర్రని గంధ పుష్పాక్షతాదులచే పూజించి (నదీతీరము నందు) ఆ రాత్రి గణపతివిగ్రహమును శిరమువైపున నుంచి నిద్రించిన తాను కోరిన విషయమునకు గణపతి స్వప్నమునందు జవాబు చెప్పగలడు.

4) తెల్లజిల్లేడు వేరుచే ఉచ్ఛిష్ట గణపతి ప్రతిమను చేయించి ప్రాణ ప్రతిష్ఠ యొనర్చి, రక్తవర్ణముగల గంధ పుష్పాక్షతాదులచే పూజించి ఒక కుండ యందుంచి, ఆ కుండను హస్త ప్రమాణమైన గోతియందిడి పూడ్చివేసి దానిపై తాను కూర్చుండి పదివేలు మూలమంత్రమును జపముగా వించిన, ఏడు దినములలో తనకు సంభవించిన దారుణోప ద్రవములు తొలగి శత్రు వశీకరణము కలుగగలదు.

5) తెల్లజిల్లేడు వేరుతో గణపతి విగ్రహమును చేయించి ప్రాణప్రతిష్ఠ యొనర్చి, రక్తవర్ణముగల గంధపుష్పాక్షతాదులచే విధ్యుక్తముగా పూజించి పదివేల పర్యాయములు మూలమంత్రమును జపించి, 1008 మార్లు అష్టద్రవ్యములతో హోమముగావించి ఆగణపతి విగ్రహమును పాత్రలో వుంచి గృహ సింహద్వారమునకు ముందర భాగము నందు గణపతిని వీధి కభిముఖముగా నుండునట్లు హస్తప్రమాణముగల గోతియందుంచిన గృహమున విపరీతమైన జనాకర్షణ, ధనాకర్షణ యొనగూడగలవు.

6) తెల్లజిల్లేడు మూలమున కాది మధ్యాంత్యములందు వాగ్భవ బీజములు రెండు రెండుగా సంధించి జపముచేయుచుండిన అఖండ పాండిత్య ప్రకర్షణలుగల్గి రాణించగలరు.

7) తెల్లజిల్లేడు మూలమునకు ఆద్యంతములందు వశ్య పల్లవములను సంధించి. గర్భమునందు సాధ్యనామము సంపుటిగావించి లక్ష పర్యాయములు జపించుటవలన సాధ్య వ్యక్తి వశ్యము కాగలడు.

8) పై విధముగా ఆకర్షణ పల్లవములను సంధించి జపించగా సాధ్యవ్యక్తి ఆకర్షింపగలడు.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

3) లక్ష్మీగణపతి మంత్ర ప్రభావము

1) సువర్ణమయమైన లక్ష్మీగణపతి విగ్రహమునకు ప్రాణ ప్రతిష్ఠగావించి మారేడు చెట్టుక్రింద బిల్వదళములు, పద్మ పుష్పములచే విధ్యుక్తముగా పూజింపుచు, హవిస్సును మాత్రమే భుజింపుచు నియమవ్రతుడై నాల్గులక్షలు మూలమంత్రమును జపించి, దశాంశము నేతితో తడిపిన తెల్లని తామర పూలను హోమము గావించినయెడల గొప్ప ఐశ్వర్యవంతులు కాగలరు. వారి భాగ్య సంపదలు నాల్గుతరముల వరకు తరగక యుండగలవు.

2) ప్రతిదినము లక్ష్మీగణపతిని యథాశక్తిపూజింపుచు ప్రత్యహము, 1008 మార్లు మూలమంత్ర జపము గావింపుచుండిన, అన్ని కార్యముల యందు నిర్విఘ్నత, కార్యజయము, ధనవృద్ధి, గౌరవము లభించగలవు.

3) మండలదీక్ష గైకొని గణపతి నర్చింపుచు, మూల మంత్రమును ప్రతి దినము 2500 పర్యాయములు జపింపుచుండిన, వృత్తి లభించి ఉన్న తత్వము ప్రాప్తించగలదు.

4) లక్ష్మీగణపతి మంత్రమును యధాశక్తి జపింపుచు,గణపతిని పూజించిన నిర్మాల్యము (గంధపుష్ప హరిద్రాదులు)ను నీటియందు గలిపిస్నానము గావింపుచుండిన స్త్రీలకు సౌభాగ్యవృద్ధి చేకూరగలదు.

5) మూల మంత్రమునకు శిరస్సునందు వాగ్భవ బీజత్రయములను సంధించి, ధృఢచిత్తముతో జపింపుచుండిన విద్యాజయములభించ గలదు.

6) దీక్షతో లక్ష జపము పూర్తిగావించి దశాంశము మారేడు ఫలములచే హోమము గావించిన ఘోర దారిద్ర్య బాధలంతరించగలవు.

7) రక్త చందనముచే గణపతిని పూజించి 1008 మార్లు మంత్రమును జపించి, ఆ పూజించిన చందనమును తిలకముగా నుదుట ధరించి వెళ్ళిన అధికారులు అనుకూలురై కార్యసాధన గావించగలరు.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain, Muthulakshmi Research Academy

8) మూల మంత్రమునకు ఆద్యంతములందు పుష్టి బీజద్వయమును సంధించి మండలదీక్షగా జపించినయెడల తలచినకార్యము నిర్విఘ్నముగాను, విజయవంతముగాను పూర్తికాగలదు.

9) లక్ష్మీగణపతి యంత్రమునకు దశవిధ సంస్కారముల నొనరించి ప్రతి దినము విధ్యుక్తముగా పూజింపుచు, మూలమంత్రమును లక్షజపించి యంత్రమునకు ధారాదత్తముగావించి, ఆ యంత్రమును వ్యాపార స్థలము లందు ప్రతిష్ఠించినయెడల జన ధనాకర్షణలు కలిగి ఆ వ్యాపారము దిన దినాభివృద్ధి నందగలదు.

10) నవావరణాత్మకమైన లక్ష్మీగణపతి యంత్రమునునిర్మించి మాతృకా సంపుటితము గావించి, యథోచిత సంస్కారములమ జరిపి మూల మంత్రమును లక్ష సంఖ్యాకముగా జపించి ధారపోసి ఆ యంత్రమును గృహముందిడి పూజింపుచుండిన సకల సౌభాగ్య సంపదలు సిద్ధించ గలవు.

శ్రీ లక్ష్మీ గణపతి యంత్రము



Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

4) ప్రసన్న గణపతి మంత్ర విధానము

1) బ్రహ్మ చర్యాది నియమనిష్ఠలతో ఇతరులకు తెలియని విధముగా (రహస్యంగా) మూలమంత్రమును లక్షా ఇరువదివేలు జపించిన యెడల ఆరుమాసముల లోపుగా దరిద్రమంతరించగలదు.

2) అటుకులు, కొబ్బరి, మిరియాలు నేతితో కలిపి 40 దినములు ప్రతి దినము 1000 మార్లు హోమము గావించిన ఆర్థిక సమస్యలంతరించి ధనవృద్ధి చేకూరగలదు.

3) 40 దినములు దినమునకు 2500 మూల మంత్రమును జపింపుచు అష్టద్రవ్యములయందు జీలకర్ర, మిరియాలు సైంధవలవణం కలిపి ప్రతిదినము 1008 పర్యాయములు హోమము గావించిన మాసము లోపల ధన సమృద్ధి గలవాడగును.

4) అనులోమ విలోమ విధానము మంత్రమును జపింపుచు, రాత్రివేళ లందు సాధ్యనామ సహితముగా లవణమును హోమము గావింపు చుండిన యెడల, ఏడు దినములలో సాధ్యవ్యక్తి ఎంత దూరము నందున్నను ఆకర్షించబడగలడు.

5) శుక్ల పక్షమునందలి చవితి మొదలు తిరిగి శుద్ధ చవితి వరకు ప్రతి దినము మూల మంత్రమును కామరాజ బీజయుక్తముగా 1008 మార్లు జపింపుచు నాగకేసరముల నభిమంత్రించి స్త్రీలు ఋతుస్నా నానంతరము, వాటి చూర్ణమును నవనీతయుక్తముగా సేవించిన పుత్ర సంతానము బడయగలరు.

6) మూలమంత్రమునకు స్తంభన పల్లవబీజములను జేర్చి,పసుపు చూర్ణముచే పదివేలపర్యాయములు హోమముగావించిన అభీష్ట స్తంభనము కాగలదు.

7) మూలమంత్రమున కుచ్చాటన పల్లవములు సంధించి సాధ్యగోత్ర నామ యుక్తముగా లక్షమార్లు జపించిన సాధ్యోచ్చాటన మగును.

8) అష్టద్రవ్యములను పెరుగులో కలిపి పదివేల పర్యాయములు మూల మంత్రయుక్తముగా హవనముగావించిన కీర్తి ప్రతిష్ఠలు లభించగలవు

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

9) మూల మంత్రమునకు శక్తి, వాగ్భవ బీజములను సంధించి లక్షమార్లు జపించి దశాంశము కపిల గోఘృతముచే హోమము గావించిన ప్రజ్ఞా, మేథా శక్తులు, అఖండ విద్యాపాండిత్యం లభించగలవు.

10) మూల మంత్రమునందలి ఆద్యంతములందు అక్షరసంధుల యందు మాయా బీజమును సంధించి, ఏకాంత ప్రదేశములందు నాల్గు లక్షలు జపించి దశాంశము అష్టద్రవ్యములచే హోమము గావించిన, అసాధ్య శక్తులులభించి గొప్పవారుకాగలరు. అఖండైశ్వర్యములు ప్రాప్తించగలవు.

5) శక్తి గణపతి మంత్ర ప్రభావము

1) గ్రామ దేవతాలయమునందు రాత్రివేళ ఏకాంతముగా మూలమంత్ర మును పదివేలమార్లు జపించిన ఇష్టసిద్ధి చేకూరగలదు.

2) శక్తి బీజములు 3, కామబీజములు 3, వాగ్భవ బీజములు 3, వరుసగా జేర్చి మూలమంత్రమునకాద్యంతములయందు సంధించి లక్ష పర్యాయములు జపించి, తరువాత ప్రతిదినము 108 మార్లు జపింపుచుండిన యెడల, ఉన్నతత్వము ప్రాప్తించి పాండిత్య ప్రతిభకలిగి సంఘము నందు గౌరవ-మర్యాదలు, ధనభోగములు గల జీవితము గల వారగుదురు.

3) శక్త్యాలయంనందొంటరిగా ఇంద్రియ నిగ్రహములు కల్గి దిగంబరుడై 32 వేలు జపించిన యెడల గొప్ప పండితుడు కాగలడు.

4) నిర్జన ప్రదేశములందలి రావిచెట్టు కొమ్మపై ఒంటిరిగా కూర్చొని రాత్రి వేళలందు లక్షమార్లు జపముపూర్తిగావించిన, భూత, భవిష్యత్, వర్తమానములందు జరుగు విషయములు తెలియగలవు.

6) బిల్వ వృక్షము క్రింద రాత్రివేళయందే కాంతంగా నీమంత్రమును లక్ష పర్యాయములు జపించిన గొప్ప భాగ్యవంతులు కాగలరు.

7) రాత్రి వేళలయందొంటరిగా నదీ తీరములందీ మంత్రమును జపింపు చుండిన సభాపూజ్యత సత్కార సన్మానములు కలుగగలవు.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

8) పైభాగమున నాల్గు హ్రీం కారములు లిఖించి, వాటి క్రిందనాల్గు క్లీం కారములు, వాటి క్రింద నాల్గు ఐంకారములు లిఖించి, తరువాత మూల మంత్రము లిఖించి, పిదప నాల్గు ఐంకారములు, వాటి క్రింద 4 క్లీం కారంలు, వాటి క్రింద 4 హ్రీంకారంలు లిఖించి, ఆ యంత్రమునకు ప్రాణ ప్రతిష్ట గావించి 1008 మార్లు మంత్ర జపమొనర్చి ధారపోసి దానిని ధరించిన యెడల విద్యాజయము సద్బుద్ధులు, అభివృద్ధి లభించ గలవు.

9) మూలమంత్రమున కాద్యంతములందు మృత్యుంజయ బీజము సంధించి త్రిరావృతిగా 108 మార్లు జపించి భస్మోదకము నభిమం త్రించి తీర్థముగా నిచ్చిన రోగ నాశనమై ఆరోగ్యం చేకూరగలదు.

10) మూలమంత్రమునకు మాయా పాశాంకుశ బీజములను సంధించి లక్ష జపించిన యెడల అసాధ్యమగు పనులు సైతము నెరవేరగలవు.

11) మూలమంత్రమునకు మాయా పాశాంకుశ బీజములను నృసింహ బీజమును సంధించి 108 మార్లు అభిమంత్రించి భస్మమునిచ్చిన గ్రహబాధలు నశించగలవు. పైప్రకారంగా కూష్మాండము నభిమంత్రించి ఇంటి ముంగిట గట్టిన దృష్టిదోషములు తొలగిపోగలవు

ఇతి మంత్రసిద్ధిర్నామ శ్రీ భువనేశ్వరీ కక్ష
పుటీతంత్రే పంచమ ప్రకరణమ్ సమాప్తమ్.

మా వద్ద లభించు గ్రంథములు

మంత్రానుష్ఠాను చంద్రిక	30-00	తంత్ర జాలమ్	30-00
సర్వదేవత మంత్ర రత్నావళి	30-00	పాశుపత తంత్రం	30-00
మంత్ర సాధన	30-00	శ్రీ ప్రత్యంగిర కృత్య తంత్రం	40-00
యక్షిణీ యంత్రం	30-00	మంత్రసిద్ధి	63-00

మోహన్ పబ్లికేషన్స్ కోటగుమ్మం - రాజమండ్రి.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

మంత్రసిద్ధి

(షష్ఠ ప్రకరణమ్)

శైవ విద్య

ఈశ్వరోవాచ:-

శ్లో॥ అథాత స్సం ప్రవక్ష్యామి శైవవిద్యా మహత్ఫలం।
శైవమంత్ర ప్రయోగేషు భుక్తిముక్తి ఫలప్రదమ్॥

గుహ్యాతి గుహ్య గోప్తృత్వం కలౌ సిద్ధిప్రదం శుభం।
పంచముఖ సముద్భూతం పంచవింశ చ్ఛతాధికమ్॥

ఓ పార్వతీ! శైవదీక్షాయుతమై పంచముఖోద్భూతమైన శైవవిద్య యందలి మంత్ర రహస్యముల నెరింగించెదను వినుము. ఈ శైవవిద్య అతి రహస్యమైనది. కలియుగమునందు సిద్ధిప్రదమై ఇహ సౌఖ్యములతో బాటు ముక్తికి కూడా మూలకారణమైయున్నది. సద్యోజాత, వామదేవ, అఘోర, తత్పురుష, ఈశాన్యములను, పంచముఖములకు సంబంధించిన మంత్ర రాజములు నూట ఇరువది ఐదు గలవు. ఇవి వివిధ కామ్యకర్మల యందు పయోగించుటలన సాధకులకు సర్వసుఖములు కలిగి ఇష్టార్థసిద్ధి చేకూరగలదు.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

శైవదీక్ష:

శ్లో॥ ప్రథమం ప్రణవంవిద్యా ద్వితీయంతు నకారకం।
మకారం తత్పరంవిద్యా ఛ్ఛికారంతు తతఃపరం॥
వకారం పంచమం విద్యాత్ యకారం షష్ఠమేవచ।
ఇదం షడక్షరం విద్యాం ప్రజపేత్ శైవదీక్షితాః॥

ప్రణవము శిరముగాగల "నమశ్శివాయ" అనుమంత్రమును సర్వ కాలంబున ఉపదేశమునంది నిత్యము జపించువాడు శైవదీక్ష గలవాడన బడును. ఈ శివ మంత్రరాజము ననుష్ఠింపక యున్నవాని కితరములగు పంచముఖోద్భూతములగు శైవమంత్రములు ఫలించవని దెలియవలెను. దీనినే ప్రణవ పంచాక్షరీ మంత్రముగా గ్రహింపవలెను.

శ్లో॥ హృత్పద్మ కర్ణికామధ్యే మంత్రేణానేసపూజయేత్।
అథవా మండలేసౌరే చంద్రమండలకే తథా॥
అగ్నౌవా ప్రతిమాయాంవా శివం నిత్యం ప్రపూజయేత్।
నిత్యం షడక్షరం జపః సిద్ధ్యంతేవ నసంశయః॥

తన హృదయ కమలమునందు లేక సూర్యమండలమునందు మరియు చంద్రమండలము, అగ్నిజ్వాలలయందు ఈశ్వరుని భావించిగానీ లేక ఈశ్వరప్రతిమకుగానీ ప్రతినిత్యము పూజనొనర్చుచు ప్రణవ పంచాక్షరీ మంత్రమును జపించుచున్న సకలమంత్రములు తప్పక సిద్ధించగలవు.

ప్రణవ పంచాక్షరీ మంత్రం

అస్యశ్రీ ప్రణవ పంచాక్షరీ మహామంత్రస్య, వామదేవ ఋషిః-పంక్తి ఛ్ఛందః- శ్రీ సదాశివో దేవతా-హం బీజం-దం శక్తిః-మం కీలకం ఉదాత్త స్వరః-శ్వేతవర్ణం-శ్రీ సదాశివ ప్రీత్యర్థే జపేవినియోగః॥

ఓం ఓం అంగుష్ఠాభ్యాం నమః	హృదయాయనమః
ఓం నం తర్జనీభ్యాం నమః	శిరసే స్వాహా
ఓం మం మధ్యమాభ్యాం నమః	శిఖాయైవషట్
ఓం శిం అనామికాభ్యాం నమః	కవచాయ హుం

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

ఓం వాం కనిష్ఠికాభ్యాం నమః నేత్రత్రయాయవౌషట్
ఓం యం కరతలకరపృష్ఠాభ్యాం నమః అస్త్రాయఫట్
భూర్భువస్సువరోమితి దిగ్బంధః

ధ్యానం :

శ్లో॥ శాంతం పద్మాసనస్థం శశిధరమకుటం పంచ వక్త్రం త్రినేత్రం।
శూలం వజ్రం చ ఖడ్గం పరశు మభయదే దక్షభాగే వహంతం॥
నాగం పాశం చ ఘంటాం ప్రళయహుత వహం సాంకు శేవామభాగే।
నానాలంకారయుక్తం స్ఫటిక మణినిభం పార్వతీశం నమామి॥
పంచోప చారాన్ కృత్వా॥

మూలమంత్రం :-

ఓం నమశ్శివాయ॥

శ్లో॥ శివ పంచాక్షరోమంత్రః పాపారణ్య దవానలః।
ప్రణవేన యుతోమంత్రః తారకేతి ప్రకీర్తితమ్॥
దేవానాం పరమోదేవో యథాశంభు స్సనాతనః।
మంత్రాణాం పరమోమంత్రః తథాశైవ షడక్షరః॥

శివపరమైన ఈ మంత్రం జన్మజన్మాంతరముల యందలి పాపములను పారద్రోలుటలో చాలా గొప్పది. ప్రణవ సహితమైన ఈ షడక్షర మంత్రమే తారక మంత్రముగా కీర్తించబడినది. దేవతలకెల్ల దేవుడు సనాతనుడైన ఈశ్వరుడు. మంత్రములలో సనాతనమైనది. షడక్షరీ శివమంత్రముగా దెలియవలెను.

1) సద్యోజాతరుద్ర మంతము

అస్యశ్రీ సద్యోజాత వక్త్రరుద్ర మహామంత్రస్య-మృత్యుంజయ ఋషిః -జగతీఛందః-శ్రీ రుద్రో దేవతా-యాంబీజం-సంశక్తిః-నమఃకీలకం-మమాభీష్ట సిద్ధ్యర్థే జపే వినియోగః॥ యాం-యీం-యూం-యైం-యౌం-యంః ఇతి షడ్వర్ణేన షడంగన్యాసం. హృదయాదిన్యాసం కుర్యాత్।

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

ధ్యానం:

శ్లో॥ వామాంకన్యస్త వామాకర కమలయుతా ప్రోల్లసద్వామబాహుం।
న్యస్తం రక్తోత్పలే చ స్తన విధృత లసద్బా హుమూలే ప్రియాయాం।
సర్వాకల్పాభిరామం ధృతపరశు మృగేషుం కరే కాంచనాభం।
ధ్యాయే త్పద్మాసనస్థం స్మరమథిత తనుం సంపదే పార్వతీశమ్॥
పంచోపచారై స్సం పూజ్యః

మూలమంత్రం:-

ఓం సద్యోజాతం ప్రపద్యామి సద్యో
జాతాయవై నమోనమః భవేభవే నాతి
భవే భవస్మమాం భవోద్భవాయ నమః

శ్లో॥ లక్షమేకం జపేన్మంత్రం వ్రతస్థో శివ దీక్షితః
పంచగవ్య ఫలైర్యుక్తం హవనం కారయేత్సుధీః।
మంత్రసిద్ధి మవాప్నోతి పశ్చాత్కా మ్యానిసాధయేత్॥

శివదీక్ష కలిగిన సాధకుడు వ్రతదీక్షాపరుడై సద్యోజాత మంత్రము నొక లక్ష పర్యాయములు జపించి దశాంశము పంచగవ్య యుక్తమైన బిల్వ ఫలములను హోమము గావించిన మంత్రసిద్ధి చేకూరగలదు. అటుపిమ్మట ఈ క్రింద సూచించిన కామ్యకర్మల నాచరించవలెను.

ఫలసిద్ధికి మార్గములు

1) "షేం శివాయనమః" ఇది ప్రాజాపత్య పంచాక్షరి దీనిని లక్ష జపించుట వలన దేవతాసిద్ధిచేకూరి దైవ దర్శనము కాగలదు.

2) "ఓం శివాయనమః" ఇది బలపంచాక్షరి–సదా జపించుచుండుటవలన ఆత్మోద్ధరణ పరోద్ధరణ శక్తి లభించగలదు.

3) "దేహే ఓంశివాయోన్నమః" నిర్వాణ పంచాక్షరి
సంతానము కలుగగలదు.

4) "తనుంశివాయోన్నమః" నేత్ర పంచాక్షరి
నేత్రదృష్టి యొసంగగలదు.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

5) "వశీచ్ఛివాయోం" — విష్ణు పంచాక్షరి
ముక్తిప్రదము (మోక్షము)

6) "లోకాయశివాయహ్రీంనమః" — దిగ్గజ పంచాక్షరి
అన్నిదిశలయందు జయము కలుగును.

7) "త్వంశివాయోం" — తురగ పంచాక్షరి
అశ్వములకు వాటి శాలలకు జయము

8) "జీవ ఓంశివాయోం" — గంగా పంచాక్షరి
దేవతా దర్శనము-సిద్ధి

9) "అగ్ని శివాయోం" — అగ్ని పంచాక్షరి
అగ్ని బాధోపశమనము.

10) "హీంహ్రీంశివాయ హ్రీం హ్రీం" — అఘనివారణ పంచాక్షరి
లక్ష్మీప్రాప్తి

11) "ఈశఃహంసంశివాయోహం" — ఆత్మ పంచాక్షరి
ఆత్మజ్ఞాన కారణము

12) "హాంఈంఓం హ్రుంశివాయనమః — మేఘ పంచాక్షరి
వర్షములు కురియును

13) "హ్రీంరంశివశివ ఓం" — వాయు పంచాక్షరి
ప్రాణపోషణకరము

14) "యజ్ఞనావాశీమయ" — సిద్ధ పంచాక్షరి
సర్వసిద్ధి ప్రదము

15) "ఋత్వీశివాయోం" — యజ్ఞ పంచాక్షరి
క్రతుఫలప్రదము

16) హ్రాంహ్రీంహూంఓంనమశ్శివాయనమశ్శివాయ — పూజా పంచాక్షరి
సర్వదేవతా పూజాఫలప్రదము

17) "ఓంరంశింహంఓం" — జీవ పంచాక్షరి
జంతువశీకరము.

18) "లాంలాంవాంవాంశివాయోం" — గంధ పంచాక్షరి
జనాకర్షణ ప్రదము

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

19) "ఇషంశివాఇషిం ఓం" సత్య పంచాక్షరి
సత్యదర్శనము

20) "రంహ్రీం శివాయ ఓంనమః" దిక్ పంచాక్షరి
దిక్ద్దర్శనము

21) "మంహంశింశివాయనమః" ఆలోకన పంచాక్షరి
భవిష్యద్దర్శనము

22) "హ్రూంహ్రీంశివశివశివశివశివ ఓం" శబ్ధ పంచాక్షరి
సమస్తశబ్ధార్థ పరిజ్ఞత్వము

23) "ఓం ఓం నమశ్శివాయ ఓం ఓం" జిహ్వా పంచాక్షరి
విద్యాప్రాప్తికరము

24) "క్లాంక్లీం క్లూంక్లైం శివాయనమః" యక్ష పంచాక్షరి
యక్ష స్త్రీ సమాగమము

25) "హ్రీంజూంసః నమశ్శివాయ" అమృత పంచాక్షరి
మృత్యుంజయత్వము

సద్యోజాత మంత్రసిద్ధినందిన పిమ్మట ఈ సద్యోజాతో ద్భవములగు ఇరువది ఐదు పంచాక్షరీ మంత్రములను సాధించవలెను. వీనిలో ప్రతి మంత్రము నాల్గులక్షల పర్యాయములు దీక్షనియమములు గల్గి జపించుట వలన సిద్ధించి ఆయా ఫలితములు ప్రాప్తించగలవు.

(2) వామదేవరుద్ర మంత్రము

అస్యశ్రీ వామదేవ వక్త్రరుద్ర మహామంత్రస్య-వామదేవ ఋషిః-బృహతీ ఛందః-, శ్రీవామదేవ మహారుద్రో దేవతా-మంబీజం-వాంశక్తిః-వమః కీలకం- మమాభీష్ట సిద్ధ్యర్థే జపేవినియోగః॥

మాం, మీం, మూం. మైం, మౌం, మః, ఇతి షడ్వర్ణేన షడంగ న్యాసం, హృదయాదిన్యాసం కుర్యాత్॥

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

ధ్యానం :-

శ్లో॥ స్వచ్ఛస్వచ్ఛా రవిందస్థిత ముభయ కరాంకస్థితే పూర్ణకుంభౌ।
ద్వాభ్యాం వేదాక్షమాలా నిజకర కమ లాఖ్యాం ఘటౌ నిత్యపూర్ణే॥
ద్వాభ్యాంవా చక్రపద్మే శిరసి శశికళా బంధు రేప్లావయంతం।
వందే దేవం దధానం వితరతు విశదా కల్పజాతం శ్రియంతత్॥
పంచోపచార పూజాంకృత్వా॥

మూలమంత్రం :

ఓం వామదేవాయనమో జ్యేష్ఠాయనమః శ్రేష్ఠాయ
నమో రుద్రాయనమః కాలాయసమఃకలవిక
రణా యనమో బలవికరణాయనమో బలాయనమో
బలప్రమథ నాయనమః స్సర్వభూతదమనాయనమో
మనోన్మనాయనమః॥

శ్లో॥ లక్షమేకం జపేన్మంత్రం పురశ్చర్యా విధానతః
దశాంశం తర్పణంకుర్యా ద్ధవనం తద్దశాంశకమ్॥
క్షీరాణి తర్పణే గ్రాహ్యం తిలాఘృతం చ హోమకే।
పూజేషు చాష్టగంధం చమంత్రసిద్ధిమవాప్ను యాత్॥

పురశ్చరణకు విధించబడిన నియమనిష్ఠలుగలవారై, ప్రతిదినము అష్ట గంధములచే శివునర్చింపుచు, లక్షపర్యాయములు మంత్రమును జపించి పదివేల పర్యాయములు ఆవుపాలచే తర్పణగావించి, వెయ్యి పర్యాయములు నెయ్యి నువ్వులచే హోమము గావించిన యెడల మంత్రసిద్ధి చేకూరగలదు. అటు పిమ్మట ఈక్రింది కామ్యమంత్రముల ద్వారా ఫలములు సాధించవలెను.

ఫలసిద్ధి మార్గములు

1) "స్ఫురనమశ్శివాయ" ప్రజ్ఞా పంచాక్షరీ
గొప్ప ప్రజ్ఞ లభించగలదు.

2) "ఓం హ్రైం నమశ్శివాయ వం-వషణ్ణమః" మేథా పంచాక్షరీ
మేధాశక్తి వృద్ధియగును.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

3)	"ఓంహ్రైంక్స్రైః గంశివాయవషడంనమః" విద్యాబుద్ధులు, నిర్విఘ్నత	గణేశ పంచాక్షరీ
4)	"దందందం శివాయనమః" కోరికలు ఫలించగలవు	మానస పంచాక్షరీ
5)	"కాంకాంహుం శివాయ" అభీష్టసిద్ధి, సంకల్పసిద్ధి	ధేను పంచాక్షరీ
6)	"మంమంమం శివాయ ఓంనమః" సభావశ్యము-జయము	పురుహూత పంచాక్షరీ
7)	"రంరంశివ ఓంనమః" ఇచ్ఛామాత్రముచే సిద్ధి	ఇచ్ఛా పంచాక్షరీ
8)	"రక్షరక్ష హ్రీం శివాయస్వాహా" విష్ణుమాయా విమోచనము	విష్ణు పంచాక్షరీ
9)	"ఓంసం హ్రీంహం శివాయనమః రోగనాశకరము	సౌర పంచాక్షరీ
10)	"హ్రుంశివాయహుంఫట్" ముక్తికారణము	బైందవ పంచాక్షరీ
11)	"డండాంశివాయస్వాహా" శుభప్రాప్తికరము	కళ్యాణ పంచాక్షరీ
12)	"శ్రీంహ్రీం హుంశివాయనమః" ప్రేమ ఫలించగలదు	ఆలోకన పంచాక్షరీ
13)	"క్షాంహంహంశివాయ ఓం నమః" విజ్ఞాన సిద్ధిప్రదము	విజ్ఞాన పంచాక్షరీ
14)	"ఖంఖంశివాయనమః" ఆకాశగమన సిద్ధి	ఖేచర పంచాక్షరీ
15)	"మాయాంశోషయశోషయ-సదాశివాయనమః" వేదార్థపరిజ్ఞానసిద్ధి	సదాశివ పంచాక్షరీ
16)	"ఓంహహ ఓం నమశ్శివాయ" ధనసంపదలు లభించగలవు	ద్యోత పంచాక్షరీ

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain, Muthulakshmi Research Academy

17) "ఙంనమశ్శివాయఙం"
ఘటికాసిద్ధి కల్గును. శుభ పంచాక్షరీ

18) "క్లీంహుంమంశివాయోన్నమః"
మంత్రసిద్ధి-తద్రూపదర్శనము నిర్వాణ పంచాక్షరీ

19) "క్లీంశింశింవాంవాంయయంయంనమః"
వశీకరణ శక్తి ప్రదము సుందర పంచాక్షరీ

20) "హ్రూంహ్రీంశివశివచరణ సదాశివానందం నిర్వషయ పంచాక్షరీ
శివశివనమోనమః"
సకల విషనాశనము

21) "సౌఃహంశివాయసుందరాయనమః"
నక్షత్రసహచర్య సిద్ధి సుభగ పంచాక్షరీ

22) "ప్రేంశివాయహుంనమః"
సకలవిద్యాసిద్ధి విమర్శ పంచాక్షరీ

23) "హ్రీంహ్రీంహుం ఏం శివాయనమః"
సంజీవనీ విద్యాసిద్ధి కలుగును సంజీవన పంచాక్షరీ

24) "క్లీంమంహంశివాయహుంనమః"
శత్రునాశనకరము అఖండ పంచాక్షరీ

25) "హ్రూంహ్రీంశివాయోం నమస్వాహా"
మృతజీవనసిద్ధికరము. ప్రాణదాయక పంచాక్షరీ

3) అఘోర రుద్ర మంత్రము

అస్యశ్రీ అఘోరరుద్ర మహామంత్రస్య-అఘోర ఋషిః-అనుష్టుప్ ఛందః-శ్రీ అఘోరవక్త్ర రుద్రో దేవతా-శింబీజం-యంశక్తిః-నమః-కీలకం మమాభీష్టసిద్ధ్యర్థేజపేవిని యోగః॥

శాం-శీంశూం-శైంశౌం-శః-ఇతిషడ్వర్ణేన అంగన్యాస-కరన్యాసం కుర్యాత్॥

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

ధ్యానం :-

శ్లో॥ కాలాభ్రాభః కరాగ్రైః పరశుడమరుకా ఖడ్గఖేటే చ బాణం।
పాశంశూలం కపాలం దధతమభయదం భీషణాస్య త్రినేత్రం।
రక్తా కాలాంబరోహి ప్రథమఘటితగాత్రో రు రోగ గ్రహాదీన్।
ఖాద న్నిష్టార్థ దాయీ భవ మమవరదం చింతయేత్వామఘోరమ్॥
పంచోపచార పూజాం కృత్వా।

మూలమంత్రం :

ఓం అఘోరేభ్యోథ ఘోరేభ్యో ఘోర
ఘోరతరేభ్యః సర్వేభ్యస్సర్వ సర్వేభ్యో నమస్తే అస్తు రుద్రరూపేభ్యః॥

శ్లో॥ లక్షత్రయం జపేన్మంత్రం దశాంశంహవనంచ రేత్।
మంత్రసిద్ధి మవాప్నోతి నాత్రకార్యా విచారణా॥
సుగంధ ద్రవ్యసంయుక్తం ఆజ్యహో మంసమాచరేత్।
భూతతృప్తి ర్యథాశక్తిం రుద్రస్య ప్రీతికారణమ్॥

వ్రతదీక్షా నియమములుగల్గి అ ఘోరమంత్రమును మూడులక్షలు జపించి, అందలి పదియవవంతు సంఖ్యగా సుగంధ ద్రవ్య మిశ్రితమైన నెయ్యి హోమము గావించవలెను. ఈశ్వరునికి సంతోషప్రదమైనవిధముగా యథాశక్తి భూతతృప్తి నొనర్చిన సిద్ధిచేకూరగలదు. అటుపిమ్మట కామ్య ఫలసాధనకుపక్రమించవలెను.

ఫలసిద్ధికి మార్గములు

1) "ఆంహాంనంమంమవాయనశి" సర్వ పంచాక్షరీ
శత్రుసైన్యమును నాశనమొందించగల ఖడ్గములభించగలదు.

2) "ఓంసంశివాయనమః" సత్య పంచాక్షరీ
రాబోవు సంగతులు తెలియును

3) "వం శివాయనమః" విశ్వ పంచాక్షరీ
అదృశ్యీకరణ శక్తి కలుగును

4) "ఆంఆంనమశ్శివాయదా" (ఆ ఆ నమశ్శివాయదా)
సముద్రము క్షోభింపజేయును అరుణ పంచాక్షరీ

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Mahalakshmi Research Academy

5) "గంగంఅఆ నమశ్శివాయ" గరుడ పంచాక్షరీ
సర్వవిషనాశకరము

6) "ఓంలోకాయనమశ్శివాయ" గణ పంచాక్షరీ
గజస్తంభనకరము

7) "ఓంమావయశివాయనమః" భ్రమరీ పంచాక్షరీ
జలస్తంభనము

8) "ఓం హర్షశివశివ ఓం సంగ్రామ పంచాక్షరీ
యుద్ధ స్తంభనము

9) "రాంవాంసంమం శివాయ ఓం" దివ్యాత్మ
కోపశాంతికరము

10) "ఓంహంసోహంనశ్శి వాయ ఓం" గాణ పంచాక్షరీ
త్రిగుణములను జయింపవచ్చును

11) " ఇ ఈ ఓం శివాయనమః ఓంశివాయనమః"
మునికాగలడు శరజన్మ పంచాక్షరీ

12) "ఓంక్ష్రేంశివాయనమః ఓం" శరభ పంచాక్షరీ
పాతాళగమనశక్తి కలుగను.

13) "హ్రీం ఓం శివాయనమః" గంధర్వ పంచాక్షరీ
జ్ఞానసిద్ధి ప్రదము

14) "నంమం ఓం శింవాంయం" విద్యాధర పంచాక్షరీ
దేవలోకదర్శనసిద్ధి

15) "ఓం మమమమశివాయనమః" సంధాన పంచాక్షరీ
తనను తాను జయించగలడు

16) "నమ ఓంశివాయ" సృష్టి పంచాక్షరీ
సర్వసిద్ధి ప్రదము

17) "హ్య్రూంహ్య్రూం ఓంశివశివ ఓం సంహార పంచాక్షరీ
లోకసంహారకారము

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

18) "ద్రూంద్రూంక్షమక్షమ ఓంశివాయనమః" చిత్ర పంచాక్షరీ
వృక్షములు భూమిలోనికి పోగలవు.

19) "రంరంరంశివాయనమః" వహ్ని పంచాక్షరీ
అగ్నిస్తంభనకరము

20) "వర్షవర్షశివాయశివాయవషట్ వషట్" వృష్టి పంచాక్షరీ
వర్షములు కురియును

21) "ఓం ఓం శ్రీంశివాయనమః" వర్జన్య పంచాక్షరీ
గొప్పవర్షములు కురియును

22) "హ్రీంహంసహం శివాయ్షనమః" తరణీ పంచాక్షరీ
నదులుమార్గ మీయగలవు

23) "ఓంహ్రీంశివశివహ్రీం ఓంనమః" యాన పంచాక్షరీ
గమనస్తంభనకరము

24) "హాంహాంహాంశివాయనమః" సిద్ధి పంచాక్షరీ
యోగసిద్ధి చేకూరగలదు

25) "ప్లైంప్లైంజింజింశివాయనమః" యక్ష పంచాక్షరీ
యక్షిణీసిద్ధి ప్రదము.

(తత్పురుష, ఈశానముఖ రుద్రమంత్రములు లభించలేదు.)

మృత్యుంజయ మంత్రము

అస్యశ్రీ మృత్యుంజయ మంత్రస్య–మృత్యుంజయ ఋషిః–జగతీ ఛందః మృత్యుంజయోదేవతా–మమాభీష్టసిద్ధ్యర్థే జపేవినియోగః॥ మూలేన అంగన్యాస కరన్యాసం చ కుర్యాత్॥

ధ్యానం :-

శ్లో॥ నాగాజినధరం స్వామిన్నా గయజ్ఞో పవీతినం।
దండాక్షమాలాయుక్తం చ ప్రాతర్ధ్యాత్వా సదాశివమ్॥

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

కాలకంఠం జటాజూటం కందర్పధ్వంసకం విభుం।
ధ్యాయే త్సంహారరుద్రం తం మధ్యాహ్నే మంత్రకోవిదః॥

జ్ఞాతం సత్వాదిసం సేవ్యం శత్రుమారణ కోవిదం।
ధ్యాయేచ్ఛివం శాంతిరూపం సాయంకాలేతు బుద్ధిమాన్॥
పంచోప చారపూజాం కృత్వా॥

మూలమంత్రం :-

ఓం నమః శీం శివాయ ॥

శ్లో॥ సిద్ధాసన సమాసీనో శివంవశ్యంతి నిత్యశః।
శివాలయే సదాజాప్యం నందీశంకర మధ్యగే॥

గోమూత్ర మిళితం శుద్ధం చరుంభక్త్వా సుసాధకః।
లక్షత్రయం జపంకృత్వా మంత్రసిద్ధి మవాప్ను యాత్॥

గోమూత్రమిళితమైన చరువును భుజింపుచు, వ్రత నియమములు గల వాడై సాధకుడు, శివాలయమునందు నందికి శివునికి మధ్యభాగమునందు శివుని కభిముఖుడై సిద్ధాసనమునందు గూర్చుని, శివుని జూచుచు మూడు లక్షలు మూలమంత్రమును జపించినయెడల మంత్రసిద్ధి చేకూరగలదు. అటు పిమ్మట ఈక్రింది కామ్యములకొరకు మంత్రము నుపయోగించవలెను.

1) రాగిపాత్రయందు శుద్ధమైన జలమునుపోసి పైమంత్రముచే 3వేల పర్యాయములభిమంత్రించి ఆ జలమును రోగగ్రస్తులకివ్వగా సమస్త రోగములు, గ్రహబాధలు నివారించబడి ఆరోగ్యవంతులు కాగలరు. (ఈ ప్రకారంగా ఐదుదినములివ్వవలెను.)

2) తెల్లని గరికనుదెచ్చి పైమంత్రముచే 1008 పర్యాయము లభిమంత్రించి వ్రణములపై వేసి కట్టిన యెడల నివారణ కాగలవు. (21 దినములు ఈ ప్రకారం జరుపవలెను).

3) పాడుపడియున్న శివాలయములందు ఏకాంతముగా శివసన్నిధి యందు 5 లక్షలు పై మంత్రమును జపించిన మృత్యువును జయించగలడు.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

4) పైవిధముగా పదునొకండు లక్షలు జపించిన కాయసిద్ధిచేకూర గలదు.

5) పైవిధముగా ఇరువదిలక్షలు జపించిన తత్వసిద్ధికలుగ గలదు.

6) పైవిధముగా నలుబది తొమ్మిదిలక్షలు జపించిన ద్వితీయ శంకరుడు కాగలడు.

7) పైవిధముగా ఈ మంత్రమును పంచబ్రహ్మ (ముఖరుద్ర) మంత్రములలో నొక మంత్రమున కనుసంధించి 20,000 జపించిన ప్రారబ్ధ నాశనమగును. 30,000 జపించిన దూరశ్రవణశక్తి లభించ గలదు.
50,000 జపించిన దూరదర్శనము సిద్ధించును.
1,00,000 జపించిన ఆకాశగమనశక్తి కలుగును.
2,00,000 జపించిన వైకుంఠ, కైలాస, సత్యలోక దర్శనప్రాప్తి కల్గును.
3,00,000 జపమువలన వాక్సిద్ధి సర్వశాస్త్ర పరిజ్ఞత కలుగును.
4,00,000 జపమువలన అణిమాసిద్ధి కలుగును.
5,00,000 జపమువలన మహిమాసిద్ధి కలుగును.
6,00,000 జపమువలన గరిమాసిద్ధి కలుగును.
7,00,000 జపమువలన లఘిమాసిద్ధి కలుగును.
8,00,000 జపమువలన ప్రాప్తిసిద్ధి కలుగును.
9,00,000 జపమువలన ప్రాకామ్య సిద్ధి కలుగును.
10,00,000 జపమువలన ఈశత్వసిద్ధ కలుగును.
12,00,000 జపమువలన వశిత్వ సిద్ధి కలుగును.
10,00,00,00 జపమువలన ఈశ్వరత్వము సిద్ధించగలవు.

ప్రతినిత్యము 108 జపించుచుండుట వలన సర్వ శత్రుజయము సంభవించ గలదు.

శివమంత్ర భేదములు

1) నమశ్శివాయ – పంచాక్షరి–మంత్రసిద్ధి, మోక్షప్రాప్తి కల్గించును.

2) ఓం నమశ్శివాయ–షడక్షరి–భయహరణము సుఖప్రాప్తి.

3) ఓం హ్రాం హ్రీంనమశ్శివాయ – } కోరికలు ఫలించగలవు.
4) ఓం హ్రీం హ్రాం శ్రీం నమశ్శివాయ–అష్టాక్షరి }

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

5) ఓం హ్రాం హ్రీం శ్రీం నమశ్శివాయ–నవాక్షరి; సర్వపాప, సర్వవ్యాధి నాశకరము

6) ఓం హ్రీం శ్రీం సదాశివాయనమః–దశాక్షరి–కార్యసిద్ధి, దుష్టగ్రహ నాశనము.

7) "ఓం హీం హ్రీం హ్రూంహ్రైం హ్రౌంహ్రః నమశ్శివాయ, ద్వాదశాక్షరి. ప్రాణస్వాధీనము–వంశవృద్ధి–సమస్త ఖైశ్వర్యప్రాప్తి కల్గును.

8) "నమశ్శివ" ఇది శివమంత్రమే గాక సుబ్రమణ్య మంత్రముగా కూడా దెలుపబడియున్నది. దీనిని ఐదు లక్షలుజపించి దశాంశముహోమము గావించిన సిద్ధించగలదు. ఈ మంత్రప్రభావము చాలాగొప్పది. నిరంతరము జపించుచుండుటవలన, శత్రునాశనము, రోగనిర్మూలనము, ఆరోగ్యము, సంతానప్రాప్తి, గ్రహదోష నివారణ, కార్యసిద్ధి, విజయము, సంసార సుఖజీవనము, ధనధాన్యా ద్యైశ్వర్యవృద్ధి, కీర్తి ప్రతిష్ఠలు లభించ గలవు.

అగస్త్యఉవాచ :-

పంచాక్షరీ మంత్ర మహిమ

శ్లో॥ నమశ్శివేతి సంయుక్తం శివ ఇత్యక్షరద్వయం।
జిహ్వాగ్రే వర్తతేయస్య సఫలం తస్య జీవితమ్॥

అంత్యజోవాఽధమో వాపి మూర్ఖోవాపండితోపివా।
పంచాక్షరజపోనిష్ఠో ముచ్యతే పాపబంధనాత్॥

శివవిజ్ఞాన విద్యాయాం సంధ్యోపాసనకాదిషు।
విచ్ఛేదనేషు విఘ్నైశ్చ జపేనాష్టోత్తరం శతం॥
జప్త్వా విశుద్ధి మాప్నోతి జ్ఞానహీనో సహస్రకమ్॥

ఇతి మంత్రసిద్ధిర్నామ శ్రీ భువనేశ్వరీ కక్ష
పుటీతంత్రే షష్ఠ ప్రకరణమ్ సమాప్తమ్

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

మంత్రసిద్ధి

(సప్తమ ప్రకరణమ్)

వైష్ణవ విద్య

ఈశ్వరోవాచ:-

శ్లో॥ అథాతస్సం ప్రవక్ష్యామి విష్ణుమంత్రాణి శోభనే।
విష్ణువీర్య సముద్భూతా సద్యో సిద్ధిప్రదం శుభమ్॥
గోపనీయ మిదంవిద్యా భుక్తి ముక్తి ఫలప్రదమ్॥

ఓ శోభనీ ! విష్ణుశక్తివలన ఏర్పడి, వెనువెంటనే ఫలితముల నొసంగ గల, విష్ణుదేవతా సంబంధములైన మంత్రములను దెల్పుచున్నాను. ఈ విద్య పూర్వులచే గోప్యముగా నుంచబడినది. దీనిని సాధించుటవలన ఇహ-పర సుఖములు తక్షణమే చేకూరగలవు.

శ్లో॥ లక్ష్మీనారాయణీ విద్యా సీతారామ మహావిద్యా!
తృతీయవిద్యా సంప్రోక్తా నృసింహా నుష్టుబా భిధా॥
మహాసౌర భిదావిద్యా పంచవక్త్ర హనూమత:॥
ఏతా అపి మహావిద్యా: శీఘ్ర సిద్ధిప్రదా శృణు॥

లక్ష్మీనారాయణ మంత్రము, సీతారామ మంత్రము, నృసింహ మంత్రము, మహాసౌరమంత్రము, పంచముఖ హనుమన్మంత్రము అను ఐదు మహామంత్రములు శీఘ్రముగా సిద్ధి నొసంగగలవు.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

లక్ష్మీనారాయణ మంత్ర విధానము

అస్యశ్రీ లక్ష్మీనారాయణ నవాక్షరీ మహామంత్రస్య సాధ్యనారాయణ ఋషిః-దైవీగాయత్రీ ఛందః- అంతర్యామీ నారాయణః-పరమాత్మాదేవతా ఓం బీజం-శ్రీం శక్తిః-నమః కీలకం-అభీష్ట సిద్ధ్యర్థే జపే వినియోగః॥

అంగన్యాసకరన్యాసములు :-

ఓం కృద్ధోల్కాయస్వాహా-అంగుష్ఠాభ్యాంనమః-హృదయాయనమః
ఓం మహోల్కాయస్వాహా-తర్జనీభ్యాంనమః-శిరసేస్వాహా
ఓం వీరోల్కాయస్వాహా-మధ్యమాభ్యాంనమః-శిఖాయైవషట్
ఓం ద్యుల్కాయస్వాహా-అనామికాభ్యానమః-కవచాయహుం
ఓం సహస్రోల్కాయస్వాహా-కనిష్ఠ కాభ్యాంనమః-నేత్ర త్రయాయవౌషట్
ఓం సర్వోల్కాయస్వాహా- కరతలకరపృష్ఠాభ్యాంనమః-అస్త్రాయఫట్

ఓం భూర్భువస్సువరోమితి దిగ్బంధః ।

ధ్యానం :-

శ్లో॥ ఉద్యత్కోటి దివాకరాభ మనిశం శంఖం గదాం పఙ్కజం।
చక్రం బిభ్రత మిందిరా వసుమతీ సంశోభి పార్శ్వద్వయమ్॥
కైరీటాంగద హారకుండలధరం పీతాంబరం కౌస్తుభో।
ద్దీప్తం విశ్వధరం స్వవక్షసి లసచ్ఛ్రీవత్స చిహ్నాంభజే॥
పంచోపచార పూజాం కృత్వా॥

మూలమంత్రము :-

ఓం శ్రీం నమోనారాయణాయ

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

మంత్రసిద్ధిక్రమము:-

శ్లో॥ నవలక్షం జపేన్మంత్రం వ్రతదీక్షా సమన్వితః।
దశాంశం హవనం కృత్వా పుష్పాజ్య మధుబిల్వకం॥
మంత్రసిద్ధి ర్భవేన్మర్త్యో సర్వకార్యాణి సాధయేత్॥

వ్రత దీక్షానియమములతో గూడిన సాధకుడు, ఏకాంత ప్రదేశము నందు శ్రీ లక్ష్మీనారాయణ మహామంత్రమును తొమ్మిది లక్షలు జపించి, తరువాత పుష్పములు, నెయ్యి, మధువు, బిల్వఫలములతోటి తొంబది వేల పర్యాయములు హవనము గావించిన మంత్రసిద్ధి చేకూరగలదు. అటుపిమ్మట కోరికలు ఫలించుటకీ మంత్రమును సాధించవలెను.

ఫలసిద్ధి మార్గములు

1) లక్ష్మీనారాయణ మహామంత్రమును ప్రతి నిత్యము నిశ్చల మనస్సుతో జపించుచుండిన దరిద్రభాధలంతరించి సుఖముచేకూరగలదు.

2) ఈ మంత్రముచే ఐదువేల పర్యాయములు అభిమంత్రించబడిన నవనీతము (వెన్న)ను, స్త్రీలు ఋతు స్నానమొనర్చినది మొదలు (నాల్గవ రోజునుండి) వరుసగా పదునారు దినములు సేవించిన గర్భవతులై సత్సంతానము బడయగలరు.

3) బిల్వవృక్షము మొదలు గూర్చుండి లక్షపర్యాయములు మంత్రజపము గావించిన ఐశ్వర్యవంతులు కాగలరు.

4) రాగిపాత్రలో నిండుగా నీరునింపి రాత్రివేళలందు శ్రీ లక్ష్మీనారాయణ మహామంత్రమును జపించుచు ఆ నీటిని అభిమంత్రించి సూర్యోదయాత్పూర్వమే ఆ నీటిని త్రాగుచుండినయెడల, అధికజ్ఞాపకశక్తి, విద్యా పాండిత్యములు లభించగలవు.

5) లక్ష్మీనారాయణ మహామంత్రమును ఐదుపంక్తులుగా ఐదు వరుసలు వ్రాసి, ప్రాణ ప్రతిష్ఠాదికములు నిర్వర్తించి పదివేల పర్యాయములు మంత్రమును జపించి ధారపోసి, దానిని ధరింపజేసిన యెడల అన్యోన్య దాంపత్య సౌఖ్యము లభించగలదు.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

6) సువర్ణముచే లక్ష్మీనారాయణ ప్రతిమలనుజేయించి వాటికి సంస్కార యుతముగా ప్రాణ ప్రతిష్ఠాదికముల నొనర్చి, ప్రతిదినము పూజింపుచు మంత్రమును తొమ్మిది లక్షలు జపించి,తొంబదివేల పర్యాయములు ఆజ్యయుక్తముగా నువ్వులను హవనము గావించి,ఆసువర్ణ ప్రతిమలను యోగ్యుడగు విప్రునకు ధాన మొసంగినయెడల ఒక జన్మయందు చేసిన రహస్యాతి రూపకృతజ్ఞానా జ్ఞాన పాపములన్నియు నశించి విష్ణుసాయుజ్యము నందగలరు.

సీతారామ మంత్ర విధానము

అస్యశ్రీ సీతారామ మహామంత్రస్య–అర్ధనారీశ్వర ఋషిః–గాయత్రీ ఛందః– శ్రీ సీతారామోదేవతా – రాం బీజం–స్వాహాశక్తిః–శ్రీం కీలకం–సర్వా భీష్టసిద్ధ్యర్థే జపేవినియోగః॥

అంగన్యాస కరన్యాసములు:-

ఐం హ్రీం శ్రీం క్లాం రాం రామాయ అంగుష్ఠాభ్యాంనమః హృదయాయనమః

ఐం హ్రీం శ్రీం క్లీం రీం రఘునందనాయ తర్జనీభ్యాంనమః శిరసే స్వాహా

ఐం హ్రీం శ్రీం క్లీం క్లూం రూం జానకీవల్లభాయ మధ్యమాభ్యాంనమః శిఖాయైవషట్

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

ఐం హ్రీం శ్రీం క్లైం రైం రామాయ అనామికాభ్యాం నమః కవచాయహుం

ఐం హ్రీం శ్రీం క్లీం క్లైంరౌం రఘునందనాయ కనిష్ఠికాభ్యాంనమః నేత్రత్రయాయవౌషట్

ఐం హ్రీం శ్రీం క్లఃరః జానకీవల్లభాయ కరతలకరపృష్ఠాభ్యాం నమః అస్త్రాయఫట్

ఓం భూర్భువస్సువరోమితి దిగ్బంధః

ధ్యానం :-

శ్లో॥ సింహాసనే సమాసీనం దివ్యే శ్రీచక్రరూపకే।
బింద్వాకార మహోతార్క్ష్య సంస్థం రామం విచింతయేత్॥
వామాంకే రామభద్రస్య సంస్థితాం పద్మ ధారిణీం।
సీతాం ధ్యాయే న్మహాలక్ష్మీం స్పృశంతం వామపాణినా॥
జ్ఞానముద్రాం దక్షిణేన వహంతం పాణినాసదా।
రామంధ్యాయన్ జపేన్మంత్రం బ్రహ్మాత్మైక్య ప్రదాయకమ్॥
పంచోపచారైస్సం పూజ్య

మంత్రం:

ఓం ఐం హ్రీం శ్రీం రాం రామాయ రఘునందనాయ
జానకీవల్లభాయ స్వాహా॥

మంత్రసిద్ధి క్రమము :

శ్లో॥ పంచలక్షం జపేన్మంత్రం ... కై వల్య పదకారణమ్॥

శ్రీ సీతారామ మహామంత్రమును దీక్షానియమములతో ఐదులక్షలు జపించవలెను. (మరియు అంగభూతములైన తర్పణ,హవన, బ్రాహ్మణ భోజన మార్జనాదులను నిర్వర్తించినయెడల మంత్రసిద్ధి చేకూరగలదని యూహింప వచ్చును. మూలగ్రంథములందలి పత్రములు కొన్ని శిథిలములగుట వలన ఈ మంత్రానుష్ఠాన విధానము, కామ్య ప్రయోగ విధానములు లభింపకున్నవి. ఇదిముక్తిని కరతలామలకము గావించుటలో చాలాగొప్పది.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

నృసింహ మంత్ర విధానము

శ్లో॥ మంత్రత్రయం నృసింహస్య అనుష్టభంతుముఖ్యదం।
లక్ష్మ్యాఖ్యం ధనప్రదం చ తదన్యం సర్వసాధనమ్॥

నృసింహ మహామంత్రములు మూడు విధములుగా దెలుపబడినవి. అందు అనుష్టుప్ ఛందయుక్తమైన మంత్రము చాలా ముఖ్యమైనది. లక్ష్మీ నృసింహ మంత్రము సంపదల నొసంగగలదు. మిగిలిన మంత్రములు గ్రహ బాధలు శత్రుభాధలు, మొదలగు కార్యములకు అనుకూలించగలవు.

అనుష్టుప్ నృసింహ మంత్రము :

అస్యశ్రీ అనుష్టుప్ నృసింహ మంత్రరాజ మహామంత్రస్య-బ్రహ్మ ఋషిః -అనుష్టుప్ఛందః- శ్రీనృసింహో దేవతా-హం బీజం-ఈం శక్తిః-క్షాం కీలకం-సర్వాభీష్ట సిద్ధ్యర్థేజపే వినియోగః॥

అంగన్యాసకరన్యాసములు :

ఓం ఉగ్రంవీరం ఓం అంగుష్ఠాభ్యాంనమః హృదయాయనమః
ఓం మహావిష్ణుం ఓం తర్జనీభ్యాంనమః శిరసేస్వాహా
ఓం జ్వలంతం సర్వతో ముఖం ఓం మధ్యమాభ్యాంనమః శిఖాయైవషట్
ఓం నృసింహం భీషణం ఓం అనామికాభ్యాంనమః కవచాయహుం

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

ఓం భద్రం మృత్యోర్మృత్యుం ఓం కనిష్ఠికాభ్యాంనమః నేత్రత్రయాయవౌషట్
ఓం నమామ్యహం ఓం కరతలకరపృష్ఠాభ్యాంనమః అస్త్రాయఫట్
ఓం భూర్భువస్సు వరోమితి దిగ్బంధః॥

ధ్యానం :

శ్లో॥ సత్యజ్ఞాన సుఖస్వరూప మమలం క్షీరాబ్ధి మధ్యస్థితం।
యోగారూఢ మతిప్రసన్న వదనం భూషా సహస్రోజ్జ్వలం॥
త్ర్యక్షం చక్ర పినాక సాఽభయవరాన్ బిభ్రాణ మర్కచ్ఛవిం।
ఛత్రీభూత ఫణీంద్ర మిందుధవళం లక్ష్మీనృసింహంభజే॥
లమిత్యాది పంచోపచార పూజాం కృత్వా॥

మంత్రం :

ఓం ఈం హం ఉగ్రం వీరం మహావిష్ణుం జ్వలంతం సర్వతో
ముఖం నృసింహం భీషణం భద్రం మృత్యోర్మృత్యుంవ మామ్య
హం హం ఈం ఓం ॥

మంత్రసిద్ధి క్రమము

శ్లో॥ అష్టలక్షం జపేన్మంత్రం పురశ్చర్యా విధానతః
అష్టద్రవ్యం ఘృతైర్యుక్తో హవనం మంత్రసిద్ధిదమ్॥

వ్రత దీక్షానియమములతో కూడినవాడై సాధకుడు శ్రీ నృసింహ మహా మంత్రమును ఎనిమిది లక్షల పర్యాయములు జపించి అష్ట ద్రవ్యములు నెయ్యి కలిపి ఎనుబదివేల పర్యాయములు హవనము గావించిన మంత్రసిద్ధి చేకూరగలదు.

లక్ష్మీ నృసింహ మహామంత్రము

అస్యశ్రీ లక్ష్మీనృసింహ మహామంత్రస్య-పద్మభవ ఋషిః-అతిజగతీ ఛందః-శ్రీ నరకేసరీ దేవతా-శ్రీంబీజం-హ్రీంశక్తిః- నమఃకీలకం సర్వాభీష్ట సిద్ధ్యర్థే జపేవినియోగః॥

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

అంగన్యాసకరన్యాసములు :

ఓం శ్రీంప్రాం అంగుష్ఠాభ్యాం నమః హృదయాయనమః
ఓం శ్రీంప్రీం తర్జనీభ్యాం నమః-శిరసేస్వాహా
ఓం శ్రూంప్రూం మధ్యమాభ్యాం నమః శిఖాయైవషట్
ఓం శ్రైంప్రైం అనామికాభ్యాం నమః కవచాయహుం
ఓం శ్రౌంప్రౌం కనిష్ఠికాభ్యాం నమః-నేత్రత్రయాయవౌషట్
ఓం శ్రఃప్రః కరతలకరపృష్ఠాభ్యాం నమః-అస్త్రాయఫట్

ఓం భూర్భువస్సువరోమితి దిగ్బంధః

శ్లో॥ క్షీరాబ్ధౌ వసుముఖ్య దేవతగణైరు గ్రాది సంవేష్టితం।
శంఖంచక్ర గదాంబుజం నిజకరై ర్బిభ్రం స్త్రినేత్ర స్థితః
సర్పాధీశ ఫణాతపత్ర లసితః పీతాంబ రాలంకృతః।
లక్ష్మ్యాశ్లిష్ట కళేబరో నరహరిః స్తాన్నీల కోసమ్ముదే॥
లమిత్యాది పంచోపచార పూజాం కృత్వా॥

మంత్రము :

ఓం శ్రీం ప్రీం జయ లక్ష్మీప్రియాయ నిత్య ప్రముదిత చేతసే
లక్ష్మీశ్రితార్ధ దేహాయ శ్రీం ప్రీం నమః॥

మంత్రసిద్ధిక్రమము :

శ్లో॥ ఏకాంతే నిర్జనేదేశే విష్ణ్వాలయేఽబ్ధి సన్నిధౌ।
వ్రతదీక్షా సమాయుక్తో జితేంద్రియస్తు సాధకః॥

లక్షత్రయం జపేన్మంత్ర మర్చనా నిధిసంయుతం।
హవనం శ్వేతపద్మాని దశాంశం క్రమవిద్వరః॥

మంత్రసద్ధిర్భ వేన్మర్త్యో సర్వైశ్వర్య సమన్వితః।
ఇహలోకే సుఖంభుక్త్వా అంత్యే విష్ణుపదంలభేత్॥

వ్రతదీక్షా నియమములు కలిగిన సాధకుడు ఇంద్రియములను జయించినవాడై ఏకాంతప్రదేశమునందుగానీ, నిర్జన ప్రదేశమునందుగానీ యున్న విష్ణుదేవాలయము లేక సాగర తీరమునందు నిష్టతో నీమంత్రమును మూడులక్షల పర్యాయములు జపించి, ప్రతిదినము శ్రీ నృసింహదేవుని లక్ష్మీ

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

సహితముగా ధ్యానించి పూజింపుచు, జపసమాప్తమైన పిమ్మట తెల్లని తామర పూలచే, ముప్పదివేలపర్యాయములు హవనము గావించిన మంత్రసిద్ధి లభించ గలదు. ఈ మంత్రసిద్ధి నందినవారు ఎంతటి గర్భదరిద్రులైనను శీఘ్రకాలము నందే సకలైశ్వర్య సంపన్నులై జీవించినంతకాలము సకల భోగభాగ్యముల ననుభవించి అంత్యమునందు విష్ణుదేవుని సన్నిధికి చేరగలరు.

చండ నృసింహ మంత్రము

(ఈ మంత్రమునకు న్యాసవిధులు లేవు)

మంత్రం:

ఓం ప్రీం క్ష్రూం సర్వతోముఖ ప్రళయకాల బడబానలజ్వాలా
నృసింహాయనమః ఓంక్ష్రాం ఓం॥

మంత్రసిద్ధి క్రమము :

శ్లో॥ సిద్ధిమంత్రం ప్రవక్ష్యామి కలౌ శీఘ్రసిద్ధి ప్రదం।
పర్వకాలే సదాగ్రాహ్యం గురుదీక్షా విధానతః॥
పురశ్చర్యా విధానేన జపంకృత్వాయుత త్రయమ్।
మంత్రసిద్ధి మవాప్నోతి సర్వకార్యాణి సాధయేత్॥

సిద్ధిమంత్రమని పేరుపొందిన మంత్రమును చెప్పుచున్నాను. కలియుగ మునందు అన్ని కార్యములను శీఘ్రముగా నెరవేర్చుకొనుటకు, ఈ చండ నృసింహ మంత్రము బహు యోగ్యప్రదమైనది. సూర్య, చంద్ర గ్రహణములు కలిగిన సమయమునందు యోగ్యుడైన గురువుద్వారా ఈ మంత్రము నుపదేశ మునంది, పిమ్మట పురశ్చర్యా నియములు గలవాడై సాధకుడు పైన దెల్పిన చండ నృసింహ మంత్రమును ముప్పదివేల పర్యాయములు జపించుట వలన మంత్రసిద్ధి చేకూరగలదు. అటు పిమ్మట నృసింహరూపుడైన హరిని పూజింపుచు కామ్యకర్మములను సాధింపదగి యున్నది.

ఫలసిద్ధి మార్గములు

1) అనుష్టుప్ నృసింహ మహామంత్రమును పదివేలపర్యాయములు జపించి మల్లెపుష్పములచే 1008 పర్యాయములు హోమము గావించిన యెడల కోరికలు ఫలించ గలవు.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

2) గ్రహగ్రస్తుని గోత్రనామములు సంపుటి గావించి పై మంత్రమును పది వేల పర్యాయములు జపించి, విభూది తీర్థముల నిచ్చిన సర్వదుష్ట గ్రహములవలనకలుగు అన్నివిధములైన బాధలునివారింప బడగలవు.

3) పైమంత్రమునకు ఆద్యంతములందు వాగ్భవబీజములు రెండు రెండుగా సంధించి లక్ష పర్యాయములు జపించిన గొప్ప విద్యా వంతుడు కాగలడు

4) మంత్రాదియందు పల్లవసహితముగామాయాబీజము, మంత్రగర్భము నందు అంకుశబీజయుక్తముగా సాధ్య వ్యక్తియొక్క గోత్రనామములు, మంత్రమునకు చివర పల్లవో పేతమైన పాశబీజము. అను సంధించి పై మంత్రమును ఇరువది నాల్గువేలు జపించిన వశ్య, మోహన ఆకర్షణ స్తంభనాది షట్కర్మలు ఫలించగలవు.

5) వ్రతదీక్షా నియమములతో లక్ష్మీ నృసింహ మహామంత్రమును లక్ష పర్యాయములు జపించిమారేడు దళములు, తామర పుష్పముల తోటి పదివేల పర్యాయములు హోమము గావించినయెడల దరిద్ర బాధలు శీఘ్రముగా అంతరించి ధన సౌఖ్యములు గలవారగుదురు.

6) ఒక క్రొత్తకుండయందు నవధాన్యములు, పంచామృతములు, త్రిమధు వులు, పంచపల్లవములు, పంచలోహములు, ఐదురంగుల వస్త్రములు, ఐదు ఫలములు, తొమ్మిది రంగుల పుష్పములు, దక్షిణ తాంబూలము లనుంచి, పసుపు గుడ్డతో మూతికట్టి ఆకుండకు ప్రాణప్రతిష్ఠగావించి, లక్ష్మీ నృసింహ మంత్రమును పదివేల పర్యాయములు జపించిన పిమ్మట, నైవేద్య, నీరాజనముల నొసంగి, అమావాస్య శనివారం అర్ధరాత్రి వేళ ఊరిబైటగల రావిచెట్టు వద్దకు ఒంటరిగా ఆ కుండను గొనిపోయి చెట్టు పశ్చిమదిశలో నడుములోతు గొయ్యి త్రవ్వి ఈ కుండను అగోతిలో పెట్టి పూడ్చివేసి, చెట్టుకు ముమ్మారు ప్రదక్షిణం గావించి మంత్రాన్ని జపిస్తూ వెనుకకు తిరిగి చూడకుండా ఇంటికివచ్చి స్నానంచేసి,ఆరాత్రిమేల్కొనియుండి మరునాడు నృసింహస్వామిని యథాశక్తిగా పూజించిన యెడల గర్భదరిద్రుడైనను అనతికాలమునందే భాగ్య సంపదలు గలవాడై సుఖించగలడు.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

7) పై ద్రవ్యములతో బాటుగా మిరియాలు, తెల్ల ఆవాలు, కూడా కుండ యందుచేర్చి పై విధంగానే కార్యక్రమం అంతా జరిపించిన భూత, ప్రేత, పిశాచ, బద్ధ, బ్రహ్మ రాక్షసాదిదారుణ గ్రహబాధలనుండి విముక్తి లభించగలదు.

8) లక్ష్మీనృసింహ మంత్రమును జపము గావింపుచు రావిచెట్టుకు నలుబది. దినములు ప్రతిదినము 108 ప్రదక్షిణములు గావించిన యెడల కన్యలకు శీఘ్రముగా వివాహము జరుగగలదు.

9) ప్రతిదినములక్ష్మీ నృసింహమంత్రమును 108 పర్యాయములు జపించి స్వామిని పూజించి, ఐదు నాగ కేసర విత్తనములు నివేదన గావించి వాటిని భద్రపరుచవలెను. స్త్రీలు ఈ విధముగా భద్రపరచిన నాగ కేసరములను నూరి ముద్దగాజేసి వెన్నపూసతో కలిపి స్వామిని స్మరింపుచు, బహిష్ఠుఅయిన నాలుగవరోజు మొదలు వరుసగా మూడు రోజులు స్నానానంతరం పరగడుపున సేవించిన పుత్రసంతానము బడయగలరు.

10) చండ నృసింహ మంత్రము 108 మార్లు జపించి, విభూది, తీర్థము నిచ్చిన, గాలి దోషములు, పిల్లలదృష్టి దోషములుతొలగిపోగలవు.

11) ఆరెనార, సాగనార, జనపనారలతో ముప్పదిరెండంగుళముల నిడివి గల త్రాడుపేని, దానికి పసుపురాచి 1008 పర్యాయములు పై మంత్ర మును జపింపుచు ఆ త్రాటికి పన్నెండు లేక 24 ముడులు వేసి సాంబ్రాణి, గుగ్గిలం, ధూపంవేసి పశువుల మెడయందుకట్టిన యెడల పశువులకు సంభవించు అన్ని విధములైన గ్రహ, భూత, దృష్టి మొదలగు బాధలంతరించి బాగుగా నుండగలవు.

12) చండ నృసింహదేవుని కలశమునం దావాహనముజేసి ప్రాణప్రతిష్ఠ గావించి, ప్రతిదినము మూడు వేళలా పూజింపుచు, మహామంత్ర మును గోత్రనామ సంపుటీయుతముగా మూడులక్షలుజపించి, దంతి, తెల్లజిల్లేడు సమిధలచే, పదివేల పర్యాయములు హోమము గావించిన శత్రు కృతములగు సమస్తప్రయోగ (అభిచార) బాధలంతరించి ఆరోగ్య

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

సుఖశాంతులులభించగలవు. (సమగ్ర విధానము గురువుద్వారా గ్రహించుట మంచిది)

13) పల్లవాధి దేవతా బీజ సంపుటిగా చండ నృసింహ మంత్రమును పదివేల పర్యాయములు ఒకే ఆసనము నందుండి జపించిన, పిదప పసుపు కొమ్ములు-లేకపసుపు చూర్ణము, 1000 మార్లు హోమము గావించిన శత్రువుల యొక్క సమస్తకార్యములు స్తంభించిపోగలవు.

14) పై విధముగానే మంత్ర జపము గావించి ఉప్పుతోటి గోత్రనామ సంపుటిగా వెయ్యిమార్లుహోమముగావించిన యెడలఎంతటి దూరము నందున్నవారైనను ఏడుదినముల లోపల ఆకర్షింపబడ గలరు.

15) అమావాస్యా ఆదివారమునాడు విధ్యుక్తముగా చిర్రివేరును గొనివచ్చి నృసింహ మంత్రముచే పదివేల పర్యాయము లభిమంత్రించి, ఆ వేరును పసుపురంగు సూత్రముచే బంధించి, దానిని కంఠమున ధరించిన యెడల ఎట్టి పండితులైనను ఎదురుమాట్లాడలేరు.

16) తుంగముస్తలు, కురువేరు, నఖము (ఇదిఒక గ్రంధిద్రవ్యము) గుగ్గిలము కలిపి నృసింహ మంత్రముచే 6000 పర్యాయము లభిమంత్రించి సభయందు ధూపము వేసినయెడల ఆ సభలోనివారు ముగ్ధులై యుండగలరు.

17) వారుణ బీజయుక్తముగా నృసింహ మంత్రమును నియమ నిష్ఠలతో నాలుగు లక్షలు జపించి, నలుబదివేల పర్యాయములు విధ్యుక్తముగా అన్నహోమముగావించిన, ప్రజాక్షేమకరముగా దేశమంతయు వర్షములు కురియగలవు.

18) సూర్య మండలమునందు నృసింహదేవుని భావించి, ధ్యానించి, సూర్యుని కభిముఖముగా మహామంత్రమును పదివేల పర్యాయములు జపించిన యెడల తీవ్రవ్యాధు లంతరించి ఆరోగ్యవంతులు కాగలరు.

19) చంద్ర బింబమునందు నృసింహ దేవుని భావించి, ధ్యానించి, చంద్రుని కభిముఖముగా నీ మంత్రమును పదునారు వేలు జపించిన యెడల పంటలు సమృద్ధిగా పండగలవు.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

20) వైదికశాస్త్ర విధిననుసరించి అగ్నిదేవుని కుండమునందు నెలకొల్పి, ఆ అగ్నియందు నృసింహదేవుని ఆవాహనమొనర్చి, పూజించి, లక్షా ముప్పదివేల పర్యాయములు మంత్రము జపించి, ప్రతినిత్యము 1008 మార్లు దంతికట్టెలు, జెముడు సమిధలచే హోమము గావింపు చుండిన శీఘ్రముగా శత్రువులు నశించగలరు. సాధకునికి వ్యతిరేకమైన అన్ని విషయములు, సానుకూలపడగలవు.

21) వాగ్భవ, కామరాజ బీజయుక్తముగా మహామంత్రమును నదీజలము లందు నిలబడి, లక్ష పర్యాయములు జపించిన ఉద్యోగము లేక వృత్తి ఏర్పడగలదు.

22) నదీ మధ్యమందు కంఠములోతు నీళ్ళలో దక్షిణాభిముఖుడై నిలబడి ఆద్యంతములందు వహ్నీ బీజద్వయమును, గర్భమందు శత్రుగోత్ర నామములను సంపుటిచేసి, పదివేల పర్యాయములు రాత్రి వేళయందు జపించిన శత్రువు తీవ్ర జ్వరగ్రస్తుడు కాగలడు.

23) గృహమందు కలశ స్థాపన గావించి, నృసింహ దేవుని ఆవాహన యొనర్చి, త్రికాలములయందు పూజింపుచు మూలమంత్రమును లక్షా ఇరువదివేలు జపించి, భూతశాంతి యొనర్చినయెడల ఆ గృహ మందు గల సమస్త దోషములు, గృహచ్ఛిద్రములు, వ్యాధులు, ఈతి బాధలు, అకాలమృత్యువులు, మొదలగు సమస్త అశుభములు అంతరించి సుఖ శాంతులు, ఆయురారోగ్యములు లభించగలవు.

మహా సౌర మంత్రవిధానము

అస్యశ్రీ సౌర అష్టాక్షరీ మహామంత్రస్య-బ్రహ్మఋషిః-గాయత్రీ ఛందః శ్రీ సవితా దేవతా- ఘృణిరితి బీజం-సూర్యఇతి శక్తిః- ఆదిత్య ఇతి కీలకం- అభీష్ట సిద్ధ్యర్థే జపే వినియోగః॥

ఓం సత్య తేజో జ్వాలామణే హుంఫట్ స్వాహా
అంగుష్ఠాభ్యాంనమః-హృదయాయనమః
ఓం బ్రహ్మ తేజో జ్వాలామణే హుంఫట్ స్వాహా
తర్జనీభ్యాంనమః శిరసేస్వాహా

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

ఓం విష్ణు తేజో జ్వాలామణే హుంఫట్ స్వాహా
మధ్యమాభ్యాంనమః-శిఖాయైవషట్
ఓం రుద్ర తేజో జ్వాలామణే హుంఫట్ స్వాహా
అనామికాభ్యాంనమః-కవచాయహుం
ఓం అగ్ని తేజో జ్వాలామణే హుంఫట్ స్వాహా
కనిష్ఠికాభ్యాంనమః-నేత్రత్రయాయవౌషట్
ఓం సర్వ తేజో జ్వాలామణే హుంఫట్ స్వాహా
కరతలకరపృష్ఠాభ్యాంనమః-అస్త్రాయఫట్
ఓం భూర్భువస్సువరోమితి దిగ్బంధః

ధ్యానం :

శ్లో॥ రక్తాబ్జయుగ్మాఽభయదాన హస్తం
కేయూర హారాంగద కుండలాఢ్యం
మాణిక్యమౌళిం దిననాథమీడే।
బంధూక కాంతిం విలసత్త్రినేత్రం॥

పంచోపచార పూజాంకృత్వా

మూలమంత్రం :

ఓం ఘృణి స్సూర్య ఆదిత్యోమ్॥

నవాక్షరీ మంత్రం :

ఓం హం ఖం ఖః ఖోల్కాయస్వాహా॥

మంత్రసిద్ధి క్రమము :

శ్లో॥ అష్టలక్షం జపేన్మంత్రం మితాహారో జితేంద్రియః।
ప్రత్యహం పూజయే త్సూర్యం పాయసాన్నం నివేదయేత్॥
దశాంశం ఆజ్యహోమం చ తద్దశాంశం తిలోదనైః।
పద్మపుష్ప సహస్రైశ్చ మంత్రసిద్ధి మవాప్నుయాత్॥

సాధకుడు మితమైన సాత్వికాహారమును భుజింపుచు, ఇంద్రియము లను జయించినవాడై, ఇతర దీక్షా నియమముల నన్నిటినీ పాటింపుచు,

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

మహాసౌర మంత్రమును ఎనిమిది లక్షల పర్యాయములు జపింపవలెను. ఈ ప్రకారముగా జపము పూర్తిగావించిన పిమ్మట అగ్నిముఖమునందు ఎనుబది వేల పర్యాయములు ఆజ్యముతోడను, ఎనిమిది వేల పర్యాయములు తిలాన్నముతోడను హోమము గావించిన యెడల మంత్రసిద్ధి చేకూరగలదు. సౌరమంత్రము అమేయ ప్రభావము గలదిగా గుర్తించి అటుపిమ్మట ధర్మార్థ కామమోక్షముల కొరకై మంత్రప్రభావమును వినియోగించుకొన దగియున్నది.

ఫలసిద్ధి మార్గములు :-

1) మహాసౌరమంత్రమును సిద్ధినందిన పిమ్మట నిత్య జీవితమునందు కూడా సాధకుడు నియతవ్రతుడైయుండి, ప్రతిదినము ఆదిత్యుని పూజింపుచు మూలమంత్రమును 1008 మార్లు భాస్కరప్రీతిగా (నిష్కామ బుద్ధితోడ) జపింపుచుండిన యెడల, సాధకుడు గొప్పతేజశ్శక్తి సంపన్ను డగుటయేగాక, అతని కుటుంబమునందు ఎవ్వరును అనారోగ్యులు గాను, అపమృత్యువుగల వారుగాను నుండరు. అతనికి కోరకనే సకలై శ్వర్యములు,సుఖభోగములు, కీర్తిప్రతిష్ఠలు లభించ గలవు. అట్టి సాధకుని ముఖమునుండి వెలువడు మాట సత్యము కాగలదు–(వాక్సిద్ధి)

2) మహాసౌర మంత్రము ఎవ్వని గోత్ర నామములతో కూర్పబడి పదివేల పర్యాయములు జపింపబడునో, అతని శరీరమునందలి అస్థిగత, రక్తగత, చర్మగత, ధాతుగతాది సకల వ్యాధులు పరిహరించబడి పరి పూర్ణారోగ్య వంతుడు కాగలడు.

3) ప్రతిదినము సూర్యపూజ గావింపుచు, దినమునకు 3000 పర్యాయ ములు మూలమంత్ర జపముచే అభిమంత్రించబడిన కంచిమేకపాలను 40 దినములు ప్రతిదినము క్షయరోగార్తునిచే త్రాగించిన, అతని క్షయ రోగము నశించి శీఘ్రముగా ఆరోగ్య వంతుడు కాగలడు.

4) తెల్లజిల్లేడు వేళ్ళను కాల్చిన భస్మము కలిపిన నీటిని మూలమంత్ర ముచే 3000 మార్లు అభిమంత్రించి, ఆ నీటిచే 40 దినములు ప్రతిదినము కుష్ఠురోగిచేస్నానము చేయింపు చుండిన అతని కుష్ఠువ్యాధి నశించి ఆరోగ్యవంతుడు కాగలడు.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

5) సౌరమంత్రమును లక్షాపదివేల పర్యాయములు జపించి పదునొకండు వేల పర్యాయములు తిప్పతీగె సమిధలచే హోమము గావించిన అప మృత్యువు తొలగి దీర్ఘాయుర్దాయము గలవారగుదురు.

6) పై విధముగానే తెల్లగరికను హోమము గావించినయెడలమహోప ద్రవములు, గండములు తొలగిపోయి, సుఖశాంతులు కలుగగలవు.

7) సౌరమంత్రమును దీక్షావిధి ననుసరించి లక్షా ఇరువదినాల్గువేల పర్యాయములు జపించినపిమ్మట, అందలి దశాంశము హోమము గావించిన ఈ క్రింది విధముగా ఫలితములు ప్రాప్తించగలవు.

పాపపరిహారమునకు ... నల్లనువ్వులు - నెయ్యి
రోగనివారణ-ఆరోగ్యము ... తెల్లగరిక-పెరుగు
దరిద్ర బాధానివారణ-ఐశ్వర్యము ...బిల్వదళములు-త్రిమధువులు
వ్యవహారజయము-లాభము ... రావి, జమ్మిసమిధలు, నెయ్యి
వర్షములు కురియుటకు ... చరువు-నెయ్యి-కలువపూలు
జన వశీకరణ-గౌరవము ... మల్లెపూలు-చందనసమిధలు
శత్రునాశనము-జయము ... జెముడు సమిధలు-పంచామృతాలు
సంతానప్రాప్తికి ... పుత్రజీవిగింజలు-నెయ్యి-మోదుగ సమిధలు
వివాహప్రాప్తికి-సుఖజీవనమునకు ... పేలాలు-అన్నము-నెయ్యి
ఉద్యోగప్రాప్తికి-ఉన్నతికి...ఎర్ర తామరపూలు-కస్తూరి-గంధస మిధలు
నవగ్రహదోషశాంతికి ... తెల్లజిల్లేడు-నువ్వులు-నెయ్యి-చరువు
గ్రహబాధా నివారణకు ...ఆరె సమిధలు-మిరియాలు-పిప్పళ్ళు-ఆవునెయ్యి
ప్రయోగ బాధానివారణకు...మోదుగ-రావి-తెల్లజిల్లేడు-గార-ఆరె సమిధలు నెయ్యి-తెల్లావాలు
వశీకరణకు ... నెయ్యి-సహదేవి సమిధలు
మోహనమునకు ... కురువేరు-నెయ్యి-తేనె
ఆకర్షణమునకు ... చంద్ర సమిధలు-ఉప్పు
స్తంభనమునకు ... పసుపు-నెయ్యి-తేనె
విద్వేషణమునకు ... వేపసమిధలు-కాకిఈకలు-నెయ్యి
ఉచ్చాటనమునకు ... ఉమ్మెత్త సమిధలు-నెయ్యి
మారణమునకు ... జెముడు సమిధలు-ఏరండతైలం

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

శాంతికమునకు ... రావిసమిధలు–నెయ్యి–చరువు
పౌష్టికమునకు ... మోదుగసమిధలు–నెయ్యి అన్నము

మహాసారమంత్రమును జపించి పైవిధముగా ఆయాద్రవ్యములను కలిపి హోమము గావించిన యెడల అభీష్టమైన కార్యములు సిద్ధించగలవు.

హనుమన్మంత్రములు

శ్లో॥ విద్యా సిద్ధికరీశీ ఘ్రం గుర్వను గ్రహతో ప్రియే।
తతోపి పంచవక్త్రస్య మారుతే ర్జగదీశితుః॥
సప్తమంత్రాత్మికావిద్యా పంచవక్త్ర హనూమతః।
కలౌ కలుషచిత్తానాం ప్రత్యక్ష ఫలదాస్మృతా॥
అనయా సదృ శీవిద్యా త్రిషులోకేషు దుర్లభా॥

ఓ పార్వతీ! గురువు అనుగ్రహముచే ప్రసాదించబడిన మంత్ర విద్య శీఘ్రముగా సిద్ధించగలదు. అట్టివిద్యలలో పంచముఖ వీరహను మన్మహా మంత్రము విశిష్టమై యున్నది. జగదీశ్వరుడగు ఆంజనేయుని మహామంత్రము ఏడు విధములుగా చెప్పబడినది. వీటికి కేంద్రస్థానమైనట్టిది. పంచముఖి హనుమ్మన్మహా మంత్రము, ఈ మంత్రము కలియుగమునందలి కలుషచిత్తు లగు మానవులకు ప్రత్యక్ష ఫలప్రదమై యున్నది. ఈ మహామంత్రముతో సమమగు మంత్రము మూడు లోకములందున లేదు.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

శ్లో॥ సప్తమంత్రస్థ వర్ణానాం షణ్ణవత్యుత్త రాశివే॥

ఈ విధమైన హనుమన్మంత్రములు ఏడింటిలో గల అక్షరము లన్నియు కలిపి తొంబదియారుగా చెప్పబడినవి. ("షణ్ణవతి మంత్ర జ్ఞాయనమ" అని ఆంజనేయ నామములందు కలదు.)

పంచముఖ హనుమన్మహా మంత్రము

అస్యశ్రీ పంచముఖీ వీర హనునున్మహా మంత్రస్య-సదా శివఋషిః అమృతంఛందః-పంచముఖ విరాడ్రూపి హనుమాన్దేవతా-హ్రాంబీజం-హ్రీం శక్తిః-హ్రూం కీలకం-అభీష్టసిద్ధ్యర్థే జపేవిని యోగః॥

అంగన్యాస కరన్యాసములు :-

ఓం హ్రాం అంగుష్ఠాభ్యాం నమః హృదయాయనమః
ఓం హ్రీం తర్జనీభ్యాం నమః శిరసే స్వాహా
ఓం హ్రూం మధ్యమాభ్యాం నమః శిఖాయైవషట్
ఓం హ్రైం అనామికాభ్యాం నమః కవచాయహుం
ఓం హ్రౌం కనిష్ఠికాభ్యాం నమః నేత్రతయాయవౌషట్
ఓం హ్రః కరతలకర పృష్ఠాభ్యాం నమః అస్త్రాయఫట్

ఓం భూర్భు వస్సువరోమితి దిగ్బంధః

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

ధ్యానం :-

శ్లో॥ పంచాస్య మచ్యుత మనేక విచిత్రవీర్యం।
శంఖాసిచక్ర విధృతం కపిరాజవర్యం॥
పీతాంబరాది మకుటై రుపశోభితాంగం।
పింగాక్ష మాద్యమనిశం మనసాస్మరామి॥

శ్లో॥ వందే వానరనారసింహ ఖగరాట్ క్రోడాశ్వ వక్త్రాంచితం।
నానాలంకరణం త్రిపంచనయనం దేదీప్యమానం రుచా॥
హస్తా బ్జైరసి ఖేట పుస్తక సుధాకుంభాం కుశాద్రీన్ హలం।
ఖట్వాంగం మణి (ఫణీ) భూరుహంచ దధతం
సర్వారి (సర్వారి) గర్వాపహం॥
పంచోపచారైస్సం పూజ్య॥

మూలమంత్రం

ఓం హ్రీం క్షాం క్ష్మ్యౌం గ్లౌం హ్సౌం ఓం మహా బలాయ నమః పంచవదనాయ హనుమతే ఖే ఖే హుంఫంట్ స్వాహా॥

మరియొక విధము:

ఓం హ్రీం క్షౌం క్ష్మౌం గ్లౌం హ్సౌం హరి మర్కట
మర్కటాయ స్వాహా॥

మంత్రసిద్ధి క్రమము

శ్లో॥ పంచలక్ష జపేన్మంత్రం వ్రతదీక్షా సమన్వితః।
పర్వతాగ్రే నదీతీరే గురోస్సన్ని ధౌ తథా॥
మంత్రం పంచాజ్ఞయుక్తేన ప్రజపే ద్విజితేంద్రియః।
సిద్ధినాఽనేన మంత్రేణ కామ్యకర్మాణి సాధయేత్॥

వ్రతదీక్షగైకొని సాధకుడు ఇంద్రియ నిగ్రహముగలవాడై పంచముఖ హనుమన్మహా మంత్రమును పర్వతాగ్రము నందుగానీ, నదీ తీరము నందుగానీ, గురుసన్నిధానము నందుగానీ ఐదులక్షల పర్యాయములు జపించ

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

వలెను. అటుపిమ్మట యాబదివేల పర్యాయములు నవ ధాన్యములు, చరువు, సమిధలు, నెయ్యి, తోటిచతుర్ముఖ హోమముగావించి, ఐదువేల పర్యాయ ములు ఆవుపాలతో తర్పణ మొనర్చి, ఐదువందల పర్యాయములు మార్జన గావించి, యాబదిమంది శ్రౌతనిష్ఠులైన విప్రులకు భోజనం బొసంగి,పంచాఙ్గ యుక్తమైన దీక్షను పూర్తిగావించినయెడల హనుమన్మంత్రముసిద్ధించగలదు అటుపిమ్మట కామ్య కర్మలను నిర్వర్తించుటకు మహామంత్రము నుపయోగించు కొనవలెను.

సప్త మంత్ర మహావిద్య

శ్లో॥ మంత్రోద్ధారం ప్రవక్ష్యామి శృణు హ్యైకాగ్రమానసాః।
యస్య విజ్ఞానమాత్రేణ విజయస్స్యాత్స దానృణామ్॥

ఓ పార్వతీ! హనుమానుని సప్తమంత్ర మహావిద్యను గురించి దెల్పు చున్నాను ఏకాగ్రచిత్తము గలదానవై వినవలసినది. ఏ మహామంత్ర విద్యయొక్క విజ్ఞానము వలన మానవులకు యెల్లవేళలయందు జయము కలుగుచున్నదో అట్టి మహామంత్ర విద్యయే ఈ సప్తమంత్ర విద్యయని తెలియవలెను.

1. ద్వాదశాక్షరీమంత్రం:- ఓం హరి మర్కట మర్కటాయ స్వాహా॥

2. పూర్వకపి ముఖమంత్రం:- ఓం నమః పంచవదనాయ పూర్వకపి ముఖే (33 అక్షరములు) సకల శత్రుసంహారణాయ హ్రౌంమహా బలాయ స్వాహా॥

3. దక్షిణ నృసింహముఖమంత్రం :- ఓం నమః పంచ వదనాయ దక్షిణ (34 అక్షరములు) ముఖే కరాళ నృసింహాయ క్ష్రౌం సకలభూత ప్రమథనాయ స్వాహా॥

4. పశ్చిమ గారుడ ముఖమంత్రం:- ఓం నమః పంచ వదనాయ పశ్చిమ (31అక్షరములు) ముఖే వీరగరుడాయక్ష్రౌం సకలవిహారాయ స్వాహా॥

5. ఉత్తర వరాహ ముఖమంత్రం:- ఓం నమః పంచ వదనాయ ఉత్తర (31 అక్షరములు) ముఖే ఆదివరాహాయ గ్లౌం సకల సంపత్కరాయ స్వాహా॥

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

6. ఊర్ధ్వహయ ముఖమంత్రం:- ఓం నమః పంచవద నాయ ఊర్ధ్వముఖే (32 అక్షరములు) హయగ్రీవాయ హ్సౌం సకలజన వశీకరణాయ స్వాహా॥

7. వీరాంజనేయమంత్రం:- ఓం నమో భగవతే ఆంజనేయాయ మహా (23 అక్షరములు) బలాయ హనుమతేస్వాహా॥

(మొత్తం 196 అక్షరములు)

శ్లో॥ సప్తమంత్రాత్మి కావిద్యా పంచవక్త్ర హనూమతః
సామ్రాజ్ఞీ సర్వవిద్యానాం ప్రత్యక్ష ఫలదాస్మృతా॥
దృష్టాఽదృష్ట ఫలం ప్రాప్తం సప్తకోటి మనుష్వపి।
అనయా సదృశీవిద్యా త్రిషులోకేషు దుర్లభా॥

సప్త మంత్రాత్మకమగు ఈ హనుమన్మహా విద్య సర్వవిద్యలకు పట్టపు రాణియైన మహా సామ్రాజ్ఞి వంటిది. ఏడుకోట్ల మహామంత్రములచే దృష్ట-అదృష్ట రూపముగా ఏఏ ఫలములన్నియు ఈసప్త మంత్రాత్మక మహావిద్య వలన ప్రాప్తించగలవు. సప్త మంత్రాత్మకమగు ఈ మహావిద్యతో సరితూగగల విద్య స్వర్గమర్త్య పాతాళ లోకంబులయం దెందుననులేదు. ఈ విద్య లభించుట అలభ్యమైనట్టి అర్ధోదయ యోగమువంటిది.

ప్రదక్షిణ మంత్రం:-

శ్లో॥ మర్కటేశ మహోత్సాహ సర్వశత్రు నివారణ।
శత్రూన్సంహర మాంరక్ష శ్రియం దాపయమే హరే॥

(స్వామికి దీక్షగా ప్రదక్షిణము లాచరించు నప్పుడీ మంత్రమును జపింపు చుండవలెను.)

ఫలసిద్ధికి మార్గములు

శ్లో॥ పూర్ణాను గ్రహంలబ్ధ్వా శ్రీగురు ర్దేవరూపిణః
అష్టోత్తర శతంజప్త్వా ద్వాదశాహం జితేంద్రియః॥
సిద్ధిందదాతి మహతీం పురశ్చర్యా త్రయోద్భవామ్।
అథ కామ్యానికర్మాణి సాధయే త్స్వస్థమానసః॥

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

మంత్రసిద్ధి నందిన సాధకుడు దేవరూపుడైన గురువు యొక్క పూర్ణానుగ్రహ ప్రాప్తికొరకై గురుసన్నిధానమునందు, జితేంద్రియుడై పన్నెండు దినములు ప్రతిదినము 108 వంతున మూలమంత్రమును పురశ్చర్య గావించిన యెడల, తాను సాధించబోవు కామ్య కర్మలయొక్క ఫలసిద్ధిత్వరితముగాను, ఆశ్చర్యాద్భుత యుతముగనుండగలదు. అందు వలన సాధకుడు పురశ్చరణ గావించిన పిమ్మట ఈక్రింద తెలిపిన కామ్యములను సాధించుట కొరకు ప్రయత్నింపవలెను.

1) హనుమన్మంత్రమును ప్రాతఃకాల, మధ్యాహ్న సాయంకాలముల యందు క్రమముగా జపించుచు ఇరువదెన్మిది దినములు దీక్షకొనసాగించిన యెడల అన్ని విధములైన ఆపదలనుండి రక్షించబడి, అన్ని కార్యముల యందు విజయమునందగలరు.

2) పై విధముగానే మూడు కాలములయందు హనుమంతునర్చింపుచు మంత్రజపమును మూడుమాసములు కొనసాగించినయెడల శత్రుంజయుడై కోరికలను పొందగలరు.

3) ప్రతి శనివారము హనుమన్మంత్రమును శుచిగలవారై అష్టోత్తరశతము జపించి గోఘృతముచే పదిరెండుమార్లు హోమముచేసి, అటుపిమ్మట ఐదుగురు బ్రహ్మచారులకు పిండివంటలతో కూడిన భోజనము పెట్టి తృప్తినందించవలెను. ఈప్రకారం ఆరుమాసముల వరకు అవిచ్ఛిన్నముగా కొనసాగించిన ఆ సాధకుని ఇంట లక్ష్మీదేవి స్థిరనివాసము చేయ గలదు.

4) పై విధానములు ఏ సాధకుడు తనజీవిత పర్యంతరము కొనసాగించునో ఆ సాధకునికి స్త్రీ, పురుష, జన, రాజ, వశీకరణశక్తి శత్రుంజయత్వము, సర్వ మనోరథ సిద్ధి చేకూరగలవు.

5) అర్థరాత్రములందేకాంత చిత్తుడై మూడు సహస్రములు మంత్రజపము మూడు దినములు గావించిన యెడల కారాగృహమునుండి విముక్తి లభించగలదు.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

6) దుర్గమ స్థలములందుగానీ, రాజభయమునందుగానీ, ప్రాణసంకట మైన పరిస్థితుల యందుగానీ నియమవ్రతుడై హనుమన్మంత్ర జపము గావించిన యెడల అట్టి సంకటముల నుండి రక్షణ పొందగలడు.

7) సంకల్పపూర్వకముగా హనుమన్మంత్రమును 1008 పర్యాయములు జపించి, రాజులు, అధికారుల వద్దకు వెళ్ళిన, వారివలన కావలసిన పనులన్నియు తక్షణమందే నెరవేరగలవు.

8) మూలికా పరిగ్రహణవిధి ననుసరించి గ్రహించబడిన తెల్లగురివింద వేరును, హనుమత్సన్ని ధానము నందుంచి పూజించి, పదివేల పర్యాయ ములు మహామంత్రము జపించి ఆ వేరుకుధారపోసి, దానిని కడియము నందుగానీ-ఉంగరమునందుగానీ ఇమిడ్చి హనుమంతుని ధ్యానింపుచు దానిని ధరించి-రాజసభలకుగానీ, విద్వత్సభలకుగానీ లేక ఎక్కడకు వెళ్ళినను అచ్చట సన్మానము, గౌరవము, విజయము, కల్గిపురుషార్థ ప్రయోజనములు లభించుచుండగలవు.

9) భుజపత్రియాకునందు పద్మాకారము లిఖించి దాని గర్భమునందు, శత్రు గోత్రనామములు మంత్రసహితముగా వ్రాసి దానిని పూజించి మూల మంత్రమును 2500 పర్యాయములు జపించి, ఆభుజపత్రి నొక పాత్రయందుంచి నిండుగా తేనెపోసి కదలకుండా నుంచిన యెడల ఆ శత్రువు యొక్క వాక్కును-ఇంద్రియ చైతన్యము అతని సర్వక్రియలు స్తంభించి పోగలవు.

10) వైశాఖమాసమునందలి కృష్ణపక్షదశమి తిథియందు (హనుమజ్జయంతి) శ్రీ హనుమానుని యథాశక్తి పూజించి, మూలమంత్రమును 12000 పర్యాయములు జపించి పిదప 120 పర్యాయములు త్రిమధువులు మోదుగ సమిధలచే హోమము గావించి, గురువుని పూజించినయెడల అఖండ విద్యావంతుడు కాగలడు.

11) శ్రీహనుమన్మంత్రమునకు అగ్నిబీజములనుసంపుటిగావించి, పదివేల పర్యాయములు జపించి, పదివేల తెల్లతుమ్మ సమిధలచే హోమము గావించిన శత్రురాజ్యము-లేక శత్రుకులము దహింపబడగలదు.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

12) లంకానగరము దగ్ధమగుచున్నట్లుగా తన హృదయమునందు భావింపుచు అనన్య మనస్కుడై ఒక రాత్రియంతయు మంత్రమును జపించి, త్రిమధు వులు పాయసములతో సహస్రసంఖ్యాక హోమము గావించిన, శత్రువుల భోగభాగ్య సంపదలన్నియు నిశ్శేషముగా దహింపబడగలవు.

13) ఔషధులతో కూడిన ద్రోణపర్వతమును దెచ్చుచున్నట్లుహనుమంతుని హృదయమునందు నిలిపి మూలమంత్రమును పదివేలపర్యాయములు జపించినయెడల, అపమృత్యు దోషములంతరించి దీర్ఘాయువు కల్గును.

14) ప్రతిదినము బ్రాహ్మీముహూర్తమునందు లేచి నిత్యకర్మలు పూర్తి గావించుకొని, గురువుని ధ్యానించి మూలమంత్రము అష్టోత్తర శతసంఖ్యగా జపింపు చుండిన, ఆయురారోగ్యములు-సుఖశాంతులు-సమస్త సంపదలు ఒనగూడ గలవు

15) పై విధముగా ప్రతినిత్యము బ్రాహ్మి ముహూర్తము నందష్టోత్తర శతము మంత్రమును జపించుచు సంవత్సర కాలముచేసిన యెడల ధన గౌరవ ములు లభించగలవు-రెండు సంవత్సరము లాచరించిన, విజయము రాజసన్మానము, ఇష్టసిద్ధి కలుగగలవు. మూడు సంవత్సరము లాచరించిన అతనిని జూచి శత్రువులు-దుష్టులు. భయమందు వారగుదురు. నాల్గు సంవత్సరము లాచరించిన తన చూపు చేతనే జ్వరాది సమస్త వ్యాధులను, భూతభేతాళాది సర్వదుష్ట గ్రహములను నివారింప శక్తి గలవాడగును. ఐదు సంవత్సరము లాచరించిన హనుమంతుని ప్రత్యక్ష సాక్షాత్కారము లభించుటేగాక ఆ సాధకునికే విషయమునందున కొదువ యుండదు.

16) అమావాస్య దినమందు హనుమంతునర్చించి ఏకాగ్రమతియై పదివేలు మంత్రజపము గావించి అష్టోత్తర శతసంఖ్యగా గోఘృతముచే హోమము గావించిన యెడల అసాధ్యమైన కార్యములు సైతము సుసాధ్యములై విజయము చేకూరగలవు.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

17) పంచముఖ హనుమన్మహా మంత్రమును దీక్షా నియమములు గలవాడై ఇంద్రియములను నిగ్రహించి, తన చిత్తమును వాయుపుత్రుడైన హనుమంతుని యందు లగ్నమొనర్చి, ఈ క్రింది విధముగా జపించుచుండిన యెడల సమస్త భువనమునందలి అన్ని విధములైన పురుషార్థములు బడయగలరు.

18) పూర్వాభాద్రా నక్షత్రము నందు హనుమన్మంత్రమును జపించుట ప్రారంభించి తిరిగి పూర్వాభాద్రా నక్షత్రము వచ్చుసరికి లక్షజపము పూర్తిగావించి, తెల్లగరిక, ఉత్తరేణి, తిలలు, త్రిమధురయుక్తముగా పది వేల పర్యాయములు హోమము గావించిన యెడల జరా మరణములు దూరము కాగలవు.

19) పై విధముగా మంత్రజపము గావించి పదివేల పర్యాయములు పసుపుచే హోమము గావించిన ప్రత్యర్థులకు వాక్ స్తంభనము కాగలదు. కుంకుమ పువ్వు గోరోచనములను హవనముగావించిన అభిలషిత వ్యక్తి వశ్యము కాగలడు. గోమూత్రహవనముచే ఉచ్చాటనము, లవణ హోమముచే ఆకర్షణము, సంభవించగలవు. కుశ, పలాశ హోమము వలన బ్రాహ్మజ్ఞానసిద్ధిని బడయగలరు.

శ్లో॥ కిమత్ర బహునోక్తేన జీవన్ముక్తో భవేద్ధృవం।
అస్మిన్ కలియుగే ఘోరే లోభమాయా సమాకులే॥
అయమేవ పరోధర్మ స్త్విదమేవ నసంశయః।
ఇయమేవ మహావిద్యా ఇదమేవ పరంఫలమ్॥

ఓ పార్వతీ అనేక వాక్యములతో బని ఏమున్నది? ఈ హనుమన్మహావిద్యా సిద్ధి నందినవాడు నిశ్చయముగా జీవన్ముక్తుడు కాగలడు. అనేక పాపసంకులమై, లోభముచేత, ఆవరించ బడియుండు కలియుగమునందు బాధలననుభవింపుచు వ్యాకులచిత్తులై యున్న వారికిదియే పరమధర్మము ఈ మహావిద్యాయే గొప్పతనము. ఈ హనుమన్మహా విద్యయొసంగని ఫలితమేదియును లేదు. కలిలో కల్ప వృక్షమునదగిన హనుమన్మంత్ర మహావిద్య సర్వ మానవులకు జీవన్ముక్తికి, ఫలసిద్ధికి, ఉత్తమోత్తమమై యున్నది.

ఇతి మంత్రసిద్ధిర్నామ శ్రీ భువనేశ్వరీ కక్షపుటీతంత్రే సప్తమ ప్రకరణమ్ సమాప్తమ్

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

కాలము	స్థలము	జపసంఖ్య	హోమము	ఫలము
12 దినములు	గురుసన్నిధి	10,000	ఆజ్యము	ఇష్టసిద్ధి
20 దినములు	దేవాలయం	32,000	చతుర్ద్రవ్యములు	వ్యవహారజయము
20 దినములు	శిధిలాలయం	40,000	తెల్లావాలు	శత్రునాశనము
20 దినములు	శిధిలాలయం	40,000	ఉమ్మెత సమిధలు	శత్రువులకున్మాదము
20 దినములు	స్మశానము	50,000	జెముడుసమిధలు-ఆముదం	శత్రునాశనము
20 దినములు	జలమధ్యము	50,000	–	శత్రువుకు జ్వరము
20 దినములు	ఊరిబైట	50,000	వేపపుల్లలు	శత్రూచ్చాటనము
20 దినములు	గృహము	50,000	తెల్లజిల్లేడు	గ్రహనాశనము
40 దినములు	గృహము	100,000	పిప్పళ్ళు-మిరియాలు-తెల్లావాలు	ప్రయోగ నాశనము
40 దినములు	గృహము	1,00,000	చరువు-ఆజ్యం	గృహశాంతి
40 దినములు	గృహము	1,00,000	షడ్రసములు	విద్యాప్రాప్తి
40 దినములు	గృహము	1,00,000	బిల్వఫలములు ఆజ్యము	ఐశ్వర్యప్రాప్తి

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

కాలము	స్థలము	జపసంఖ్య	హోమము	ఫలము
40 దినములు	గృహము	1,00,000	మాధీఫలములు-పెసలు-మోదుగ-మాలతీ పుష్పములు	అభివృద్ధి-అనుకూలత
40 దినములు	గృహము	1,00,000	సంపంగి పుష్పములు-పాయసము	కార్యజయము
40 దినములు	గృహము	1,00,000	శతపత్రపుష్పములు-ఉత్తరేణి సమిధలు	కీర్తిప్రతిష్ఠలు
40 దినములు	గృహము	1,00,000	తామర పుష్పములు	ఉద్యోగప్రాప్తి
40 దినములు	గృహము	1,00,000	తమలపాకులు-తేనె-నెయ్యి పెరుగు	అన్యోన్యదాంపత్యము
40 దినములు	గృహము	1,00,000	పేలాలు-నెయ్యి	వివాహసిద్ధి శత్రువుకు జ్వరము
40 దినములు	గృహము	1,00,000	నెయ్యి-సుగంధద్రవ్యాలు-మోదుగ-కలువపూలు	రాజ్యాధికార ప్రాప్తి

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

కాలము	స్థలము	జపసంఖ్య	హోమము	ఫలము
40 దినములు	గృహము	1,00,000	సౌగంధిక పుష్పాలు-నెయ్యి-చందన సమిధలు	మహాసామ్రాజ్య ప్రాప్తి
40 దినములు	గృహము	1,00,000	తెల్లగరిక-నెయ్యి	ఆయుర్వర్ధనము
40 దినములు	గృహము	1,00,000	తిప్పతీగె-నెయ్యి	మృత్యునాశనము
40 దినములు	గృహము	1,00,000	మోదుగ-పంచామృతములు	పుత్ర ప్రాప్తి
40 దినములు	గృహము	1,00,000	త్రిమధువులు-చంద్ర-తిప్పతీగె గరిక	వ్యాధినాశనము
40 దినములు	గృహము	1,00,000	రావి సమిధలు-నెయ్యి	బ్రాహ్మణవశ్యం
40 దినములు	గృహము	1,00,000	మేడి సమిధలు-నెయ్యి	క్షత్రియవశ్యం
40 దినములు	గృహము	1,00,000	మర్రి సమిధలు-నెయ్యి	వైశ్యవశ్యం
40 దినములు	గృహము	1,00,000	జువ్వి సమిధలు-నెయ్యి	శూద్రవశ్యం

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

మంత్రసిద్ధి

(అష్టమ ప్రకరణమ్)

శాక్త విద్య

ఈశ్వరోవాచ:-

శ్లో॥ అథాతస్సం ప్రవక్ష్యామి శక్తిమంత్రాణి పార్వతి।
యేన విజ్ఞానమాత్రేణ సర్వమంత్ర ఫలం లభేత్॥

రేణుకా కాళికా చైవ చండీ చ బగళాముఖీ।

వారాహీ పంచశక్తీనాం కలౌశీఘ్ర సిద్ధిప్రదా॥

న ధ్యానం నచ హోమశ్చ వినా న్యాసం చతర్పణం।
సకృ దుచ్చార్యమాత్రేణ వాంఛితం ఫలమాప్నుయాత్॥

ఓ పార్వతీ! ఇక శక్తి మంత్రమును గురించి చెప్పుచున్నాను. ప్రకృతి స్వరూపిణియై సర్వవర్ణములకు అధినాయకియైన చిచ్ఛక్తియొక్క అంశలు గల్గిన వివిధ శక్తి దేవతలయొక్క మంత్ర రహస్యముల, నెరింగిన వారికి సర్వమంత్రములు శీఘ్రముగా సిద్ధింపగలవు. అన్నిటిని తనయందే ఇముడ్చుకొని, అన్నిటియందున తానే నిలచి ప్రకాశించు ఆదిశక్తియొక్క అంశలు అనంతముగా నున్నవి. అందు ముఖ్యమైనవి. 1) రేణుక, 2) కాళికా, 3) చండి, 4) బగళాముఖీ, 5) వారాహీ అను దేవతల యొక్క

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

మంత్రములు కలియుగమునందు సాధకులకు శీఘ్రముగా కోరికలు సిద్ధింప జేయుటకు సమర్థములైనవి. ఈ ఐదు మంత్రములను సిద్ధినందినవారు, ధ్యానము, న్యాసము, హోమము, తర్పణము మొదలగు క్రియలను జరుపక పోయినను కేవల మంత్రస్మరణము వలననే వారికోరిక లీడేరుచుండగలవు.

శ్లో॥ శాక్తవిద్యా త్రిధాప్రోక్తా సత్వరజ స్తమస్మృతా।
నిష్కా మం సత్వసంయుక్తం సకామంతు రజస్తథా॥

శాబరం తమసోపేతం బుధస్త్యజే దవైదికమ్।
సాత్వికీ రాజసీ యోగ్యా సిద్ధవిద్యా నసంశయః॥

శక్తి దేవతాకమైన మంత్రవిద్య సత్వ–రజ–స్తమో భేదములచే మూడు విధములుగా దెలుపబడినది, కోరికలు లేకుండా సర్వం బ్రహ్మార్పణమను బుద్ధిచే ఉపాసించునది సత్వశాక్తము, ఏదోయొక కోరికతో నుపాసించు విద్య రజశ్శాక్తము–ఆచారవిహీనముగా అవైదిక మార్గముల ద్వారా ఉపాసిం పబడు మంత్రములు తమోశాక్తములు–వీనినేశాబర విద్యలుగా పరిగణించి వైదికాచార పరాయణులగు బుద్ధిమంతులు పరిత్యజించియున్నారు. సత్వ–రజో యుక్తమలగు నిష్కామ–సకామోపాసనలు మానవులకు యోగ్యములై సిద్ధ విద్యలను పేర బరగుచున్నవి. ఈ సిద్ధవిద్యల నుపాసించుట వలన ఇహ పర సాధనలు కల్గుననుటలో నెట్టి సందేహమును లేదు.

శ్లో॥ రేణుకా త్రివిధాప్రోక్తా శుద్ధా కైరాత శాబరీ।
ఉత్తమాధమ భేదాశ్చ రేణుకా శీఘ్రఫలప్రదా॥

రేణుకా శక్తియొక్క సిద్ధవిద్యా మంత్రములు మూడు విధములుగా దెలుపబడినవి. శుద్ధరేణుక, కిరాతరేణుక, శబరీరేణుక. అను ముప్విధంబులైన మంత్రము లకు రేణుకా పరమేశ్వరియే అధిదేవతయై సాధకులకు శీఘ్రముగా ఫలిత ముల నొసంగగలదు. సాధకులయొక్క శరీర మానసిక పటుత్వము. ఇతర నియమ నిష్ఠలననుసరించి ఉత్తమ, మధ్యమ, అధమస్థాయీ భేదముతో పై మంత్రములను జపించవలెను.

శ్లో॥ ద్వివిధం చండికావిద్యా సద్యో సిద్ధిప్రదం శుభం!
ప్రథమం చండికాఖ్యాతం చాముండేతి ద్వితీయకమ్॥

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

శక్తిత్రయ సమోపేతం శత్రుసూదన మద్భుతం।
యావిద్యా లభతేపుంసాం సర్వలోక జయావహా॥

తనకు తానుగా ఆవిర్భవించి చండముండులను రాక్షసులను సంహరించి దేవతలకు సంతోషము కలుగజేసి చండికగా విఖ్యాతినందిన శక్తియొక్క మంత్రము 1) చండీనవార్ణమంత్రము 2) చాముండా మంత్రము అని రెండు విధములుగా నున్నది. ఈ రెండు మంత్రములకు మహాకాళి, మహాలక్ష్మి మహాసరస్వతి అను త్రిశక్తుల అంశలు కల్గిన చండీ దేవతయై శత్రుసంహారమునందు గొప్పగా తోడ్పడగలదు. ఈవిద్యాసిద్ధి సందిన పురుషునికి సర్వలోకములు జయించగల శక్తి లభించగలదు.

శ్లో॥ ప్రత్యంగీ భద్రకాళీ చ శరభో దక్షిణ స్తథా।
తారా చ పంచభే దాస్తు కాళికావిద్యయా స్మృతా॥
పంచకాళీ మహావిద్యా మోహమాయా సమాకులం।
సాధకో సాధితస్తేషాం భోగమోక్ష ఫలప్రదా॥

కాళికా మంత్రములు ఐదు విధములుగా పేర్కొనబడినవి. ప్రత్యంగిరా- భద్రకాళి-శరభకాళీ దక్షిణతార-అను ఐదు మంత్రములను పంచకాళికా విద్యగా దెలిపియున్నారు. ఈ పంచకాళికా విద్యనుపాసించు వారికి మాయా మోహములధికముగా నుంటవి. వాటిని జయించి మంత్ర సిద్ధినందిన యెడల ఇహభోగ ములకు కొదువ యుండదు. మోక్షముగూడా ప్రాప్తించ గలదని దెలియవలెను.

శ్లో॥ వారాహీ చ లఘుశ్చైవ స్వప్నః కైరాతమేవచ।
ధూ మ్రసంజ్ఞీ మహాదేవి పంచరూపీ సనాతనీ॥

అసాధ్య కార్యసాధ్యాని సాధ్య కార్య వినాశనీ।
సర్వార్థ సాధన శ్రేష్ఠ సాధకస్య హితప్రదః॥

మహావారాహి-లఘువారాహి-స్వప్నవారాహి-కిరాతవారాహి-ధూమ్రవారాహి-అనివారాహి విద్యా మంత్రములు ఐదు విధములుగా నుండగలవు. ఈ మంత్రములు అసాధ్యమైన కార్యములను తక్షణమందే సాధ్యపడునట్లు జేయుట, సాధింపబడెడు కార్యములన్నిటినీ వినాశమొనర్చుటములు గలిగి సాధకులకు హితము గూర్చునవై యున్నవి.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

శ్లో॥ బగళా మేకవిద్యా చషడస్త్రసహితాస్మృతా।
షట్త్రింశ దక్షరోపేతా జగ స్తంభన కారిణీ॥

బగళాముఖీవిద్య ముప్పది యారక్షరములతో గూడినదై ఏకమంత్ర ముగా దెలుపబడినది. ఈ విద్య బ్రహ్మాస్త్రము, రణస్తంభనము, జగస్తంభనము, దేవతా స్తంభనము, త్రిమూర్తిస్తంభనము, మాయా స్తంభనము అను ఆరు విధములైన స్తంభనాస్త్రములతో కూడియెప్పారుచున్నది. స్మరణ మాత్రముచేత సిద్ధినొసంగి సాధకులకు సంతుష్టినొసంగగల బగళాముఖీ విద్య కలియుగము నందు ఉత్తమోత్తమమై యలరారుచున్నది.

రేణుకా మంత్ర విధానము

అస్యశ్రీ రేణుకాంబా మహామంత్రస్య-భార్గవ ఋషిః-శ్రీ రేణుకాంబా దేవతా-క్లాంబీజం-క్లీంశక్తిః|క్రోంకీలకం-అభీష్టపంక్తిశ్ఛందః సిద్ధ్యర్థే జపే వినియోగః॥

అంగన్యాసకరన్యాసములు :-

ఓం క్లాం అంగుష్ఠాభ్యాం నమః -	హృదయాయనమః
ఓం క్లీం తర్జనీభ్యాం నమః -	శిరసేస్వాహా
ఓం క్లూం మధ్యమాభ్యాం నమః-	శిఖాయైవషట్
ఓం క్లైం అనామికాభ్యాం నమః-	కవచాయహుం
ఓం క్లౌం కనిష్టికాభ్యాం నమః-	నేత్రత్రయాయవౌషట్
ఓం క్లః కరతలకరపృష్ఠాభ్యాం నమః-	అస్త్రాయఫట్

ఓం భూర్భువస్సువరోమితి దిగ్బంధః

ధ్యానం:-

శ్లో॥ వామే శూలకపాల పాశ మితరే ఖడ్గంక్వణం డిండిమం।
బిభ్రాణాం కరపంకజైః త్రినయనాం నాగాష్ట భూషాన్వి తాం॥
నానాకోటి యుగాంత సూర్యసదృశీం నానోజ్జ్వల ద్భూషణాం।
వక్షోలంబిత హారముద్రితవరాం శ్రీ రేణుకా మాశ్రయే॥
పంచోపచారై స్సం పూజ్యం॥

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

మూలమంత్రం

క్లీం నమోభగవతి రక్తపంచమీ రేణుకాదేవి హనహన పచపచ అఖిలజగమ్మే వశం కురుకురు స్వాహా క్లీం॥

మంత్రసిద్ధిక్రమము :

శ్లో॥ పంచలక్ష జపేన్మంత్రం సాధకస్య జితేంద్రియః
పంచబిల్వ ఫలైర్హుత్వా పూజయే త్పంచకన్యకాః॥
ఏవం యఃకురుతే మర్త్యో మంత్రసిద్ధి మవాప్నుయాత్॥

జితేంద్రియుడైన సాధకుడు వ్రతదీక్షా నియమములు గలవాడై రేణుకా మంత్రమును ఐదు లక్షల పర్యాయములు జపించి, పిమ్మట వైదికాగ్ని యందు పంచబిల్వ ఫలములతో 5000 పర్యాయములు హోమము గావించి, ఐదు గురు కన్యకలను పూజించి సంతుష్టినందించిన మంత్రసిద్ధి నందగలడు. అటుపిమ్మట కామ్యకర్మలను సాధించుటకు బూనుకొనవలెను.

కిరాత రేణుకా మంత్ర విధానము

అస్యశ్రీ కిరాతరేణుకా మంత్రస్య - ఈశ్వర ఋషిః-జగతీఛందః కిరాత రూపిణీ రేణుకాదేవతా-ఈంబీజం-స్వాహాశక్తిః-శ్రీం కీలకం-అభీష్ట సిద్ధ్యర్థే జపేవినియోగః॥

అంగన్యాసకరన్యాసములు :-

ఆం అంగుష్ఠాభ్యాంనమః - హృదయాయనమః
ఈం తర్జనీభ్యాంనమః - శిరసేస్వాహా
ఊం మధ్యమా భ్యాంనమః - శిఖాయైవషట్
ఐం అనామికా భ్యాంనమః - కవచాయహుం
ఔం కనిష్ఠికాభ్యాంనమః - నేత్రత్రయాయవౌషట్
అః కరతలకరపృష్టాభ్యాంనమః - అస్త్రాయఫట్

ఓం భూర్భువస్సు వరోమితి దిగ్బంధః

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

ధ్యానం:-

శ్లో॥ బర్హావలీధక చారురోమచికురాం బింబోజ్జ్వల చ్ఛంద్రికాం।
గుంజాహార లతాంశుజాల విలసద్గ్రీవా మదిరేక్షణామ్॥
మాకంద ద్రుమపల్లవారుణ పటు కృద్ధేందు బింబాననాం।
దేవీం సర్వమయీం ప్రసన్న హృదయాం ధ్యాయే త్కిరాతావృతామ్॥
పంచోపచారై స్సంపూజ్య॥

మూలమంత్రం :

ఓం ఈం నమోభగవతీ రేణుకాదేవీ ఏహి ఏహి ఆగచ్ఛ ఆగచ్ఛ, హృదిస్థం కార్యం సాధయ సాధయ, కిరాతరూపిణీ శ్రీం ఈం స్వాహా॥

మంత్రసిద్ధిక్రమము:-

శ్లో॥ లక్షత్రయం జపేన్మంత్రం హవనం అయుత త్రయం।
ఘృతాక్తైర్మాలతీపుష్పై ర్కదళీఫల సంయుతై॥
పురశ్చర్యా విధానేన దేవ్యాంతికే విశేషతః॥

మంత్రదీక్ష గైకొని పురశ్చర్యా నియమములు గలవాడై, సాధకుడు ఈ కిరాత రేణుకా మంత్రమును మూడు లక్షల పర్యాయములు జపించి నేతితో తడిపిన మాలతీ పుష్పములను కదలి (అరటి) ఫల సహితముగా ముప్పదివేల పర్యాయములు హోమము గావించిన యెడల మంత్ర సిద్ధి నందగలడు. దేవీ ఆలయములందీ మంత్రమును జపించుటవలన విశేష సిద్ధినందగలరు.

శబరిరేణుకా మంత్ర విధానము

అస్యశ్రీ రేణుకా శబరీ మంత్రస్య - భైరవ ఋషిః- పంక్తిశ్ఛందః- రేణు కాశబరీ దేవతా-ఐం బీజం-హ్రీంశక్తిః-క్రోం కీలకం-అభీష్టసిద్ధ్యర్థే జపే వినియోగః॥

అంగన్యాస కరన్యాసములు:-

ఓం శ్రీం హ్రీం క్రోం ఐం బ్లూం అంగుష్ఠాభ్యాంనమః- హృదయాయనమః

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain, Muthulakshmi Research Academy

బ్లూం ఓం శ్రీం హ్రీం క్రోం ఐం తర్జనీ భ్యాంనమః–శిరసేస్వాహా।
ఐం క్రోం హ్రీం శ్రీం ఓం బ్లూం మధ్యమా భ్యాంనమః– శిఖాయైవషట్
క్రోం హ్రీం శ్రీం ఓం బ్లూం ఐం అనామికా భ్యాంనమః– కవచాయహుం
హ్రీం శ్రీం ఓం బ్లూం ఐం క్రోం కనిష్ఠికా భ్యాంనమః– నేత్రత్రయాయవౌషట్
శ్రీం ఓం బ్లూం ఐం క్రోం హ్రీం కరతలకరపృష్టాకా భ్యాంనమః
–అస్త్రాయఫట్

ఓం భూర్భువస్సువ రోమితి దిగ్బంధః

ధ్యానం:-

శ్లో॥ గుంజాఫలా కల్పిత హారరమ్యా।
శృత్యోస్మిఖండం శిఖినోవ హస్తీం॥
కోదండ బాణే దధతీ కరాభ్యాం।
కటిస్థవల్కాం శబరీం స్మరేహామ్॥
పంచోపచారై స్సంపూజ్య॥

మూలమంత్రం:-

"ఓం శ్రీం హ్రీం క్రోం ఐం బ్లూం"

వేరొకవిధము

ఓం శ్రీం హ్రీం క్రోం ఐం

శ్లో॥ పంచలక్ష జపేన్మంత్రం రాత్రికాలే విశేషతః।
వ్రతనిష్ఠా సమోపేతో ఏకాంతే వనమధ్య మే॥
సమిద్భి ర్బిల్వ ఫలైశ్చ దశాంశం హోమమాచరేత్।
మంత్రసిద్ధిర్భ వేన్నౄణాం వాంఛాసిద్ధి మతః పరమ్॥

వ్రతదీక్షా నియమములు గల్గినసాధకుడు నిర్జనారణ్యమునందు ఏకాంతముగాను ఐదులక్షల పర్యాయములు జపించవలెను. ఉపవాసవ్రతుడై రాత్రి కాలమునందు జపించుటవలన శీఘ్రసిద్ధి యొనగూడగలదు. ఐదు లక్షల జపము పూర్తిఅయిన పిమ్మట వైదికాగ్ని యందు మారేడు సమిధలు మారేడు ఫలములు, ఆవునెయ్యిచేత యాబదివేల పర్యాయములు హోమము గావించవలెను. ఈ ప్రకారము జపాంగములనన్నిటినీ పూర్తిగావించిన మంత్రసిద్ధిచే

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

కూరి అటుతర్వాత కోరిన కోరికలు సిద్ధినందగలవు. అనగా మంత్రసిద్ధి అయిన పిమ్మట కామ్య కర్మల కొరకు కల్పోక్తవిధిగా ఉపాసించుట వలన ఇష్టసిద్ధి చేకూరగలదు.

చండీ మంత్ర విధానము

అస్యశ్రీ చండీ నవార్ణ మహామంత్రస్య – బ్రహ్మవిష్ణు రుద్రా ఋషయః గాయత్ర్యుష్టి గనుష్టుభశ్ఛం దాంసి–శ్రీ మహాకాళీ మహాలక్ష్మీ సరస్వత్యో దేవతాః రక్తదంతికా ద్రుర్గా భా మర్యో బీజాని–చండీ ప్రీత్యర్థే అభీష్టసిద్ధ్యర్థేజపే వినియోగః॥

అంగన్యాసకరన్యాసములు:-

ఓం ఐం అంగుష్ఠాభ్యాంనమః	– హృదయాయనమః
హ్రీం తర్జనీభ్యాంనమః	– శిరసేస్వాహా
క్లీం మధ్యమాభ్యాంనమః	– శిఖాయైవషట్
చాముండాయైఅనామికాభ్యాంనమః	– కవచాయహుం
విచ్చే కనిష్ఠికాభ్యాంనమః	– నేత్రత్రయాయవౌషట్
ఓం ఐం హ్రీం క్లీం కరతలకరపృష్ఠా భ్యానమః	– అస్త్రాయఫట్

ఓం భూర్భువస్సువరో మితి దిగ్బంధః

ధ్యానం:-

శ్లో॥ యాదేవీ మధుకైటభ ప్రశమనీ యా మాహిషోన్మూలినీ।
యా ధూమ్రేక్షణ చండముండ దమనీ యా రక్తబీజాశనీ॥
యా శుంభాది నిశుంభ దైత్యదమనీ యా సిద్ధలక్ష్మీఃపరా।
సా చండీ నవకోటి శక్తి సహితా మాంపాతు విశ్వేశ్వరీ॥
మాతర్మే మధుకైటభఘ్ని మహిష ప్రాణాప హారోద్యమే।
హేలానిర్మిత ధూమ్రలోచనవధే హే చండ ముండార్దినీ ।
నిశ్శేషీకృత రక్తబీజదనుజే నిత్యే నిశుంభాపహే॥
శుంభధ్వంసిని సంహరాశు దురితం దుర్గేనమస్తేఽంబికే।
పంచోపచార పూజాం కృత్వా॥

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

మూలమంత్రం:

ఓం ఐం హ్రీం క్లీం చాముండాయైవిచ్చే॥

మంత్రసిద్ధిక్రమము:

శ్లో॥ గుహ్యాతిగుహ్య గోప్త్రీత్వం చండికా మంత్ర ముత్తమం!
నవదశాయుతం జపం కుర్యాద్భక్తి సమన్వితః॥
నవాయుతం చరేద్హోమం పలాశాజ్య చరుర్యుతం।
బిల్వఫల సమాయుక్తం విశేష ప్రీతి కారణమ్॥
బాలికా నవభిశ్చైవ నవరాత్రేషు పూజయేత్।
మంత్రసిద్ధి మవాప్నోతి సఫలం తస్య జీవితమ్॥

రహస్యాతి రహస్యమైన చండీనవార్ణ మంత్రమును భక్తి పురస్సరముగా నియమవ్రతుడై తొమ్మిది లక్షల పర్యాయములు జపించి తద్ద శాంశము (90,000) మోదుగ సమిధలు, చరువు, నెయ్యి కలిపి హోమము గావించ వలెను. బిల్వఫలములుకూడా కలిపి హోమము గావించిన దేవి మిగుల సంతోషించగలదు. ఈ ప్రకారము మంత్రాంగముల నన్నిటిని నిర్వర్తించి శరన్న వరాత్రమునందు దీక్ష వహించి కలశస్థాపన గావించి చండీ రూపముగా మహాకాళీ, మహాలక్ష్మీ, మహా సరస్వతుల ప్రతిదినము పూజింపుచు దినము నకొక బాలికను, మాత్రు రూపముగా అర్చించవలెను. ఈ ప్రకారంగా పునశ్చ రణ పూర్తిగావించిన యెడల మంత్రసిద్ధి చేకూరగలదు. నవార్ణ మంత్రసిద్ధి నందిన సాధకుని జీవితము అన్ని విధములుగా సఫలత నందగలదు.

చాముండా మంత్ర విధానము

అస్యశ్రీ చాముండా మహామంత్రస్య విశ్వామిత్ర ఋషిః గాయత్రీ ఛందః॥ చాముండా దేవతా-హ్రీం బీజం-క్లీం శక్తిః-ఫట్ ఇతి కీలకం అభీష్ట సిద్ధ్యర్థే జపేవినియోగః॥

అంగన్యాసకరన్యాసములు:-

ఓం హ్రీం క్రీం ఐం అంగుష్టాభ్యాంనమః-హృదయాయనమః
చాముండే తర్జనీభ్యాంనమః -శిరసేస్వాహా జ్వలజ్వల మధ్యమాభ్యాంనమః - శిఖాయైవషట్

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

ప్రజ్వల ప్రజ్వల అనామికాభ్యాంనమః - కవచాయహుం
ఐం హ్రీం క్లీం కనిష్ఠికాభ్యాంనమః - నేత్రతయాయ వౌషట్
హుంఫట్స్వాహా కరతలకరపృష్ఠాభ్యాంనమః - అస్త్రాయ ఫట్

ఓం భూర్భువస్సువరోమితి దిగ్బంధః

శ్లో॥ విద్యుద్దామ సమప్రభాం మృగపతి స్కంధస్థితాం భీషణాం।
కన్యాభిః కరవాలఖేట విలసద్ధస్తా భిరా సేవితామ్॥

హస్తైశ్చ క్రగదాసి ఖేటవిశిఖాం శ్చాపం గుణం తర్జనీం।
బిభ్రాణా మనలాత్మి కాం శశిధరాం దేవీం త్రినేత్రాంభజే॥
పంచోపచారై స్సం పూజ్య॥

మూలమంత్రం:-

ఓం హ్రీం క్లీం ఐం చాముండే జ్వలజ్వల ప్రజ్వల ప్రజ్వల
ఐం క్లీం హ్రీం హుంఫట్ స్వాహా.

మంత్రసిద్ధిక్రమము:-

శ్లో॥ ఏకాంతే సుఖమాసీనో సాధకో విజితేంద్రియః।
సర్వస్వాదు ఫలోపేతా చాముండా మర్చయేన్నిశి॥

లక్షమేకం జపేన్మంత్రం కృతకృత్యో మనీషిభిః।
ఆజ్యం త్రిమధునాయుక్తం నాగవల్లీ దళైర్యుతం॥
దశాంశం హవనంకృత్వా మంత్రసిద్ధిర్భ వేద్ధ్రువమ్॥

సాధకుడు జితేంద్రియుడై ఒంటరిగా కూర్చుని అన్నిరకములైన ఫల పుష్పములతో రాత్రివేళయందు చాముండా దేవతను పూజింపుచు లక్ష పర్యాయములు మంత్రమును జపించవలెను. ఆవునెయ్యి, త్రిమధువులు, తమలపాకులతోటి పదివేల పర్యాయములు హోమము గావించినయెడల కృతకృత్యుడైన సాధకునికి మంత్రసిద్ధి చేకూరగలదు. అటుపిమ్మట గొప్ప మహిమగల ఈ మంత్రమును కామ్యసిద్ధి కుపయోగించవలెను.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy



ప్రత్యంగిరా పూజా యంత్రము



Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

పంచకాళికా విద్య ప్రత్యంగిరా మంత్ర విధానము

అస్యశ్రీ ప్రత్యంగిరా మహా మంత్రస్య-ప్రత్యంగిరా ఋషయః- అనుష్టుప్ఛందః-సర్వా పత్ప్రతిహంత్రీ కృత్యా భగవతీ ప్రత్యంగిరా దేవతా-ఓం బీజం-హ్రీంశక్తిః-క్రోంకీలకం-అభీష్టసిద్ధ్యర్థే జపే వినియోగః॥

అంగన్యాసకర న్యాసములు:-

ఓం హ్రీం యాంకల్పయంతీనోఽరయః హ్రీం ఓం
అంగుష్ఠాభ్యాంనమః- హృదయాయనమః
ఓం హ్రీం క్రూరాంకృత్యాం హ్రీం ఓం తర్జనీభ్యాంనమః -శిరసేస్వాహా
ఓం హ్రీం వధూమివ హ్రీం ఓం మధ్యమాభ్యాంనమః -శిఖాయైవషట్
ఓం హ్రీం తాంబ్రహ్మణా హ్రీం ఓం అనామికాభ్యాం నమః
-కవచాయహుం
ఓం హ్రీం అపనిర్ణుద్మః హ్రీం ఓం కనిష్ఠికాభ్యాంనమః- నేత్రత్రయాయ
వౌషట్
ఓం హ్రీం ప్రత్యక్కర్తారమృచ్ఛతు హ్రీం ఓం
కరతలకరపృష్ఠాభ్యాంనమః- అస్త్రాయఫట్

ఓం భూర్భు వస్సువరోమితి దిగ్బంధః

ధ్యానం:-

శ్లో॥ సింహీం సింహముఖీం సఖీం భగవతీం ప్రోత్ఫుల్ల వక్త్రోజ్జ్వలాం।
శూలస్థూల కపాలపాశ డమరు వ్యగ్రాగ్ర హస్తాంబుజాం॥
దంష్ట్రాకోటి విశంకటాస్య కుహరా మారక్త నేత్రత్రయీం।
బాలేందు ద్యుతిమౌళికాం భగవతీం ప్రత్యంగిరాం భావయే॥
పంచోపచార పూజాం కృత్వా॥

మూలమంత్రం:-

ఓం హ్రీం యాం కల్పయంతినోఽరయః
క్రూరాం కృత్యాం వధూమివ తాంబ్రహ్మణాఽప
నిర్ణుద్మః ప్రత్యక్కర్తార మృచ్ఛతు హ్రీం ఓం॥

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

మంత్రసిద్ధి క్రమము:-

శ్లో॥ కృష్ణాష్టమీ సమారభ్య యావత్పర్వణి పర్యంతం।
ప్రత్యహం పూజయేత్కాళీం త్రికాలంభక్తి భావనః॥
త్రిలక్షంతు జపేన్మంత్రం దశాంశ తిలరాజికాః
హుత్వా సిద్ధిపదం మంత్రం పశ్చాత్కామ్యాణి సాధయేత్॥

ఏ మాసమునందైనను కృష్ణపక్షమునందలి అష్టమీ దినమునందు ప్రారంభించి అమావాస్యవరకు ప్రతిదినము మంత్రజపముంగావింపుచు త్రికాలములందు ప్రత్యంగిరా కాళికను భక్తిగా పూజింపుచుండవలెను. ఈ ప్రకారము మూడు లక్షల పర్యాయములు జపించిన పిమ్మట వైదికాగ్ని యందు నువ్వులు-నెయ్యి ముప్పదివేల పర్యాయములు హోమము గావించవలెను. ఈ ప్రకారంగా ఇంద్రియ నిగ్రహముతో పురశ్చరణము పూర్తిగావించిన సాధకునికి మంత్రసిద్ధి చేకూరగలదు. అటుపిమ్మట కామ కర్మలను సాధించుటకై ప్రయత్నింపవలెను.

భద్రకాళీ మంత్ర విధానము

అస్యశ్రీ భద్రకాళీ మహామంత్రస్య-బ్రహ్మఋషిః-అనుష్టుప్ ఛందఃశ్రీ భద్రకాళీ దేవతా-శ్రీం బీజం-హుం శక్తిః-ఫట్ కీలకం-అభీష్టసిద్ధ్యర్థే జపే వినియోగః॥

అంగన్యాసకరన్యాసములు :

ఓం క్షాం అంగుష్ఠాభ్యాంనమః	-	హృదయాయనమః
ఓం క్షీం తర్జనీభ్యాంనమః	-	శిరసేస్వాహా
ఓం క్షూం మధ్యమాభ్యాంనమః	-	శిఖాయైవషట్
ఓం క్షైం అనామికాభ్యాంనమః	-	కవచాయహుం
ఓం క్షౌం కనిష్ఠికాభ్యాంనమః	-	నేత్రత్రయాయవౌషట్
ఓం క్షః కరతలకరపృష్ఠాభ్యాంనమః	-	అస్త్రాయఫట్

ఓం భూర్భువస్సువరోమితి దిగ్బంధః

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

ధ్యానం:-

శ్లో॥ అవ్యా త్పంచముఖీ చ సింహవదనా దంష్ట్రీ విహంతీముహుః
జిహ్వాగ్రేణ దివాక రేందు హుతభు జ్నేత్రత్ర యోద్భాసితా॥
శ్యామా వింశతిబాహు రుగ్రవదనా జాగ్రద్భి రుగ్రాయుధైః
కృత్యాం కృంతతి కీర్తనీయ చరితా ప్రత్యంగిరా నిత్యశః॥
పంచోపచారై స్సంపూజ్య॥

మూలమంత్రం:-

ఓం హ్రీం క్షం భక్ష జ్వాలా జిహ్వే కరాళదంష్ట్రే
ప్రత్యంగిరే క్షం హ్రీం హుంఫట్॥

పైన దెల్పిన ప్రత్యంగిరా మంత్రమునకు వలెనే ఈ మంత్రమునకు సిద్ధిక్రమము నెరుంగవలెను. దీనినే ఆధర్వణ భద్రకాళీ మంత్రమనికూడా చెప్పియున్నారు.

శరభకాళీ మంత్ర విధానము

అస్యశ్రీ శరభకాళీ మంత్రస్య-హంసరూపీ పరబ్రహ్మ ఋషిః-దైవీ గాయత్రీ ఛందః- శ్రీ శరభకాళీ దేవతా-గ్లాం బీజం-హ్రీం శక్తిః-ఐం కీలకం-అభీష్టసిద్ధ్యర్థే జపే వినియోగః॥

అంగన్యాస కరన్యాసములు:-

ఓం అంగుష్ఠాభ్యాంనమః	- హృదయాయనమః
అం తర్జనీభ్యాంనమః	- శిరసేస్వాహా
హ్రీంమధ్యమాభ్యాంనమః	- శిఖాయైవషట్
గ్లాం అనామికాభ్యాంనమః	- కవచాయహుం
హుం కనిష్ఠికాభ్యాంనమః	- నేత్రత్రయాయవౌషట్
ఐం కరతలకరపృష్ఠాభ్యాంనమః	- అస్త్రాయఫట్

ఓం భూర్భువస్సు వరోమితి దిగ్బంధః

ధ్యానం:-

శ్లో॥ అష్టబాహుం త్రినయనాం ప్రేత పద్మాసనస్థితాం।
చింతితార్థ ప్రదాం దేవీం చింతామణి సురేశ్వరీం॥

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

ఏవం విధాం మహాదేవీం శత్రుమారణ తత్పరాం।
ధ్యాయామి శత్రుసంహారాం సదా శరభకాళికామ్॥
పంచోపచారపూజాం కృత్వా॥

మూలమంత్రం:-

ఓం అం ఏహ్యేహి శరభసాళువాయ స్ఫురస్ఫుర పక్షి
రాజాయ ప్రస్ఫుర ప్రస్ఫుర హ్రీం ఖే ఖే బడబానల
సాళ్వాయ జ్వలజ్వల హుం బడబానల పక్షిరాజాయ
శోణితం పిబ గ్లౌంగ్లౌం గ్లౌం హ్రీం హ్రీంహ్రీం ఐంఐంఐం
హూంహూంహూం ఆవేశయ అత్రాగచ్ఛస్థిరోభవరోగా
న్నాశయ కృత్రిమాన్ ఖాహి చటకాన్ ఖాదయ ఆం
హ్రీం క్రోం ఆరోగ్యం కురుకురుకురు ఛేదయాశు సంఘట్ట
య ఆం పాశేనబధ్నాతు ఖేం ఖడ్గేన ఛేదయాశు ఖేరక్తం
పిబ శీఘ్రం కృత్రిమాన్ ఖాదయహుంఫట్ స్వాహా॥

మంత్రసిద్ధి క్రమము:

శ్లో॥ అయుతం ప్రజపేన్మంత్ర మేకాంతే శివసన్ని ధౌ।
శ్వేతసర్షప బీజేన సహస్రం హోమమాచరేత్॥
మంత్రసిద్ధి మవాప్నోతి పశ్చాత్కామ్యాని సాధయేత్॥

శివాలయము నందేకాంతముగా వ్రతదీక్ష బూనిన సాధకుడీమంత్రమును పదివేల పర్యాయములుజపించి. అటుపిమ్మట తెల్లావాలు ఆవునెయ్యి కలిపి వెయ్యి పర్యాయములు హోమము గావించిన మంత్రసిద్ధి చేకూరగలదు. మంత్రము సిద్ధించిన పిమ్మట కామ్యకర్మలు సాధించవలెను.

దక్షిణకాళీ మంత్ర విధానము

అస్యశ్రీ దక్షిణ కాళికా మహామంత్రస్య – భైరవ ఋషిః–ఉష్ణిక్ ఛందః శ్రీదక్షిణ కాళీకాదేవతా–క్రీంబీజం–హూంశక్తిః–హ్రీం కీలకం అభీష్టసిద్ధ్యర్థే జపేవినియోగః॥

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

అంగన్యాసకరన్యాసములు:

క్రాం అంగుష్ఠాభ్యాం నమః – హృదయాయనమః
క్రీం తర్జనీభ్యాం నమః – శిరసేస్వాహా
క్రూం మధ్యమాభ్యాం నమః – శిఖాయైవషట్
క్రైం అనామికాభ్యాం నమః – కవచాయహుం
క్రౌం కనిష్ఠికాభ్యాం నమః – నేత్రత్రయాయవౌషట్
క్రః కరతలకరపృష్ఠాభ్యాం నమః – అస్త్రాయఫట్

ఓం భూర్భువస్సువ రోమితిదిగ్బంధః॥

ధ్యానం:-

శ్లో॥ శవారూఢాం మహాభీమాం ఘోరదంష్ట్రాం హసన్ముఖీం।
చతుర్భుజాం ఖడ్గముండ వరాభయకరాం శివామ్॥
ముండమాలా ధరాందేవీంలలజ్జిహ్వాం దిగంబరాం।
సదా సంచింతయే త్కాళీం శ్మశానాలయ వాసినీమ్॥
పంచోపచారై స్సంపూజ్య॥

మూలమంత్రం:-

క్రీం క్రీం క్రీం హూం హూం హ్రీం హ్రీం దక్షిణే కాళికే
క్రీం క్రీం హూం హూం హ్రీం హ్రీం స్వాహా॥

మంత్రసిద్ధిక్రమము:-

శ్లో॥ త్రిలక్షం కాళికామంత్రం ప్రజపే త్స్వస్థమానసైః॥
ప్రసూనైః కరవీరోత్థై ర్జుహుయా త్తద్దశాంశతః॥
ఏవ మారాధితాకాళీ సిద్ధిర్భవతి మంత్రిణామ్॥

దీక్షా నియమములను పాటింపుచు ఏకాంతప్రదేశమునందీ కాళికా మంత్రమును మూడులక్షల పర్యాయములు జపించవలెను. అటుపిమ్మట తాంత్రికాగ్ని యందు ఆవునెయ్యియందు తడిపిన గన్నేరు పుష్పములను ముప్పది వేల పర్యాయములు హోమము గావించి, మిగిలిన మంత్రాంగము లన్నిటినీ నెరవేర్చినయెడల కాళిక ప్రీతినంది సాధకునికి మంత్రసిద్ధిని కలిగింప గలదు.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

తారా మంత్ర విధానము

అస్యశ్రీ తారా మహామంత్రస్య-అక్షోభ్య ఋషిః-బృహతీ ఛందః- శ్రీ తారా దేవతా-హ్రీం బీజం-హుం శక్తిః-ఫట్ కీలకం-అభీష్టసిద్ధ్యర్థేజపే వినియోగః॥

అంగన్యాసకరన్యాసములు:-

హ్రాం త్రాంహాం ఏకజటాయై అంగుష్ఠాభ్యాం నమః -హృదయాయనమః

హ్రీంత్రీం హీం తారిణ్యై తర్జనీభ్యాం నమః - శిరసేస్వాహా

హ్రూంత్రూంహూంవజ్రోదకాయై మధ్యమాభ్యాం నమః - శిఖాయైవషట్

హ్రైంత్రైం హైం ఉగ్రతారాయై అనామికాభ్యాంనమః - కవచాయహుం

హ్రౌం త్రౌం హౌం మహాఉపరిసరాయై కనిష్ఠికాభ్యాం నమః - నేత్రత్రయాయవౌషట్

హ్రః త్రః హః పింగోగ్రైకజటాయై కరతలకరపృష్ఠాభ్యాం నమః - అస్త్రాయఫట్

ఓం భూర్భువస్సువరోమితిదిగ్బంధః

ధ్యానం:-

శ్లో॥ పింగోగ్రైకజటాం లసత్సురసనాం దంష్ట్రా కరాళాననాం।
చర్మద్వైపి వరం కటే విదధతీం శ్వేతాస్థి పట్టాలికాం॥
అక్షోభ్యేన విరాజమానశిరసం స్మేరాననాంభో రుహాం।
తారాం హృదాసనాం దృఢకుచా మంబాం త్రినేత్రాంభజే॥
పంచోపచార పూజాం కృత్వా

మూలమంత్రం:-

ఓం హ్రీం త్రీం హుంఫట్

మంత్రసిద్ధిక్రమము:-

శ్లో॥ వ్యాఘ్రాజినే స్థిరాసీనో ప్రజపేన్మం త్రరాజకం।
లక్షత్రయం జపేన్మౌనీ వ్రతదీక్షా సమన్వితః॥

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

త్రికాలం పూజయేత్తారాం దశాంశం హోమ మాచరేత్।
పాయసం ఘృత సంయుక్తం కస్తూరీ చందనైర్యుతం।
ఏవం యః కురుతేమర్త్యో మంత్రసిద్ధి ర్భవేద్ధ్రువమ్॥

వ్రతదీక్షనుబూని పులితోలు పై స్థిరముగా కూర్చుని త్రికాలములందు తారను పూజింపుచు మూడు లక్షల పర్యాయములు మంత్రమును జపించవలెను. జపదీక్షయందు సాధకుడు మౌనవ్రత మవలంబించి జపాంతము నందు వైదికాగ్నిలో నెయ్యి కలిపిన పాయసము, చందనము కస్తూరీలను ముప్పదివేల పర్యాయములు హోమము గావించిన యెడల మంత్రసిద్ధి చేకూరగలదు.

వారాహీ మంత్ర విధానము

అస్యశ్రీ వారాహీ మహామంత్రస్య- బ్రహ్మ ఋషిః- గాయత్రీ ఛందః బృహద్వారాహీ దేవతా-గ్లౌం బీజం-ఐం శక్తిః ఠః ఠః ఠః ఠః కీలకం-అభీష్టసిద్ధ్యర్థే జపే వినియోగః॥

గ్లాం-గ్లీం-గ్లూం-గ్లైం-గ్లౌం-గ్లః-ఇతివర్ణేన అంగన్యాసకరన్యాసాని కుర్యాత్॥

ఓం భూర్భువస్సువరోమితి దిగ్బంధః॥

ధ్యానం:-

శ్లో॥ రక్తాంబుజే ప్రేతవరాసనస్థా మర్ధోరు కామార్భటి కాసనస్థాం।
దంష్ట్రోల్ల సత్పోత్రి ముఖారవిందాం కోటీరసంఛిన్న హిమంశురేఖాం
హాలం కపాలం దధతీంకరాభ్యాం వామేత రాభ్యాం ముసలేష్టదౌచ।
రక్తాంబరాం రక్తపటో త్తరీయాం ప్రవాళకర్ణా భరణాం త్రినేత్రాం।
శ్యామాం సమస్తాభరణ ప్రగాఢ్యాం వారాహిసంజ్ఞాంప్రణతోఽస్మినిత్యమ్
పంచోపచారై స్సం పూజ్య॥

మూలమంత్రం:-

ఓం ఐం గ్లౌంనమోభగవతి వార్తాళి వారాహి వరాహ
ముఖిఐం గ్లౌంఐం అంధే అంధినీనమః రుంధే రుంధినీనమః
జంభే జంభినీనమః మోహే మోహిని నమః స్తంభేస్తంభినీ

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

నమః ఐం గ్లౌం ఐం సర్వదుష్ట ప్రదుష్టానాం సర్వేషాం సర్వవాక్చిత్త చక్షుర్ముఖ గతిజిహ్వాస్తంభనం కురు కురు శీఘ్రం వశ్యం కురు కురు ఐం గ్లౌం ఐం ఠః ఠః ఠః-హుం ఫట్స్వాహా॥

లఘు వారాహీ మంత్ర విధానము

అస్యశ్రీ లఘువారాహీ మంత్రస్య-నారద ఋషిః- పంక్తిశ్ఛందః- శ్రీ లఘువారాహీ దేవతా-ఓం బీజం-నమః శక్తిః- వారాహీ కీలకం- అభీష్టసిధ్యర్థే జపే వినియోగః॥

"ఌంవారాహీ నమః" ఇతి అంగన్యాసకరన్యాసాని కుర్యాత్॥

ఓం భూర్భువస్సు వరోమితి దగ్బంధః॥

ధ్యానం:-

శ్లో॥ మహార్ణవే నిపతితా ముద్ధరంతీం వసుంధరాం।
మహాదంష్ట్రాం మహాకాయాం సమామ్మున్మత్త భైరవీమ్॥
పంచోపచార పూజాం కృత్వా॥

మూలమంత్రం:-

ఌం వారాహీ ఌం ఉన్మత్తరభైరవీ పాదుకాభ్యాంనమః॥

స్వప్న వారాహీ మంత్ర విధానము

అస్యశ్రీ స్వప్న వారాహీ మంత్రస్య ఈశ్వర-ఋషిః-జగతీఛందః- శ్రీ స్వప్న వారాహీ దేవతా- ఓం బీజం-హ్రీం శక్తిః- ఠః ఠః కీలకం అభీష్టసిద్ధ్యర్థే జపే వినియోగః॥

హ్రాం-హ్రీం-హ్రూం-హ్రైం-హ్రౌం-హ్రః ఇతివర్ణేన అంగన్యాస కరన్యా సం కుర్యాత్॥

భూర్భువస్సువరోమితి దిగ్బంధః॥

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

ధ్యానం:-

శ్లో॥ ధ్యాయేద్దేవీం ఘనశ్యామాం త్రినేత్రా మున్నత స్తనీం।
కాలాస్యాం చంద్రఫాలాం చదంష్ట్రోద్ధృత వసుంధరామ్॥
ఖడ్గాంకుశౌ దక్షిణయో ర్వామయో శ్చర్మపాశకౌ।
అశ్వారూఢాం చ వారాహీం నానాలంకార భూషితామ్॥
పంచోపచార పూజాం కృత్వా॥

మూలమంత్రం:-

ఓం హ్రీం నమో వారాహి ఘోరే స్వప్నం ఠః ఠః స్వాహా॥

కిరాత వారాహి మంత్ర విధానము

అస్యశ్రీ కిరాత వారాహీ మంత్రస్య-కాలాగ్ని ఋషిః-బృహతీ ఛందః శ్రీ కిరాత వారాహీ దేవతా-ఖేం ఖేం ఖం బీజం- ఘ్రుసౌః శక్తిః-రం రం కీలకం-అభీష్ట సిద్ధ్యర్థేజపే వినియోగః॥ ఖాం-ఖీం-ఖూం-ఖైం-ఖౌం-ఖః ఇతి వర్ణేన అంగన్యాసకరన్యాసాని కుర్యాత్॥

ఓం భూర్భువస్సువరోమితి దిగ్బంధః॥

ధ్యానం:-

శ్లో॥ ఉగ్రరూప ధరాందేవీం వైరిమారణ తత్పరాం।
శత్రుపత్నీ కంఠసూత్రఛేద క్షురిక రూపిణీం॥
దేవీం జగత్రయే క్షోభకారక క్రోధ సంయుతాం।
అతిక్రూరాం దీర్ఘ దంష్ట్రాం వారాహీం చింతయేత్పరామ్॥
పంచోపచార పూజాం కృత్వా॥

మూలమంత్రం:-

ఓం ఖేం భేం ఖం ఘ్రుసీం అ ఘోర మృత్యురూపే
ఓం ఖేం భేం ఖం ఘ్రుసూం కాలమృత్యురూపే
ఓం ఖేం భేం ఖం ఘ్రుసౌః రంరం కిరాత వారాహి హుంఫట్ స్వాహా

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

ధూమ్ర వారాహి మంత్ర విధానము

అస్యశ్రీ ధూమ్ర వారాహీ మహామంత్రస్య-కాలమృత్యు ఋషిః-బృహితీ ఛందః-శత్రుమారణ రూపిణీ ధూమ్రవారాహీ దేవతా-ధూంబీజం-హుం శక్తిః- ఓం కీలకం-అభీష్టసిద్ధ్యర్థే జపే వినియోగః॥
ధాం-ధీం-ధూం-ధైం-ధౌం-ధః-ఇతివర్ణేన అంగన్యాస కరన్యాసాని కుర్యాత్॥

ధ్యానం:-

శ్లో॥ నమస్తే ధూమ్రవారాహీ వైరి ప్రాణాపహారిణీ।
గోకంఠమివ శార్దూలో గజకంఠం యథాహరిః॥
పిబర క్తం చ దేవేశీ ఆశుమాంసం చ భక్షయ।
పశూన్ దదామితే శత్రూన్వందే త్వాం శత్రురూపిణీం॥
పంచోపచారై స్సం పూజ్య॥

మూలమంత్రం:-

ఓం ధూం ధూం మృత్యుధూమే ధూం ధూం కాలధూమే
ధూం ధూం ధూం వారాహీ హుంఫట్ స్వాహా॥

మంత్రసిద్ధి క్రమము:-

శ్లో॥ మంత్రదీక్షా పరోభూత్వా సాధక శ్శుద్ధమానసః।
ఏకాంతే నిర్జనేదేశే బిందుత్రికోణమా లిఖేత్॥
బీజం చ శక్తి కీలాని కోణత్రయేషు విన్యసేత్।
హరిద్రావర్ణ లిప్తం చ వారాహీం ధ్యాయేత్తతః॥
త్రికాలం పూజయేత్పుంసాం జపకార్యం చ కారయేత్।
లక్షమేకం జపేన్మంత్రం జుహుయాత్తద్దశాంశకః!
ప్రసూనైః కరవీరైశ్చ ఉన్మత్త పాయసోదనైః।
మంత్రాంగ మితరంకృత్యా మంత్రసిద్ధి ర్నసంశయః।
ఏవం గుణవిధిం గ్రాహ్యం వారాహీ మంత్రపంచకే॥

పరిశుద్ధమైన మనస్సుగల సాధకుడు పురశ్చరణ దీక్షగైకొని వ్రతనియమములు గలవాడై నిర్జనప్రదేశమునందు ఏకాంతముగా ఒకచోట భూమిని

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

గోమయుము చేగుండ్రంగా నలికి దానిపై పిండిచే బిందు త్రికోణముల నేర్పరచి'ఆ త్రికోణములందలి ఒకటిగానున్న క్రింది కోణమునందు "గాం" అను బీజమును, పైనగల రెండుకోణములలో ఎడమప్రక్కకోణము నందు "ఐం" అను బీజమును, కుడిప్రక్క కోణమునందు "ఠః" అను బీజమును మధ్య బిందువునందు "హ్రీం" అను బీజమును లిఖించి, ఆయంత్రమును పసుపురంగు కలుగునట్లు తీర్చిదిద్ది. ఆ యంత్ర మధ్యము నందు శ్రీ వారాహి దేవతను ఆవాహన మొనర్చి మూడు వేళల యందు యధాశక్తిగా దేవిని పూజింపుచు మంత్ర జపము కొనసాగించవలెను.

ఈ విధముగా ఒక లక్ష పర్యాయములు మూలమంత్రమును జపించి, పిమ్మట పచ్చగన్నేరు పూలు, ఉమ్మెత్తపూలు, ఆవు నెయ్యి, పాయసము కలిపి పదివేల పర్యాయములు హోమము గావించి, పసుపు కలిపిన ఆవు పాలచేత పదివందల పర్యాయములు తర్పణ మొనర్చి, సుగంధద్రవ్యములు, పంచ గవ్య, పంచామృత, పంచపల్లవ సహితమైన జలములచే నూరుమార్లు మార్జన ములు గావించి, పదిమంది ముత్తయిదువులతో సహాయధాశక్తిగా ఇతరులకు అన్నదానము గావించినయెడల పైన దెలుపబడిన ఐదు విధములైన వారాహి మంత్రములలో ఏ మంత్రమైనను నిస్సందేహముగా సిద్ధించగలదు. వారాహి మంత్రము లైదింటికీ సిద్ధిక్రమము ఈ విధముగానే దెలియవలెను. చివరి రెండు మంత్రములు తీవ్ర గుణము గలవి గాబట్టి జాగరూతతో మెలగవలెను.

శ్రీ బగళాముఖీ మంత్ర విధానము

అస్యశ్రీ బగళాముఖీ మహామంత్రస్య-భగవాన్ నారద ఋషిః-అనుష్టుప్ ఛందః- శ్రీ బగళాముఖీ దేవతా-హ్లీం బీజం-స్వాహా శక్తిః- ఓం కీలకం-సర్వాభీష్ట సిద్ధ్యర్ధే జపే వినియోగః॥

అంగన్యాస కరన్యాసములు :

ఓంహ్రీం-అంగుష్ఠాభ్యాం నమః - హృదయాయనమః
బగళాముఖీ- తర్జనీభ్యాం నమః - శిరసేస్వాహా
సర్వ దుష్టానాం- మధ్యమాభ్యాం నమః - శిఖాయైవషట్
వాచంముఖింపదం

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

స్తంభయ- అనామికాభ్యాం నమః - కవచాయహుం
జిహ్వాంకీలయ- కనిష్ఠికాభ్యాం నమః - నేత్రత్రయాయవౌషట్
బుద్ధింవినాశయ-
ఓం స్వాహా-కరతలకరపృష్ఠాభ్యాం నమః - అస్త్రాయఫట్
ఓం భూర్భు వస్సువరోమితి దిగ్బంధః॥

ధ్యానం:-

శ్లో॥ సౌవర్ణాసన సంస్థితాం త్రినయనాం పీతాం శుకోల్లాసినీం।
హేమాగాం రుచిరాం శశాంకమకుటాం సచ్చంపకైః స్రగ్యుతాం॥
హస్తైర్ముద్గర పాశబద్ధరశనాం సంబిభ్రతీం భూషణైః।
వ్యాప్తాంగీం త్రిజగతాం బగళాముఖీం స్తంభినీం చింతయే॥

శ్లో॥ జిహ్వాగ్రమాదాయ కరేణ దేవీం।
వామేన శత్రూన్ పరిపీడయంతీం॥
గదాభిఘాతేన చ దక్షిణేన।
పీతాంబరాఢ్యాం ద్విభుజాం నమామి॥
పంచోపచార పూజాం కృత్వా॥

మూలమంత్రం:-

ఓం హ్రీం బగళాముఖీ సర్వ దుష్టానాం వాచం ముఖం
పదంస్తంభయ జిహ్వాం కీలయ బుద్ధిం వినాశయ హ్రీం ఓం స్వాహా॥

మంత్రసిద్ధిక్రమము:-

శ్లో॥ పర్వతాగ్రే నదీతీరే గుహాయాం పుణ్యతీర్థకే
బిల్వారణ్యే గురోర్గృహే మంత్రజాప్యం విధీయతే॥
కృష్ణాజినే సుఖాసీనో సాధకో మంత్రదీక్షితః।
త్రికాలం పూజయేద్దేవీం శ్రీ బగళాముఖీం సదా॥
పీతవాసో సదామౌనీ చరుభుక్షీ జితేంద్రియః।
అష్టలక్షం జపేన్మంత్రం దశాంశం చంపకోద్భవైః॥

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

కుసుమైర్జుహుయాత్పీ తే పూర్వోక్తే పూజయే దిమాం।
ఏకంసిద్ధ మనుర్మంత్రీ షట్కర్మాణి చ సాధయేత్॥

శ్రీ బగళాముఖీ మహామంత్రమును సిద్ధిపొందుటకై పురశ్చరణము జేయుటకు పర్వతాగ్ర ప్రదేశములు, అనువైయున్నవి. బిల్వారణ్యమునందు గానీ, తన గురువుయొక్క గృహమునందుగానీ మంత్రము జపించుట విధించ బడినది. పసుపురంగు వస్త్రములు ధరించి, మంత్రదీక్షను గైకొనిన సాధకుడు జితేంద్రియుడై, పీఠమునేర్పరచి, అందు బగళాముఖీదేవీని ఆవాహనము గావించి, కృష్ణాజినముపై సుఖాసీనుడై వైదికమార్గముల ద్వారా దేవికి త్రికాలముల యందు షోడశోపచారములు గావింపుచు, నిశ్చలమతియై, మౌనవ్రతము నవలంబించి, చరువును మాత్రమే భుజింపుచు, వ్రతదీక్షా నియమ ములు పాటింపుచు మూలమంత్రమును ఎనిమిది లక్షల పర్యాయములు జపించవలెను.

నియమిత సంఖ్యగా జపము పూర్తియైనపిదప గురుసన్నిధానము నందు వైదికాగ్ని నేర్పరచి షట్పాత్ర ప్రయోగవిధిగా ఎనుబదివేల పర్యాయ ములు ఆజ్యహోమముగావించి పిమ్మట ఎనిమిదివేల పర్యాయములు సంపంగి పుష్పములు హవనమొనర్చి శేషించిన మంత్రాంగములన్నింటినీ యధావిధిగా నిర్వర్తించిన యెడల శ్రీ బగళాముఖీ ప్రసన్నమై మంత్రసిద్ధి నందిన సాధకునికి బగళాముఖి అనుగ్రహముచే వశ్యము-మోహనము-ఆకర్షణము-స్తంభనము, విద్వేషణము-ఉచ్చాటనము-మారణము అను షట్కర్మలు కరతలామలకమై యుండగలవు. శత్రువులను వారి మనోహృదయ బుద్ధి, వాక్, గతి, మొదలగు సర్వేంద్రియములను ఇతరు లాచరించు సకల క్షుద్ర శాబర, దేవశాబరాది కృత్యములను-శత్రుసేనలను, మాయను, త్రిమూర్తులయొక్క అంశలను ఈ సకల జగత్తును అవలీలగా స్తంభింప జేయగలదు. ఇది ప్రయోగ విధినను సరించి "బ్రహ్మాస్త్రము" కూడా కాగలదు.

రణస్తంభన మంత్రము

అస్యశ్రీ రణస్తంభనకారిణీ (బగళాముఖీ) బగళాస్త్ర, మహామంత్రస్య వశిష్ఠఋషి:- పంక్తిచ్ఛందః- రణస్తంభన కారిణీ బగళాముఖీ దేవతా-లం బీజం-హ్లీం శక్తిః- రంకీలకం-రణస్తంభనార్థే జపే వినియోగః॥

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

లాం-లీం-లూం-లైం-లౌం-లః-ఇతివర్ణేన అంగన్యాసకరన్యాసాని కుర్యాత్॥

ఓం భూర్భువస్సువరోమితి దిగ్బంధః

ధ్యానం:-

శ్లో॥ పీతాంబర ధరాందేవీం ద్విసహస్ర భూజాన్వితాం।
అర్ధైర్జిహ్వాం గదాం చార్తైర్ధారయంతీం శివాంభజే॥
పంచోపచారై స్సంపూజ్యా॥

మూలమంత్రం:-

ఓం హ్రీం హుంగ్లాం బగళాముఖీ హ్లోంహ్రీం హ్రూం
సర్వదుష్టానాం హ్లేంహ్రౌంహ్లాఃవాచం ముఖం పదం
స్తంభయ స్తంభయహ్లాం హ్లౌం హ్లెం జిహ్వాంకీలయ
హ్లూంహ్రీం హ్లోంబుద్ధింవినాశయ
గ్లాం హుం హ్రీం ఓం హుంఫట్ స్వాహా॥

జగస్తంభనాస్త్ర మంత్రము

అస్యశ్రీ జగస్తంభనకారిణీ ఉల్కా ముఖ్యస్త్ర మహామంత్రస్య యజ్ఞ వరాహ ఋషీః-అనుష్టుప్ ఛందః- జగస్తంభన కారిణ్యుల్కాముఖీదేవతా-హ్రీం బీజం స్వాహా శక్తిః- గౌం కీలకం-జగస్తంభనార్ధే జపేవినియోగః హ్లోం-హ్రీం-హ్లూం-హ్లెం॥హ్రౌం-హ్లః ఇతి వర్ణేన అంగన్యాసకరన్యాసాని కృత్వా॥

ఓం భూర్భువస్సువరోమితి దిగ్బంధః

ధ్యానం:-

శ్లో॥ విలయానల సంకాశాం వీరావేశన సంయుతాం।
విరాణ్మయీం మహాదేవీం స్తంభనార్థం భజామ్యహం॥
పంచోపచార పూజాంకృత్వా॥

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

మూలమంత్రం :-

ఓం హ్రీం గ్లౌం బగళాముఖి సర్వదుష్టానాం ఓం హ్లీం గ్లౌం వాచం
ముఖం పదం ఓం హ్రీం గ్లౌం స్తంభయ స్తంభయ ఓం హ్రీం
గ్లౌంజిహ్వాంకీలయ ఓంహ్లీంగ్లౌం బుద్ధిం వినాశయ
వినాశయ గ్లౌం హ్లీం ఓం స్వాహా॥

దేవతా స్తంభనాస్త్ర మంత్రము

అస్యశ్రీ ఋషి దైవత స్తంభన కారిణి జాతవేదముఖీ మహామంత్రస్య-కాలాగ్ని రుద్ర ఋషిః- పంక్తిచ్ఛందః- శ్రీ జాతవేదముఖీ దేవతా-ఓం బీజం-హ్రీం శక్తిః-హ్రౌం కీలకం-ఋషిదైవత స్తంభనార్థే జపే వినియోగః॥ ఆం-ఈం-ఊం-ఐం-ఔం-అః-ఇతివర్ణేన అంగన్యాస కరన్యాసాని కృత్వా।

ఓం భూర్భువస్సు వరోమితి దిగ్బంధః॥

శ్లో॥ జాతవేదముఖీం దేవీం దేవతా ప్రాణరూపిణీం।
భజేఽహం స్తంభనార్థం చ చిన్మయీం విశ్వరూపిణీమ్॥
పంచోపచార పూజాంకృత్వా॥

మూలమంత్రం:-

ఓం హ్రీం హ్లౌం హ్రీం ఓం బగళాముఖీ సర్వదుష్టానాం
ఓం హ్రీం హ్లౌం హ్రీం ఓం వాచం ముఖపదం స్తంభయ స్తంభయ
ఓం హ్రీం హ్లౌం హ్రీం ఓం జిహ్వాం కీలయ కీలయ
ఓం హ్రీం హ్లౌం హ్రీం ఓం బుద్ధిం వినాశయ వినాశయ
ఓం హ్రీం హ్లౌం హ్రీం ఓం స్వాహా॥

త్రిమూర్తి స్తంభనాస్త్ర మంత్రము

అస్యశ్రీ త్రిమూర్తి స్తంభనకారిణీ జ్వాలాముఖీ మహామంత్రస్య-అత్రి ఋషిః-గాయత్రీ ఛందః-జ్వాలాముఖీ దేవతా-లం-బీజం-హ్రీం శక్తిః రంకీలకం-త్రిమూర్తి స్తంభ నార్థే జపే వినియోగ॥

లాం-లీం-లూం-లైం-లౌం-లః-ఇతివర్ణేన అంగన్యాస కరన్యాసాని కుర్యాత్॥ ఓం భూర్భు వస్సువరో మితి దిగ్బంధః

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

ధ్యానం:-

శ్లో॥ జ్వలత్పుంజ జటాయుక్తాం కాలానల సమప్రభాం।
చిన్మయీాం స్తంభనాం దేవీం భజేఽహం విధిపూర్వకమ్॥
పంచోపచార పూజాం కృత్వా॥

మూలమంత్రం:-

ఓం	హ్రీం	రంరంరం	ప్రస్ఫుర	ప్రస్ఫుర	బగళాముఖి
ఓం	హ్రీం	రంరంరం	ప్రస్ఫుర	ప్రస్ఫుర	సర్వదుష్టానాం
ఓం	హ్రీం	రంరంరం	ప్రస్ఫుర	ప్రస్ఫుర	వాచంముఖం
పదం	స్తంభయ	స్తంభయ	ఓంహ్రీం	రంరంరం	ప్రస్ఫుర ప్రస్ఫుర
జిహ్వాం	కీలయ	కీలయ	ఓం హ్రీం	రంరంరం	బుద్ధిం వినాశయ
వినాశయ	ఓం	హ్రీం	రం రం రం ప్రస్ఫుర		ప్రస్ఫుర స్వాహా॥

మాయాస్తంభనాస్త్ర మంత్రము

అస్యశ్రీ మాయా స్తంభనకారిణీ బృహద్భానుముఖీ అస్త్రమహామంత్రస్య సవితా ఋషి: గాయత్రీ ఛందః- బృహద్భానుముఖీ దేవతా-హ్రీం బీజం హ్రీం శక్తిః- ఓం కీలకం-మాయాస్తంభనార్థే జపేవినియోగం:॥

హ్లాం-హ్లీం-హ్లూం-హ్లైం-హ్లౌం-హ్లః ఇతివర్ణే అంగన్యాస కరన్యాసాని కుర్యాత్॥

ఓం భూర్భువస్సువరోమితి దిగ్బంధః॥

ధ్యానం:-

శ్లో॥ కాలానల నిభాందేవీం జ్వలత్పుంజ శిరోరుహాం।
కోటిబాహు సమాయుక్తాం వైరిజిహ్వా సమన్వితాం॥
స్తంభనాస్త్ర మయీాందేవీం దృఢపీన పయోధరాం।
మదిరామోద సంయుక్తాం బృహద్భానుముఖీం భజే॥
పంచోపచార పూజాం కృత్వా

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

మూలమంత్రం:-

ఓం హ్లీం హ్లీం హ్లాం హ్లాం హ్లౌం హ్లః౨ భగళాముఖీ ఓం౧౨ సర్వదుష్టానాం ఓం ౧౨ వాచం ముఖం పదం స్తంభయ స్తంభయ ఓం ౧౨ జిహ్వాం కీలయ కీలయ ఓం ౧౨ బుద్ధిం వినాశయ వినాశయ ఓం ౧౨ స్వాహా॥

ఫలసిద్ధికి మార్గములు

రేణుక

మంత్రసిద్ధినందిన సాధకులు ప్రతినిత్యము రేణుకా జగన్మా తను పూజింపుచు మూలమంత్రమును అష్టోత్తర శత సంఖ్యగా జపింపుచు, ఈక్రింది కామ్యకర్మలను సాధించుటకు పూనుకొనవలెను.

1) రేణుకా మహామంత్రమును (ఏ మంత్రమైనను) భక్తి శ్రద్ధలతో లక్ష పర్యాయములు జపించి పదివేల పర్యాయములు మల్లెపూలతోటి హోమము గావించిన జనవశ్యము సంభవించగలదు.

2) సాధకుడుపవాస దీక్షగైకొని పగటివేళ త్రికాలములందు రేణుకను పూజింపుచు, రాత్రివేళ ఏకాంతముగా సంకల్పముగావించి మూల మంత్రమును మూడువేల పర్యాయములు జపించవలెను. ఈ విధముగా పదునొకండు దినములు జపించినయెడల అసాధ్యములైన వ్యవహారములయందు విజయముచేకూరగలదు.

3) మూలమంత్రమునకు వశ్యపల్లవములను జేర్చి గర్భమునందు సాధ్య గోత్రనామములు సంపుటిగావించి నియమముగా పదివేల పర్యాయ ములు జపించిన సాధ్య వ్యక్తి వశ్యము కాగలడు.

4) శుక్ల పాడ్యమి రోజున ప్రారంభించి, ప్రతిదినము రేణుకాదేవిని పూజిం పుచు దినమునకు మూడువేల పర్యాయములు మంత్రజపము గావింపుచు దశమిరోజున చెరుకు ముక్కలచే మూడువేల పర్యాయ ములు హోమము గావించిన ధనసమృద్ధి చేకూరగలదు.

5) పై విధముగా దీక్ష వహించి మంత్రమును జపించి అశోక పుష్పములచే హోమము గావించిన పుత్రులు కలుగగలరు.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

6) నిధి నిక్షేపములుగల స్థలమందు గోమయముచే నలికి అచట బిందు త్రికోణ, షట్కోణ, వృత్త, అష్టదళ యుతమైన యంత్రమును లిఖించి, ఆ యంత్ర మధ్యమునందు కలశస్థాపన మొనర్చి రేణుకా దేవిని ఆవాహనముచేసి ధూప, దీప, నైవేద్యాదులచే ప్రతినిత్యము పూజింపుచు 24వేలపర్యాయములు మంత్రజపముగావించి కూష్మాండ మును బలినిచ్చిన, నిధుల నావహించియున్న గ్రహములు, సర్పములు మొదలగు నవి తొలగిపోయి ఆ నిధి శీఘ్రముగా వశ్యము కాగలదు.

7) మంత్రమునకాద్యంతములయందాకర్షణ పల్లవములను, గర్భము నందు లక్ష్మీబీజములను జేర్చి, లక్ష పర్యాయములు జపించి, పదివేల పర్యాయములు తెల్లతామర పుష్పములచే హోమము గావించిన యెడల అధిక ధనాకర్షణ యొనగూడగలదు.

8) రేణుకా మంత్రమును వెయ్యి ఎనిమిదిమార్లు జపించి, విభూది, తీర్థ ముల నిచ్చుచుండిన గ్రహబాధలు, కృత్రిమబాధలు అంతరించి ఆరోగ్య వంతులు కాగలరు. బాధీకృత గ్రహములను శరీరము పైకి ఆకర్షించు టకీ మంత్రమునకు ఆకర్షణపల్లవములుజేర్చి జపించవలెను.

9) రేణుకా మంత్రమును దశవిధ సంస్కారయుక్తముగా ప్రాణ ప్రతిష్ఠ గావించి మూలమంత్రమును పదివేల పర్యాయములు జపించి ఆ యంత్రమునకు ధారపోసి, పూజించి పశుశాలలయందు స్థాపించిన యెడల, అందలి పశువులకు సంభవించెడి సకలగ్రహ బాధలు, కృత్రిమ బాధలు ఇతర శారీరక అనారోగ్యములు నివారించబడి పశుసంపద వృద్ధినందగలదు.

10) రేణుకా మంత్రముచే 1008 పర్యాయములు అభిమంత్రించబడిన నిమ్మపండ్లను, స్త్రీలకు నిలువుగా దిగదుడిచి కోసివేసి, కొన్ని పండ్లను ఆ స్త్రీలు ధరించిన రక్తకాట్రేడి, కాట్రేడి మొదలగు దుష్ట ప్రయోగముల వలన కలుగు బాధలంతరించ గలవు.

11) వేపచెట్టుక్రింద కూర్చుని రాత్రివేళలయందు రేణుకా మంత్రమును లక్ష పర్యాయములు జపించినయెడల, యోగినీ గణ శక్తులు ప్రసన్నమై సాధకుని అభీష్టములు నెరవేర్చుచుండగలవు.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

12) సూర్యోదయాత్పూర్వమే లేచి పరగడుపున (ముఖము కడుక్కో కుండా) కిరాత రేణుకామంత్రము 108 మార్లు జపించి పునర్నవ, భృంగరాజ, సరస్వతి అను ఓషధులయొక్క ఆకులు మూడుగా కోసి బాగుగా నమలి నయెడల ఆ దినము బారెడు ప్రొద్దెక్కువరకు సాధకుడెవరిని గురించి ఏమి చెప్పినను అవియెల్ల సత్యముకాగలవు.

చండీ

చండీ మంత్రసిద్ధి నందిన సాధకులు ప్రతినిత్యము చండికను ఈక్రింది కామ్యకర్మలను సాధించుటకుపక్రమించవలెను.

1) చండీ నవార్ణ మహామంత్రమును ప్రతినిత్యము జపించుచుండువారికి అసాధ్యకార్యములుండవు. అట్టివారి ముఖమును చూచినంతమాత్రముననే జనులు వశ్యమంది అభీష్టములు నెరవేర్చుచుండ గలరు. శత్రువులు భయమంది దూరముగా తొలగిపోగలరు. సాధకుని కుటుంబము సుఖశాంతులతో నభివృద్ధి చెందగలదు.

2) చండీ మహామంత్రమును లక్ష పర్యాయములు జపించి పదివేల పర్యాయములు నల్లనువ్వులతో హోమము గావించిన అసాధ్య వ్యాధులు నశించి శీఘ్రముగా ఆరోగ్యవంతులు కాగలరు.

3) శుక్లపక్ష పాడ్యమి మొదలు అమావాస్యవరకు వ్రతదీక్షా నియమములను పాటింపుచు, ప్రతిదినముచండికను పూజింపుచు రోజుకు 5000 పర్యాయములు నవార్ణ మంత్రజపము గావించి, తిరిగి శుక్లపాడ్యమి నాడు వైదికాగ్నియందు రెండువేల పర్యాయములు త్రిమధువులు పాయసము, ఆవునెయ్యిలతో హోమము గావించిన యెడల రాజానుగ్రహము లభించి గొప్ప అధికారము ప్రాప్తించగలదు.

4) పై విధముగా దీక్ష వహించి, మంత్ర జపమును మాసమువరకు కొన సాగించిన పిమ్మట, నేతియందు తడిపిన వేప సమిధలను హోమము గావించినయెడల శత్రువులు-ప్రత్యర్థులు, పరాజయమంది పారిపో గలరు. విజయము గలవారగుదురు.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

5) దేవీ మాహాత్మ్యమును దెలియజేయు ఏడువందల శ్లోకములను (సప్తశతీ) నూరుమార్లు పారాయణ గావించి(పారాయణ విధినను సరించి), ప్రతి శ్లోకమునకు చండీ మంత్ర సంపుటి గావించి వైదికాగ్నియందు నూరు పర్యాయములు హోమముగావించిన యెడల తలచిన కార్యము శీఘ్రముగా నెరవేరగలదు. ఈవిధానము నాచరించుట వలన సంకల్ప భేదముచే శత్రుజయత్వము -వ్యవహార జయము, రాజకీ యాను కూలత. ప్రజాదరణ, వివాదవిజయము, రాజవశీకరణ, వ్యాధి నాశనము, శత్రునాశము, జనాకర్షణ, అఖండకీర్తి వ్యాపారవృద్ధి, ఉద్యోగప్రాప్తి, ఇష్టసిద్ధి మొదలుగాగల అనేక కామ్యములు శీఘ్రముగా సిద్ధించగలవు.

6) విధ్యుక్తముగా సప్తశతిని మంత్రసంపుటి యొనర్చి వెయ్యిమార్లు పారాయణ గావించి, విధివిధానముగా వైదికాగ్నియందు వెయ్యి పర్యాయము లునేతియందు తడిపిన సౌగంధిక పుష్పములనుగానీ తేనెలో తడిపిన సంపంగి పుష్పము లనుగానీ హోమము గావించిన యెడల నిశ్చయ ముగా రాజపదవి నలంకరించగలరు.

7) చండీ మహామంత్రమును లక్షపర్యాయములు జపించి పదివేల పర్యాయ ములు దాసాని పుష్పములను హవనము గావించిన యెడల అనా వృష్టి నివారించబడి గొప్పవర్షములు కురియగలవు.

8) చాముండా మంత్రముయొక్క గర్భమునందు గోత్ర నామములు సంధించి ఆకర్షణపల్లవ యుతముగా రాత్రివేళ యందు పదివేల పర్యాయములు జపించిన యెడల సాధ్యవ్యక్తి ఆకర్షింపగలడు.

9) రాజగృహము యున్న దిక్కున కభిముఖముగా కూర్చుని ఆకర్షణ పల్లవ సహితముగా చాముండా మంత్రమును లక్ష పర్యాయములు జపించిన రాజు సపరివారముగా సాధకుని యెద్దకు రాగలడు.

10) చాముండా మంత్రమును ఆకర్షణ పల్లవసహితముగా నలుబదివేల పర్యాయములు జపించి తేనె, నెయ్యి, ఉప్పు, పేలాలు కలిపి దశాంశము హోమము గావించినయెడల శీఘ్రముగా వరుడు లేక వధువు ఆకర్షిం చబడి వివాహము కాగలదు.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

11) శ్రవణ నక్షత్రయుక్తమైన శుక్రవారమునాడు టేకు చెట్టుకొమ్మను జానెడు పొడవుగల దానిని గొనివచ్చి, వశ్య పల్లవయుక్తముగా చాముండా మంత్రమును పదివేల పర్యాయములు జపింపుచూ, ఆకాష్ఠము నభిమం త్రించి కన్యకా గృహమునందు పాతివేసిన యెడల ఆ కన్యక తండ్రి తనంత తానుగా వచ్చి తానభిలషించిన కన్యనొసంగ గలడు.

12) చాముండా మంత్రమున కాద్యంతముల యందాకర్షణ పల్లవములను సంధించి, గర్భమునందు సాధ్యకాంతయొక్క గోత్రనామములు సంపుటి చేసి ఒక పత్రమునందు లిఖించి, రాత్రివేళలందు ఒంటరిగా చంద్ర నిప్పులపై ఆ పత్రమును వేడిచేయుచు పై సంపుటి విధానముగానే మంత్రమును జపింపుచుండిన యెడల ఏడు రాత్రులు గడుచుసరికి అసాధ్యకాంత సాధకుని యొద్ధ కాకర్షింప బడగలదు.

పంచకాళికా:- ఈ విద్యాసిద్ధి నందిన సాధకుడు జితేంద్రియుడై యుండుట ముఖ్యము-ప్రధానముగా తన భార్యగాక ఇతర స్త్రీల నందరినీ పరదేవతయైన కాళికగానే భావించవలెను. స్త్రీల విషయంలో ఇంద్రియ నిగ్రహంలేని సాధకులు కాళికయొక్క ఆగ్రహమునకు గురి కాగలరు. అంతేగాక ఈ విద్యా విధానముల ద్వారా జీవులకు హాని కలిగించుట వలన వంశనాశనము నందుటయేగాక, ఈ జీవితము నందే ఉన్మాదులైపోగలరు. ఇది ఉగ్రవిద్యగా గ్రహించి, గురువు యొక్క ఆజ్ఞలమేరకు జాగరూకులై పరోపకారము కొరకు సాధన నొనర్ప వలెను. (సాధకునికి శాంతము చాలా అవుసరము.)

ప్రత్యంగిరా

1) ప్రతినిత్యము ప్రత్యంగిరా మంత్రము జపింపుచు, దేవి నర్చించు వాని శత్రువులు క్రమక్రమముగా నశించిపోగలరు. సాధకునిపై ప్రయోగించ బడిన అన్ని విధములైన ప్రయోగములు భస్మమై పోగలవు.

2) కలశ స్థాపనజేసి ప్రత్యంగిర నావహించి ప్రతినిత్యము నర్చింపుచు మూలమంత్రమును లక్ష పర్యాయములు జపించి, వైదికాగ్ని యందు పదివేల పర్యాయములు తెల్లజిల్లేడు సమిధలు, మిరియాలు-గేదె

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

7) ఇంద్రియ నిగ్రహము గల్గిన సాధకుడు సర్వాంగ పరిపూర్ణమైన యౌవన వతియగు స్త్రీని భద్రకాళీ స్వరూపముగా భావించి, ప్రత్యక్ష పూజా విధులచే సంతుష్టి నందించి, ఆమె కభిముఖముగా కూర్చుని మూల మంత్రము పదివేల పర్యాయములు జపించిన యెడల, అజేయుడై అసాధ్యములగు పనులను సాధించగల శక్తిగలవాడగును.

8) భద్రకాళీ మంత్రమునకు గర్భమునందు వశ్యబీజములు, ఆద్యంతముల యందాకర్షణ పల్లవములు ధరించి, ఇతరులకు తెలియని విధముగా పదివేల పర్యాయములు జపించి దేవిని షోడశోపచార ములచే పూజించినయెడల, వివాహముగాని స్త్రీలకు శీఘ్రముగా రూప యౌవన సంపన్నుడు, ధనవంతుడగు వరునితో వివాహము కాగలదు.

9) భద్రకాళీ మంత్రమునకు పల్లవములు అనుసరించి సంకల్ప యుక్తముగా పదివేల పర్యాయములు జపించబడుచో ఆ పల్లవములకు సంధించిన షట్కర్మలు శీఘ్రముగా ఫలించగలవు.

శరభకాళీ

1) శరభకాళీని కలశమునందావాహనము గావించి ప్రతిదినము త్రికాల ము లందు పూజింపుచు, ప్రతిదినము 3000 పర్యాయములు మంత్ర మును జపింపుచు 40 దినములు పూర్తిగావించి, తదుపరి దినము నందు భూతాంకుశమూలికా సమిధచేగానీ, పంచమూలికా సముదాయ ముచేగానీ పదివేల పర్యాయములు హోమముగావించిన యెడల, శత్రువులచే ప్రయోగించబడిన వివిధరూపములైన క్షుద్రశాబర, తాంత్రిక, ప్రయోగములు, అస్త్ర శస్త్రాధి వివిధ దేవతా శక్తులు సమూల ముగా నశించిపోగలవు. (తెల్లజిల్లేడు, బ్రహ్మదండి, నల్ల ఉమ్మెత్త, దుష్టప, జెముడు అనునవి పంచమూలికలు)

2) శరభకాళీ మంత్రమును జపింపుచు (అవసరమునకు తగినంత సంఖ్యగా) జెముడుచెట్టు పాలలో తడిపిన తెల్లావాలను సంకల్ప పూర్వముగా హోమము గావించిన యెడల భేతాళ, బ్రహ్మరాక్షసాది ఉగ్రప్రయోగ ములు నశించి పోగలవు.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

3) శరభకాళీ మంత్ర గర్భమునందు శత్రువుయొక్క గోత్రనామములు సంధించి పల్లవ యుక్తముగా పదివేల పర్యాయములు సంకల్ప పూర్వకముగా శ్మశానమునందు జపించిన ఆ శత్రువు తొమ్మిది దినముల లోపల .... గలడు.

4) మంత్రము నందలి ప్రతి అక్షరమునకు అగ్నిబీజములు సంధించి సంకల్ప పూర్వకముగా పదివేలమార్లు జపించిన శత్రువునకు తీవ్ర జ్వరతాపము సంభవించగలదు. పై విధముగానే అమృత బీజసహిత ముగా మృత్యుంజయ బీజమునుకూడా సంధించి జపించినయెడల ఉపశాంతినంది స్వస్థుడు కాగలడు.

5) శరభకాళీని ధ్యానించి అమావాస్య నాటి రాత్రికాలములందు మృత్యు బీజయుక్తముగా మూలము నుచ్చరింపుచు నరతైలము నందు ముంచ బడిన జెముడుకాడలను పదివేల పర్యాయములు హోమము గావించిన శత్రువు ఎంత దూరప్రాంతము నందున్నప్పటికీ తప్పక శీఘ్రముగా .... నందగలడు.

6) నదీ జలములందు శరభకాళిక నావాహన మొనర్చిన ప్రవాహమున కభిముఖముగా నడుములోతున నిలబడి యథాశక్తి పూజించిన పిమ్మట మూలమంత్రమును వాయుబీజ సహితముగాను, పల్లవ యుక్తము గాను, పదివేల పర్యాయములు జపించిన యెడల శత్రువు స్వజన సహితముగా దేశాంతరగతుడై తిరిగిరాక యుండును.

7) ఏకాంత ప్రదేశములందు అగ్నికుండము నేర్పరచి దానికభిముఖముగా పూర్ణకుంభమునందు శరభకాళిక నావాహన మొనర్చి అర్చించి మధు ద్రవ్యములు నివేదన యొసంగి మూలమంత్రమునకు విద్వేషణ పల్ల వములను జేర్చి 24 వేల పర్యాయములు జపించి, రాత్రి వేళలందు కాకిఈకలు-గుడ్లగూబ ఈకలచే పదివేల పర్యాయములు సాధ్యవ్యక్తి నుద్దేశించి హోమము గావించిన రాజు తన స్వజనులతోను, పరివార ముతోను, ద్వేషించబడి బలహీనుడు కాగలడు-(పరస్పర కలహప్రదము)

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

4) ఒక కార్యమును గురించి సంకల్పముగావించి తారాదేవిని పూజించి పదివేల పర్యాయములు మంత్రమును జపించి, పూజా నిర్మాల్యము ధరించిన యెడల ప్రజాభిమానము లభించి ఆ కార్యము సఫలము కాగలదు.

5) రక్తచందనపు చెక్కపై తారాదేవి ప్రతిమను లిఖించిపై దానికి ప్రాణప్రతిష్ఠ గావించి ఎఱ్ఱనిపుష్ప, వస్త్ర, గంధములచే పూజింపుచు, 12 దినములు రోజుకు 5000 పర్యాయములు మూలమంత్రమును జపించి, జపద శాంశము నల్లమిరియములు హోమము గావించిన యెడల చెరసాల నుండి విముక్తి లభించి జయము కలుగును.

6) బంగారముపై తారాదేవి రూపము చిత్రించి ప్రాణ ప్రతిష్ట మొనర్చి తెల్లని పుష్ప గంధాక్షతలచే పూజింపుచు, 18 దినములు ప్రతిదినము 3000 పర్యాయములు మంత్రజపము గావించి, జపదశాంశము త్రిమధురాన్న యుక్తమైన లవణమును హోమము గావించినయెడల స్త్రీ జనముల నాకర్షించు శక్తి లభించగలదు.

7) మండలదీక్ష గైకొని వ్రత నియమములు గలవాడై ప్రతినిత్యము దేవిని పూజింపుచు, 5000 పర్యాయములు మూలమంత్ర జపము గావింపుచు దీక్ష పూర్తిగావించి జపదశాంశము చందన సమిధలు, కుంకుమ పువ్వులచే హోమము గావించినయెడల, రాజ, అధికార, ప్రజా, స్త్రీ,పశు, మృగభూతాదులన్నియు శీఘ్రముగా వశ్యముకా గలవు.

8) రాత్రివేళలందు తారను ధ్యానించి పదివేల పర్యాయములు మంత్ర మును జపించి, వెయ్యి పర్యాయములు గార పండ్లను హోమము గావించవలెను. ఈ విధముగా తొమ్మిది దినము లాచరించిన శత్రువులు నశించిపోగలరు.

9) తారాదేవిని సువర్ణప్రతిమ రూపముగా చిత్రించి ప్రాణప్రతిష్ఠ గావించి 40దినములు పాయసము-ఫలభక్ష్యములు నివేదనచేయుచు పూజించి మూల మంత్రమునకు పుష్టిపల్లవములు, లక్ష్మీ బీజములు సంపుటి గావించి, లక్ష పర్యాయములు జపించి ప్రతిమకు ధారపోసి,

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

ఆ ప్రతి మను ధనస్థానమునందుంచి ప్రతి శుక్రవారము పూజింపు చుండిన అచ్చుట ధనము తరగక దినదినాభివృద్ధి జెందుచుండ గలదు.

వారాహీ విద్యోప యోగములు

ఐదు విధములైన వారాహీ మంత్రములలోనే మంత్రమైనను సిద్ధి నందిన పిమ్మట, ప్రతినిత్యము వారాహీ దేవిని పూజింపుచు మూలమంత్ర మును 108 పర్యాయములు జపించు చుండవలెను. అటుపిమ్మట కామ్య కర్మలు సాధించుటకు పూనకొనవలెను. వారాహీ దేవత సాధన కాలము నందు అనేక మాయలు, భ్రమలు కల్పింపుచుండ గలదు. సాధకుడు అట్టి వాటికి కలత జెందక నిగ్రహముగా జాగురూకుడై కార్యములను సాధించు కొనవలెను.

1) ఊరిపొలిమేర లందుగల పాడుబడిన బావి లేక చెరువుగట్టు పై ఏకాంతముగా కూర్చుండి వారాహీని ధ్యానించి లక్ష పర్యాయములు (20లేక 40 రోజులు) మూలమంత్రమును జపించి జపదశాంశము తాంత్రికాగ్ని యందు మల్లెపూలు హోమము గావించిన యెడల సర్వజన వశ్యము కలుగగలదు.

2) ఊరికి వెలుపలగా జమ్మిచెట్టు క్రింద ఒంటరిగా కూర్చుని రాత్రివేళల యందు పల్లవయుతముగా వారాహీ మంత్రమును ముప్పదివేల పర్యాయములు జపించిన, సంకల్పించిన శత్రువులు మహాపదలనంది దేశాంతరగతులు కాగలరు.

3) అర్ధరాత్రి కాలమునందు శ్మశానమునందలి రావిచెట్టు క్రిందకూర్చుని మూలమంత్రమును లక్షపర్యాయములు జపించిన వాక్సిద్ధి చేకూర గలదు.

4) గ్రామపొలిమేరలందు కూర్చుని రాత్రి కాలంలో లఘు వారాహీ మంత్రమును పదివేలు జపించి బలినొసంగివచ్చిన, ఆ గ్రామ వాసులకు మారీ, మశూచికాది పీడలు, ఇతరములైన గ్రహబాధలు దరిజేరవు.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

5) రావిచెక్కపై లఘువారాహీ యంత్రమును లిఖించి ప్రాణ ప్రతిష్ఠ గావించి మూలమంత్రమును పదివేలు జపించి ధారపోసి, ఆయంత్రమును పశుశాలలయందు స్థాపించిన యెడల, పశువులకు కల్గు అనేకా నేకములైన గ్రహబాధలు, రోగబాధలు, అంతరించి పశువృద్ధి చేకూర గలదు.

6) లఘువారాహీ దేవిని వావిలి పుష్పములచే పూజింపుచు, లక్షపర్యాయములు మూలమంత్రమును జపించి, జపదశాంశము తెల్లగరికతోటి హోమము గావించిన, దారుణోపద్రవములు కలుగజేయు రోగబాధలంతరించి ఆరోగ్యవంతులు కాగలరు.

7) లఘు వారాహీ మంత్ర బీజమును తొమ్మిది తొమ్మిదిగా, తొమ్మిది వరుసలు వ్రాసి ప్రాణ ప్రతిష్టగావించి ధూపదీపనైవేద్యాద్యుపచారములు జరిపి మూల మంత్రమును 1008 మార్లు జపించి ధారపోసి సూత్రముచే బంధించి, కుడిచేతికి (భుజమునకు) ధరించిన యెడల శత్రుపరాజయము. భూత గ్రహశమనము రోగ నిరోధము, ఆరోగ్యయశస్సులు ప్రాప్తించగలవు. ఈ యంత్రమును పసిబిడ్డలకు ధరింపచేసిన బాలగ్రహ-దుష్టగ్రహ దోషములు ఆపాదించబడవు.

8) శుక్ల పక్ష పంచమియందు ప్రారంభించి 20 దినములు రోజుకు 2500 పర్యాయములు స్వప్న వారాహీ మంత్రమును జపించి, ప్రొద్దుతిరుగుడు పుష్పములచే 1008 మార్లు హోమము గావించిన, సాధ్యవ్యక్తియొక్క వివరములు స్వప్నమందు తెలియబడగలవు.

9) సాధ్యవ్యక్తి యొక్క ఎడమకాలిక్రిందిమన్నును దెచ్చి తొండరక్తము గలిపి ప్రతిమనుజేసి, తన రక్తముచే ఆ ప్రతిమ హృదయమునందు సాధ్య వ్యక్తియొక్క గోత్రనామములు లిఖించి, ఆ ప్రతిమకు ప్రాణప్రతిష్ఠ గావించి పూజించి, ప్రతిదినము రాత్రివేళల యందా ప్రతిమకు ఎదురుగా కూర్చుని స్వప్న వారాహీ మంత్రమును రోజుకు 5000 వంతున ఐదు రాత్రులు జపించి తరువాత ఆ ప్రతిమపై మూత్ర విసర్జన గావింపుచుండిన, సాధ్యవ్యక్తి నూరుయోజనముల దూరము నందున్నను శీఘ్రముగా సాధకుని వద్దకువచ్చి వశపడును.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

10) దీక్షా నియమములు గలట్టి సాధకుడు కృష్ణపక్షము నందలి అష్టమి రోజున నాల్గుదారులు కలియు స్థలమందలి మట్టిని, నది కిరుప్రక్కల తీరమందలి మట్టిని, కుమ్మరిచక్రముపై నుండు మట్టిని గొనివచ్చి ఆ మొత్తమును ఏకముజేసి ఉమ్మెత్తాకు రసముచే తడిపి, నిలబడు విధముగా అన్ని అవయములతో బొమ్మనుజేసి ఆ తర్వాత శవము యొక్క వస్త్రమును దెచ్చి దానిపై మనుష్యుల, కాకుల, మేకల రక్తములచే స్వప్న వారాహీ మంత్రము వ్రాసి బొమ్మయొక్క గుండె యందుంచి ప్రాణ ప్రతిష్ఠగావించి షోడశోపచార పూజలుచేసి రాత్రివేళయందేకాంత స్థలమునందా బొమ్మకు ముందుభాగమున అభిముఖముగా కూర్చుని పదివేలపర్యాయములు మంత్రజపము గావించిన యెడల స్వప్న వారాహిదేవి ప్రత్యక్షమై వరమొసంగగలదు. ఆవర ప్రభావమువలన సాధకునికి మనుష్యులు, స్త్రీలు, రాజకాంతలు, రాజులు, సింహ, గజ, వ్యాఘ్రాది క్రూరమృగములు కూడా వశపడి యుండగలవు. సాధకుడే విషయమును గురించి తెలుసుకోదలచునో ఆ విషయమును స్మరించి ఏకాంతముగా నిద్రించిన స్వప్న వారాహి స్వప్నమునందు సాక్షాత్కరించి ఆ విషయమును గురించి పూర్తి వివరములు తెలియజేయు చుండగలదు.

11) స్వప్నవారాహీ మంత్రమును దీక్షా నియమములు కలిగి నిర్జన ప్రదేశము నందేకాంతముగా లక్షపర్యాయములు జపించి జప దశాంశము నెయ్యిచే తడుపబడిన గన్నేరు పుష్పములచే హోమము గావించిన యెడల అధికారులు, అనధికారులునగు సమస్త జనులు సాధకుని ఆజ్ఞలకులోబడి యుండగలరు.

12) పై విధముగా మంత్ర జపము గావించి, జపదశాంశము నల్లకలు వలు, నల్లనువ్వులతో హోమము గావించిన, సాధకునికి కావలసిన వస్తుజాలమంతయు ప్రయత్నింపకనే సమకూరగలవు. దానిమ్మగింజ లను హోమము గావించిన ఉన్నతమైన గౌరవ సత్కారములు లభించ గలవు. తేనె బిల్వ దళములు హోమము గావించిన అయాచిత ద్రవ్య ప్రాప్తికలిగి ధనవంతుడగును. మొగలిపూలను హోమమొనర్చిన అందమైన స్త్రీలు మోహితులై ఆకర్షించబడగలరు, జీడి తైలమును హోమము గావించిన శత్రువులు నశించగలరు.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

ధూమ్రవారాహి

11) ధూమ్రవారాహీ మంత్రమును ప్రతిదినము జపింపుచుండిన సాధకుని జూచినంత మాత్రముచేతనే, సకల శత్రువులు భీతినందగలరు. ఇట్టి సాధకుని వాక్కు వజ్రాయుధమై శత్రువులను బాధించగలదు.

12) ఆదివారము మిట్ట మధ్యాహ్న సమయంలో రావిచెట్టుపై గల కాకి గూడును పడగొట్టి, ఆ పుల్లలను ఒకచోటకుచేర్చి దహించి అభస్మమును చితా భస్మమును కలిపి, దానియందు గోత్ర సంపుటీ సహితముగా శత్రునామముజేర్చి మంత్రమునులిఖించి ధూమ్రవారాహి మంత్రమును పదివేల పర్యాయములు జపించి ఆ భస్మమును అదే రోజు రాత్రి శత్రుగృహమందెల్లెడలా జల్లినయెడల అగృహమందు నివసించు పరివార సహితముగా శత్రువు శీఘ్రముగా.... గలడు.

13) మంగళ లేక శుక్రవారమునాడు మరణించిన స్త్రీ (ముత్తయిదు) యొక్క శవముప్రక్కన శివాలయము నందలి రెండు రాళ్ళు పెట్టి, శ్మశానము నకు గొనిపోయి అక్కడ ఆ రాళ్ళను శవముతో సహాకాల్చి రాత్రివేళ వాటిని మూల మంత్రముచే పదివేల పర్యాయములు అభిమంత్రించి పిదప ఆ రాళ్ళను శత్రుగృహముపై వేసిన శత్రుగృహము దహింపబడ గలదు. శత్రు గ్రామము నందలి బొడ్డు రాయివద్ద పెట్టిన అగ్రామమే కాలిపోగలదు.

బగళాముఖీ

ఈ మంత్రసిద్ధినందిన సాధకుడు ప్రతినిత్యము పీత పుష్పాక్షత గంధములు. ధూప దీప నైవేద్యాద్యుపచారములచే శ్రీ బగళాముఖీ దేవతను పూజింపుచు, నిత్యము క్రమము దప్పక 108 పర్యాయములు మూలమంత్ర జపమును గావింపుచు, ఇతర కామ్య కర్మలను కల్పమునందు జెప్పబడిన ప్రకారము సాధించవలెను.

1) శ్రీ బగళాముఖీ దేవీ, శత్రు, రాష్ట్ర, దేశ, ప్రజా, దైవ, రథాశ్వ, గజ వ్యాఘ్ర,చోర, దుష్టోపద్రవాది సర్వమును స్తంభింపజేయగలదు మరియు వశ్య, మోహన, ఆకర్షణ, విద్వేషణ, ఉచ్చాటన మారణాది షట్కర్మలనుకూడా సిద్ధింపజేయుటలోనగ్రగణ్యమైనది. కావున నియమ

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

వ్రతుడైన సాధకుడు గురువుద్వారా సాధనారహస్య ములను గుర్తెరింగి ప్రయోగించిన ప్రకృతి సిద్ధమైన దైవికమైన అన్ని కామ్యములు ఫలించగలవు.

2) వ్రత దీక్షా నియమములను పాటింపుచు సాధకుడేకాంతముగా సిద్ధ శివాలయమునందు గానీ, నిర్జనారణ్యమునందుగానీ, శ్వేత బ్రహ్మ వృక్షము వద్దగానీ, శ్రీ బగళాముఖీ మంత్రమును లక్షపర్యాయములు జపించవలెను. జపకాలమునందు పసుపురంగు వస్త్రములు ధరించి పసుపురంగు ఆసనముపైకూర్చుండి శ్రీ బగళాముఖీదేవిని పసుపు వర్ణ దేహచ్ఛాయగల దానిగా ధ్యానించి, త్రికాలములందు పూజింపుచు, తొందరలేకుండా శాంతచిత్తుడై సాధించదగు కార్యరూపమును మన మందు భావనజేయుచు, యుక్తపల్లవ సహితముగా మంత్రమును జపించవలెను. ఆ తదుపరి జపదశాంశము తెలుపబడిన ద్రవ్యములతో వై దికాగ్నియందు హోమముగావించిన శీఘ్రముగా ఫలసిద్ధి చేకూర గలదు.

తేనె, పేలాలు, నువ్వులు, నెయ్యిహోమముగావించిన
వశ్యకర్మలు సిద్ధించ గలవు.
లోధ్రం (లొద్దుగచెట్టు సమిధలు) నువ్వులు, నెయ్యి, హోమము
గావించిన ఆకర్షణ కర్మలు సిద్దించగలవు.
వేప ఆకులు, నువ్వులనూనె హోమము గావించిన
విద్వేషణకర్మలు సిద్దించగలవు.
హరితాళము, పసుపు, ఉప్పు హోమము గావించిన
స్తంభనకర్మలు సిద్ధించగలవు.
గుడ్లపు రక్తమును రాత్రివేళ స్మశానంలో హోమము గావించిన
మారణ కర్మలు సిద్దించగలవు
పేలాలు-త్రిమధురములు హోమము గావించిన
సర్వరోగ నివారణములు సిద్దించగలవు

3) పాదరసము, మనశ్శిల, నువ్వులనూనె, మాక్షికముకలిపి కల్కము గావించి, ఆకల్కములు మూలమంత్రముచే లక్షపర్యాయములు అభిమంత్రించినపిమ్మట సర్వాంగములకు ఆకల్కమునులేపన మొనర్చు కొనిన అదృశ్యీకరణము కలుగగలదు. (సాధకుడితరులకు కనుపించడు).

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

4) ఒకే రంగుగల ఆవుయొక్క పాలయందు (పచ్చివి) శర్కర–తేనె కలిపి మూలమంత్రముచే 300 పర్యాయములు అభిమంత్రించి త్రాగిన యెడల స్థావర జంగమ విషములు హరించబడగలవు.

5) జితేంద్రియుడైన సాధకుడు దీక్షా నియమములు గలవాడై నిర్జనారణ్యము నందలి శ్వేతబ్రహ్మావృక్ష మూలమునందుగానీ, శ్మశానము నందుగానీ నిర్భయుడై ఏకాంతముగా రాత్రివేళయందు దిగంబరుడై బగళాముఖిని ధ్యానింపుచు మూలమంత్రమును లక్ష పర్యాయములు జపించినయెడల సర్వకార్యములు తలచినంత మాత్రముననే ఫలించ గలవు.

6) శ్రీ బగళాముఖీ అస్త్రపంచకములైన బ్రహ్మాస్త్రము, రణస్తంభనాస్త్రము, త్రిమూర్తి స్తంభనాస్త్రము, మాయాస్తంభనాస్త్రము, దేవతా స్తంభనాస్త్రము, జగస్తంభనాస్త్రము అనువాని ప్రయోగవిధులు గ్రంధవిస్తర భీతిచే వ్రాయ బడుటలేదు. వానిని గురుముఖ(ద్వారా)అభ్యసించుట యుక్తము.

శ్లో॥ రేణుకా ధరణీ ప్రోక్తా చాముండా వాయుసంజ్ఞికా।
కాళికా వహ్నిర్ఞేయా వారాహీ జలరూపిణీ॥

బగళా చ వియత్సంజ్ఞీ పంచభూతాత్మికాః పరాః।
ఏవం విద్యా చ శాక్తాణి నిగ్రహాను గ్రహం భవేత్॥

ప్రకృతికి ఆధారభూతమైనవి పంచభూతములు. ప్రకృతి యందలి పంచభూతాత్మకమగు మానవోపయుక్తములైన విషయములన్నియు పంచ భూత ములకు లోబడియుండుట వలన ఏ విషయమునైనను నిగ్రహించుటకు అనుగ్రహించుటకు, నాశనమందించుటకు ఆపంచభూత తత్వములుగల పరా శక్తి అంశలచే ఏర్పడిన దేవతాశక్తులే కారణములగుచున్నవి. అందు భూతత్వముగలది రేణుక, అగ్ని తత్వముగలదికాళిక, జలతత్వముగలది వారాహి, వాయుతత్వముగలది చండీ, ఆకాశతత్వము గలది బగళాముఖి దేవి కావున ఈ ఐదు విధములైన శక్తివిద్యలు ప్రకృతి యందలి జీవరాశులకు రక్షణ ఫలప్రదములు

ఇతిమంత్ర సిద్దిర్నామ భువనేశ్వరీ కక్షపుటీ
తంత్రే అష్టమ ప్రకరణమ్ సమాప్తమ్॥

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

మంత్రసిద్ధి

(నవమ ప్రకరణమ్)

ఈశ్వరోవాచ:-

శ్లో॥ అథాత స్సం ప్రవక్ష్యామి యంత్రలేఖా విధిక్రమమ్।
అష్టోత్తర శతం సంఖ్యా న్యుక్త బీజేషుసంయుతమ్॥
యంయం కామయతేనరో తంతం కామ ఫలప్రదమ్।
అక్షపుటీ మితిజ్ఞేయం సద్యో ఫలప్రదం ధ్రువమ్॥

ఓ పార్వతీ! నూటయెనిమిదియైన సంఖ్యలతో గూడి ఉక్తమైన బీజాక్షరములచే సంపుటితము గావించబడిన అక్షపుటీ యంత్రములను లిఖించు విధానమును దెల్పుచున్నాను వినుము. ఈ యంత్రములు ఏకోరిక గలనరులకు ఆయా కోరికలను వెనువెంటనే నిశ్చయముగా ఫలప్రదము గావించగలవు.

శ్లో॥ ఊర్ధ్వరేఖా లిఖేత్షట్కం ఖండ రేఖా తథోత్తరే।
పంచవింశతి కోష్ఠాని విలిఖేత్తామ్ర పట్టికే।
అధవా భుజపత్రేషు రోచనా కుంకుమైర్యుతం॥
మాయాలక్ష్మీచ వాగ్భవం కామరాజం చసంక్రమాత్।

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

విలిఖే ద్బీజవర్ణాని కోష్ఠేకోష్ఠే యథాక్రమమ్॥
తథా బాణైక సంఖ్యాని షట్కర్మాణి చ యోజయేత్॥

రాగిరేకునందు ఆరు నిలువు రేఖలు, ఆరు అడ్డరేఖలు లిఖించి ఇరువదియైదు గదులుగల యంత్రమును సమ చతురస్రాకారముగా లిఖించ వలెను. ఒకవేళ భుజ ప్రతియందు లిఖింపదలచిన గోరోచనము కుంకుమ పువ్వులచే యంత్రమును వ్రాయవలెను. ఆ ప్రకారముగా రచించిన యంత్రము నందు యాబదిఒకటి సంఖ్య వచ్చునట్లుగా సంఖ్యలను, మాయా, లక్ష్మీ, వాగ్భవ, కామరాజ, సౌం, బీజములను వరుసక్రమముగా లిఖించి షట్కర్మల కుపయుక్తమగు విధముగా యంత్రములను సాధించవలెను.

శ్లో॥ పూర్వోక్త క్రమశ శ్చైవ విలిఖే ద్వర్ణపంచకం।
ద్వితీయం తద్వితీయం చ త్యాజ్యం చైవ యథాక్రమమ్॥
సర్వవశ్య కరంయంత్రం పూజితో ధారయేన్నరః॥

పూర్వము దెలుపబడిన ఐదు బీజాక్షరములను మొదటి ఐదు గడులలో క్రమముగా లిఖించి, రెండవ వరుసలో మూడవ అక్షరము మొదలుకొనియు, నాల్గవ వరుసలో రెండవ అక్షరముమొదలుకొనియు, ఐదవ వరుసలలో నాల్గవ అక్షరం మొదలుకొనియు వరుసగా లిఖించిన యంత్రము సర్వవశ్య ప్రదమైయున్నది. దీనిని విధ్యుక్తముగా పూజించి ధరించిన వారికి వశ్యసిద్ధి చేకూరగలదు.

సర్వ వశ్య యంత్రం

హ్రీం ౧౫	శ్రీం ౧౨	ఐం ౯	క్లీం ౧౧	సౌం ౪
ఐం ౧౧	క్లీం ౪	సౌం ౧౫	హ్రీం ౧౨	శ్రీం ౯
సౌం ౧౨	హ్రీం ౯	శ్రీం ౧౧	ఐం ౪	క్లీం ౧౫
శ్రీం ౪	ఐం ౧౫	క్లీం ౧౨	సౌం ౯	హ్రీం ౧౧
క్లీం ౯	సౌం ౧౧	హ్రీం ౪	శ్రీం ౧౫	ఐం ౧౨

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

శ్లో॥ సౌంకారం మాయయా చైవ లక్ష్మీ వాణీ చక్లీం స్తథా।
పూర్వోక్త క్రమశ శ్చైవ విలిఖే న్మోహకారకమ్॥

సౌం, హ్రీం, శ్రీం, ఐం, క్లీం అను అక్షరములను మొదటి వరుసలో లిఖించి తదుపరి పూర్వము నందు చెప్పిన విధముగా బీజ ప్రస్తారము గావించిన యంత్రములను పూజించి ధరించినయెడల సకల జీవజాలములను మోహింపగల సిద్ధి కలుగును.

సర్వ మోహన యంత్రం

సౌం ౪	హ్రీం ౧౫	శ్రీం ౧౨	ఐం ౮	క్లీం ౧౧
శ్రీం ౮	ఐం ౧౧	క్లీం ౪	సౌం ౧౫	హ్రీం ౧౨
క్లీం ౧౫	సౌం ౧౨	హ్రీం ౮	శ్రీం ౧౧	ఐం ౪
హ్రీం ౧౧	శ్రీం ౪	ఐం ౧౫	క్లీం ౧౨	సౌం ౮
ఐం ౧౨	క్లీం ౮	సౌం ౧౧	హ్రీం ౪	శ్రీం ౧౫

శ్లో॥ మాయా వాణీ చ సౌంకారం లక్ష్మీ కామం తథైవచ।
ఉక్తక్రమ విధానేన లఖే దాకర్షణం స్మృతమ్॥

మాయాబీజము. వాగ్బీజము, సౌంకారము, లక్ష్మీ బీజము, కామబీజ ములను వరుసగా మొదటి వరుసలో లిఖించి అటుపిమ్మట పూర్వము చెప్ప బడిన క్రమ విధానముగా తక్కిన కోష్ఠములందు లిఖించిన యెడల ఆకర్షణ యంత్రమగును. అట్టిదానిని విధ్యుక్తముగా పూజించి ధరించిన యెడల ఇష్టా కర్షణసిద్ధి కలుగగలదు.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

ఆకర్షణ యంత్రం

హ్రీం ౧౫	ఐం ౬	శ్రీం ౪	సౌం ౧౨	క్లీం ౧౧
సౌం ౧౨	శ్రీం ౧౧	క్లీం ౧౫	హ్రీం ౬	ఐం ౪
క్లీం ౬	హ్రీం ౪	ఐం ౧౨	సౌం ౧౧	శ్రీం ౧౫
ఐం ౧౧	సౌం ౧౫	శ్రీం ౬	క్లీం ౪	హ్రీం ౧౨
శ్రీం ౪	క్లీం ౧౨	హ్రీం ౧౧	ఐం ౧౫	సౌం ౬

శ్లో॥ వాణీ కామాశ్చ సౌంకారం మాయా లక్ష్మీ స్తథైవచ।
కోష్ఠాన్యన్యాని పూర్వోక్తైర్లిఖె స్తంభనకారణమ్॥

ఐం, క్లీం, సౌం, హ్రీం, శ్రీం అను బీజాక్షరములను వరుసగా మొదటి వరుసలో లిఖించి, ఆ తరువాత పూర్వము దెలుపబడిన ప్రకారము ఇతర కోష్ఠములందు కూడా లిఖించి, ఆ యంత్రమును పూజించి ధరించిన యెడల స్తంభన సిద్ధి చేకూరగలదు.

స్తంభన యంత్రం

ఐం ౬	క్లీం ౧౧	సౌం ౪	హ్రీం ౧౫	శ్రీం ౧౨
సౌం ౧౫	హ్రీం ౧౨	శ్రీం ౬	ఐం ౧౧	క్లీం ౪
శ్రీం ౧౧	ఐం ౪	క్లీం ౧౫	సౌం ౧౨	హ్రీం ౬
క్లీం ౧౨	సౌం ౬	హ్రీం ౧౧	శ్రీం ౪	ఐం ౧౫
హ్రీం ౪	శ్రీం ౧౫	ఐం ౧౨	క్లీం ౬	సౌం ౧౧

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

శ్లో॥ లక్ష్మీ వాణీ చ క్లీంకారం సౌంకారం మాయయాక్రమం।
పరైవ పరవర్ణాని గ్రాహయే దన్యకోష్ఠకే॥
క్రమేణైవ లిఖేద్ధీమాన్ ఉచ్చాటం భవతిధృవమ్॥॥

బుద్ధిశాలియగు సాధకుడు మొదటి వరుసలోని ఐదు కోష్ఠములందు క్రమముగా శ్రీం, ఐం, క్లీం, సౌం, హ్రీం యని లిఖించి మిగిలిన కోష్ఠము లందు మొదటి వర్ణమునకు ప్రక్క వర్ణమును విడిచి మూడవ దానిని గ్రహించి వరుసగా లిఖించినయట్టి యంత్రమునకు విధి విధానముగా పూజించి ధరించిన యెడల అభీష్టమైన ఉచ్చాటనసిద్ధి లభించగలదు.

ఉచ్చాటన యంత్రం

శ్రీం ౧౨	ఐం ౯	క్లీం ౧౧	సౌం ౪	హ్రీం ౧౫
క్లీం ౪	సౌం ౧౫	హ్రీం ౧౨	శ్రీం ౯	ఐం ౧౧
హ్రీం ౯	శ్రీం ౧౧	ఐం ౪	క్లీం ౧౫	సౌం ౧౨
ఐం ౧౫	క్లీం ౧౨	సౌం ౯	హ్రీం ౧౧	శ్రీం ౪
సౌం ౧౧	హ్రీం ౪	శ్రీం ౧౫	ఐం ౧౨	క్లీం ౯

శ్లో॥ కామం మాయా తథావాణీ సౌంకారం ధనబీజకం।
పరవర్ణం పరిత్యజ్య తృతీయం గ్రాహయే త్క్రమాత్॥
భేదనాఖ్యం మహాయంత్రం ఇష్టజన విభేదనమ్॥

కామబీజము, మాయా, వాణి బీజములు, సౌంకారం, ధన బీజము అను వానిని మొదటి ఐదు కోష్టములందు వరుసగా లిఖించి, మొదటి బీజ మునకు ప్రక్కనున్న దానిని విడిచి మూడవ అక్షరము మొదలు రెండవ వరుసలోను అదే విధముగా మిగిలిన కోష్ఠములందు లిఖించిన యంత్రమును పూజించి ఉపయోగించిన యెడల ఇష్ట జనులకు భేదము జనించి ఫలసిద్ధి నందగలరు.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

భేదన యంత్రం

క్లీం ౧౧	హ్రీం ౧౫	ఐం ౮	సౌం ౪	శ్రీం ౧౩
ఐం ౪	సౌం ౧౩	శ్రీం ౧౧	క్లీం ౧౫	హ్రీం ౮
శ్రీం ౧౫	క్లీం ౮	హ్రీం ౪	ఐం ౧౩	సౌం ౧౧
హ్రీం ౧౩	ఐం ౧౧	సౌం ౧౫	శ్రీం ౮	క్లీం ౪
సౌం ౮	శ్రీం ౪	క్లీం ౧౩	హ్రీం ౧౧	ఐం ౧౫

శ్లో॥ సౌంకారం ప్రథమం ప్రోక్తం విద్వేషే చాద్య పంచకే।
రమా కామ స్తథా మాయా ఐంకారం అంత్య కోష్ఠకే॥
పూర్వోక్త విధినాలిఖ్య చింతితాః ద్వేషముచ్యతే॥

మొదటి కోష్ఠమునందు సౌం అనుబీజాక్షరముతో ప్రారంభించి శ్రీం, క్లీం, హ్రీం, ఐం అనుబీజములు లిఖించి మిగిలిన కోష్టము లందు పూర్వోక్తవిధిగా బీజవిన్యాసముగావించిన యంత్రమునకు, విధ్యుక్తముగా పూజనోనర్చి యుప యోగించినయెడల తానుతలంచినకార్యములందు వ్యక్తులయందు ద్వేషము జనించ గలదు. (అన్నియంత్రములయందు గడులలో ఎటుకూడినా 51వచ్చునట్లు అంకెలుండవలెను).

విద్వేషణ యంత్రం

సౌం ౪	శ్రీం ౧౩	క్లీం ౧౧	హ్రీం ౧౫	ఐం ౮
క్లీం ౧౫	హ్రీం ౮	ఐం ౪	సౌం ౧౩	శ్రీం ౧౧
ఐం ౧౩	సౌం ౧౧	శ్రీం ౧౫	క్లీం ౮	హ్రీం ౪
శ్రీం ౮	క్లీం ౪	హ్రీం ౧౩	ఐం ౧౧	సౌం ౧౫
హ్రీం ౧౧	ఐం ౧౫	సౌం ౮	శ్రీం ౪	క్లీం ౧౩

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

శ్లో॥ కామరాజం చ సౌంకారం మాయా లక్ష్మీ చ వాగ్భవం।
పూర్వోక్తే నైవ శేషాణి విలిఖే న్మారణం పదమ్॥

కామరాజ బీజములు, సౌంకారము, మాయా, లక్ష్మీ, వాగ్భవ బీజములను వరుసగా మొదటి ఐదు గదులలో లిఖించి, పూర్వము తెలుపబడిన రీతిగా మిగిలిన గడులలో బీజాక్షరములను లిఖించిన యంత్రమునకు విధి పురస్సరముగా పూజాదికములు నిర్వర్తించి ఉపయోగించిన యెడల మారణ కర్మ సిద్ధించగలదు. (అన్ని యంత్రములయందు గడులలో ఎటుకూడినా 51 వచ్చునట్లు అంకెలుండవలెను).

మారణ యంత్రం

క్లీం ౧౧	సౌం ౪	శ్రీం ౧౫	హ్రీం ౧౨	ఐం ౯
హ్రీం ౧౨	శ్రీం ౯	ఐం ౧౧	క్లీం ౪	సౌం ౧౫
ఐం ౪	క్లీం ౧౫	సౌం ౧౨	హ్రీం ౯	శ్రీం ౧౧
సౌం ౯	హ్రీం ౧౧	శ్రీం ౪	ఐం ౧౫	క్లీం ౧౨
శ్రీం ౧౫	ఐం ౧౨	క్లీం ౯	సౌం ౧౧	హ్రీం ౪

శ్లో॥ షట్కర్మాణి చ యంత్రాణి తత్తన్మం త్రైశ్చ మంత్రితం।
ఋతు ధర్మ ప్రకారేణ పూజయే ద్భువనేశ్వరీమ్॥
ప్రాణన్యాసం తథా జీవం ధూపదీపై శ్చ పూజితం।
గురురాజ్ఞా ప్రయోగశ్చ సద్యోసిద్ధి ర్వరాననే॥

ఓ పార్వతీ! ఈ దెలుపబడిన షట్కర్మోపయుక్తములైన యంత్రములకు ప్రాణప్రతిష్ఠ మొనర్చి, జీవన్యాసము గావించి, భువనేశ్వరీ సన్నిధానము నందుంచి ధూప దీప నై వేద్యాదులచే పూజించిన పిమ్మట, ఆయా కర్మలకు చెప్పబడిన ఋతుకాలము నందు గురువుయొక్క ఆజ్ఞను గైకొని ప్రయోగించిన యెడల వెనువెంటనే సిద్ధించి ఫలితముల నివ్వగలవు.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

ఈశ్వరోవాచ:-

శ్లో॥ అథాత స్సం ప్రవక్ష్యామి కామికానాం హితాయవై।
అక్షరపుటీ సమాయుక్తం యంత్రాణాం పుష్టివర్ధనమ్॥
సంఖ్యాత్మకం స బీజాని షోడశీ కోష్ఠయంత్రకమ్॥

ఓ దేవీ, కోరికలు గల సాధకుల హితమును గూర్చి మరల జెప్పుచున్నానువినుము. అక్షపుటితమై పుష్టినొసంగగల ఈ యంత్రములు పదునారు గడులుగలిగి సంఖ్యాత్మకముగాను బీజయుతముగాను నుండగలవు.

శ్లో॥ సంఖ్యా మయాని యంత్రాణి బీజరహిత శ్చాన్యకైః
తేజో హీనకరం చైవ స తేజోఽక్ష పుటీయకమ్॥

కేవల సంఖ్యా ప్రధానముగా గలిగి బీజాక్షర విన్యాసములేని ఇతర యంత్రము లనేకములున్నను, అవియెల్లను తేజస్సును కోల్పోయిన సూర్యుని వంటివి, అక్షపుటిసంజ్ఞ కలిగిన బీజాక్షర సహితములగు యంత్రములు సంపూర్ణ తేజోరాశులై శీఘ్ర ఫలప్రదములు కాగలవు.

శ్లో॥ పంచభి రూర్ధ్వ రేఖాశ్చ ఖండరేఖా చ పంచభిః
చతురస్ర సమాఃకోష్ఠాః షోడశాభిః ప్రకల్పయేత్॥
తృతీయే యుగ్మ సంఖ్యం చ చతుర్థే సప్తమం లిఖేత్।
పంచషష్ఠ ద్వయే కోష్ఠే విలిఖే దృతు శక్తయే॥
రుద్రార్క కోష్ఠద్వయో చ వసుబ్రహ్మా స్తథైవచ।
త్రయోదశే చ చత్వారం పంచసంఖ్యా చతుర్దశమ్॥
అన్యత్ర శేషకోష్ఠేషు ఇష్టాంకాని చ పూరయేత్।
ఉక్తబీజ సమాయుక్తం కామ్య ఫలప్రదం శుభమ్॥

ఐదు నిలువురేఖలు వాటిపై నైదు అడ్డరేఖలు లిఖించి, సమానము చతురస్రమునగు పదునారు కోష్ఠము (గడులు)లను ఏర్పాటు చేయవలెను. ఆ తదుపరి మొదటి వరుసలో ఒకటి, రెండుగడులు విడచి మూడవ గడి యందు 2ను నాల్గవ గడియందు 7ను లిఖించవలెను. రెండవ వరుసలో మొదటి గడియందు 6ను రెండవగడియందు 3ను, మూడవరుసలో 3వ గడిలో 8ని, నాల్గవగడిలో 1ని, నాల్గవవరుసలో మొదటిగడిలో 4ను, రెండ

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

వగడిలో5ను లిఖించి మిగిలియున్న కోష్ఠములందు ఇష్టసంఖ్యకు కావలసిన ఇతరసంఖ్యలను లిఖించుకొని, ఏ కామ్యసిద్ధికై ఆ యంత్రము తయారు చేయబడుచున్నదో ఆ సంబంధమైన బీజాక్షరములను లిఖించి పూజించి ఉపయోగించిన కామ్యఫలప్రాప్తి గలుగగలదు.

(అన్ని యంత్రములుపై క్రమముగానే లిఖించవలెను).

శ్లో॥ పుత్రార్థీ శతసంఖ్యా శ్చ రాజవశ్యే శ్రుతిరసః।
చతురష్టౌ పశువృద్ధి ర్జయంచైవ ద్విషట్కకమ్॥
ఉన్మాదే నేత్రబాణశ్చ వేదాగ్ని ర్సుఖప్రసూతిః।
విషనాశో శ్రుతిర్వేదా వేదబాణః గ్రహోపహా॥
శూలనాశో ద్వయోరగ్నిః ద్విచత్వారో రుగ్మనాశః।
శూలనేత్రశ్చ కళ్యాణో యుగ్మాష్టకః గర్భధారణః॥

పదునారు గడులుగల యంత్రము నందు మూలలతో సహా ఏ వరుసలోని నాల్గు గడులయందలి యంకెలను కూడినను నూరు సంఖ్య వచ్చునో ఆ యంత్రము సంతానప్రాప్తి కలిగించగలదు. అదే విధముగా 64 సంఖ్యచే రాజ్యవశ్యము, 84చే పశువృద్ధి. 62చే జయప్రాప్తి, 52చే పిచ్చితొలగుట, 34చే సుఖప్రసవము, 44చే విషనాశనము, 54చే గ్రహ బాధా నివారణము, 32చే మూలవ్యాధుల నివారణము, 45చే రోగములంతరించుట, 24చే వివాహప్రాప్తి, 82చే వంధ్యాదోషములు తొలగి గర్భధారణ సంభవించుట అను ఫలములు ప్రాప్తించ కలవు.

(అయా యంత్రములకు బీజాక్షరములు యంత్రములందు చూప బడినవి).

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

సంతానప్రాప్తి యంత్రం

లం

హాం ౪౨	శం ౪౯	భూం ౨	షం ౭
క్లీం ౯	క్ష్మాం ౩	అం ౪౬	లం ౪౫
క్ష్మాం ౪౮	ఇం ౪౩	శ్రీం ౮	యం ౧
క్రాం ౪	రం ౫	సం ౪౪	సాం ౪౭

వం

పశువృద్ధి యంత్రం

లం

షం ౩౪	క్లీం ౪౧	క్షం ౨	షం ౭
ఆం ౬	క్ష్మాం ౩	ఇం ౩౮	శ్రీం ౩౭
లం ౪౦	క్ష్మాం ౩౫	అం ౮	సం ౧
ఆం ౪	హాం ౫	శం ౩౬	భ్రూం ౩౯

వం

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

రాజవశీకరణ యంత్రం

షం	లం				రం
నం	ఈం ౨౪	ఖం ౩౧	లం ౨	యం ౭	హ్రీం
	అం ౬	రం ౩	ఆం ౨౮	సాం ౨౭	
	హాం ౩౦	శ్రీం ౨౫	భ్రూం ౮	క్లీం ౧	
	క్ష్మాం ౪	వం ౫	అం ౨౬	క్ష్మాం ౨౯	
[illegible]	వం				[illegible]

ఉన్మాదనివృత్తి యంత్రం

షం	లం				రం
నం	శం ౧౮	శ్రీం ౨౫	షం ౨	క్లీం ౭	హ్రీం
	క్ష్మాం ౬	వం ౩	లం ౨౨	క్ష్మాం ౨౧	
	ఈం ౨౪	శ్రీం ౧౯	లం ౮	క్రోం ౧	
	అం ౪	సం ౫	లం ౨౦	హుం ౨౩	
[illegible]	వం				[illegible]

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

జయప్రాప్తి యంత్రం

లం

యం ౨౫	క్ష్మాం 30	రం ౨	సం ౭
సౌం ౬	హుం 3	శ్రీం ౨౭	భూం ౨౬
షం ౨౯	క్లీం ౨౪	క్ష్మాం ౮	అం ౧
లం ౪	ఇం ౫	ఈం ౨౫	లం ౨౮

వం

విషనాశన యంత్రం

లం

క్లీం ౧౪	క్లీం ౨౧	వం ౨	అం ౭
క్ష్మాం ౬	ఇం 3	శ్రీం ౧౮	అం ౧౭
యం ౨౦	ఆం ౫౧	రం ౮	అం ౧
సౌం ౪	వం ౫	శ్రీం ౧౬	షం ౧౯

వం

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

గ్రహబాధా నివారణ యంత్రం

[illegible]			లం		[illegible]
ఐం	సం ౧౯	అం ౨౬	హాం ౨	శం ౭	హాం
	భూం ౬	శం ౩	క్లీం ౨౩	క్ష్మాం ౨౨	
	వం ౨౫	లం ౨౦	క్ష్మాం ౮	ఇం ౧	
	శ్రీం ౪	యం ౫	క్రోం ౧౫	రం ౧౮	
[illegible]			వం		[illegible]

శూలరోగ నివారణ యంత్రం

[illegible]			లం		[illegible]
ఐం	సం ౮	సౌం ౧౫	యం ౨	క్ష్మాం ౭	హాం
	రం ౬	ఈం ౩	క్లీం ౧౨	శ్రీం ౧౧	
	అం ౧౪	భ్రూం ౯	క్రోం ౮	ఇం ౧	
	వం ౪	హాం ౫	షం ౧౦	లం ౧౩	
[illegible]			వం		[illegible]

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

శ్లో॥ సర్వయంత్ర ప్రయోగేషు పరిశిష్ట మిదంశృణు।
జపతంత్రాది రాహిత్యై ర్భావనైవ గరీయసీ॥
స్వభోగ్య విషయేసౌమ్యే సుఖేవా సుఖసాధనే,
న్యాయే ధర్మ్యే వాపి యంత్రం శరీరే ధార్యమేవతత్॥

సర్వ యంత్రములను ప్రయోగించుటయందు పరిశిష్టమును చెప్పు చున్నాను వినుము! ఈయంత్రములను జపతంత్రాది కర్మలకన్నను భావన చాలాముఖ్యమైయున్నది. న్యాయము ధర్మముగల కార్యములందు యంత్రముల నుపయోగించవలెను. సాధకుడు తాను అనుభవించు కార్యమునందును సాధనయందు, సౌమ్య కర్మలయందు యంత్రమును శరీరమునందు ధరించ వలెను.

శ్లో॥ గృహాదావరణస్యాంత రుపయోగాయ యద్భవేత్।
ప్రతిఘాత నివృత్తౌ చ తత్ర ద్వారాది మస్తకే ॥
బధ్నీయా న్మోహనాదౌతు తత్కాలే దర్శయేత్క్వేచిత్।
తత్రైవ ప్రతిఘాతాదౌ లేఖనీయం మనీషిభిః॥

గృహ సంబంధమైన దుష్ట గ్రహబాధా నివారణల కొరకు ఆ గృహ ద్వారమునందు, యంత్రము, నుంచవలెను. మోహన కర్మలయందు, ఆ కాలమునకు యుక్తమైన విధముగా యంత్రము నుపయోగించవలెను.

శ్లో॥ విద్వేషే భేదనే వాపి భూమౌ ఖనన ముచ్యతే।
ఆకర్షణేతు విక్షేపో భూమావా స్తరణంతథా॥

విద్వేషణ కర్మలయందు, ఖేదన కర్మలయందు, యంత్రమును ఆయా తావులయందు భూమిలో పాతివేయవలెను. ఆకర్షణకర్మయందు యంత్రమును భూమియందుంచి దానిమీదుగా సాధ్యవ్యక్తి దాటిపోవు విధముగా ఏర్పాటు గావించవలెను.

శ్లో॥ భింద్యాద్వా మారణేయంత్రం దాహయే త్శ్మశానాగ్నినా।
సుఖం దుఃఖనివృత్తిశ్చ ఫలద్వయ ముదీరితమ్॥
సంఖ్యాక్షర క్రియా మంత్రయోగ ద్రవ్యప్రభావతః
ఐచ్ఛికంహి చమత్కారం మయాయ బ్రూహిపార్వతీ॥

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

మారణకర్మల విషయమునందు యంత్రమును శ్మశానాగ్నిచేత దహింప చేయవలెను. అక్షరములు, క్రియ, మంత్రము, ద్రవ్యము అనువానిచే పంచ విధములుగా పుటితము గావించబడిన కక్ష్యపు యంత్రముల యొక్క విషయములు ఓ పార్వతీ! నాచేత దెలుపబడినవి.

శ్లో॥ తాంత్రికే భువనేశ్వర్యాః సిద్ధి రేషా ప్రకీర్తితా,
రహస్యం మంత్రశాస్త్రేతు నత్యం కలియుగేభవేత్॥

శ్రీ భువనేశ్వరీ తాంత్రికవిద్య సిద్ధి నొసంగుటలో సమర్థమైనదని కీర్తింపబడినది. మంత్ర శాస్త్రమునందు రహస్యమైన ఈ విద్యాసిద్ధి నిశ్చయముగ కలియుగమునందు ఫలప్రదము కాగలదు.

యంత్రముల కుపయుక్తమైన మంత్రములు

శ్లో॥ యంత్ర ప్రయోగవిజ్ఞానం వక్ష్యామి సహమంత్రకం।
వశ్యమోహన విద్వే షోచ్చాట నాకర్షణాని చ॥
స్తంభనం మారణం భేదః ప్రయోగా అష్టథామతాః।
అకారాది స్వరద్వందం ప్రత్యేకం చాష్టకర్మసు॥

ఇప్పటివరకు యంత్రప్రయోగములను గురించి చెప్పితిని యిక వాటిని అభిమంత్రించు మంత్రములను చెప్పుచున్నాను. వశ్య, మోహన, విద్వేష,ఉచ్చాటన, ఆకర్షణ, స్తంభన, మారణ,భేదనములను ఎనిమిది కర్మలకు వరుస క్రమంలో అకారాది స్వరములను రెండుగా మంత్రముల యొక్క ఆద్యంతములందు ప్రత్యేకముగా కూర్చదగియున్నది.

వశ్యమంత్రము :-

ఇం ఈంళంహ్రీం హ్రీం లంబీం క్లాంక్లీం క్లూం క్లైం
క్లౌం క్లః హం సకలం మోహయ సర్వేంద్రియాణి ప్రేర
యప్రసీద మహామాయేసర్వ మోహిన్యై స్వాహా ఈం ఇం॥

విద్వేషణ మంత్రం:-

ఉం ఊం ఓం హ్రీం రం హ్రీం హుం భువనేశ్వర్యై నమః ఊం ఉం॥

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

ఉచ్చాటన మంత్రం:-

ఓం ఋంఋూం హ్రీం ర్ం రంళం హరి హరదేవిప్రతి
సంధి ముచ్చాటయ షట్ శీఘ్రంగచ్ఛ ఋూంఋుం ఓం॥

ఆకర్షణ మంత్రం:-

ఓం ఞం ఞ్ం ఓం వౌషట్ నమస్తే భగవతి సర్వేం
ద్రియాణి సమాకర్షయాకర్షయ స్వాహా ఞ్ం ఞం ఓం॥

స్తంభన మంత్రం:-

ఓం ఏం ఐం శ్రీం హం టం ఠం ఝూం నమస్స్వాహా
నమోనమః ఐం ఏం ఓం॥

మారణ మంత్రం:-

ఓం ఓం ఔం హ్రీం రం రం ఛేం ఛేం భైరవి భువనేశ్వరి
మహామాతికే మారయ మారయ రిపుం స్వాహా ఔంఓం॥

భేదన మంత్రం:-

ఓం అం ఆం హ్రీం శ్రీం క్లీం కట్ భువనాధిపతయే
నమోనమస్సకల దురిత హంత్ర్యై దురితం కట్ ఛింది
తయోర్మమతాం మంత్ర భేదం కురుసమహ్రీం హుం
పృథక్ ప్రవర్తయే హ్రాం హ్రిం క్లీం జగత్ప్ర సూత్యైనమః
అః అం ఓం॥

శిశురక్షా యంత్రములు

శ్లో॥ శృణుదేవీ ప్రవక్ష్యామి బాలరక్షాకరం శుభం।
బాలగ్రహోఽపహం యంత్రం సర్వపేడోప శాంతిదమ్॥
భూర్జ పత్రే లిఖేంద్యం త్రం షోడశకోష్ఠ సంయుతం।
రేఖాంతే శూలవత్కృత్యా హ్రీంకార పరివేష్టితమ్॥

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

రుద్రనవ దశార్కాణి అనులోమ విలోమతః।
పూర్వవ దష్టకోష్ఠేషు విలిఖే న్మాయయాసహః॥

నవరుద్రార్క దశకం పూర్వవ త్క్రమశో లిఖేత్।
పూజాజప విధింకృత్వా ధారయే త్కంఠదేశకే॥
బాలరక్షాకరంయం త్రం బాలగ్రహ నిషూదనమ్॥

ఓదేవీ! బాలగ్రహాదోషములను తొలగించి సర్వపీడలను శాంతింపజేసి బాలురకు రక్షణ నొసంగగల యంత్రమును గురించి చెప్పుచున్నాను. వినుము. పదునారు గడులుగల యంత్రమును భుజపత్రియందు లిఖించి, ఆ యంత్రము నందలి ప్రతి రేఖాగ్రమునకు చివరి భాగంలో త్రిశూలాకృతుల నేర్పరచి వాటిపై హ్రీం కారములు లిఖించవలెను. తదుపరి 11, 9, 10, 12 అను అంకెలను మొదటి నాలుగు గడులలో లిఖించి, రెండవ నాలుగు గడుల యందు 12, 10,9, 11 అంకెలను, మూడవ వరుసలో 9, 11, 12, 10 అంకెలను, నాల్గవ వరుసలో 10-12-11-9 అంకెలను, అన్ని గడులయందు మాయా బీజములను లిఖించవలెను. ఆ యంత్రమునకు ప్రాణ ప్రతిష్ఠ గావించి, పూజించి "ఓం హ్రీం శ్రీం క్లీం భువనేశ్వరీ అం హ్రీం క్రోం క్లీం హ్రీం శ్రీం హుం ఫట్ స్వాహా" అను మంత్రముచే 1008 పర్యాయములు అభిమంత్రించిన పిమ్మట, పీడా జన్యులైన బాలుర యొక్క కంఠమునందు ధరింపజేసిన యెడల బాలగ్రహములు, పీడాకరములైన ఇతర దోషములు అంతరించి ఆ శిశువులు పూర్తి రక్షణ గలవారై వర్ధిల్లగలరు.

ఇతి మంత్ర సిద్ధిర్నామ శ్రీ భువనేశ్వరీ కక్షపుటీ
తంత్రే నవమ ప్రకరణమ్ సమాప్తమ్!

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

మంత్రసిద్ధి

(దశమ ప్రకరణమ్)

ఈశ్వరోవాచ:-

శ్లో॥ అథాతస్సం ప్రవక్ష్యామి పూజా హోమాదికం శృణు।
ఆదౌ హోమవిధిం వక్ష్యే పూజావిధి మతఃపరమ్॥

ఓ శాంకరీ! సకల దేవతలయొక్క ఉపాసనయందు పూజా, హోమాది కములను గురించి చెప్పుచున్నాను వినుము. ముందుగా హోమకార్య విధాన ములను అటుపిమ్మట పూజా విధానములను జెప్పెదను.

శ్లో॥ ఆదౌ కుండంసముత్పాద్య సర్వలక్షణ సంయుతం।
చతురస్రంతు శోభాఢ్యం శతహోమార్ధ హస్తకమ్॥
సహస్రే హస్తమాత్రం చ చతురస్రం ద్విహస్తకం।
ద్విహస్తమయుతే ప్రోక్తం లక్షే హస్తచతుష్టయమ్॥
కోటిహోమాఽష్టహస్తం చ కుర్యాత్కుండం ప్రకల్పయేత్॥

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

మహామంత్రమును పునశ్చర్య గావించిన పిమ్మట దశాంశము హోమముగావించుటకై, ముందుగా అన్ని లక్షణములతోను, శోభాయమాన మగు హోమకుండమును నిర్మించవలెను. ఈ కుండము సాధారణముగా నలు చదరముగానుండవలెను. నూరుపర్యాయములు హోమముగావించుటకు అర్ధహస్త (12 అంగుళములు) ప్రమాణముగలట్టి కుండమును, వెయ్యి మొదలు పదివేల పర్యాయములవరకు హోమము గావించుటకు రెండు హస్తముల (48 అంగు॥) ప్రమాణముగల కుండమును, పదివేలనుండి లక్ష పర్యాయముల వరకు అంతకుపై బడిన సంఖ్యలకు నాల్గు హస్తముల కుండ ములు, కోటి పర్యాయములు హోమ మొనర్చుటకు ఎనిమిది హస్తముల ప్రమాణముగల కుండమును నిర్మించుకొనవలెను.

శ్లో॥ వైదికే కుండహోమస్స్యా త్తాంత్రికే స్థండిలంస్మృతం।
మేఖలా కంఠనాభిశ్చ వినాయోనిశ్చ స్థండిలమ్॥

వైదిక విధానముల ద్వారా హోమము జరుపుటకు కుండము నందే హవనము గావించవలెను. తాంత్రిక హోమములకు మాత్రము స్థండిలము దెలుపబడినది. మేఖల, కంఠము, నాభి, యోని అనునవి లేకయున్నది, స్థండిలముగా చెప్పబడినది.

శ్లో॥ కుర్యా త్త్రిథ్యంగుళంఖాతం మేఖలాస్తు నవాంగుళం।
కుండానాం యాదృశంరూపం మేఖలానాం చ తాదృశమ్॥
ఏవం విధిసమాయుక్తం హస్తద్వయ ప్రమాణకమ్॥

సాధారణముగా అన్ని కర్మలయందు నుపయోగార్హమైన హస్త ద్వయప్రమాణముగల కుండము యొక్కలోతు, భూమినుండి 30 అంగుళము లుండవలెను. పైన మేఖలల ఎత్తు తొమ్మిదంగుళము లుండవలెను. కుండ మేయాకారముగా నిర్మించబడునో మేఖలలుకూడా ఆయా కారముగా యుండవలెను.

శ్లో॥ నాభియోని సమాయుక్తం శ్రేష్ఠంకుండం త్రిమేఖలం।
యోనికుండే యోని మబ్జకుండే నాభిం వివర్జయేత్॥

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

కుండమునకు, నాభీ, యోని మూడుమేఖలలను కలిగియుండిన శ్రేష్ఠమైనదిగా పరిగణించబడగలదు. యోనిరూపమైన కుండమునందు యోనిని, పద్మాకార కుండమునందు నాభిని విసర్జించవలెను.

శ్లో॥ కుండషడ్భాగికా త్వాద్యా ద్వితీయాఽష్టాంశికా స్మృతా।
తృతీయా ద్వాదశాంశా స్యా న్మేఖలా త్రితయస్యతు॥

కుండ ప్రమాణమునందలి ఆరవ వంతు ప్రమాణము మొదటి మేఖలకు, ఎనిమిదవ వంతు ప్రమాణము రెండవ మేఖలకు, పన్నెండువంతు ప్రమాణము మూడవ మేఖలకు నుంచవలెను.

(24 అంగుళముల కుండమునకు 1వ మేఖల 4 అంగుళములు, 2వ మేఖల 3 అంగుళములు, 3వ మేఖల 2 అంగుళములు ఉంచవలెను.)

శ్లో॥ మేఖలా మధ్యతో యోనిః కుండార్ధ త్ర్యంశవిస్తృతా।
ఉన్నతి ర్ద్వ్యంగుళా నాస్యాః కుందోష్ఠం బోధిపత్రవత్॥
యోన్యాః పశ్చిమతో నాళమాయామే చతురంగుళం।
త్రిద్వ్యేకాంగుళ విస్తారం క్రమాన్న్యూనాగ్ర మిష్యతే॥
ఖాతా దేకాంగుళంత్యక్త్వా మేఖలానాం స్థితిర్భవేత్।
ఏకాంగుళః సకంఠః స్యా న్మేఖలా ఖాతమధ్యమః॥

కుండమునకు పశ్చిమ దిగ్భాగము నందు మేఖలలపై మధ్యగా కుండార్ధమునందలి మూడవవంతుగల (4 అంగుళములు) యోనిని రావి ఆకువలె నేర్పరచవలెను. దీని ఎత్తు 2 అంగుళముల నుండి పశ్చిమదిశలో ప్రారంభస్థానము నాలుగంగుళములుండి తూర్పునకు పెరిగినకొలది క్రమశః 3, 2, 1 అంగుళములుగా ఏర్పరచి చివరగా కొనను కల్పించవలెను. యోనికి పశ్చిమముగా నాలుగంగుళముల విస్తారముగల నాళము నేర్పరచవలెను. కుండమునకై త్రవ్విన అంచు ఒక్కయంగుళము విడచిమేఖలా నిర్మాణము గావించవలెను. ఈ విధముగా వదలబడిన ఆ ఏకాంగుళ ప్రదేశము కంఠముగా దెలుపబడినది.

శ్లో॥ హోతురగ్రే యోనిరాసా ముప రృశ్వత్థ పత్రవత్।
కుండానాం కల్పయే దంతర్నాభి మంబుజ సన్నిభమ్॥

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

సాధకునికి ముందు భాగము నందు యోనిని రావిఆకువలె నేర్పరచి, కుండముయొక్క లోపల భాగమునందు నాభిని పద్మాకారముగా చిత్రించవలెను. ఈ ఏర్పరచిన కుండము వైదికాగ్నితో కూడినదై సర్వసిద్ధులు కలిగించుటలో ప్రసిద్ధమైనది.

కుండ భేదములు

శ్లో॥ శాంతికే చతురస్రంతు వశ్యే చై వార్ధచంద్రకం।
షట్కోణే స్తంభనం చైవ మారణే తద్వ దేవహి॥

ఆకర్షణే త్రికోణం చ వృత్త ముచ్చాటనే తథా।
నానావిధి హితార్థాయ పద్మకోణం సుసిద్ధిదమ్॥

శాంతి నొనగూర్చెడు కర్మలయందు. నలు చదరపు కుండమును, వశ్యకర్మలయందు అర్ధచంద్రాకృతిగల దానిని, స్తంభన, మారణకర్మల యందు ఆరు కోణములుగల దానిని, ఆకర్షణ యందు మూడుకోణములు గల దానిని, ఉచ్చాటన కర్మయందు గుండ్రని కుండమును, సర్వభూత హితాభిలాషతో జేయు అన్నికర్మలయందు పద్మాకారముగల కుండమును ఉపయోగించవలెను.

శ్లో॥ సర్వసిద్ధికరం కుండం చతురస్ర ముదాహృతం।
పుత్ర ప్రదం యోనికుండ మర్ధేంద్వాభం శుభప్రదమ్॥

శత్రు క్షయకరంత్ర్యస్రం వర్తులం మోహనకర్మణి।
పుష్టిదం రోగశమనం కుండ మష్టాస్ర మీరితమ్॥

చతురస్ర కుండము సర్వసిద్ధులను కలిగించగలదు. అర్ధచంద్రాకృతి గలది శుభములను ప్రాప్తింప జేయుగలదు. యోనికుండము సంతానమును కలిగించగలదు. వర్తులాకృతి గలది మోహకర్మలకు ప్రశస్తము. అష్టాశ్ర కుండము రోగములను నశింపజేయుటకు, పుష్టినొనగూర్చుకుట ఉపయోగించ వలెను. మూడుకోణములు గల కుండము శత్రుక్షయము నందుపయోగింప దగియున్నది.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

కుండముల యొక్క దిశలు

శ్లో॥ ఉత్తరే శాంతికం చైవ స్తంభనే వారుణీదిశం।
మారణే దక్షిణం చైవ పశ్చిమే వశ్యకర్మణి॥
దాహకర్మే చ ఆగ్నేయం విద్వేషో నై ఋతే తథా।
ఉచ్చాటనేతు వాయవ్యే ఈశాన్యే సర్వసిద్ధిదమ్॥

శాంతికరమైన కర్మలయందు ఉత్తరదిశయందు, వశ్యస్తంభన కర్మల యందు పశ్చిమదిశయందు, మారణకర్మల యందు దక్షిణ దిశలోను, దహన కర్మలయందాగ్నేయ దిశయందు, విద్వేషణకర్మల యందు నైఋతిమూలగాను, ఉచ్చాటన కర్మలయందు, వాయువ్య దిశయందు కుండము నేర్పరుచవలెను. ఈశాన్యము నందేర్పరచిన కుండము అన్ని ఫలసిద్ధులను కలిగించగలదు.

వార - నక్షత్రములు

శ్లో॥ కృత్తికా కర్షణే ప్రోక్తా భరణీ మారణే తథా।
స్వాతీ వశ్యే తథోచ్చాటే జ్యేష్ఠే స్తంభన ఏవహి।
విద్వేషే శతతారా చ ఆశ్లేషా చైవ శాంతికే॥

ఆకర్షణ కర్మలకు సంబంధించిన హోమములు కృత్తికా నక్షత్రము నందు, మారణ కర్మలకు సంబంధించిన హోమములు భరణి నక్షత్రము నందు, వశ్యము, ఉచ్చాటనం అనునవి స్వాతీ నక్షత్రంనందు, స్తంభనమును జ్యేష్ఠా నక్షత్రంనందు, విద్వేషమును శతభిషా నక్షత్రమునందు, ఇతర శాంతిక పౌష్టిక కర్మలకు సంబంధించిన హోమములను ఆశ్లేషా నక్షత్రమునందు నిర్వహించిన యెడల శీఘ్రఫలసిద్ధి చేకూరగలదు.

శ్లో॥ సోమే నర్వాకర్షణం చైవ మారణే మంగళం తథా।
బుధే చ స్తంభనంకార్యం గురువారేతు పౌష్టికం॥
శుక్రే చ సర్వకామస్తు మందే విద్వేషణక్రియా।
భానువారే శుభం వింద్యా గ్రహనాశస్తు పార్వతీ॥

ఓ పార్వతీ! అన్ని విధములైన ఆకర్షణ కర్మలను సాధించుటకు హోమమును సోమవారమున జేయవలెను. అదే విధముగా మారణమునకై

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

మంగళవారము, స్తంభనకై బుధవారము, విద్వేషణమునకై శనివారము గ్రహనాశనమునకై ఆదివారము పుష్టికర్మలకొరకై గురువారము, అన్ని కోరికలు సఫలమగుటకు (వశ్య) శుక్రవారము నందు హోమమాచరించవలెను. మంత్ర శాస్త్రమునందు ఆదివారమునాడు హోమమొనర్చుట శుభప్రదమని దెలియు దగియున్నది.

షట్కర్మోప యుక్త ఓషధులు

శ్లో॥ అథాత స్సం ప్రవక్ష్యామి హోమద్రవ్యాణి పార్వతీ।
సర్వద్రవ్య సమాయుక్తే షట్క ర్మాణి చ సాధయేత్॥

ఓ పార్వతీ! ఆయా కర్మలకు అనువైన హోమద్రవ్యములను దెల్పు చున్నాను. ఈ దెలుపబడిన ఓషధులను సిద్ధపరచుకొని సాధకులు ఆరు విధములైన కర్మలను సాధించుటకు బూనికొనిన సిద్ధినంద గలరు.

శ్లో॥ కోరంట తులసీ గుంజా మల్లికా వశ్యకర్మణి।
కుట ఔదుంబరీ శిగ్రు శిఖి సోమాశ్చ మోహనే॥

పచ్చగోరంట, తులసి, గురివింద, మల్లె అను ఓషధుల యొక్క సమిధలు, పుష్పములు మొదలగునవి వశ్య కర్మలయందు హోమద్రవ్యములుగా నుపయోగించగలవు. అదే విధముగా మోహన కర్మలయందు కొండమల్లె, మేడి, మునగ, మయూరశిఖి, సోమవల్లి అను ఓషధీ విశేషము లుపయోగించ గలవు.

శ్లో॥ దుత్తూర ఖదిరౌశృంగి బేర వృశ్చికపుచ్ఛకే।
వేశ్యా జటా జటామాంసీ మర్క ట్యంగారవల్లరీ॥
బభ్రుపాదశ్చ ధూమాఖ్యా మూషక శృతిరేవచ।
స్నుహి ర్విద్వేష తంత్రేతు జ్ఞేయా ద్వాదశమూలికాః॥

ఉమ్మెత్త, చండ్ర, అల్లము, తేలుకొండెచెట్టు, ఊడలు, జటామాంసి తీగేగానుగ, దురదగొండి..... జెముడు అను ఓషధీ విశేషములు విద్వేష కర్మల యందుపయోగించగలవు.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

శ్లో॥ సౌమ్య స్నుహి బ్రహ్మదండీ శమ్యశ్వత్థ కృశామృతాః॥
గాంధారీ సహదేవీ చ భూతాళీ బలరాక్షసీ॥

లశునం గంధకం లోమ లాక్షా సర్జరసో వచా।
లవణం కట్ఫలం వహ్ని దుర్గం ధశ్చదులలాఖా॥
క్షార ఇత్యేవమాదీని సర్వోచ్చాటన కర్మను॥

జెముడు, బ్రహ్మదండి, జమ్మి, రావి, దర్భ... సహదేవి, భూతాంకుశం, బలురక్కసి, వెల్లుల్లి, గంధకము, వెంట్రుకలు, లక్క వస, ఉప్పు, మిరపకాయ మొదలగునవి ఉచ్చాటన కర్మలయందుపయోగార్హములు.

శ్లో॥ శ్వేతార్క రక్తదుత్తూర నీలోన్మత్త కుశా అపి।
పారిభద్రక కర్పూర సుధూప భసితాని చ॥

రక్త కార్పాస నేపాళ నిశాభయ పునర్నవా।
కదంబ కుంకుమాదీని సర్వాకర్షణ కర్మను॥

తెల్లజిల్లేడు, ఎరుపు, నలుపు రంగుల ఉమ్మెత్త, దర్భ, పారిజాతము పచ్చకర్పూరము, సంబరేణి, ఎర్రపత్తిచెట్టు, నేపాళములు, నిద్రగన్నేరు, గలిజేరు కదంబము, కుంకుమ పువ్వు మొదలగునవి అన్ని విధములైన ఆకర్షణ కర్మల యందుపయోగించదగియున్నది.

శ్లో॥ శ్వేతార్క శ్వేతగుంజే చ జాతీ శ్వేతపలాశకే।
సువర్ణవల్లీ వారాహీ వజ్రవల్లీ చ పారదః॥

రక్తోన్మత్తం పీతమల్లీ గైరికం చ మనశ్శిలా।
కేతకీ చేలి విజ్ఞేయం సర్వస్తంభన కర్మసు॥

తెల్లజిల్లేడు, తెల్లగురివింద, జాజి, తెల్లమోదుగ, ఆకాశగరుడ, నల్లేరు, పాదరసము, ఎర్ర ఉమ్మెత్త, పసుపుమల్లి, గైరికము, మణిశిల, మొగలి మొదలగునవి అన్ని స్తంభన కర్మలయందు ఉపయోగించగలవు.

శ్లో॥ అభ్రకం తాళకం సీసం వరాహస్య చ కంటకం।
శవస్య కందరా వ్యాఘ్రశ్మశ్రూణి చ తిలద్రుమః॥

ఏరండరస వ్యాపర్తే చ ద్రోణా మరీచవల్లరీ।
అతసీ పద్మ రుద్రాక్ష నీలికా అపి మారణే॥

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

అభ్రకము, తాళకము, సీసము. పందిముల్లు, శవముయొక్క కండ, తుమ్మ, మిరియాలతీగె, అవిశ, తామర, రుద్రాక్ష, నీలిచెట్టు మొదలగునవి మారణకర్మలయం దుపయోగార్హములు.

శ్లో॥ విద్వేషో మోహనం భేదో మారణం చ చతుష్టయం।
శ్రేయస్కామై ర్నకర్తవ్య మరాతిష్వపి ధార్మికై॥

విద్వేషము, మోహనము, భేదనము, మారణము అను నాలుగు కర్మలను తన క్షేమమును గోరువాడు ఎన్నటికినీ ఆచరించకూడదు శత్రువు ధర్మనిష్ఠాగరిష్ఠుడై యున్నప్పుడిట్టి కార్యములాచరించిన సాధకునికి ఎదురు తిరిగి అపకార మొనర్చుగలవు.

పూజావిధి క్రమము

శ్లో॥ అథాత స్సం ప్రవక్ష్యామి పూజావిధి మతఃపరం।
శృణు ష్వైకాగ్రచిత్తా త్వం రహస్యం వైదికంమతమ్॥
సంపూజ్యతే ప్రతిదినం మూర్తియంత్రాణి పార్వతీ।
అవిశ్వాసో నకర్తవ్యః విపరీతం ప్రజాయతే॥

ఓ పార్వతీ! ప్రతిదినము పూజింపదగిన దేవతా మూర్తులు, యంత్రములకు రహస్యమైన వైదిక మార్గముల ద్వారా పూజించెడు విధి విధానములను దెల్పుచున్నాను. స్థిరమైన బుద్ధిగలదానివై వినుము. ఈ పూజాపద్ధతులను విశ్వాసము లేకుండా ఆచరించిన యెడల విపరీతములగు ఫలితములు సంభవించగలవు.

శ్లో॥ స్నానంకృత్వా శుచిర్భూత్వా పూజయేత్కులదేవతాం।
భూశుద్ధి ర్భూతశుద్ధి శ్చ కుర్యాత్కార్య మతఃపరమ్॥
కూర్మచక్రం లిఖేద్భూమౌ పూజాకర్మ సమారభేత్॥

స్నానము గావించి శుచిర్భూతుడై ముందుగా తన కులదైవమును పూజించి, భూశుద్ధి, భూతశుద్ధి నొనర్చి, తదుపరి భూమియందు కూర్మ చక్రమును లిఖించి దానిపై ఆసనము వేసుకొని కూర్చుని పూజాకర్మను ఆరంభించవలెను.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

కూర్మచక్ర లక్షణమ్

శ్లో॥ షట్కోణం విలిఖేచ్ఛక్రం ముఖే హ్రీంకారమేవచ।
పృష్ఠే మన్మథబీజం చ చతుష్కోణేషు తారకం॥
అష్టవర్గం అష్టపత్రం కూర్మ చక్రం విధీయతే।
మధ్యే హుంఫట్ స్వాహేతి కర్మ కోటిగుణంభవేత్॥

షట్కోణ యంత్రమును దానిపై భాగమునందు అష్టదళపద్మమును ఏర్పరచి యంత్రముఖమందు హ్రీంకారమును, పృష్ఠము నందు క్లీం కారమును ప్రక్క గల నాల్గు కోణములందు రం (లేక ఓం) అను వర్ణమును, మధ్యలో "హుంఫట్ స్వాహా" అనియు వ్రాసి అష్టదళ పద్మము నందలి దళములలో క్రమముగా అష్టవర్గములను లిఖించిన అది కూర్మ చక్ర మనబడును. దానిపై గూర్చుండిచేయు కర్మలు కోటిరెట్లు ఫలవంతములు కాగలవు.

శ్లో॥ ఆదౌ సంప్రార్థ్య స్వగురుం ప్రజ్వాల్య దీపయుగ్మకం।
సంకల్పం విధివత్కుర్యా త్కలశారాధనం పరమ్॥
గణేశం పూజయేద్భక్త్యా పీఠార్చన మతఃపరం।
ప్రతిమా కలశంవాపి స్థాపయే త్పీఠమధ్యమే॥

ముందుగా తన గురువును నమస్కారముగా ప్రార్థించి, రెండు దీపములు వెలిగించి విధి విధానముగా సంకల్పము గావించి, కలశారాధన చేయవలెను. ఆ తదుపరి గణపతిని పూజించి పిమ్మట పీఠార్చనమొనర్చి కలశము లేక ప్రతిమలేక యంత్రములను ఆ పీఠ మధ్యమందుంచవలెను.

శ్లో॥ వైదికై ర్బీజమంత్రైశ్చ ప్రాణానాం ప్రతిష్ఠాయచ।
గాయత్ర్యా చాభిమంత్రయే చ్చతుర్వింశతి వారకం॥
దేవతాగుణరూపాణిధ్యాయం త్యేకాగ్ర మానసః।
ఆవాహ నాసనం పాద్యమర్ఘ్యం చ మధుపర్కకమ్॥
స్నానం వస్త్రోపవీతం చ గంధం పుష్పాక్షతాని చ।
ధూపందీపం చ నై వేద్యం తాంబూలం దక్షిణై స్సహ॥

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

కర్పూరహారతిం విన్ద్యా దాత్మ ప్రదక్షిణాని చ।
నమస్కారం నదాకృత్వా పూజయే ద్భక్తితత్పరః॥

వైదిక మంత్రములచేత బీజాక్షర మంత్రములచేత ఆ కలశ దేవతాదులకు ప్రాణప్రతిష్ఠగావించి, గాయత్రీ మంత్రముచే ఇరువదినాల్గు పర్యాయము లభిమంత్రించి, ఆ దేవతా గుణరూప విశేషములను నిశ్చల మనస్కుడై ధ్యానించ వలెను. ఆ తదుపరి ఆవాహన, ఆసన, పాద్యార్ఘ్య, ఆచమనీయ, మధుపర్క, స్నాన, వస్త్ర, ఉపవీత, గంధ, పుష్పాక్షత ధూపదీప, నైవేద్య, తాంబూల నీరాజన ముల నొసంగి ప్రదక్షిణ నమస్కారములు గావించి భక్తి తత్పరుడై త్రికాలము లందు పూజించవలెను.

ప్రాణ ప్రతిష్ఠా విధానము

అస్యశ్రీ ప్రాణప్రతిష్ఠాపన మహామంత్రస్య-బ్రహ్మ విష్ణు మహేశ్వరా ఋషయః- ఋగ్యజుస్సామాథర్వణాని ఛందాంసి- సకల చైతన్య స్వరూపిణీ ప్రాణశక్తిః-పరా దేవతా-ఆంబీజం-హ్రీం శక్తిః-క్రోం కీలకం శ్రీ......దేవతా యంత్ర/కలశ/ప్రతిమా ప్రాణప్రతిష్టా సిద్ధ్యర్థే జపేవినియోగః॥

ఓం అం కంఖంగంఘంఙం పృథివ్యాపస్తేజో వాయురాకాశాత్మనే అం అంగు ష్ఠాభ్యాంనమః-హృదయాయనమః

ఓం ఇంచంఛం జంఝంఞం శబ్ద స్పర్శరూప రసగంధాత్మనే ఈం తర్జనీ భ్యాంనమః-శిరసేస్వాహా

ఓం ఉంటం ఠం డం ఢం ణం త్వక్చక్షుశ్శ్రోత్ర జిహ్వాఘ్రాణాత్మనే ఊం మధ్యమాభ్యాంనమః-శిఖాయైవషట్

ఓం ఏంతంథందంధంనంవాక్పాణి పాదపాయూప స్థాత్మనే ఐం అనామికా భ్యాంనమః-కవచాయహుం

ఓం ఓంపంఫంబంభంమం వచన దానవిసర్గానందాత్మ నేఔం కనిష్ఠికాభ్యాం నమః-నేత్రత్రయాయవౌషట్.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

ఓం అం యంరంలంవంశంషంసంహంళంక్షం మనోబుద్ధిచిత్తా హంకారాత్మ నే అః కరతల కరపృష్ఠాభ్యాంనమః-అస్త్రాయఫట్

నాభ్యాది పాదపర్యంతం "అం నమః" నాభ్యాం "నంనమః" కంఠాది హృదయ పర్యంతం "అం నమః" హృదయే "హ్రీంనమః" కంఠాది బ్రహ్మర ధ్రాంతం "క్రోంనమః" బ్రహ్మరంధ్రే "హ్రీం శ్రీం నమః"

ఓం భూర్భువస్సువరోమితి దిగ్బంధః

ధ్యానం:-

శ్లో॥ రక్తాంబోధి స్తపతో ల్ల సదరుణ సరోజాధి రూఢా।
కరాబ్జైః పాశం కోదండ మిక్షూధ్భవ మణిగణ మప్యం కుశం
పుష్పబాణాన్॥

బిభ్రాణా సృక్కపాలా త్రినయనసహితా పీన వక్షోరుహాఢ్యా।
దేవీ బాలార్క వర్ణాభవతు సుఖకరీ ప్రాణశక్తిఃపరానః॥
ప్రతిమా యంత్రాణివా అభిమన్త్ర్య॥

ఓం ఆంహ్రీంక్రోం అం షం సం హం ళం క్షం అః త్వగ సృజ్మాం సమేదోఽస్థిమజ్జా శుక్ల ధాత్వా త్మం జీవోశరీరే ఏతస్థానే స్థితాః అత్రస్థానం తిష్ఠంతు స్వాహా॥

ఓం ఆంహ్రీంక్రోం లంయంరంవంశంపంసపంహంళం క్షం హంస స్సోఽహం అంక్షంళంహసంషంఅం నాగకూర్మ కృకర దేవదత్తధనం జయవాయవః త్వంజీవో శరీరే ఏతస్థానే స్థితాః అత్రస్థానేషు తిష్ఠంతు స్వాహా॥

ఓంఆంహ్రీంక్రోం లంయంరంలంవంశంషంసంహంళం క్షంహం హంసస్సోఽహంఇంశంవంలంరంయం ఈంప్రాణాపానవ్యానో దానసమానాః త్వంజీవో శరీరే ఏకస్థానే స్థితాః ఆత్రస్థానేషు తిష్ఠంతుస్వాహా॥

ఓంఆంహ్రీంక్రోం లంయంరంలంయం[illegible]వంశంషంసం హంళం క్షంహ సస్సోఽహం ఉంమంభంబంఫంపంఊం పురుష శ్రీకృతి బుధ్య హంకారం మనాంసి త్వంజీవో శరీరే ఏతస్థానే స్థితాః ఆత్రస్థానేషుతిష్ఠంతు స్వాహా॥

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

ఓంఆంహ్రీంక్రోంలంయంరంలంవంశంషంసంహంళంక్షంహంస స్సోఽహం ఋంఋూంనంధందంథంతంఌంౡంశబ్దస్పర్శరూప రసగంధాః త్వంజీవో శరీరే ఏతస్థానే స్థితాః అత్రస్థానేషు తిష్ఠంతు స్వాహా॥

ఓంఆంహ్రీంక్రోంక్రోంలంయంరంలంవంశంషంసంహం ళంక్షం హంసస్సోఽహంఏంణంఢండంఠంటంఐం త్వక్చక్షు శ్రోత్ర జిహ్వాఘ్రాణాః త్వంజీవో శరీరే ఏతస్థానే స్థితాః అత్రస్థానేషు తిష్ఠంతు స్వాహా॥

ఓంఆంహ్రీంక్రోంలంయంరంలంవంశషంసంహంళంక్షం హంసస్సోఽహంఓంఞంఝంజంఛంచంఔం వాక్పాణీ పాద పాయూపస్థవాయవః త్వంజీవో శరీరే ఏతస్థానే స్థితాః అత్రస్థానేషు తిష్ఠంతు స్వాహా॥

ఓంఆంహ్రీంక్రోంలంయంరంలంవంశంషంసంహం ళంక్షం హంస స్సోఽహంఅంఙంఘంగంఖంకంలః ఆకాశ వాయుతేజో జలపృథ్వితత్వాని త్వంజీవో శరీరే ఏతస్థానే స్థితాః అత్రస్థానేషు తిష్ఠంతు స్వాహా॥

మం॥ ఓం అసునీతే పునరస్మా సుచక్షుః పునఃప్రాణమిహనో।
దేహిభోగం జ్యోక్పశ్యేమ సూర్యముచ్చరంత మనుమతే॥
మృడయానస్స్వస్తి। అమృతంవై ప్రాణాః అమృతమాపః।
ప్రాణానేవ యథాస్థాన ముపహ్వాయతే॥

ఓం ఆం హ్రీం క్రోం యం రం లం వం శం షం సం హం ళం క్షం హంసస్సోఽహం క్రోం హ్రీం ఆం స్వాహా॥

ఇతిమంత్రద్వయంత్రి వారం పఠేత్

శ్లో॥ ముఖవృత్తం సముచ్చార్య హంసస్తు విపరీతకం।
ఉద్ధరే త్పరమేశాని విద్యేయం త్ర్యక్షరీ భవేత్॥

మూలం:-

ఓం ఆం హం సః అష్టోత్తరశతంజప్త్వా॥
ఇతి ప్రాణప్రతిష్ఠా॥

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

విశేష విషయములు

శ్లో॥ అథోముఖ త్రికోణంస్యా త్సంలిఖే ద్యంత్రముత్తమం।
గర్భే సంస్థాపయే ద్దేవీం స్త్రీయంత్ర మితిలక్షణమ్॥
ఊర్ధ్వకోణ ఫలజ్ఞేయం పుంచక్ర మితికథ్యతే॥

యంత్రలేఖనమునందు మధ్యగల త్రికోణము రేఖయందలి రెండు కోణములు పైభాగమునందు, ఒకకోణము క్రింది భాగమునకు నుండునట్లు లిఖించిన యది స్త్రీ యంత్రము, ఉత్తమ ఫలప్రదము. అందుకు వ్యత్యస్తముగా ఒక కోణము పై భాగమున కుండునట్లు లిఖించిన పురుషయంత్రమగును.

శ్లో॥ యంత్రాది ఫలసిద్ధ్యర్థం వక్ష్యే ప్రమాణ లక్షణం।
ద్వాదశాంగుళ మానేన పూజాయంత్రం ప్రకల్పయేత్॥
స్థాపెనే నవసంఖ్యాకం బాణసంఖ్యాక శోభనమ్॥

పూజకొరకై నిర్మించుయంత్రములు ఎటుచూచినను పండ్రెండంగుళములు ప్రమాణము కలిగియుండవలెను. స్థాపన యంత్రములు తొమ్మిదంగుళము లుండుటమంచిది. ఐదంగుళములు ప్రమాణములు అన్ని విషయములందు శుభప్రదమైయున్నది.

శ్లో॥ చతుస్సంఖ్యాంగుళం యంత్రం భూతగ్రహం వినాశమునం।
సర్వత్ర ధారణే చైవ అంగుళద్వయ మితీరితమ్॥

నాలుగంగుళముల ప్రమాణముగల యంత్రములు దుష్టగ్రహబాధా నివారణ కొరకు ద్వారబంధములకు బిగించవలెను. అన్ని విషయములందు ధారణ కొరకై యంత్రమును రెండంగుళముల ప్రమాణముగల దానిగా నిర్మించ వలెను.

శ్లో॥ సౌవర్ణే నిర్మితేశుద్ధే యావజ్జీవం ఫలంలభేత్।
రౌప్యే వింశతి వర్షాణి తదర్థం భూర్జపత్రకే॥
తదర్థం తామ్రపత్రేతు త్రిమాసం చాభ్రకంతథా।
ఏకరాత్రం తాళపత్రం చ భస్మం సప్తఘటీ క్రమాత్॥

శుద్ధము నిర్మలమునైన బంగారపు రేకునందు లిఖించిన యంత్రము యొక్క ఫలితము శక్తి, జీవితాంతమువరకు నుండగలదు. అట్లే వెండిదైయున్న

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

ఇరువదిసంవత్సరములు, భుజపత్రి ఆకునందైన పదిసంవత్సరములు, రాగియందైన ఐదు సంవత్సరములు. అభ్రకమునందైన మూడు మాసములు, తాటియాకునందైన ఒక్కదినము, భస్మమునందైన ఏడు ఘడియల కాలము యంత్ర శక్తి నిలచియుండగలదు.

యంత్ర దశాంగములు

శ్లో॥ మంత్రబీజం శిరోభాగే దృష్టి బీజంతు పార్శ్వయోః
శక్తిబీజ మథోలిఖ్య ఈశాన్యే వశ్యబీజకమ్॥
ఆగ్నేయాం యంత్రగాయత్రీ నైఋత్యాం మంత్ర ముద్ధరేత్।
తథా వాయువ్యఈశాన్యే ప్రాణమంత్రాదికం లిఖేత్॥
భూత దిక్పాలబీజాని యంత్రస్యాంగాని వైదశ॥

(అర్ధము సుస్పష్టము)

శ్లో॥ మంత్రాదౌ జాతకంప్రోక్తం మంత్రాంతే మృతసూతకం।
సూతకద్వయ సంయుక్తాం కథం ముద్రాముపాస్మ హే॥

మంత్రము నుచ్చరించుటకు మొదలిడగానే జాతాశౌచము ముగించ గానేమృతాశౌచము సంభవించును. గావున ఈ దోష నివృత్తికై ఆయాముద్రలను ఉపాసించవలెను.

శ్లో॥ మంత్రాదౌ పాశబీజాని మంత్రాంతే బీజ మంకుశం।
మంత్రమధ్యే మాయాబీజం తన్మంత్రం సఫలంభవేత్॥

ప్రతి మంత్రమునకు మొదట పాశబీజమును, మధ్యయందు మాయా బీజమును, చివరగా అంకుశబీజమును జేర్చి జపించిన యెడల జాతాశౌచ మృతాశౌచాది వివిధ దోషములు తొలగి ఆ మంత్రము సఫలము కాగలదు.

శ్లో॥ శిఖాబంధం ప్రకుర్వీత మంత్రేణానేన మంత్రవిత్।
ప్రణవో రక్షయుగళం దీర్ఘ వర్మాఽస్త్రిరుద్వయమ్॥

జపమునకు ముందుగా సాధకుడు "ఓం రక్ష రక్ష హుంఫట్ స్వాహా" అను మంత్రమును నుచ్చరింపుచు శిఖాబంధనము గావించుకొనవలెను. లేకయున్న మంత్రసిద్ధి చేకూరుట, దుర్లభము.

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

శ్లో॥ ఆదౌ దిగ్బంధనం కార్యం జపారంభణ పూర్వతః।
జపసంసిద్ధయే దేవీ! విఘ్నానా ముపశాంతయే॥

యో దిశాబంధనం త్యక్త్వా మనుం జపతి మానవః।
దుఃఖాన్ సర్వానవాప్నోతి జపనాశకరా న్నృహూన్॥

న ప్రసీదంతి సతతం తస్య మంత్రాధిదేవతాః।
తస్మాత్కార్యం మహాభాగ దిశాబంధన మీశ్వరీ॥

జప ప్రారంభమునకు ముందుగానే విఘ్నములు తొలగుటకై దిగ్బంధన గావించుకొనవలెను. ఆ తదుపరి దశ దిగ్బంధన మొనర్చు కొనవలెను ఈ విధముగా దిగ్బంధన గావించుకొనక జపముచేసిన జపనాశకరమైన ఉపద్రవము లేర్పడి దుఃఖము కలుగగలదు. ఓ పార్వతీ! మంత్రాధి దేవతలు కూడా ప్రసన్నులు కానేరరు. కావున సాధకులు తప్పక దిగ్బంధన మాచరించు కొని జపముచేయుట ఉత్తమము.

శ్లో॥ ఋషిశ్ఛందశ్చ బీజశ్చ కీలకం శక్తిరేవచ।
అంగన్యాస స్తతో ధ్యానం మంత్రాంగానాం చసప్తకమ్॥
అంగానాం వర్జయేన్మంత్రం నిష్ఫలం భవతిధ్రువమ్॥

ఋషి, చందస్సు, బీజము, శక్తి, కీలకము, అంగన్యాసము, ధ్యానము అనునవి ప్రతి మంత్రమునకు ముఖ్యాంగములుగా జెప్పబడినవి. ఈ అంగ సప్తకమును విడచి జపించు మంత్రము తప్పక ఫలశూన్యము నందగలదు కావున "మంత్రసిద్ధి" నందగోరువారు అన్ని విషయములు బాగుగా తెలిసి యున్న గురువుద్వారా రహస్యాతి రహస్యములైన సాధనా విషయము లనన్నిటినీ తెలుసుకొని సాధన కుపక్రమించవలెనే గానీ గ్రంథస్థ విషయము లనుజూచి సాధనకు బూనుకొనరాదు.

ఇతిమంత్ర సిద్ధిర్నామ శ్రీ భువనేశ్వరీ కక్షపుటీ
తంత్రే దశమ ప్రకరణమ్ సమాప్తమ్!
స్వస్తి శుభం భూయాత్!

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

Sri Vedachalam Sastri Collection, Karaikudi

CC0. In Public Domain. Muthulakshmi Research Academy

మా ప్రచురణలు



మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం, రాజమండ్రి-1

Sri Vedachalam Sastri Collection, Karaikudi